వివాహం ఒక పరిచర్య శీర్షికలు

# ప్రత్యేక అవసరాలు

## చేతి పుస్తకం

## సంపుటి 3

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను.

**మత్తయి 28:19-20**

FDM.WORLD

**Craig Caster**

*Unique Needs*
in Telugu
*Marriage Is a Ministry series,*
*Volume 3 of 5*

వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు

**ప్రత్యేక అవసరాలు** మూడవ సంపుటి.

## వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు ఉన్న ఇతర శీర్షికలు:

బలమైన పునాది ( సంపుటి 1)

ప్రేమ అంటే ఏమిటి? ( సంపుటి 2)

ప్రత్యేక అవసరాలు ( సంపుటి 3)

భౌతిక నెరవేర్పు ( సంపుటి 4)

దైవిక నాయకత్వం ( సంపుటి 5)

నాయకుని మార్గదర్శిని

**FDM.world ద్వారా ఇతర చేతి పుస్తకములు**

క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రూత్స్: ఎ స్ట్రాంగ్ ఫౌండేషన్ ఫర్ ఎ డిసిపుల్, క్రెయిగ్ కాస్టర్

పేరెంటింగ్ ఈస్ మినిస్ట్రీ సిరీస్, క్రెయిగ్ కాస్టర్

అండర్ స్టాండింగ్ టీన్స్, క్రెయిగ్ కాస్టర్

అన్ని FDM.world చేతి పుస్తకములు

వ్యక్తిగత అధ్యయనం కోసం,

చిన్న సమూహాల కోసం,

శిష్యత్వ సాధనాలుగా మరియు

కౌన్సెలింగ్‌లో సిఫార్సు చేయబడ్డాయి.

## దయచేసి గమనించండి:

ఆరంభ చేతి పుస్తకముల నుండి అన్ని ఖాళీ పేజీలు తీసివేయబడ్డాయి.

ఈ కారణంగా కొన్ని పేజీ సంఖ్యలు దాటవేయబడవచ్చు.

# ప్రత్యేక అవసరాలు

**వివాహం ఒక పరిచర్య సిరీస్**

**వాల్యుమ్ 3**

## క్రెయిగ్ కాస్టర్

**కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను. (మత్తయి 28:19–20)**

FAMILY DISCIPLESHIP MINISTRIES

**Phone: (619) 590-1901**

**Email: info@FDM.world**

**Websites: www.FDM.world, www.discipleshipworkbooks.com**

***Unique Needs,* Marriage Is a Ministry Workbook, Volume 3, by Craig Caster**

**ISBN 978-1-7331045-2-4** **Print and Electronic Version Copyright © 2019 by Craig Caster. *All rights reserved* Print and Electronic Version Copyright © 2020 by Craig Caster. All rights reserved.**

**09012020 revision** **Unless otherwise noted, all Scripture quotations are taken from the New King James Version®. Copyright © 1982 by Thomas Nelson. Used by permission. All rights reserved.**

**Scripture quotations marked AMP are taken from the Amplified Bible. Copyright © 2015 by The Lockman Foundation, La Habra, CA 90631. All rights reserved. For Permission to Quote information visit http:// www.lockman.org/. Scripture quotations marked KJV are taken from the King James Version, 1987 printing. Public domain.**

**Scripture quotations marked NLT are taken from the Holy Bible, New Living Translation, copyright © 1996, 2004, 2015 by Tyndale House Foundation. Used by permission of Tyndale House Publishers, Inc., Carol Stream, Illinois 60188. All rights reserved.**

**Without limiting the rights under copyright reserved above, no part of this publication——whether in printed or e book format, or any other published derivation——may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any form or by any means (electronic, mechanical, photocopying, recording, or otherwise), without prior written permission.**

# విషయ సూచిక


ముందుమాట vi

పరిచయం vii

పాఠం 1: బైబిలుపరమైన సాహచర్య అవసరాలు 1

పాఠం 2: పురుషుల అవసరాలు 12

పాఠం 3: లోక ప్రభావం విషయమై జాగ్రత్త 22

పాఠం 4: ప్రోత్సహించే భార్య 30

పాఠం 5: ధృవీకరణ లేని సాధారణ పద్ధతులు 39

పాఠం 6: స్త్రీల అవసరాలు 47

పాఠం 7: దేవుని నుండి ఒక బహుమతి 57

పాఠం 8: మీ భార్య మీద మక్కువ చూపించండి 65

పాఠం 9: కుటుంబ నాయకత్వం పురుషుని బాధ్యత 72

పాఠం 10: సరైన నాయకత్వం స్థిరంగా ఉంటుంది 79

అనుబంధం వనరులు G 83

అనుబంధం వనరులు H 89

అనుబంధం వనరులు I 96

అనుబంధం వనరులు J 98

అనుబంధం వనరులు K 99

అనుబంధం వనరులు L 106

అనుబంధం వనరులు M 112

ముగింపు గమనికలు______ 119

# ముందు మాట

మనం వివాహం అని పిలవబడతున్నవ్యవస్థను దేవుడే సృష్టించాడు మరియు నేడు దాని మీద తీవ్రమైన దాడి జరుగుతుంది. ఈ ప్రకటన మీకు వింతగా అనిపించవచ్చు, అయితే చాలా అర్ధవంతమైన ప్రతికూల ప్రభావాలు భార్యాభర్తల మధ్య సంబంధాల నుండి ఉద్భవిస్తాయి. ఒక జంట వివాహం చేసుకున్న తరువాత, ప్రతీ భాగస్వామి వారి స్వంత అవసరాలు మరియు కోరికలు తీర్చుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. సమయం గడిచేకొద్దీ, వారి సమస్యలు పరిష్కరించబడకుండా ఉంటాయి, తద్వార నిరాశ, చిరాకు మరియు కోపం వారిని ఎంతో బాధిస్తాయి, ఆతర్వాత ఇవి పగ మరియు ప్రతీకారానికికూడా దారి తీస్తాయి. ఇద్దరు వ్యక్తులు మంచి ఆశయాలతో, మంచి ఉద్దేశాలతో వివాహ జీవితంలోనికి ప్రవేశించినప్పుడు, చాలా వివాహాలు ఎందుకు విఫలమవుతున్నాయి? ప్రత్యామ్నాయంగా, అనేక మంది దంపతుల జంటలు అసంపూర్ణ సంబంధాలతో ఎందుకు స్థిరపడుతున్నారు?

ఈ పుస్తకం దేవునికి మరియు ప్రతి దాంపత్య జంటకు, వివాహంద్వారా దేవుడు ఉద్దేశించిన ఆశీర్వాదాలను అనుభవించాలనే దైవాభిలాషకు అంకితం చేయబడింది. ఇద్దరు వ్యక్తులు దేవుని నియమాలపై ఎటువంటి శిక్షణ లేకుండా భార్యాభర్తలుగా ఏకమైనప్పుడు మరియు తరచుగా వారి గతంలో ఎటువంటి దైవిక ఉదాహరణలు లేనప్పుడు, వారు ఒకరినొకరు సంరక్షించుకోవడం నిజంగా అజ్ఞానంగా ఉంటారు. వారు ఈ సవాలుకు గత గాయాలను జోడిస్తూ, భావోద్వేగాలలో శూన్యతలను తీసుకురావచ్చు. ఈ సాధనం ద్వారా, దేవుడు తప్పనిసరిగా అనుసరించాల్సిన విషయాలను, చర్చించలేని సత్యాలను వెల్లడి చేస్తున్నాడు. అలాచేయకపోతే దాని ఫలితం నిరుత్సాహంగానూ మరియు నిస్పృహనూ ఉంటుంది. క్రైస్తవుల మధ్య అనేక వివాహాలు విడాకులతో ముగుస్తున్నాయని గణాంకాలు సూచిస్తున్నాయి, ఇది సంక్షిప్తంగా, చాలా బాధ. దేవుని పిల్లలయినవారు ఆయన వాగ్దానాలన్నింటికీ వారసులుగా వున్నప్పటికీ, విశ్వాసులు ఎందుకు విఫలమవుతున్నారు? ఈసమస్యల సమాచారాన్నిగూర్చిన అవగాహన లేకపోవడం, మరియు బైబిలు నియమాలలో శిక్షణ లేకపోవడం. విచారకరంగా, అనేక మందిని నాశన మార్గంలోనికి నెట్టివేస్తున్న ఆటుపోట్లను మార్చడానికి సంఘం ప్రస్తుతం ఈ విషయంలో తగినంత కృషి చేయడం లేదు. వివాహిత జంటలకు దైవిక సత్యములలో తగిన శిక్షణనుఇచ్చుటకు సరియైన బైబిలు బోధ చాలా అవసరం. విశ్వాసులు దేవుడు కోరుకున్నదానిని నేర్చుకుని, క్రీస్తు శిష్యులుగా ఆయనను వెంబడించాలాని నిర్ణయించుకున్నప్పుడు, వారు ఎటువంటి సమస్యనైనా అధిగమించగలిగే కృపను మరియు శక్తిని పొందుకుంటారు.

దేవుడు మన తరపున తనను తాను బలంగా ప్రత్యక్ష పరచుకోవాలని కోరుకుంటున్నాడు మరియు మన వివాహజీవితాలలో మనం దేవునిని మహిమపరచాలాని కోరుకుంటున్నాడు. వివాహం అనేది దేవునికి చాలా ప్రాముఖ్యమైనదని మనకు తెలుసు, అయినప్పటికీ అనేక మంది క్రైస్తవులు వివాహం అయిన పది సంవత్సరాల తరువాత కూడా ఇతరులకు దైవికవివాహసూత్రాలను బోధించుటకు వారు అయోగ్యులమని భావిస్తూ ఉంటారు. మామూలుగా పదేళ్లపాటు ఏదైనా ఒక ఉద్యోగం చేసిన వ్యక్తిని తీసుకొని, మరొక కొత్తవ్యక్తికి చేస్తున్నపనిలో శిక్షణ ఇవ్వడానికి వారు చాలా ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తారు. మరియు మన వృత్తుల కంటే మన జీవిత భాగస్వామిని మనం ఏ విధంగా సంరక్షిస్తున్నాము అనే దాని గురించి దేవుడు చాలా ఎక్కువ శ్రద్ధ వహిస్తాడు.

మీరు ప్రార్థనాపూర్వకంగా, భార్యాభర్తలుగా ఈ వరుస అంశాలను పూర్తి చేస్తూ ఉండగా, దేవుడు మీ పట్ల తన ఉద్దేశ్యాన్ని వెల్లడి చేస్తాడు. సమాచారం అంతా బైబిలు సత్యం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఈచేతి పుస్తకాలు మీకు లేఖనాలతో మార్గనిర్దేశం చేస్తాయి మరియు మీరు నేర్చుకుంటున్న సూత్రాలను అమలు చేయడంలో మీకు సహాయపడటానికి మీకు ఆచరణాత్మక దృష్టాంతాలను కూడా అందిస్తాయి. ఈ వరుస క్రమాలలోని అంశాలు, ఇతరులను, మరియు మీకుటుంబాలను శిష్యులుగా సిద్ధపరచడానికి ఒక సాధనంగా కూడా

ఉద్దేశించబడ్డాయి. దేవుడు మీ జీవితాన్ని అద్భుతమైన రీతిలో మీ కళ్ళు తెరిచి మార్చినప్పుడు, మీరుకూడా అనేకులకు ఈ సహాయం అవసరమని మీరు చూస్తారు.

ప్రభువైన దేవా, నీ వాక్యం ద్వారా నీ హృదయాన్ని మరియు నీ చిత్తాన్ని మాకు వెల్లడించినందుకు ధన్యవాదాలు. దయచేసి ఈ పుస్తకాన్ని చదివే వారందరిని ఆశీర్వదించండి. ఈ సూత్రాలను స్పష్టం చేయండి, వారిని గాయపరచిన వారిని క్షమించేందుకు వినయపూర్వకమైన హృదయాలనిచ్చి మరియు వారు బాధపెట్టిన వారినుండి క్షమాపణ అడగాలనే కోరికనుకూడా వారికి ఇవ్వండి. దేవా, నిన్ను వెంబడించుటకు ఇష్టపడే వారి వివాహాజీవితాలలోనూ మరియు వారి ద్వారానూ నీకు మహిమ కలుగునుగాక, యేసునామమున అడుగుచున్నాముతండ్రీ.. ఆమెన్.

# పరిచయం

ఈ చేతిపుస్తకం మిమ్ములను శిష్యత్వపు మార్గంలోనికి తీసుకురావడానికి రూపొందించబడింది, అంటే దేవుని యొక్క నియమాలలో నడవడం. నడవడం వంటి పదాలను మనం ఉపయోగించినప్పుడు, ఈ నియమాల ప్రకారం జీవించడం నడక నేర్చుకోవడం వంటి ప్రాథమికమైనదని మీరు అర్థం చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

**మన చేతి పుస్తకం యొక్క లక్ష్యాలు:**

**1. దేవుడు మన వివాహాజీవితానికి అవసరమైన సూత్రాలను ఉంచాడని మీకు చూపించడం,**

**2. ఈ సూత్రాలను మీరు అనుసరించుటకు, సాధనాలతో మరియు అన్వయాలతో మిమ్ములను సన్నద్ధం చేయడము**

**3. దేవునికి విధేయత చూపడం ద్వారా కలిగే క్షమాపణ, స్వస్థత మరియు ఐక్యతలో మీవివాహాజీవితాన్ని మరియు కుటుంబాన్ని నడిపించడం.**

క్రీస్తు శరీరం(సంఘము) యొక్క ముఖ్యమైన విభాగములనుగూర్చిన అవగాహన కల్పించడంలో కుటుంబ శిష్యత్వం పరిచర్యలు మీకు సహాయపడడాతాయి. ఇతరులను శిష్యులుగా చేయడంలో వైఫల్యముచెందుట అనేది నేడు వివాహాజీవితాలలో వైఫల్య గణాంకాలకు నేరుగా సంబంధముగా ఉంది. మరియు ఇది మనకు ఏ విధంగా తెలుసు? ఈరోజు నిరూపితమైన గణాంకాలలో మనం చూసిన, అనుభవించిన మరియు కనుగొన్న వాటి ద్వారా తెలుసుకున్నాము.

## ప్రక్రియ

ఈ అధ్యయనం ఐదు సంపుటాలుగా విభజించబడింది. మొదటి సంపుటితో ప్రారంభించి, ప్రతి సంపుటిని క్రమంలో కొనసాగించండి. మీ ఆసక్తిని రేకెత్తించే సంపుటికి లేదా విభాగానికి మీరు దాటివెళ్ళేలా మీరు శోధించబడవచ్చు. అయితే అటువంటి సూచన చెయ్యబడలేదు, ఎందుకంటే ప్రతి సంపుటి మరియు పాఠం ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, మీరు పురుషుడు లేదా స్త్రీ యొక్క సాహచర్యం అవసరాల మీద పట్టు సాధించాలానుకోవచ్చు, అయితే మీరు మీ జీవిత భాగస్వామి అవసరాలను దైవిక మార్గంలో సరిగ్గా తీర్చడానికి ముందు తప్పనిసరిగా నేర్చుకోవలసిన బైబిలు సూత్రాలు ఉన్నాయి. ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఒక పాఠాన్ని పూర్తి చేయడానికి

కృషి చేయండి. పట్టుదలతో రోజువారీ అధ్యయనాన్నిపూర్తిచేస్తూ, మీజీతాలను నిర్మించుకోవడం ఆత్మీయ విజయానికి కీలకం. ఈ సూత్రాలన్ని అనేకులజీవితాలలో ప్రయత్నించబడ్డాయి మరియు విజయవంతం అని నిరూపించబడ్డాయి. వాటిని నా స్వంత కుటుంబములోనూ మరియు అనేకుల ఆలోచనసభలలోను మరియు వివాహ తరగతులలోనూ, లెక్కలేనంత మంది మనుష్యుల జీవితాలలో మార్పును చూశాను. ఇది "వివాహజీవితానికి ఐదు సులభమైన దశలు" అనే చేతిపుస్తకం కాదు అని దయచేసి అర్థం చేసుకోండి. బైబిలు పరమైన శిష్యత్వం అనేది సవాలుతో కూడిన కార్యం. మరియు మీరు మీ వైఖరులు మరియు ప్రవర్తనలలో కొన్నింటిని మార్చుకుంటూ ఉండగా, దేవుని చిత్తము మీసంపూర్ణ సమర్పణను కోరుతుంది. ఈ ప్రక్రియకు మీ సమర్పణ, త్యాగం మరియు వినయం చాలా అవసరం.

## ప్రతి దినాన్ని ప్రారంభించడం

మీ రోజువారీ అధ్యయనాన్ని మీ దేవునితో గడిపిన సమయంగా చూడండి మరియు ఆయన తన వాక్యం ద్వారా మీతో మాట్లాడాలని ఆశించండి.

మీరు ఏవిభాగంలోనైనా మార్పు చెందాలి, మరియు మీరు నేర్చుకుంటున్న వాటిని అన్వయించుకోవడానికి మీకు తగిన శక్తిని ఇవ్వమని దేవుడిని అడుగుతూ, ప్రతి రోజును ప్రార్థనతో ప్రారంభించండి.

ఆలోచనా విధానం గల మనస్తత్వాన్ని కలిగి ఉండండి. ఈ పుస్తకాన్ని పూర్తి చేశామని చెప్పడానికి తొందరపడకండి. మీతో మాట్లాడటానికి దేవునికికూడా సమయం ఇవ్వండి మరియు మీరు నేర్చుకున్న వాటిని ధ్యానించండి.

**గమనించవలసిన సంగతులు**

ఈ అధ్యయనం ఒక నూతన ప్రాధాన్యత గలది, మరియు ఇందుకు అంకిత భావం గల సమయం అవసరం. పాఠాలు రోజువారీ ప్రాతిపదికన పూర్తిచేయాలి. మీరు ఒక రోజును కోల్పోయినట్లయితే, దానిని దాటవేయవద్దు, అయితే అన్ని పాఠాలను క్రమంగా పూర్తి చేయడానికి కృషి చేయండి.

వివాహజీవితము దేవునికి ముఖ్యమైనదని లేఖనము స్పష్టంగా చెపుతుంది. మీరు పాఠాలను పూర్తి చేయడంలో ఇబ్బంది పడుతున్నట్లయితే, మీ ప్రాధాన్యతలు మరియు ఇతర పనులను గురించి ప్రార్థించండి. అవసరమైతే ప్రార్థన కోసం జవాబుదారీ భాగస్వామి సహాయాన్ని తీసుకోండి.

ఈ ప్రయత్నంలో మీ జీవిత భాగస్వామి ముఖ్యమైనవారు అని జ్ఞాపకం ఉంచుకోండి. కలిసిగా గానీ లేదా విడిగా గానీ అధ్యయనం చేయండి, అయితే మీరు నేర్చుకున్న వాటిని ఎల్లప్పుడూ చర్చిస్తూ ఉండండి మరియు అవసరమైన ఏవైనా మార్పులను అమలు చేయడానికి ప్రార్థనాపూర్వకంగా సమర్పించుకొని ఉండండి. పాఠాలలో అందించబడిన మొత్తం సమాచారంలో మార్పు ఉండవచ్చు. మీరు ప్రతిదానిని పూర్తి చేసిన తరువాత, దేవునితో మీ సమయాన్ని ప్రణాళిక చేసుకోవడానికి మరియు దాని నుండి ఎక్కువ ప్రయోజనం పొందడానికి తదుపరి పాఠం కోసం ఎదురు చూడండి.

ఈచేతి పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానమివ్వడానికి మరియు మీ ఆలోచనలు మరియు ప్రార్థనలను నమోదు చేయడానికి చోటు ఇవ్వబడింది. మీరు ఈ చేతి పుస్తకమును డౌన్‌లోడ్ చేసి, ప్రింట్ చేసి ఉంటే, మీరు దీనిని మూడు-రింగుల లేక స్పైరల్ బైండింగ్ లో ఉంచండి, మరియు వ్యక్తిగత దినచర్య మరియు వివరణల కోసం అదనపు కాగితాలను చేర్చాలనీ మేము సూచిస్తున్నాము.

## లోతుగా తవ్వడం

ఈ విభాగం బోధించే అంశానికి సంబంధించిన లేఖనాలను చదవడానికి ఒక అవకాశాన్ని సూచిస్తుంది. బైబిలుతో మరియు వివాహానికి సంబంధించిన బైబిలు పరమైన సూత్రాలతో మరియు జీవిత భాగస్వామిగా మీ నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో అన్నవాటితో మీకు మరింత పరిచయం ఏర్పడుతుంది.

### వాస్తవ అంశం

ఇలాంటి పెట్టెలు బైబిలు నుండి పదాలు లేదా పదబంధాల నిర్వచనాలను అందిస్తాయి. మేము సుప్రసిద్ధమైన, వేదాంతపరంగా మంచి బైబిలు నిఘంటువులను మరియు స్పష్టత కోసం వ్యాఖ్యానాలను ఉపయోగించడానికి గొప్పజాగ్రత్త తీసుకున్నాము, సాధ్యమైనమేర రిఫరెన్సులు ఇచ్చాము. వీటిలో చాలా నిర్వచనాలు అనుబంధం

## స్వీయ పరీక్ష

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేస్తున్నప్పుడు, స్వీయ-పరిశీలన కోసం మరియు వ్యక్తిగత మెరుగుదలకు అవసరమయ్యే రంగాలను కనుగొనుటకు ఈ విభాగం సమయాన్ని ఇస్తుంది. ఆ మార్పులు చేయడానికి బలం మరియు జ్ఞానం కోసం, అంతర్దృష్టి, ఒప్పుకోలులను, మరియు ప్రార్థనలను ఒక జాబితా చేయడానికి స్థలం కేటాయించబడింది. శిష్యత్వం ప్రక్రియ యొక్క ఒక అంశం, వ్యక్తిగత జవాబుదారీతనం. మీరు మీ జీవిత భాగస్వామికి లేదా పిల్లలకు వ్యతిరేకంగా పాపం చేసినట్లు దేవుడు వెల్లడించినట్లయితే, మీ పాపాన్ని వారితో ఒప్పుకుని, క్షమించమని వారిని అడగండి. అలా చేయాలనీ వ్రాసుకోనప్పటికీ, దీనిని క్రమం తప్పకుండా సాధన చేయండి.

## కార్యాచరణ ప్రణాళిక

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేసిన తరువాత, కార్యాచరణ చేయాలని మరియు మీరు నేర్చుకున్న వాటిని మీ వివాహంలో అన్వయించమని సవాలు చేస్తుంది. నిజమైన శిష్యులుగా ఉండాలంటే మనం జ్ఞానంతో ఎదగాలని దేవుడు కోరుకోవడం మాత్రమే కాదు, మనం వాటి ప్రకారం జీవించాలని కూడా ఆయన కోరుతున్నాడని మనం అర్థం చేసుకోవాలి.

## అనుబంధ వనరులు

దయచేసి చేతిపుస్తకం చివరిలో ఉన్న అనుబంధాల యొక్క ప్రయోజనాన్ని పొందండి. అవి మీ ఎదుగుదల కోసం అక్కడ పొందుపరచబడిఉన్నాయి మరియు మేము వాటిని చేతిపుస్తకం అంతటా సూచిస్తున్నాము. మీరు ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, దయచేసి అనుబంధం ఎ: సమర్పణ పత్రాన్ని పూరించండి.

## నాయకుని మార్గదర్శి

నాయకుని మార్గదర్శి , FDM.worldలో ఉచిత పరిచర్యలు డౌన్‌లోడ్‌ల క్రింద అందుబాటులో ఉంది. మా వెబ్‌సైట్‌లోని అన్ని ముఖ్యమైన సంగతులు శిష్యత్వం మీద దృష్టిని నిలుపుతాయి. మరియు ఉచితంగా అందిస్తాయి.

# పాఠము 1

# బైబిలు పరమైన సాహచర్య అవసరాలు

ఈ ''వివాహము'' సిరీస్‌లోని ప్రతి సంపుటి దానికి ముందున్న సంపుటి ఆధారముగా రూపొందించబడింది. ఈ పుస్తకము కూడ మినహాయింపు కాదు. మీరు ఈ సందేశాన్ని లోతుగా అధ్యయనం చేయకముందు మునుపటి భావాల పట్ల దృఢమైన అవగాహన కలిగి ఉండటానికి ప్రతి పుస్తకమును అధ్యయనం చేయునట్లు నిశ్చయించుకోండి.

ఈ అధ్యయనాన్ని పురుషుడు లేదా భర్తయొక్క సాహచర్య అవసరాలతో మనము ప్రారంభించి, తరువాత స్త్రీ అవసరతల గురించి తెలుసుకోవడానికి ముందుకు వెళ్తాము. మనము ఇప్పటికే పరిచర్య అనే పదమును గురించి అది మన వివాహాజీవితాలకు ఏ విధంగా వర్తిస్తుంది అనే దానిని తెలుసుకొని ఉండియుండవచ్చు. జ్ఞాపకం ఉంచుకోండి, మనం మన గృహాలలో క్రీస్తు మనకు పరిచర్య చేసినట్లుగా మన జీవిత భాగస్వాములకు పరిచారకులుగా ఉండాలి. ఒకరికొకరు సాహచర్య అవసరాలను తీర్చడానికి దేవుడు ఇచ్చిన బాధ్యత ప్రేమను వ్యక్తపరచడానికి, దేవుణ్ణి మహిమపరచడానికి ఉద్దేశించిన ఒక పరిచర్యఇది.

మీరు మీ జీవితంలో దేవుని సత్యాలను మీజీవితాలకు అన్వయించుకోవడం నేర్చుకొనుచుండగా, మీఆలోచనలలోను ప్రవర్తనలో మార్పు చోటుచేసుకుంటుంది. ఇది దేవుని వాక్యానికి విధేయత చూపుటద్వారా కలిగే అద్భుతం, ఇది సులభం కాదు, అయితే ఎప్పుడూ నీతి ఫలాలనే ఇస్తుంది.  పరివర్తన రావాలంటే ముందు ఈ విధేయత ఉండాలి. మీరు ఒకరినొకరి అత్యవసరమైన అవసరాలను తీర్చబడుట మీరు కనుగొంటారు, అవన్నిఎంతగానో నెరవేర్చబడతాయి. మనము దేవుని వాక్యాన్ని చూసి ఆప్రకారము అనుసరించునప్పుడు మాత్రమే యేసు క్రీస్తుతో వ్యక్తిగత సంబంధాన్ని నిర్మించుటకు ధృడమైన పునాదిని నిర్వహించడానికి వాక్యమే ఏకైక ఆధారమని మీ పూర్ణ హృదయంతో విశ్వసించండి. దేవుని చిత్తాన్ని, ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి మనము దేవుని ఆశీర్వాదమును, శక్తిని పొందగల ఏకైక ప్రదేశమే ఈధ్యానము.

భార్యాభర్తలిద్దరికీ ఉమ్మడిగా ఉండే సాహచర్య అవసరం గురించి మనం ఇంతకుముందే నేర్చుకున్నాము, అది మన అత్యంత అవసరం, అదే ప్రేమ. 1 కొరింథీయులకు 13వ అధ్యాయములో ఒకరినొకరు ప్రేమించుకోవాలని దేవుడు కోరుకుంటున్న విధానాన్ని వివరించే అన్ని అంశాలను మీ మనస్సులో ఎప్పుడు తాజాగా ఉంచుకొనండి. మీకూ, మీ జీవిత భాగస్వామికీ మధ్య షరతులులేని ప్రేమను పెంపొందించుకోవడానికి మీరు ప్రయత్నిస్తున్నప్పుడు తరచుగా ఈ వాక్యభాగాన్ని వెదకుతూ ఉండండి.

**భర్తలకు గమనిక:** మీరు మీగృహానికి నాయకుడిగా, క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా మీ భార్యను ప్రేమించే బాధ్యత గలవారిగా, 1 కొరింథీయులు 13 వ అధ్యాయాన్ని బాగా నేర్చుకోండి. మీరు మీ భార్య పిల్లలకు, దేవునికీ, ఆయన సత్యానికీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## సాహచర్య అవసరాలు దేవుడిచ్చినవి

భార్యాభర్తలు మగవారిగాను ఆడవారిగాను ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన సాహచర్య అవసరాలు కలిగి ఉంటారు. ఈ అవసరాలు సార్వత్రికమైనవి, వీటిని దేవుడు మనలో అంతర్గతంగా ఉంచాడు, మరియు ఆ అవసరతలును ఒకరికొకరు పరిచర్య చేసుకోవడం ద్వారానే నెరవేర్చుకొనగలరు. వీటికి బైబిలు మాత్రమే సరైన సమాచారం ఇచ్చుటకుసిద్ధముగా ఉన్నది.

ఎఫెసీ పత్రికలో 5:22-23లో పురుషులకు సంబంధించిన ప్రత్యేక అవసరతలను గూర్చి మనము అధ్యయనాన్ని ప్రారంభిస్తున్నాము. పురుషులే మొదట ఎందుకు? ఎందుకనగా, సులభంగా చెప్పాలంటే పురుషుని సాహచర్య అవసరాలను ఏ విధంగా తీర్చాలనే దానిపై స్త్రీలకు సూచనలతో లేఖనం ఆక్రమంలో బోధిస్తున్నది.

మనము ఈ విషయాన్ని అధ్యయనం చేస్తున్నప్పుడు, దేవుడు వివాహబందాన్ని సృష్టించాడని, అలా చేయడం ద్వారా, వివాహజీవితములోని స్త్రీపురుషుల కోసం దేవుడు ఇప్పటికీ ఒక ప్రణాళికను, ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడని అంగీకరించండి. సాధారణ దృక్పథానికి విరుద్ధంగా (సాధారణంగా జనుల ఆలోచనలకు భిన్నంగా), మన స్వార్థపూరిత అంచనాలు, కోరికలను నెరవేర్చడానికి వివాహ వ్యవస్థ లేదు.

ఉదాహరణకు, కౌన్సెలింగ్ కోసం వచ్చు భార్యభర్తలు సాధారణంగా వారి సంబంధ బాంధవ్యంనుండి వారు పొందుకోలేకపోయిన జాబితాతో వస్తారు.అది వారిని ఎందుకు చాలా అసంతృప్తికి గురి చేసినదానితో ప్రారంభిస్తారు. మనలో చాలా మందికి దేవుని విధానములో ఒకరినొకరు ప్రేమించుకోవాలి అనే భావన లేకుండానే కుటుంబ జీవితాన్ని ప్రారంభిస్తారు. వివాహం అనేది ఒక మంచి విషయము, ఇది మనకు ప్రయోజనముకొరకు, ఆనందము కోసం దేవుడే స్థాపించాడు, అయితే ఇది ఆయన చిత్తమును, ఆయన ఉద్దేశాలను నెరవేర్చడానికి మనం కట్టుబడి ఉన్నప్పుడు మాత్రమే జరుగుతుంది.

చాలా మందికి ఈ పునాదిలాంటి సత్యం గురించి తెలియదు: దేవుడే వివాహానికి స్థాపకుడు, రూపకర్త. దేవునికి మహిమ తీసుకురావడమే మీ వివాహజీవితము యొక్క ముఖ్య ఉద్దేశాలలో ఒకటి అని మీకు తెలుసా? వివాహం గూర్చిన ఉద్దేశ్యమును, నిజమైన ప్రేమ యొక్క నిర్వచనము గురించి అపార్థాలు తరచుగా వైవాహిక జీవితంలో తీవ్ర అసంతృప్తికి, నిరాశకు మూలంగా వున్నాయి. ఈ సంబంధం కోసం దేవుడు రూపొందించిన సంపూర్ణ ఆశీర్వాదమును చాలామంది అనుభవించకపోవడానికి కారణం ఇదే. ఈ సమస్యలు చాలా వరకు వారి స్వార్థపూరిత దృక్పథం వల్ల వస్తున్నాయి. మనకుటుంబము దేవుని విధానములోనే నడవాలి, అలాచేయకపోతే ఖచ్చితంగా మనం అసంతృప్తిలోనే ఉంటాము, ఇందులో మినహాయింపులు లేవు.

## లోతుగా తవ్వుట

గొప్ప కాపరియైన క్రీస్తుతో మీకుగల సంబంధం ద్వారా దేవుడు మీలో ఒక గొప్పకార్యమును చేయగలడు. ఆ పని ఏమిటి, దాని లక్ష్యాలు ఏమిటి?

గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసు క్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్తప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగునుగాక. ఆమేన్. (హెబ్రీ 13:20-21)

యోహాను 17:17లో, యేసు తన శిష్యుల కోసం ఇలా ప్రార్థిస్తున్నాడు, "నీ సత్యముచేత వారిని పవిత్రపరచుము. నీ వాక్యమే సత్యము." పవిత్రపరచడము అంటే " పాపము నుండి పరిశుద్ధులుగా, ప్రత్యేక పరచినవారిగా చేయుట" అది దేవుని పట్ల భక్తిగల విశ్వాసజీవితములోనికి నడిపిస్తుంది. దేవుని చిత్త ప్రకారం దేనినైన నెరవేర్చుటకు దేవుని వాక్యం యొక్క ప్రాముఖ్యతను ఈ గ్రంథం చూపిస్తున్నది, మరోమాటలో ఏది ఒప్పు, తప్పు అని అంచనా వేయడానికి ఒక ప్రమాణంగా చూపుతుంది, ఇందులో మన వివాహజీవితాలలో మనం ఏ విధంగా ప్రవర్తించాలి అనేది కూడ ఉన్నది.

## స్వీయ పరీక్ష 1

మనం నేర్చుకున్నట్లుగా, విజయం బలమైన పునాది ద్వారానే కలుగుతుంది, అనగా దేవుని వాక్యముతో, ప్రార్థనలో సమయం గడుపుట ద్వారా యేసుతో ఏర్పడిన స్థిరమైన సంబంధం నుండి కలుగుచున్నది. దేవుని చిత్తాన్ని తెలుసుకోవడానికి, మన వివాహజీవితపరిచర్యలో విజయం సాధించడానికి శక్తిని, కృపను పొందేందుకు ఇదొక్కటే మార్గం. ఈ సమయంలో, మీరు మీ భక్తి జీవితాన్ని ఏ విధంగా వివరిస్తారు? అది స్థిరంగావుండుటకు దేవుని యెదుట మీబలహీనతలను ఒప్పుకోండి, దాన్ని సరిజేసుకోటానికి ఒక ప్రణాళికనుకూడా రూపొందించుకొనండి.

కొందరు ఆయనను తిరస్కరించినప్పటికీ, మరికొందరు క్రీస్తులో ఆయన(దేవుని) రక్షణ బహుమతిని అందుకున్నప్పటికీ దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి ప్రజలు ఇక్కడ భూమీద ఉన్నారు. ఇది విశ్వాసులకు కూడా వర్తించింది. మనము దేవుని హెచ్చరికలు అనుసరించ వచ్చు లేదా అవిధేయత చూపడం ఎంచుకోవచ్చు. అయినప్పటికీ, ఆనందము, ఆశీర్వాదము ఆయన యొద్ద నుండి మాత్రమే వస్తుందని మనము గ్రహిస్తే, మన జీవితంలోని అన్ని రంగాలలో మనము ప్రభువు వైపు చూడాల్సివున్నదన్నది అర్థవంతంగా ఉండదా? "నేను ఏమి చేయాలని నీవు అనుకుంటున్నావు?" మరియు మనము మన సొంత శక్తితో ఆయన చిత్తమును చేయలేము. అది ఏదైనా దానిని నెరవేర్చే శక్తిని దేవుడే ఇస్తానని ఆయన వాగ్దానం చేస్తున్నాడు.

**2** పేతురు **1:4** ఇలా చెపుతుంది, "ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను."
మీ గతంలో మీరు ఎంత మూర్ఖంగా లేదా స్వార్థపరులుగా వున్నా, దేవుడు వాటన్నింటినీ అధిగమించగలడు, అధిగమిస్తాడు. బైబిలు ఏదైనా చెప్పినప్పుడు మనం దానిని విశ్వసించనప్పుడు, మనం దేవుణ్ణి అబద్ధికునిగా చేస్తాము అని అర్థమిస్తున్నది.

భార్యాభర్తలుగా, మీలో ప్రతి ఒక్కరిపట్ల దేవుడు ఒక ప్రణాళికను, ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడు. ఆయన తన వాగ్దానాలతో మిమ్మల్ని ఆశీర్వదించడానికి మిమ్మల్ని తన వద్దకు పిలిచాడు, మీరు ఆయన వైపు, ఆయన వాక్యం వైపు చూసినప్పుడు, ఆయన మీకు మార్గనిర్దేశం చేస్తాడు, శక్తినికూడా ఇస్తాడు. యేసును మృతులలోనుండి లేపిన ఆసర్వశక్తిమంతమైన శక్తి, దేవుడు మీ నుండి కోరిన ప్రతిదాన్ని నెరవేర్చడానికి మీవద్దనే ఆదైవశక్తి అందుబాటులో ఉంది.

"ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను అధికారముకంటెను శక్తికంటెను ప్రభుత్వముకంటెను, ఈ యుగమునందుమాత్రమే. గాక రాబోవు యుగము నందును పేరుపొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వ మున కూర్చుండబెట్టుకొనియున్నాడు".(ఎఫేసి **1:19-20**).
క్రైస్తవ జంటలు కూడా నిస్సహాయతతో, నిరాశతో, ఆగ్రహంతో నిండిపోయి కౌన్సెలింగ్‌లోకి వస్తారు. దేవుని శక్తిని నిరాకరిస్తున్న స్వీయ జాలిలోకి జారిపోయామని వారు గ్రహించలేరు. దేవుడు తన సొంత పిల్లలను మోసం చేయడు.
ఆయన వారి విజయానికి కావలసిన అన్నింటినీ అందించాడు "తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున..." (**2** పేతురు **1:3**). సమస్య మనలోనే ఉంది. స్వార్థపూరితమైన, అజ్ఞాన దృక్పథం ఎప్పుడూ దేవుణ్ణి మహిమపరచదు, విజయాన్ని అందించలేదు.

**1997** నుండి విశ్వాసుల మధ్య విడాకుల శాతం, విశ్వాసముకు వెలుపల ఉన్న జంటల శాతముతో సమానంగా ఉందని తెలుసుకోవడానికి క్రైస్తవులు ఆశ్చర్యపోయారు. వైవాహిగా జీవితంలో ఫలభరితంగా ఉండుటకు దేవుడు మనకు జ్ఞానాన్ని, శక్తిని అందించగలడని, అందిస్తాడనే విశ్వాసాన్ని మనం పెంచుకోవాలి.
దేవుడు తన పిల్లలజీవితాలలో మహిమపరచబడాలని కోరుకుంటున్నాడు. ఆయన తనకు మహిమ తీసుకురావడానికి మనకు వివాహబంధాన్ని సృష్టించాడు. దేవుడు తన పిల్లలకు ఆశీర్వాదకరంగా, అయనను మహిమపరచడానికి వివాహాన్ని సృష్టించినట్లయితే, మరి తప్పు ఎక్కడ జరిగింది?

## సాహచర్యము నిర్వచించబడింది

వివాహంలో, ఇద్దరు వ్యక్తులు సహచరులుగా కలిసిపోతారు, ఇది మరొక వ్యక్తితోపొందే సంబంధంలోని సార్ధకతను, ఆనందము యొక్క సంభావ్యతను సూచిస్తుంది. చాలా మందికి తెలియని నిర్ఘాంత పరచే సత్యం, మన విజయం మనలోనుండి రాదు. నిజమైన నెరవేర్పు అనేది ఒకరికొకరు సాహచర్య అవసరాలను ఏ విధంగా తీర్చాలనే దానిపై దేవుని యొక్క నిర్దిష్ట నిబంధనలను తెలుసుకోవడము ద్వారా, అనుసరించడం ద్వారా మాత్రమే వస్తుంది, ఈసత్యము ఆయన వాక్యంలో మాత్రమే కనిపిస్తుంది.

**వాస్తవ అంశం**

సహచరుడు - మరొకరితో కలిసి ఉన్నవాడు లేదా సహవాసంలో ఉన్నవాడు; జీవిత భాగస్వామి, సహచరుడు, జీవిత భాగస్వామి లేదా కామ్రేడ్‌గా కొన్ని ప్రత్యేక సంబంధం యొక్క ఆసక్తి, కామ్రేడ్

## స్వీయ పరీక్ష 2

పై వాక్యముల గూర్చి మీకు కలిగిన ప్రస్తుత ఆలోచనలను వివరించండి. యదార్ధంగా చెప్పండి.

___

___

___

దేవుడు మనవివాహ వ్యవస్థను స్థాపించాడు, ఇది ప్రేమ మర్మాన్ని కనుగొనడానికి, గ్రహించడానికి కీలకమైనది. బైబిలు దేవుని వ్రాతపూర్వక సత్యానికి ఆధారం కాబట్టి, మనం వెదకుతున్న వివాహజీవితము యొక్క ఉద్దేశ్యమును అర్థం చేసుకోవడానికి, ఒకరినొకరి లోతైన అవసరాలను ఏ విధంగా తీర్చాలి అనే అవగాహన కోసం మనము ఆవాక్యములోకి చూస్తున్నాము.

**వాస్తవ అంశం**

సహాయకుడు-ఎజర్ (హీబ్రూ). ఇవ్వబడిన సహాయం లేదా సహాయం; సహాయం చేసే వ్యక్తులను సూచిస్తుంది: ఆదాము యొక్క సంపూర్ణమైన సహాయకురాలుగా సృష్టించబడిన స్త్రీ (ఆదికాండము 2:18, 20); ప్రభువును ఇశ్రాయేలీయుల సహాయముగా (హోషేయ 13:9) మరియు ఇశ్రాయేలు ప్రధాన సహాయకునిగా (నిర్గమకాండము 18:4; ద్వితీయోపదేశకాండము 33:7; కీర్తనలు 33:20; 115:9-11) సూచిస్తుంది. పోల్చదగినది-అతనికి తగినది, సహచరుడు

ఒక నిర్దిష్టమైన విషయంపై సిద్ధాంతాన్ని పరిశోధిస్తున్నప్పుడు, మొదటి నుండి ప్రారంభించడం చాలా ముఖ్యం, ఇది పాత నిబంధన యొక్క మొదటి పుస్తకమైన ఆదికాండము. మానవుడు దేవునిచే సృష్టించబడి, జీవాత్మను పొందిన తరువాత (ఆదికాండము 2:7), దేవుడు అతనిని ఏదేను తోటలో దానిని సేద్యపరచుటకు, కాపాడుటకు అందులో ఉంచాడు (15వ వచనం). దేవుడు, తాను ఆదాము అని పేరుపెట్టిన తన మనిషికి సాటియైన సహాయకురాలు లేడని గమనించి, అది తన దృష్టికి మంచిగా లేదని వెంటనే నిర్ణయించాడు. దేవుడు మిగతావన్నీ మంచిగా ఉన్నట్లు చూశాడు (ఆదికాండము 1:4, 10, 12, 18, 21, 25), అయితే ఆదాము ఒంటరిగా ఉండుట మాత్రము మంచిది కాదు అన్నాడు.

దేవుడు ఒకే సమయంలో ఆదాము హవ్వలను సృష్టించగలిగాడు, అయితే ఆదాముకు ఒక సహచరురాలు అవసరాన్ని గుర్తించాలాని ఆయన కోరుకున్నాడు, ఫలితంగా ఎక్కువ ఆశీర్వాదం, స్త్రీ పట్ల ప్రశంసలకు దారితీశాయి. సామెతలు 18:22 ఇలా చెపుతుంది, ''భార్య దొరికిన వానికి మేలు దొరికెను అట్టివాడు యెహోవా వలన అనుగ్రహము పొందిన వాడు.''

మరియు దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయ మును వానికోసం చేయుదుననుకొనెను''.(ఆదికాండము 2 :18).
ఆదికాండములోని ఈ వాక్యమును గురించి ఒక రచయిత ఇలా వ్యాఖ్యానించాడు :

దేవుడు ఆదాము కోసం భార్యను ఏర్పాటుచేయుట అనేది మనిషికి ఏది మంచిదో అది దేవునికి తెలుసుననడానికి ఒక ఖచ్చితమైన ఉదాహరణ. ఒంటరితనం స్థానంలోకి సహవాసం వచ్చింది. అయితే, సహవాసం సంతృప్తికరంగా ఉండాలంటే, వివాహంలో ఏకత్వం ఉండాలి (ఆదికాండము 1:26-27; 2:18). స్వార్థ-కేంద్రీకృతమైన జీవనం ఏకత్వాన్ని, సాహచర్యమునుకూడా నాశనం చేస్తుంది.

భార్యాభర్తలు ఇద్దరూ దేవుడేర్పరచిన మాదిరిని, ఒకరికొకరి సాహచర్య అవసరాలను తీర్చడం యొక్క ప్రాముఖ్యతను స్వీకరించాలి. ఇది వివాహజీవితమును స్థాపించుటలో మీకొరకైన దేవుని మొదటి అడుగు. దేవుడు మీసృష్టికర్తైతే, ఆయన మిమ్మలను ఎరుగునా? మరియు మీకు ఏది ఉత్తమమో ఆయనకు తెలియదా?

మనకు ఏది కావాలో, ఏది అవసరమో అన్నది మనకు మనమే కనుగొనడం, దానిలో తృప్తి పడటం అన్నది కేవలము మూర్ఖత్వం. మనము సహజంగా మనకు మనమే పురికోల్పుకుంటాము, మనకు సమాచారం చాలావరకు దేవుని వాక్యానికి వ్యతిరేకమైన లోకజ్ఞానము నుండి వచ్చింది. మనము బైబిలును మన మూలంగా గ్రంధంగా చూడాలి. దేవుడే మన సృష్టికర్త, మన ప్రత్యేక సాహచర్య అవసరాలు ఏమిటి? వాటిని ఏ విధంగా తీరచాలాన్నది ఆయన మాత్రమే మనకు వివరించగలడు, ఆయన మాత్రమే నమ్మదగిన వాడు.

## మన అవసరాలు ఏమైె ఉన్నాయో దేవుడే వాటిని నిర్వచిస్తాడు

మనము ఆదికాండములో నేర్చుకున్నట్లుగా, పురుషులు, స్త్రీలు సహచరులుగా రూపొందించబడ్డారు, అయితే వివాహ సంబంధంలో వారికి ఒక్కొక్కరికి విభిన్నమైన పాత్ర ఉన్నది. భార్యాభర్తలుగా మనము ఒకరినొకరు ఏది ఇవ్వాలో ఏది స్వీకరించాలో దేవుడు మనకోసం రూపకల్పన చేసినది ఆయన మాత్రమే చెప్పగలడు. మనకు ఏమి అవసరమో ఆయనకు తెలుసు.
కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.(ఫిలిప్పి 4 :19). మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును (మత్తయి 6:8)

దేవునికి మన అవసరాలు తెలుసు, వాటిని అందజేస్తాడు, అయితే ఆయన ఇష్టానికి వ్యతిరేఖించుటకు లేదా అనుసరించుటకు స్వేచ్ఛను కూడా మనకు ఇచ్చాడు. ఆయన వాగ్దానాలను వెలుగులో ఉంచుకొని, దేవుని ప్రణాళికను తిరస్కరించి, మన వైవాహిక జీవితాలలో ఆశీర్వాదం పొందడంలో విఫలమవడం సమంజసమా?

''దేవుడు ప్రేమా స్వరూపి'' అని బైబిలు చెపుతుంది (1 యోహాను 4:16), ఇంకా నిర్దిష్టంగా, దీనర్థం దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు, మీ జీవిత భాగస్వామి మీకు అవసరమైన తోడుగా మారాలని ఆయన కోరుకుంటున్నాడు. దేవుడు మీ జీవిత భాగస్వామిని ఎంతగా ప్రేమిస్తున్నాడంటే, మీరు వారికి అవసరమైన వాటిని తీర్చే వ్యక్తిగా ఉండాలని ఆయన కోరుకుంటున్నాడు. దేవుడు మిమ్మల్ని రూపొందించిన ఉద్దేశమునకు తగిన సహచరుడిగా మార్చగలుగుటకు సిద్ధంగాను, ఇష్టముగాను మరియు సామర్థ్యము గలవాడుగా ఉన్నాడు.

దేవుడు భార్యను తన భర్త కోరకు, అతని ప్రత్యేక వ్యక్తిత్వమునకు అవసరాలకు అనుగుణంగా ఉండాలని కోరుకుంటూనే తోడుగా ఉండుటకు నడిపించగలడు. దానిని పాడు చేయగలది ఆమె మాత్రమే, అతను కాదు. అదేరీతిగా భర్తకు కూడా అలాగే వర్తిస్తుంది. జరుగుతుంది. దేవుడు వారిద్దరిని సృష్టించి, వారి యొక్క ప్రత్యేకమైన సాహచర్య అవసరాలను ఉంచాడు.

దేవుడు ఇలా అంటున్నాడు, ''నేను మీ జీవిత భాగస్వామిని ఎంతగానో ప్రేమిస్తున్నాను, మరియు నా కృపను మీలో కుమ్మరించాలానీ, మిమ్మల్ని పురుషుడిగా (లేదా స్త్రీ) మరియు భర్త (లేదా భార్య)గా  మీ జీవిత భాగస్వామి యొక్క సాహచర్య అవసరాలను మీరు తీర్చునట్లు మార్చాలని నేను కోరుకుంటున్నాను.'' అయితే దానిని కలవరపరచేది మీరు మాత్రమే. మీరు నమ్ముతారా? కాకపోతే, మీరు దేనిని నమ్మాలనుకుంటున్నారు?

దేవుడు స్పష్టంగా నిర్వచించిన సత్యానికి వ్యతిరేకంగా అనేక తత్వాలు, ప్రతికూల దయ్యాల శక్తులు వస్తాయి కాబట్టి మనం ఈ ఆత్మీయ అంశాలలో నిరంతరం సవాలు చేయబడాలి, పరిక్షించుకోవాలి. దేవుడు మన కోసం రూపొందించిన వాటిని చూడక, లోకసంబందమైన దృక్కోణం నుండి మన వైఫల్యాలను చూచినప్పుడు మనం సందేహం, భయానికి లోనవుతాము.

నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మక ముంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును. (సామెతలు 3:5-6)

ఇది సర్వశక్తిమంతుడైన దేవుని వాగ్దానం. మనము వినయంతో దేవుని వాక్యమును దిశానిర్దేశం కోసం ఆశ్రయించినప్పుడు, మనము స్వభావసిద్ధంగా పాపము వైపు, స్వార్థం పట్ల మనము సహజంగా మొగ్గు చూపుతామని దేవునికి తెలుసు, అయినప్పటికి ఆయన మనల్ని ఇంకా ప్రేమిస్తున్నాడు. సందేహాస్పదంగా ఉండటం సాధారణమైనది, కానీ దేవుని మార్గాలు మన మార్గాలు కాదని గుర్తించి, జీవితానికి అవసరమైన సత్యాన్ని ఆయన మాత్రమే అందిస్తున్నాడని ధృవీకరిద్దాం.

నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు
ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.(యెషయా 55:8-9)

ఈ గ్రంథం గొప్ప నిశ్చయమైన అభిప్రాయం తీసుకురావాలి. మన సొంత మార్గాలను మనము నమ్మలేము, మన వివాహ బంధం గురించి లేదా మన జీవిత భాగస్వామికి ఏది ఉత్తమమైనదనే దాని గురించి గాని, మనము అనుకునేదాన్ని గాని, భావోద్వేగాలను గాని నమ్మలేము. గ్రాండ్ కాన్యన్‌కి (ఒక గొప్ప లోయ ప్రాంతం) ఒకవైపు దేవుడు నిలబడినట్లుగా, మరోవైపు మీరు ఉన్నట్లుగా ఉంటుంది. ఆయన ఆలోచనలకు మీ ఆలోచనలు చాలా దూరంగా ఉన్నాయి.

వైవాహిక జీవితం గురించి దేవుని అవగాహనకు, మనిషి అవగాహనకు మధ్య చాలాతేడా ఉంది. కాబట్టి మనము దేవుని జ్ఞానాన్ని పొందుకోవడం చాలా ముఖ్యం. మన హృదయాలు పాపభరితమైనవని కూడా మనం అంగీకరించాలి, మనల్ని శుద్ధి చేయడానికి దేవుడు మనకు కావాలి.

హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు? ఒకని ప్రవర్తనను బట్టి వాని క్రియల ఫలముచొప్పున ప్రతి కారము చేయుటకు యెహోవా అను నేను హృదయమును పరిశోధించువాడను, అంతరింద్రియములను పరీక్షించువాడను.(యిర్మియా 17:9-10)

దీనర్థం, "సరే, ప్రియతమా, ఇది నీవు నా కోసం చేయాలని నేను కోరుకుంటున్నాను, అప్పుడు నేను సంతోషంగా ఉంటాను" అని మనం చెప్పలేము. అలా మనల్ని మనం మోసం చేసుకుంటాం. ఒక జంట కౌన్సెలింగ్‌కు వచ్చారు, భార్య తన భర్త నుంచి ఆశించే ఒక పెద్ద చిట్టా తీసుకు వచ్చింది. ఆ పనులన్నీ భర్త చేస్తే సంతోషిస్తానని అనుకుంది.

మంచి ఉద్దేశం ఉన్న ఆ స్త్రీకి దేవుని వాక్యంలోని దృక్పథం అర్థం కాలేదు. మన సంతోషం మన జీవిత భాగస్వాముల నుండి రాదు. వచ్చిదని మనము నమ్మినట్లైతే మోసపోయాము, ఈ విధంగా సంతోషం, సంతృప్తి ఎప్పటికీ పొందలేము. దానిని కనుగొనే ఏకైక మార్గం దేవునికి లొంగిపోవడమే, మన జీవిత భాగస్వాముల కోసం దేవుని చిత్తం చేయడము. ఆరీతిగా దేవుడు వివాహాన్ని రూపొందించాడు.

వివాహ సంబంధం విషయమైన దేవుని చిత్తం గురించి తెలియకపోవడం ఇక్కడ భార్య సమస్య, అయితే మనము అజ్ఞానంగా ఉండాలని దేవుడు కోరుకోట్లేదు. ఆయన తన వాక్యంలో మనకు కావాల్సిన సమాచారమంతా ఇచ్చాడు. స్తుతించదగినది, ఆమె దేవుని దిద్దుబాటును స్వీకరించడానికి అంగీకరించదగినది.

చాలా మంది పురుషులూ అదే తప్పు చేస్తారు. వారు తమ భార్యల విషయము స్వార్థపూరిత అంచనాలను పెట్టుకొని, దీని ఫలితంగా వారు క్రోధస్వభావంతో వ్యవహరించడం, దూషించడం, ఒంటరిగా మరియు కోపంగా మారడం లేదా గృహం వెలుపల కార్యకలాపాలకు తమను తాము నిమగ్నం చేసుకోవడం వంటివి చేస్తారు.

పురుషులారా, మీ ప్రత్యేక సాహచర్య అవసరాలు ఏమిటో, దేవుడు ఈ అవసరాలను మీలో ఏ విధంగా ఉంచాడో, మీ భార్య ఆ అవసరాలను ఏ విధంగా తీర్చగలదో మీరు నేర్చుకోబోతున్నారు. మీరు మీ భార్య పనితీరును అంచనా వేయకుండా, సహనంతో, క్షమించడము, ప్రోత్సహించడము మరియు ఏ విధంగా కలిసి పని చేయాలో కూడా నేర్చుకుంటారు. ఆమె ప్రత్యేక అవసరాలను తీర్చడము కూడా మీ బాధ్యత అని జ్ఞాపకం ఉంచుకోండి. ఇది ఒక సవాలు లాగా ఉందా? ఇది నిజమైన పనా? అవును. అయితే పరిస్థితిని మనం "జయం-జయం" అని పిలుస్తాము.

## స్వీయ పరీక్ష 3

మీ జీవిత భాగస్వామిపై మీరు ఉంచుకున్న అంచనాల జాబితాను వ్రాయండి. ప్రభువు ముందు దానిని పెట్టండి, ఏదైనా చెడు ప్రవర్తన ఉంటే ఒప్పుకోండి, మార్పు కోసం సమర్పణా ప్రార్థన కాగితము మీద రాయండి. మీరు ఏవిషయములో మార్చుకోవాలనుకుంటున్నారో మీ జీవిత భాగస్వామికి తెలియజేయడానికి సరైన, దైవిక మార్గాల గురించి ఆలోచించండి.

---

---

---

## లోతుగా తవ్వు

యేసు "యెడల" అని చెపుతున్నాడు, ఆయన తనను తాను ఉదాహరణగా సుచిస్తున్నాడు. ఈ వాక్యభాగములలో, ఆయన మిమ్మల్ని ఏమి చేయమని అడుగుతున్నాడో, మీ జీవితంలో దాని ఫలితం ఏ విధంగా ఉంటుందో కనుగొనండి.

---

---

---

నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు. మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను.(యోహాను15:10-11 )

---

---

---

ఇదివరకు మీరేమియు నా పేరట అడుగలేదు; మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరకును.(యోహాను16:24).

అనేక మంది దంపతులు, ఇరవై సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం కలిసి ఉన్నప్పటికీ, ఇప్పటికీ వారి సొంత అవగాహన ప్రకారమే జీవిస్తున్నారు, క్రైస్తవులు సహా, వారు ఎందుకు తమలో ఒక వెలితి ఉన్నట్లు, ఎవరితో కలవకుండా, నిరాశతో, వారి వివాహాలు దేవుని ఉద్దేశమునకు పోలిక లేనివారిగా వుంటారో ఆశ్చర్యపోతారు.

కాలక్రమేణ , చాలా మంది తమకు సంతోషాన్ని కలిగించే వాటిని వేరే చోట కనుగొనగలరనే సాధారణమైన మోసాన్ని అనుసరిస్తూ విడిపోయారు, వారు తమ విఫలమైన ఆలోచనలను తమతో తీసుకెళ్లారు. వారు కొత్త సంబంధాన్ని దృఢ నిశ్చయంతో కొంతకాలం కొనసాగించవచ్చు, తిరిగి ప్రయత్నించలేనంతగా అలసిపోయి లేదా "అనేక అక్రమ సంబంధాలను కొనసాగించడం" ద్వారా విధ్వంసపు మార్గాన్ని ప్రారంభించవచ్చు.

ఇంగ్లీషు భాషలోని ది న్యూ లివింగ్ ట్రాన్స్లేషన్ ప్రకారము యిర్మియా 17:9 లో హృదయం ''మోసపూరితమైనది . . . మరియు నిర్విరామంగా చెడ్డది'' అని ఉన్నది, దీని అర్థము... మీకు కావలసిన దాని కోసం మీరు బయటకు వెళ్లి నిజమైన ఆనందాన్ని పొందలేరు. ఇది ప్రయోజనము లేని వెదకులాట. భార్యాభర్తలారా, మనం దేవుని వైపు చూడాలి. ఆయన మనల్ని సృష్టించాడు, మనము సంబంధంలో ఉండేలా రూపొందించాడు. ఆయన నమ్మదగినవాడు, సర్వశక్తిమంతుడు, ఆయన అబద్ధమాడువాడు కాదు.
క్రైస్తవులారా జాగ్రత్త వహించండి, ఎందుకంటే సంఘానికి కూడా లోకసంబంధమైన మనస్తత్వం సోకింది, కొన్నిసార్లు వివాహం గురించి లోకసంబంధమైన బోధ, వివాహమును గూర్చిన సిద్ధాంతంతో నిండి యుంటుంది. ''క్రైస్తవ'' సలహాదారులు కూడా లేఖనాల ఆధారంగా మార్గదర్శకత్వాన్ని ఇవ్వడం లేరు. సంఘం దేవుని వ్రాతపూర్వకమైన వాక్యాన్ని ఒక అనుసరించేదీపిక అని తలంచక, వాక్యాన్ని అనుసరించనప్పుడు, దాని పర్యవసానంగా వారి ప్రజల జీవితాలలో కుటుంబాలలో వైఫల్యం ఏర్పడుతుంది.

**లోకసంబంధమైన తత్వాల గురించి దేవుని వాక్యం ఏమి చెపుతుంది?**

ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచార ము ను, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.(కొలస్సి2:8)

బైబిలు జ్ఞానవ్యాఖ్యానం కొలస్సీ పత్రికలోని ఈ వచనానికి సంబంధించి కొన్ని అద్భుతమైన పరిశీలనలు చేసింది:
(2 కొరింథీ 10:5). కొలొస్సేలోని నిర్దిష్టమైన తప్పుడు తత్వశాస్త్రం, "మోసపూరితం" మరియు మానవ సంప్రదాయం ఆధారంగా (ఉన్నవి) . . . క్రీస్తు ఆధారంగా కాకుండా. నిజమైన క్రైస్తవ తత్వశాస్త్రం "ప్రతి ఆలోచనను క్రీస్తుకు విధేయత చూపేలా లోపరచుకుంటుంది" (2 కొరింథీ. 10:5). తత్వశాస్త్రం అనగా జ్ఞానము కొరకైన ప్రేమ, అయితే ఎవరైనా క్రీస్తుకు సంబంధించని జ్ఞానాన్ని ప్రేమిస్తే (సకల జ్ఞానము యొక్క మొత్తం, కొలస్సీ 2:3), అతడు వట్టి విగ్రహాన్ని ప్రేమిస్తున్నట్టే, అలాంటి వ్యక్తి "ఎల్లప్పుడూ నేర్చుకుంటూ ఉంటాడు, అయితే సత్యాన్ని ఎప్పటికీ గుర్తించలేడు" (2 తిమోతి 3:7). ఈ రకమైన తత్వశాస్త్రం లోకము యొక్క మూల సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. (స్టోయిచీయా, (గ్రీకు

పదము), "ఎలిమెంటరీ ప్రిన్సిపల్స (మూల సూత్రాలు)" లేదా "ఎలిమెంటరీ స్పిరిట్స్ (మూల ఆత్మలు)" కొలస్సీ 2:20; గలతి 4:3, 9). ఇది అటువంటి తప్పుడు మత విశ్వాసాలను ప్రేరేపించే దుష్ట ఆత్మలను సూచిస్తుంది, క్రీస్తు వీరిపై విజయం సాధించాడు ( 2 కోరింథీ. 4:3-4; ఎఫెసి 6:11-12). అటువంటి తత్వశాస్త్రం దయ్యపు సంబంధమైనది, లోకసంబంధమైనది, దైవికమైనది లేదా క్రీస్తు వంటిది కాదు. విశ్వాసులు జాగ్రత్తగా ఉండకపోతే, అలాంటి తత్వశాస్త్రం వారిని చిక్కించుకొని "బందీలుగా" తీసుకు వెళుతుంది.

మీ వివాహము గూర్చి మీకు ఏమని అనిపిస్తుంది? శూన్యంగా, నిరుత్సాహంగా, నిస్సహాయంగా ఉందా? మీ ఆలోచనలను వ్రాయండి.

___

___

___

వైఫల్యానికి సాధారణంగా రెండు కారణాలు ఉన్నాయి. ఐతే దేవుని వాక్యం ఏమి చెపుతుందో మీకు తెలుసు, అయితే మీరు దానికి అవిధేయత చూపాలని నిర్ణయించుకున్నారు, లేదా మీకు దేవుని వాక్యం గురించి తెలియక ఆయన ఆశీర్వాదాలను కోల్పోతున్నారు. వివాహం గురించి బైబిలు ఏమి చెపుతుందో క్రైస్తవులకు తెలియకపోవడం కారణంగా చాలా సమస్యలు తలెత్తుతాయి. బలహీనమైన విశ్వాసపు పునాది గలవారిని, జ్ఞానం లేని వారిని శత్రువు, మరియు ఈలోకము సులభంగా తిప్పికొట్టవచ్చు. అందుకే శిష్యత్వం అనేది చాలా ముఖ్యమైనది.

మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయో పాయములచేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక. (ఎఫెసి 4:14)

మనిషికి సిద్ధాంతపు గాలి, లేదా బోధన గాలి వీచినప్పుడు, బైబిలు ఏమి చెపుతుందో మనము బాగా తెలుసుకొని ఉండుట మంచిది. వివాహానికి సంబంధించిన దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడంలో మనం ఇకపై పిల్లలుగా కాక, పరిణత చెందిన వారిగా ఉండాలి.

# పాఠం 2

# పురుషుల అవసరాలు

మన అధ్యయనం పూర్తిగా దేవుని గ్రంథం మీద ఆధారపడి ఉంటుంది. ఎఫెసీయులు 5:21-33లో, భార్యాభర్తలుగా మనకున్న ప్రత్యేకమైన సాహచర్య అవసరాలపై స్పష్టమైన బోధనలను మనం కనుగొంటాము. మనం ప్రారంభించుచుండగా, యేసు మనలో నివసించుటకు, బోధించుటకు సర్వసత్యములోకి నడిపించుటకు పంపిన పరిశుద్ధాత్మ స్వరానికి విధేయత చూపుట ద్వారా ప్రతిస్పందించడం ద్వారా విజయం వచ్చిదని మనము జ్ఞాపకం ఉంచుకొందాము.

మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మ పూర్ణులైయుండుడి.(ఎఫెసి 5:18)
ఒక ప్రముఖ క్రైస్తవ రచయిత పరిశుద్దాత్మ గురించి ఇలా వ్రాశాడు:
ఆత్మ పూర్ణులైయుండుడి. ఒక విశ్వాసి తనను తాను నియంత్రించుకొనుటకు బదులుగా పరిశుద్ధాత్మ చేత నియంత్రించబడతాడు. మరియు క్రీస్తునే మన హృదయములో నింపే విషయమై పరిశుద్ధాత్మ దేవుడున్నాడు (కొలస్సీ 3:15). అదేరీతిగా సంబంధ బాంధవ్యంలో కూడ, విశ్వాసి ప్రభువుకు లొంగిపోయినట్లయితే, ఆయన చేత నియంత్రించబడి, విశ్వాసి ఎక్కువగా ఆత్మఫలమును కనపరుచగలడు. (గలతీ 5:22-23)

"విశ్వాసి ప్రభువుకు సమర్పించుకొన్న రీతిగా" అనే సూత్రం మన విజయము పొందుటకు ఒక షరతుగా ఉన్నట్లు ఇక్కడ కూడా మనం చూస్తాము. ఆయనే మన బలమైన పునాది, మరియు ఆయన శక్తి ద్వారానే మనం ఆత్మ ఫలాన్ని చూపగలము, దేవుని చిత్తాన్ని నెరవేర్చగలము.

## ఒకరికొకరు లోబడడం

ఎఫెసీ పత్రిక 5:21లో, "దేవుని యందు భయభక్తులతో ఒకరికొకరు లోబడాలి" అని దేవుడు చెపుతున్నాడు. మనం దీన్ని ముందుగా గ్రహించాలాని దేవుడు ఎందుకు కోరుకుంటున్నాడు? ఎందుకంటే మనం స్వార్థం, పోటీతత్వం మరియు ఒకరిపై ఒకరు ఆధిపత్యం చెలాయించాలానే కోరికతో పోరాడతామని ఆయనకు తెలుసు. మరియు ఇది చిన్న విషయమైతే కాదు, అవునా?
స్త్రీలు కూడా చేస్తారు. అవ్వ పండు తినిన తరువాత ఆమె మీదకు వచ్చిన శాపం ఆమె భర్తకు దేవుడు ఇచ్చిన అధికారాన్ని తన చేతికి తీసుకోవాలనే కోరికతో పోరాడవలసి వచ్చింది (ఆదికాండము 3:16).

మంచి చెడుల జ్ఞానమిచ్చు ఆ వృక్షఫలాన్ని తినడానికి వారి ఇష్టాన్ని స్వేచ్ఛగా ఉపయోగించడం ద్వారా స్త్రీ పురుషుడు దేవునికి అవిధేయత చూపిన తరువాత, వారు తిరుగుబాటు యొక్క పరిణామాలను అనుభవించారు. పతనమైన తరువాత వచ్చే శాపాలు ఆదికాండము 3:16–19 లో వ్రాయబడ్డాయి.

“ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను.” (ఆదికాండము 3:16)

ఆదికాండము 3:16లోని కోరిక అనే పదానికి, ఆదికాండము 4:7లో పదానికి, ఆధిపత్యం చేయాలనే కోరిక అని అర్థం. పురుషుడికి తన భార్యపై అధికారన్ని దేవుడు ఇచ్చాడు, అయినప్పటికీ ఆమె తన భర్త నాయకత్వానికి విధేయత చూపుటకు శారిరసంబంధమైన కోరికను కూడా కలిగి ఉండేందుకు పోరాడుతుంది.

## ప్రతి విశ్వాసి

సహజంగానే తమ భర్తలపై ఆధిపత్యం చెలాయించాలని, వారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని కోరుకుంటూ విధేయత చూపుటకు కష్టపడే స్త్రీలకు, దేవుడు తన చిత్తానికి విధేయత చూపుటకు కృపను, శక్తిని మీకు ఇవ్వగలడు, ఇస్తాడు. ఎఫెసీ పత్రిక “దేవునియందు భయభక్తులతో ఒకరికొకరు లోబడుట” అని స్పష్టముగా చెప్పుచున్నది. ఆ వచనం “ఆత్మతో నిండిన ప్రతి క్రైస్తవుడు వినయం, విధేయతతో ఉండాలని స్పష్టంగా ప్రకటిస్తోంది.

మన సంబంధాలకు ఇదే పునాది; ఏ విశ్వాసి కూడా ఇతర విశ్వాసుల కంటే స్వాభావికంగా గొప్పవాడు కాదు. దేవుని యెదుట మన స్థానములో, మనము అన్ని విధాలుగా సమానము (గలతీ 3:28).” దేవుడు మనలను సమాన విలువతో పరిగణిస్తాడని ఈ వచనం స్పష్టంగా చెపుతున్నది. పురుషుడు గాని స్త్రీ గాని మరొకరి కంటే ఎక్కువ తక్కువ ప్రాముఖ్యత గలవారు కాదు.

“దేవుని యందు భయముతో” అనేది కూడ ఒకరికొకరు ఇవ్వడానికి, ఒకరి సాహచర్య అవసరాలను ప్రభువుకు తీర్చినట్లుగా తీర్చుటకు, మన కోరిక, సమర్పణ కలిగి యుండుటకు ఒక పునాది యైయున్నది.

యెహోవాయందు భయభక్తులు గలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము పరిశుద్ధ దేవునిగూర్చిన తెలివియే వివేచనకు ఆధా రము.(సామెతలు 9:10)

మన జీవిత భాగస్వామి యొక్క అవసరతలు దేవునికి మన అవసరాలు ఎంత ముఖ్యమో అంతే ముఖ్యమని మనం గ్రహించాలి. దేవుని స్వరము ఇలా చెపుతున్నదని ఉహించుకోండి- “మీ స్వంత ప్రత్యేకమైన సాహచర్య అవసరతలను నేను మీకు చూపించే ముందు, మీ జీవిత భాగస్వామి యొక్క అవసరతలు తీర్చడం మీ బాధ్యత అని గ్రహించాలాని నేను కోరుకుంటున్నాను”. దేవుని దృష్టిలో, మరొకరి అవసరాలను తీర్చడం మన బాధ్యత. ఇదే ప్రేమ – ఇదే దేవుని మార్గం. ప్రేమంటే ఇదే.

ఎఫెసీ పత్రిక 5:21 దేవునికి విధేయతగా బాగస్వామికి లొంగిపోవాలనే సవాలును మనలో ప్రతి ఒక్కరికి అందిస్తుంది. దేవుడు మనల్ని భార్యాభర్తలుగా పిలిచి, ప్రేమపూర్వకమైన క్రియలు చేయుటలోని ఇష్టతను ఇది సూచిస్తున్నది. ఇది మనకు ఏ విధంగా అనిపిస్తున్నది అన్నదానికి సంబంధం లేకుండా ఆయన చిత్తానికి లోబడి ఉండుటయే ప్రాముఖ్యం. దేవుడు మన జీవిత భాగస్వాములను ఆత్మీయంగా

పదును పెట్టడానికి, ఆశీర్వదించడానికి మాత్రమే మనల్ని ఉపయోగించుకొనట్లేదు, అయితే ఆయన మన విధేయతను తన కుమారుడైన యేసుక్రీస్తు యొక్క సారుప్యంలోనికి మార్చడానికి ఉపయోగిస్తాడు, ఇదే ప్రతి విశ్వాసిపట్ల ఆయన చిత్తం.

**శిష్యునిగా ఉండుట యొక్క నిర్వచనం ఇదే:** దేవుడు మనలను తన స్వరూపంలోకి మార్చుతుండగా క్రీస్తును అనుసరించాలానేది మన గొప్ప కోరిక. మీరు క్రైస్తవుడవైయుండవచ్చు, అయితే ఒక శిష్యుడు దేవుడు తన ముందు ఉంచిన దానికి విధేయత చూపాలని నిశ్చయించుకుంటాడు.

కౌన్సెలింగ్‌లో చాలా మందికి దేవుని చిత్తాన్ని చేయాలనే కోరిక ఉండదు. వారు తమ బాధ్యతను చేయరు, లేదా స్పష్టమైన దిశను అనుసరించరు. అయితే ఇక్కడ మంత్రదండమేమి లేదు, మీరు విధేయతతో చేయమన్నాడు దేవుడు, పిలిచిన దానిని దేవుడు అద్భుతం ద్వారా చేయగలడు. మీరు లొంగిపోయి, ''సరే, దేవా, నన్ను నేను నిజంగా పరీక్షించుకోవాలనుకుంటున్నాను, నేను నీ ఇష్టాన్ని నెరవేరుస్తున్నానో లేదో చూడటానికి మరియు నేను కట్టుబడి ఉండాలనుకుంటున్నాను'' అని చెప్పే వరకు మీ వివాహజీవితము ఎప్పటికీ మారదు.

పరస్పర సహకారం ఉత్తమం, అయితే మనం ఎల్లప్పుడూ దేవునిపై దృష్టి పెట్టాలి, మన జీవిత భాగస్వాములపై కాదు. మీ సొంత విధేయతకు మీరే బాధ్యత వహిస్తారు, మీ జీవిత భాగస్వామికి కాదు. ఒక జీవిత భాగస్వామి మరొకరి మార్పు కోసం ఎక్కువ అంకితభావంతో ఉండటము అసాధారణం కాదు.

అనేక సార్లు జీవిత భాగస్వామి దేవునికి లోబడాలని నిశ్చయించుకున్నారు, అయితే అది మరొకరు మంచిగా మారుటకు దారితీసింది. ఆ నిర్ణయం ఎవరైనా తీసుకోవచ్చు. మన భాధ్యతలు మనము నెరవేర్చడానికి దేవుని ప్రేరణ అవసరము. తద్వార దేవునిని సంతోషపెట్టాలి, మనల్ని మనమే కాదు.

## లోతుగా తవ్వు

యేసు ప్రభువుకు మరియు తండ్రికి మధ్య ఉన్న సంబంధం మన వలే ఏ విధంగా ఉంది? అలాంటి సంబంధాన్ని కలిగియుండుటకు యేసు ఏమి చేశాడు? అది మీ జీవితానికి ఏ విధంగా వర్తిస్తుంది?

నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని చెప్పెను.(యోహాను 8:29)

దేవునికి విధేయత చూపడానికి గల ప్రేరణ ఏమిటి? మీ వైవాహిక జీవితానికి, మీ జీవిత భాగస్వామి పట్ల మీ వైఖరికి ఇది ఏ విధంగా వర్తిస్తున్నది? వీలైతే, సవాలుగా ఉన్న ఒక నిర్దిష్ట అంశాన్ని ఎంచుకోండి, మీ ప్రవర్తనతో దేవున్ని ఏ విధంగా మెరుగ్గా సంతోషపెట్ట గలరో నిర్ణయించుకోండి.

కావున దేహమందున్నను దేహమును విడిచినను, ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల అపేక్షించుచున్నాము.(2 కోరింథీ 5:9).

మెట్టుకు సహోదరులారా, మేము ప్రభువైన యేసు ద్వారా మీకిచ్చిన ఆజ్ఞను మీరెరుగుదురు. కాగా మీరేలాగు నడుచుకొని దేవుని సంతోషపరచవలెనో మావలన నేర్చుకొనిన ప్రకారముగా మీరు నడుచుకొనుచున్నారు. ఈ విషయములో మీరు అంతకంతకు అభివృద్ధి నొందవలెనని మిమ్మును వేడుకొని ప్రభువైన యేసునందు హెచ్చరించుచున్నాము.(1థెస్సలోనిక 4 :1)

విశ్వాసమునుబట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొని పోబడెను; అతడు కొనిపోబడకమునుపు దేవునికి ఇష్టుడై యుండెనని సాక్ష్యము పొందెను; కాగా దేవుడతని కొని పోయెను గనుక అతడు కనబడలేదు.(హెబ్రీ. 11:5)

ఈ క్రమములో ఒక హెచ్చరిక: మీరు మీ జీవిత భాగస్వామికి విధేయత చూపుటలో, సేవ చేయుట ద్వారా మీరు (పెట్టుబడిపై రాబడి కోసం వెతుకుతూ) తప్పిపోయినట్లయితే, మీరు స్వార్థపూరితంగా ప్రేరేపించబడుతున్నారు మరియు మేము మూడు 'డి' లు (Discouraged, Depressed, and Despondent) అని పిలిచే వాటిని అనుభవిస్తారు: నిరుత్సాహం, నిరాశ మరియు నిస్పృహ, ఈ భావోద్వేగాలలో దేనినైనా మీ జీవితంలో మీరు గుర్తించారా? అయితే దేవుని నుండి మీ ప్రతిఫలాన్ని ఆశించి, విధేయత చూపండి. దేవుడు అబద్ధికుడు కాదు. ఆయన నీ భర్త లేదా భార్య ప్రవర్తన బట్టి కాకుండా నీవు విధేయుడైన శిష్యునిగా ఉన్నావు గనుక నిన్ను ఆశీర్వదిస్తాడు.

## స్వీయ పరీక్ష 1

మీ జీవిత భాగస్వామి పట్ల మీకు ఏదైనా స్వార్థపూరితమైన అంచనాలు, పాపయుక్తమైన ప్రవర్తనవుంటే దేవుడు ఈ సమాచారాన్ని బహిర్గతం చేయడానికిముందే వాటిని ఒప్పుకొని, అలా చేయకుండా ఉండుటకు సహాయం చేయమని దేవుడిని అడగండి.

| వాస్తవ అంశం |
| --- |
| లోబడడం-హుపోటాస్సో (గ్రీకు). స్వచ్ఛందంగా ఇచ్చే వైఖరి, సహకరించడం, బాధ్యత వహించడం మరియు భారాన్ని మోయడం. |

---

---

---

**పురుషుని యొక్క సాహచర్య అవసరాలు:** భర్తకు సంబంధించి, దేవుడు ఏర్పాటు చేసిన విశిష్టమైన సాహచర్య అవసరాల గురించి తెలుసుకోవడానికి ఎఫెసీ పత్రిక 5వ అధ్యాయమును మరిఎక్కువ పరిశీలిద్దాం. భార్య తన భర్తకున్న సహజసిద్ధమైన సాహచర్య అవసరతలు తీర్చడానికి కావలసిన ప్రోత్సాహము, మరియు మద్దతును అందించేలా దేవుడు వివాహాన్ని రూపొందించాడు. పురుషులు ఈ అవసరతలు క్రొత్తగా కనిపెట్టరు. దేవుడే వాటిని వారిలో ఉంచాడు.
అందుకే జీవిత భాగస్వామి యొక్క అవసరతలు తీర్చడానికి నిరాకరించినప్పుడు, మన వైవాహిక జీవితాలలో ఇబ్బందులు, శోధనలకు గురౌతామని లేఖనాలు హెచ్చరిస్తున్నాయి.

స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను.... భార్యయైతే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చూచుకొనవలెను.(ఎఫెసి 5:22-24,33)
ఈ వాక్యభాగాలలో ఈరోజు చాలా మంది స్త్రీలను భయపెట్టే పదాలు ఏమైనా ఉన్నాయా?

---

---

---

ఈ వాక్యభాగము కేవలం "లోబడు" అనే చెప్పలేదని గమనించండి, అయితే "ప్రభువుకు వలె" అని మాట కూడ ఉన్నది. తరవాత "సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను." అని స్పష్టం చేస్తుంది.
ఎన్ని లేదా ఏయే విషయాలలో వారి భర్తలకు లోబడి ఉండాలి? స్త్రీలారా, అన్నివిషయాలలో. కొన్ని విషయాలు మాత్రమే కాదు, అన్నివిషయాలలో. భార్యలు తమ భర్తలను గౌరవించాలాని కూడా లేఖనం ఆజ్ఞాపిస్తుంది, అంటే అతని పట్ల ఉన్నతమైన గౌరవం కలిగియుండాలి.

## స్వీయ పరీక్ష 2

స్త్రీలారా, మీరు దీనికి ఏ విధంగా స్పందిస్తున్నారో మిమ్మల్ని మీరు పరిక్షించుకోండి. అతను దానికి అర్హుడుకాదని, కొన్ని సమయాలలో మాత్రమే దానికి అర్హుడని లేకపోతే మీరు అతని కాళ్ళకింద పట్టలా అవుతారని, ఏదో ఒకవిధంగా ఇది సరైంది కాదని మీరు అనుకుంటున్నారా? అవును/ కాదు !

అవును అయితే, ఒప్పుకొని, దేవునియందు నమ్ముటకు విశ్వాసం కోసం ఆయనను అడగండి. మీ ఆందోళనలను గుర్తించి, మీ అవిశ్వాసాన్ని బాగుచేయమని, విధేయతా హృదయంతో అవసరమైన జ్ఞానం కోసం అడగండి.

భార్యలారా, దేవుడు ఈ అవసరతలను మీ భర్తలో ఉంచాడు. ఆయన తప్పు చేయలేదు. కొన్నిసార్లు దేవుడు అసాధ్యమైనది లేదా అన్యాయమైనవి చేయమని అడుగుతున్నట్లు అనిపించవచ్చు. అయితే జ్ఞాపకం ఉంచుకోండి, జీవితం న్యాయమైనదేనా అని ప్రశ్నించే సమాజంలో మనం జీవిస్తున్నాము, దేవుని వాక్యాన్ని ప్రధానంగా అన్యాయమని, సరికాదని అని తరచుగా తిరస్కరిస్తాము.

ఇది ఇదే ఆలోచన విధానమును మన వైవాహిక జీవితంలోకి తెచ్చి, ఒకవైపు అది వాస్తవంగా దేవుని చిత్తమైయున్న మన పరిస్థితిని అన్యాయమని నమ్ముతుంటాము. అసలు మార్పు ఎక్కడ అవసరమంటే ఆయనను నమ్మి విధేయత చూపుటలో సమర్పణ కావాలి. మనము మనపైనే దృష్టి పెట్టి, సంతోషం కోసం మనకు ఏమి అవసరమో అని నిర్ణయించుకుంటే జీవితం అన్యాయంగానే కనిపిస్తుంది. దేవుని దృక్పథంలో కాకుండా, మనం ఎప్పుడు మోసపోయామనే భావిస్తాము ఎందుకంటే శరీరాన్ని ఎన్నటికీ సంతృప్తి పరచలేము. మనం ఆయన ఆజ్ఞలను పాటించినప్పుడు, మనం ఆయన ప్రేమలో నిలిచి ఆనందిస్తాం.

నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు. మీయందు నాసంతోషము ఉండవలెననియు, మీసంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈసంగతులు మీతో చెప్పుచున్నాను.(యోహాను 15:10-11)

దేవుడు సృష్టికర్త-రూపకర్త, ఆయన మాత్రమే సూచనల కరదీపిక వ్రాస్తాడు. మీ భర్తకు ఈ నిర్దిష్ట అవసరతలు ఎందుకు ఉన్నాయో అనిగాని, భార్య తనతో సరిగ్గా వ్యవహరించనప్పుడు అతను ఎందుకు నిరుత్సాహంగా ఎందుకు భావిస్తున్నాడో అర్థం కాదు. చాలా మంది పురుషులు తమ అవసరాలను స్పష్టంగా చెప్పలేరు. ఇది చదివిన తరువాత, వారు వాటిని నిర్వచించగలుగుతారు. పురుషులారా, మీకు స్పష్టత వచ్చినప్పుడు, మీకు ఏమి కొదువుగా ఉన్నదో మీభార్యకు ప్రేమగా చెప్పగలగాలి.

స్త్రీలారా, న్యాయమా, అన్యాయమా అన్నది మన విధేయతకు ప్రామాణికం కాదు, అయితే మనము విశ్వాససముతో కూడిన మనసుతోను, ప్రేమతోను దేవునికి విధ్యేయత చూపుతాము. మీ జీవితంలో ఈ వ్యక్తికి లోబడుటను గురించి మీరు అబద్రతా భావం కలిగి ఉండవచ్చు, అయితే మీరు ప్రభువుకు లోబడుతున్నారు. మీరు అలా చేసినప్పుడు, దేవుడు మీనమ్మకమైన విధేయతను ఘనపరుస్తాడు.

ప్రస్తుతానికి సంతోషం అనే పదాన్ని పక్కన పెడదాం. చాలా మంది పరిశుద్ధులు దేవునికి విధేయత చూపినా, కొన్నిసార్లు సంతోషం లేనివారుగా ఉన్నారు. మనం యేసు ప్రభువు జీవితం గురించి చదివినప్పుడు, కచ్చితంగా ఆయన అప్పుడే సంతోషంగా ఉండాలి అన్నది ఆయన క్రియల లక్ష్యం కాదు. ఇదే సూత్రం శిష్యుల జీవితాలలో, ముఖ్యంగా అపొస్తలుడైన పౌలు జీవితంలో స్పష్టంగా కనబడుతుంది. పౌలును రాళ్లతో కొట్టి, మరణించాడని వదిలేశారు అని బైబిలు చెపుతుంది (అపొస్తలుల కార్యములు 14:19) అయిన ప్రభువు కోసం పరిచర్య చేయడానికి తిరిగి వెళ్ళాడు. 2 కొరింథీయులు 11:23-30లో, పౌలు తన బాధలను, విపత్తులను ఎటువంటి ఫిర్యాదు లేకుండా జాబితాను వ్రాశాడు.

అది అర్థం చేసుకోవడం కష్టం. మన సంస్కృతి శ్రమలను ప్రతికూలంగా, కించపరిచే విధంగా చూస్తుంది. అయితే ఇది లేఖనాలలో వివరించిన ప్రకారం విశ్వాసి యొక్క జీవితం కాదు. మనం క్రీస్తు కోసం శ్రమలు పడినప్పుడు మనం మరింత మెరుగ్గా, బలంగా ప్రభువులో ఎదుగుతాము.

అందుకు నా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని బైబిలు చెపుతున్నది (2 కొరింథీయులు 12:9-10). యేసుక్రీస్తు శిష్యులుగా, మనం విశ్వసించేవి, చేస్తున్నవి ఈలోక అభిప్రాయాలకు, వారి ఆచారాలను నిర్దేశించనివ్వకూడదు.

## లోతుగా తవ్వు

శోధనలు, శ్రమల గురించి ఈ క్రింది లేఖనాలు ఏమి చెపుతున్నాయో, అవి మన జీవితాలలో ఏమి ఉత్పత్తి చేస్తున్నాయో గుర్తించండి. ఇది భార్యాభర్తలిద్దరికీ సాధారణ సూత్రం.

అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి, శ్రమలయందును అతిశయపడుదము.(రోమా 5:3)

నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును,ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.(యాకోబు1:2-4)

ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమునుబట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.(1 పేతురు 1:6-7)

శ్రమకలుగక మునుపు నేను త్రోవ విడిచితిని ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొను చున్నాను.
నీవు దయాళుడవై మేలు చేయుచున్నావు నీ కట్టడలను నాకు బోధింపుము. (కీర్తనలు 119:67-68)

నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను. వేలకొలది వెండి బంగారు నాణములకంటె నీ విచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు. (కీర్తనలు 119:71-72)
యెహోవా, నీ తీర్పులు న్యాయమైనవనియు విశ్వాస్యతగలవాడవై నీవు నన్ను శ్రమపరచితివనియు నేనెరుగుదును. నీ సేవకునికి నీవిచ్చిన మాటచొప్పున నీ కృప నన్ను ఆదరించును గాక. (కీర్తనలు 119:75-76)

## కార్యాచరణ ప్రణాళిక 1

కష్ట సమయాలలో ఆయనయందు నమ్మికయుంచే విశ్వాసం కోసం దేవున్ని అడగండి. మీకు ఏ విధంగా అనిపిస్తుందో ఆయనకు చెప్పండి, మీ భయాల గురించి ఆయనకు చెప్పండి, ఆయనతో యదార్ధంగా, బహిరంగంగా మాట్లాడండి. కీర్తనలలో, దావీదు తన హృదయాన్ని దేవునిసన్నిదిలో కుమ్మరించాడు, ఈ వినయమును బట్టి దేవుడు ప్రత్యేకంగా దావీదును ప్రేమించాడు.

## అడ్డంకులు

నిర్దిష్టమైన అడ్డంకులు స్త్రీ తన భర్తకు లోబడకుండ నిరోధించవచ్చు. లైంగిక వేధింపులు, అత్యాచారం, హింస, పరిత్యాగం, అగౌరవం మరియు క్రూరత్వం వంటివి మీ కుమార్తెలను, భార్యలను, స్త్రీలను గాయపరిచే స్వార్ధపూరిత, అజ్ఞాన క్రియలు పురుషులు చేసి ఉండవచ్చు. ఒక స్త్రీ తండ్రులు, సోదరులు, మేనమామలు, పొరుగువారు లేదా బాయ్‌ఫ్రెండ్‌ల నుండి వీటిలో ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు అనుభవించి ఉండవచ్చు. మీరు వీటిలో దేనినైనా అనుభవించి, మిమ్మల్ని రక్షించడానికి లేదా తండ్రిగా అతని నాయకత్వానికి మద్దతుగా ఉండటానికి మీభర్త పాత్రను నమ్ముటకు కష్టపడుతుంటే, ఈ సమాచారం మీకు భయాందోళనలు లేదా భయాన్ని కలిగించవచ్చు. దేవుడు

నిన్ను పిలుస్తున్న భార్యగా ఉండగలడని లేదా ఉండాలనుకోవడాన్ని బహుశా మీరు ఊహించలేరు. బహుశ, మీ తండ్రి దేవున్ని తప్పుగా చిత్రీకరించి, మిమ్మల్ని, మీ అమ్మను, సోదరులను లేదా సోదరీమణులను బాధపెట్టి ఉండవచ్చు, అది పురుషుల పట్ల మీ హృదయాన్ని తీవ్రంగా ప్రతికూల ప్రభావితం చేసి ఉండవచ్చు. బహుశ, అతను ఏమి చేస్తున్నాడో, తెలియని వ్యక్తిని మీరు వివాహం చేసుకున్నట్లు మీకు అనిపించవచ్చు. మీ హృదయం గాయపడవచ్చు, నేను ఈ మూర్ఖుడికి లోబడితే నేను భయపడిపోతానని మీరు అనుకుంటున్నారు. మీరు పాత బాధలను గుర్తించి, దేవుడిని నమ్ముటకు, వినయంతో ఉండుటకు, మీ భర్త నాయకత్వాన్ని ధృవీకరించడం వంటి వాటికి బదులుగా శత్రుత్వం, స్వీయ-రక్షణతో పోరాడుతూ ఉండవచ్చు.

మీ భర్త నాయకత్వం వహించడానికి ప్రయత్నించినప్పుడు, మీరు కోపంతో లేదా అవమానాలతో కొట్టుకుంటున్నారా? అతను మిమ్మల్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాడని మీరు అనుకోవద్దు. మీరు మీ గత బాధలతో ఎప్పుడూ వ్యవహరించనట్లయితే ఇది ఒక సాధారణ భావోద్వేగం.

ప్రార్థించడానికి కొంత సమయం తీసుకోండి, "దేవా, నేను నిన్ను విశ్వసించడానికి, నా భర్త నాయకత్వానికి లోబడటానికి కష్టపడుతున్నాను. కాబట్టి నేను క్షమాపణ ద్వారా స్వస్థత పొందాల్సిన అవసరం ఉందా ప్రభూ, దీని విషయంలో నేను నిన్ను కూడా నమ్ముతానని నాకు ఖచ్చితంగా తెలియదు. ఇది ఎప్పుడూ అవిధేయత యొక్క సమస్య కాదు, అయితే తరచుగా ఇది బైబిల్/వాక్యపరంగా వ్యవహరించని గత కారణంగా వస్తుంది.

ఇది మీ హృదయంలో నాటబడినట్లయితే, మీరు మీ గతాన్ని తిరిగి వెనక్కి వెళ్ళాలి. మీరు ఎక్కడ సరిజేయబడాలో, మీరు ఎవరిని క్షమించాలో కనుగొనండి. దీనికి ఏకైక ప్రత్యామ్నాయం ఏమంటే, మీరు పాపపు చేదైన స్థితిలో జీవిస్తూ నమ్మలేకుండుటయే, అది ప్రతి ఒక్కరినీ చెడుతో ప్రభావితం చేస్తుంది.

అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు. మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు.. జాగ్రత్తగా చూచుకొనుడి.(హెబ్రీ 12:14-15)

ఇతరులు మనకు కలిగించిన బాధలను మనము క్షమించడం ద్వారా స్వస్థపరిచే వరకు అవి మన క్రైస్తవ జీవితంలో ఆటంకం కలిగించే కోటలుగాను, సంకెళ్ళుగాను మారవచ్చు. మీరు మీ గతానికి క్షమాపణ అనే విరుగుడును తప్పనిసరిగా అమలు పరచాలి.

**అనుబంధం పి కి వెళ్లండి:** నమ్మడం మరియు క్షమాపణ, మీ కోసం నిర్దేశించిన సూత్రాలను అక్కడ వ్రాయబడి ఉన్నవి. భార్య కోసం దేవుని ప్రణాళిక ఏమిటంటే, ఆమె మొదట ఆయన యందు నమ్మకం ఉంచాలి. దీని అర్థం తన భర్త యొక్క సాహచర్య అవసరాలను తీర్చడానికి దేవుని ప్రణాళికకు లోబడటమే. మన సంప్రదాయాలు, సంస్కృతి సంప్రదాయాలు, జాతి లక్షణాలు, గత బాధలు లేదా మన తల్లిదండ్రులు జీవించిన విధానం కూడా మనకు మార్గదర్శకం కాదు. ఆ మార్గదర్శకం దేవుని వాక్యమై ఉండాలి.

## కార్యాచరణ ప్రణాళిక 2

అవసరమైతే, క్షమాపణ, సమాధానపరచబడుటకు సంబంధించిన విషయాలను చదవుటకు ముందు ప్రార్థనాపూర్వక సమర్పణ వ్రాయండి.

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

అవసరమైన ప్రతి పాయింట్‌ను చదువుతూ ఎక్కడ మీరు ఏపని / పరిచర్య చేయాలో అది గమనించండి. ఒక మూఢురాలైన స్త్రీ, ఉద్దేశం లేకుండా, తన సొంత గృహాన్ని కూల్చివేసుకుంటుంది.

**దయచేసి గమనించండి:** మీరు ప్రస్తుతం దుర్వినియోగ సంబంధంలో ఉండి పోరాడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా సహాయం తీసుకోవాలి. దేవుడు గాని మేముగాని ఏ రూపంలోనైనా దుర్వినియోగాన్ని క్షమించబోమని తెలుసుకోవడం ముఖ్యం. శారీరక లేదా మౌఖిక దుర్వినియోగం ఉన్నట్లయితే, తగిన సహాయం తీసుకోండి. చొరవ తీసుకోవడం, కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది.

# పాఠం 3

# లోక ప్రభావం విషయమై జాగ్రత్త.

మీరు మీ ఆలోచనను, ప్రవర్తనను ఈ లోకసంబంధమైన తత్వాల ప్రభావంలో పడేలా అనుమతిస్తున్నారా? అదే అయితే, అది మీవైవాహిక జీవితానికి లోకప్రభావము సోకి ఉండవచ్చు. కౌన్సెలింగ్‌లో చాలా మంది ఇలా అంటారు, ‘‘సరే, నా సంస్కృతిలో (జాతి నేపథ్యం అని అర్థం), మనం ఈ విధంగానే కాదు.’’ లేదా " మీ జాతి నేపథ్యాన్ని ప్రకారంగా, స్త్రీకి గృహంలో మాట్లాడే హక్కు లేదు, లేదా స్త్రీయే పిల్లలకు శిక్షణ ఇస్తారు." అయితే క్రైస్తవులుగా, మనము ఈలోక సంస్కృతి విధానాలను పక్కన పెట్టాలి, ఎందుకంటే అవి దేవుని వాక్యానికి విరుద్ధంగా ఉన్నాయి. అనేక సార్లు, ఈసాంస్కృతిక నమ్మకాలు నైతిక విలువలకు సంబంధం లేకుండా ఉంటాయి, వాటిని ఆచరించడం మంచిదే కాని, తద్వార లోకపాపం లోపలికి వస్తుంది. ఏదిఏమైనా, ఒక సాంస్కృతిక నమ్మకం లేదా ఆచారం బైబిలుకు విరుద్ధంగా ఉన్నప్పుడు, అది నైతిక సంఘర్షణగా మారుతుంది, అది పాపమవుతుంది. వివాహజీవితము, మరియు కుటుంబం గురించిన మన నమ్మకాలను మనం ఎల్లప్పుడూ దేవుని వాక్యంతో పరిశీలించుకొని బేరీజు వేసుకుంటూ జాగ్రత్తగానుండాలి.

**సాంస్కృతిక ప్రభావాలు**

మన సంస్కృతి, లేదా ఈ లోక తత్వజ్ఞానము, మూలపాఠాలు మన చుట్టూ ఉన్నాయి. ఈ లోక జ్ఞానం ప్రసార మాధ్యమాల ద్వారా (పుస్తకాలు, టీవీ, చలనచిత్రాలు, మ్యాగజైన్‌లు, ఇంటర్నెట్/అంతర్జాలం, మొదలైనవి) లేదా తరచుగా విద్య మరియు తోటివారి ఒత్తిడి వలన వస్తుంది. వివాహజీవితమును, కుటుంబాన్ని లోక దృష్టికోణంలో చూడడానికి వీటిలో ఏవైనా మనల్ని ప్రభావితం చేయగలవు. విశ్వాసాలు, తత్వాలు ఎంతగా నాటుకుపోయి ఉంటాయంటే, అదే సత్యమని, వివాహమును మనం దేవుని వాక్యంతో పోల్చేంత వరకు అది నిజమని నమ్ముతాము.

**మతపరమైన సంప్రదాయాలు**

వివాహమును గూర్చి, పిల్లలను పెంచడం గురించి అనేక మతపరమైన బోధనలు సంప్రదాయాలుగా మారాయి. అలాకాకుండా, బెరయాలోని క్రైస్తవులలాగా ఉందాము, వారు పౌలు బోధ విన్న తరువాత, ‘‘ సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి’’(అపొస్తలుల కార్యములు 17:11). సత్యము అని ఇతరుల మాటను గుడ్డిగా తీసుకోకండి, ఈ అభ్యాస పుస్తకము నుండి కుడా తీసుకోవద్దు, అయితే వాక్యమును తెరిచిచూచి అది నిజమని ధృవీకరించండి. యేసు ప్రభువు అక్కడి మత నాయకులతో వారు పెరిగిన మత సంస్కృతిలో ఆధిపత్యం వహించే సంప్రదాయాల ప్రకారం తమ జీవితాలను గడపడానికి ఇష్టపడే వారితో యేసు వ్యవహరించాల్సి వచ్చింది. మనుష్యులు బోధించిన ఆ ఆలోచనలను వదులుకోవడానికి మొండిగా నిరాకరించలేక, చివరికి తమను రక్షించడానికి వచ్చిన రక్షకుని తిరస్కరించారు.

**పురుషుల సంప్రదాయాలు**

సంప్రదాయాలు అంటే ఒక వ్యక్తి నుండి మరొకరికి, ఒక తరం నుండి మరొ తరానికి సంక్రమించే నమ్మకాలు, జీవన విధానాలు. తల్లిదండ్రులు పిల్లలకు తమ జీవితాలను ప్రామాణికంగా తీసుకొని వివాహ విషయములో చెడు సలహాలు ఇస్తారు. అయితే క్రీస్తును అనుసరించే విషయంలో క్రైస్తవులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. దేవుని వాక్యమే మనకు ప్రమాణంగా ఉన్నప్పుడు, మనము ఇతరులందరి కంటే, తల్లిదండ్రులతో సహా, మనం ఎల్లప్పుడూ దేవున్ని, ఆయన వాక్యాన్ని గౌరవించాలి. వివాహం అనే అంశంపై గతకాలపు తత్వజ్ఞానము, ప్రస్తుత మనస్తత్వవేత్తలు, అనేక మంది రచయితలు మనకున్నారు. వివాహజీవితం, పిల్లలనుపెంచడమును గూర్చి కొన్ని ముఖ్యమైన ఆలోచన ప్రవాహంగా మారాయి. సిగ్మండ్ ఫ్రాయిడ్ వంటివారు సంప్రదాయాలను ఇప్పటికీ ఆచరణయోగ్యమైన సమాచారంమని అంటున్నారు. ఇలాంటి వ్యక్తులలో చాలా మంది వారివ్యక్తిగత జీవితాలలో కూడా విజయం సాధించలేదు, వారికే సంతృప్తిలేదు. అందుకే దేవుని వాక్యం ద్వారా నిరూపించబడని సలహాలను ఎప్పుడూ అనుసరించవద్దు. ఈ అంశంపై యేసుప్రభువు మంచి హెచ్చరికను ఇచ్చాడు.

మీరు మీపారంపర్యాచారమును గైకొనుటకు దేవుని ఆజ్ఞను బొత్తిగా నిరాక రించుదురు. మీరు నియమించిన మీ పితృపారంపర్యాచారము వలన దేవుని వాక్యమును నిరర్థకము చేయుదురు. ఇటువంటివి అనేకములు మీరు చేయుదురని చెప్పెను.(మార్కు 7:9,13).

దేవుడు యూదులకు జీవించడానికి సూచనలను ఇచ్చాడు, అయితే వారి మత నాయకులు ఆయన వాక్యమును మార్చారు, వక్రీకరించారు, మరికొన్నిజోడించారు. ప్రజలను మానవ కల్పితనియమాలు లేదా సూత్రాలకు లోబడేటట్లు చేశారు. ఇలా చేయడం ద్వారా వారు దేవుని వాక్యాన్ని సత్యానికి ఎటువంటి ప్రభావం లేకుండా చేశారు. ఈ సందర్భంలో, పరిసయ్యులు తమ తల్లిదండ్రులను ఆర్థికంగా చూసుకోలేకపోతున్నారని చెప్పారు, ఎందుకంటే ఆ డబ్బు “కొర్బాన్,” దేవునికి త్యాగపూరితమైన  కానుక. వాస్తవానికి, వారు దురాశను సమర్థించుకొంటు, వారి సొంత ప్రయోజనాల కోసం డబ్బును దాచుకొంటున్నారు .

మన హృదయాలు ఎంత కపటముగా ఉన్నాయో ఇది చూపిస్తుంది, అనగా మనం ఆత్మీయంగా ఉండేటట్లు చూపిస్తాము లేదా మన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా లేఖనాలను సొంతగా వక్రీకరిస్తాము. ఆయితే యేసు ఇలా అన్నాడు, " వారు, మానవులు కల్పించిన పద్ధతులు దైవోప దేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు" (మార్కు 7:7). ఏ మాటయైనా లేదా పనియైనా దేవుని దృష్టికి రాకుండా ఉండదు.

**బైబిలు సంప్రదాయాలు**

మనం గట్టిగా పట్టుకోవలసిన సంప్రదాయాలు ఉన్నాయి. పౌలు థెస్సలొనీకలోని సంఘం వారికి ఇలా చెప్పాడు, “కాబట్టి సహోదరులారా, నిలుకడగా ఉండి మా నోటిమాటవలననైనను మా పత్రిక వలననైనను మీకు బోధింపబడిన విధులను చేపట్టుడి.”(2 థెస్సలొనీకయులకు 2:15). అపొస్తలులు తమ బోధ ద్వారా, పత్రికల ద్వారా వారికి అందించిన వాక్యసత్యాలను గట్టిగా పట్టుకోమని, వాటిని విడచిపెట్టవద్దని పౌలు చెపుతున్నాడు. మనమందరం సత్యాన్ని గట్టిగా పట్టుకోవాలి. ఇతరులకు ఏ విధంగా కనిపించినా, క్రీస్తు సత్యానికి రాజీపడేలా చేసే

మరే ఇతర సంబంధమును మనము అనుమతించలేము. క్రైస్తవులుగా, మనము ఈ లోకము యొక్క దృక్కోణానికి విరుద్ధంగా ఉన్న బైబిలు సూత్రాలను అనుసరించినప్పుడు కొన్నిసార్లు వింతగా పరిగణించబడతాము.

అపరిమితమైన ఆదుర్వ్యాపారమునందు తమతోకూడ మీరు పరుగెత్తకపోయినందుకు వారు ఆశ్చర్యపడుచు మిమ్మును దూషించుచున్నారు.(1 పేతురు4:4)

మనం భిన్నంగా కనిపించాలి, ఎందుకంటే మనము భిన్నమైన వారము, ఈలోకములో పరదేశులము, మరియు ఇప్పుడు మనము చేసే ప్రతి పనిని దేవుని వాక్యమే నిర్దేశిస్తుంది, నియంత్రిస్తుంది.

ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోక మందు దేవుడులేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరి.(ఎఫెసి2:12)

## స్వీయ పరీక్ష 1

దేవుని వాక్యంతో ఏకీభవించని జీవన విధానాన్ని లేదా మతపరమైన సంప్రదాయాలను మీరు ఏ విధంగానైనా అనుసరిస్తున్నారా? ఇది మీ వైవాహిక జీవితాన్ని ప్రభావితం చేస్తుందా? దీన్ని మీరు భార్యాభర్తలుగా చర్చించండి. పై ఒకొక్క విభాగం నుండి మీరు నేర్చుకున్న వాటిని వ్రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## కుటుంబం విషయమై యేసుక్రీస్తు వైఖరి

దేవుని కంటే దేనినైనా, లేక ఎవరి ఆలోచనలనైనా, లేదా వాటి ప్రభావాన్ని ఎక్కువ చేయుట గురించి యేసుప్రభువు ఇలా హెచ్చరించాడు, “ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు.” (లూకా 14:26).

తనను ప్రేమించాలంటే మీరు మీ జీవిత భాగస్వామిని, పిల్లలను మరియు ఇతర కుటుంబ సభ్యులను ద్వేషించాలని యేసు చెప్పడం లేదు. బదులుగా, ఏదైనా దేవుని విధానంలో చేయలా లేక మన తల్లిదండ్రుల విధానంలోనా, లేదా లోకము సొంత విధానంలో చేయాలనే ఎంపిక విషయానికి వచ్చినపుడు, మనం తప్పనిసరిగా దేవుని విధానాన్నే ఎంచుకోవాలి. ఈ వచనంలో ద్వేషం అని అనువదించబడిన పదానికి పూర్తి అర్థం "తక్కువ ప్రేమ" అని.

క్రీస్తుకు విధేయత చూపడం నిజమైన శిష్యుని స్వభావం. మన ప్రేమ దేవుని పట్లను, ఆయన వాక్యము పట్లను మరియు ఆయన కోరుకునే ఏ ఇతర కర్తవ్యము కంటే గొప్పగా ఉండాలి. క్రీస్తు జీవించిన కాలంలో, క్రీస్తును అనుసరించడానికి ఎంచుకున్న యూదులను అనగా ఆయన శిష్యులుగా బహిరంగంగా గుర్తించబడినవారిని యూదపెద్దలు దూరంగా ఉంచారు, శిక్షించారు. క్రీస్తును వెంబడించుటకు తీర్మానించుకున్న వారిపట్ల ఇది ఇప్పటికీ లోకమంతటా జరుగుతోంది.మనం దేవునికి అవిధేయత చూపి, ఆయనను తక్కువగా ప్రేమించాలాని ఎంచుకుంటే, పరియవసానాలు ఉంటాయి. మొదట, శాంతి అదృశ్యమవుతుంది, తరువాత ఆనందము, తరువాత సంతృప్తి మరియు చివరికి ఆత్మీయ ఫలం. ప్రేమ అనే ఆత్మ ఫలం మీ నుండి ప్రవహించదు, అయితే మీ శరీర ఫలమే ప్రవహిస్తుంది. ఆ పండు ఎంత మంచిది? అది కుళ్ళిన శరీరము. మన నీతి క్రియలన్నీయు దేవునికి మురికి గుడ్డలాగా ఉందని బైబిలు చెపుతుంది.

మేమందరము అపవిత్రులవంటివారమైతిమి మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలె ఆయెను, మేమందరము ఆకువలె వాడిపోతిమి గాలివాన కొట్టుకొనిపోవునట్లుగా మా దోషములు మమ్మును కొట్టుకొనిపోయెను.(యెషయా 64:6)

మన నుండి మంచి ఏదీ రాదు - ఒక మంచి విషయం కూడ రాదు. మనం ఈ పరిస్థితిలో ఉన్నప్పుడు, మనం దయనీయంగాను, కృంగిపోయినప్పుడు మరియు మనకు కలిగియున్న ఈవ్యర్థపదార్థాలన్నీ బయటికి వచ్చినప్పుడు, మనం సహజంగా మనుషులుగా ఏమి చేస్తారో అలాగే చేస్తారు? మన చెడుదృక్పదానికి, చెడుప్రవర్తనకు ఇతరులను నిందిస్తు భయంకరమైన ఒత్తిడితో అలా చేశాము అని అది సాధారణమైనది, సమర్థించుకుంటాము.

భార్యాభర్తలు ఇద్దరూ ఇలా చేస్తారు. ఆదాము, అవ్వలను చూడండి, వారు నిషేధించబడిన పండును తిన్న తరువాత దేవుడు తోటలోకి ప్రవేశించి, ‘‘ఆదామా, ఏమి జరిగింది?’’ అని అడిగాడు. ఆదాము నోట నుండి మొదటి ఏ మాటలు వచ్చాయి? " నీవు నాకు ఇచ్చిన ఈ స్త్రీయే." ఆదాము దేవుణ్ని, మరియు అతని భార్యనూ నిందించడానికి ప్రయత్నించాడు. ఇదే మన పాప స్వభావం.

భార్యాభర్తలు సాధారణంగా తమ కష్టాలకు అవతలి వ్యక్తిని నిందిస్తారు. పాపంలో ఉన్న వ్యక్తులు, వారి సొంత అవగాహన ప్రకారం, వారి సొంత విధానంలో చేయడం మరియు దేవుని హెచ్చరికలను తెలుసుకోకుండా లేదా అనుసరించకుండా, దయనీయంగా ఉంటారు. మీరు మీ జీవిత భాగస్వామి యొక్క వైఫల్యాలు ముందుంచుకొనియుంటే, మీరు ఎప్పటికీ స్పష్టంగా చూడలేరు. మీరు మీ సొంత పాపాన్ని గ్రహించాలి, పశ్చాత్తాపపడాలి మరియు విధేయతతో దేవునిని అనుసరించాలి. దేవుడు మనకు పదే పదే చెపుతున్నాడు, ‘‘మీ స్వబుద్ధిని ఆధారము చేసుకొనక నా విధానాన్ని నమ్మండి. శాంతి, ఆనందం నాయొద్ద నుండి వచ్చును." "మీ భర్త కాదు, మీ భార్య కాదు, మరియు మీ అంతరంగం నుండి కాదు. మీరు మీ సొంత విధానంలో చేస్తున్నప్పుడు మీరు పాపంలో ఉన్నారు, మరియు మీరు సంతోషంగా ఉండడానికి మిమ్మల్ని ఎక్కువగా ప్రేమిస్తున్నందున మీరు దయనీయంగా ఉంటారు. ఆయనకు మన పట్ల ఉన్న పరిపూర్ణమైన ప్రేమ కారణంగా తన పిల్లలలో ప్రతి ఒక్కరిని క్రమశిక్షణలో పెడతాడని దేవుడు చెపుతున్నాడు. (హెబ్రీయులు 12:5-6).

క్రమశిక్షణ యొక్క మొదటి సంకేతం సమాధానమును, సంతోషమును, సంతృప్తిని కోల్పోవడం. మానసిక ఒత్తిడి దానితో వస్తుంది. తరువాత శరీరము యొక్క కోరిక నిజంగా వికసించడం ప్రారంభమవుతుంది. ఇతరుల మీద నింద వేయడం కన్నా, దేవుని సన్నిధిని వెదకి, మనల్ని మనం పరీక్షించుకోవడానికి ఇష్టపడుటద్వారా మాత్రమే పరిష్కారం దొరుకుతుంది. మనం మన జీవిత భాగస్వామి యొక్క ఫలాలను పరిక్షించడం మానేసి, మన సొంత ఫలాలను పరీక్షించుకోవాలి.

## స్వీయ పరీక్ష 2

మీరు మీ ఆనందం కోసం జీవిత భాగస్వామిని నిందించుయందు దృష్టి కేంద్రీకరించినట్లయితే, మీ పాపాన్ని తెలియజేసి మిమ్మల్ని మార్చమని దేవునికి ప్రార్థనాపూర్వకముగా ఒప్పుకోండి, దానిని రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

ఇతర తత్వాలను పక్కనపెట్టి, నిందించు కోవడం వదిలిపెట్టి, దేవుడు చెప్పేదానిని లోతుగా ధ్యానించుటకు మనము సిద్ధంగానుండాలి. భర్త యొక్క సాహచర్య అవసరాలు భార్యకు దేవుడిచ్చే సూచనలలో దార్మికంగా ఉంటాయి. దేవుడు భార్యలందరితో ఇలా చెపుతున్నాడు: మీ భర్త మీకుశిరస్సుఅని, ప్రభువుకు విధేయత చూపినట్లు వారికి విధేయత చూపండి. ప్రతి విషయంలోనూ మీ భర్తకు లోబడి ఉండండి. మీ భర్తను గౌరవించి, ఘనపరచండి. అనుదిన జీవితంలో దీని అర్థం ఏమిటి?

## లోబడి ఉండే పని: మీ భర్తను ధృవీకరించడం

మీ భర్తకు ఏ విధంగా నడిపించాలో తెలియదని, గతంలో అతను చాలా తప్పులు చేశాడని మీరు భావిస్తున్నారా? మానవ దృక్కోణంలో, ఈ మనిషికి లోబడుట విషయంలో, నిజంగా దేవుడు మిమ్మల్ని అతని అధికారం కింద ఉంచారని నమ్ముటకు మీకు రకరకాల సందేహాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. బైబిలులో లోబడే స్త్రీ స్వభావం ఏ విధంగా వుండాలో వివరిస్తుంది,.

అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి; అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతోకూడిన మీ పవిత్రప్రవర్తన చూచి, దేవుని వాక్యము లేకుండనే తమ భార్యల నడవడివలన రాబట్టబడవచ్చును. జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించు కొనుటయునను వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక, సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంత రంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవుని దృష్టికి మిగుల విలువగలది. అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ

స్వపురుషులకు లోబడియుండుటచేత తమ్మును తాము అలంకరించుకొనిరి. ఆ ప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచు అతనికి లోబడి యుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచు, ఏ భయమునకు బెదరకయున్నయెడల ఆమెకు పిల్లలగుదురు.(1 పేతురు3:1-6)

ఈ వచనాలను దేవుని వాక్యానికిని, తమ భర్తలకులోబడని స్త్రీలకు చెప్పిన ఈ వచనాలను గమనించండి. అవిధేయత గురించి నిర్దిష్టమైన విషయాలు లేవు, అయితే భార్యకు సూచనలు చాలా నిర్దిష్టంగా ఉన్నాయి, కాబట్టి విధేయతను కొనసాగించండి. ఈ వచనంద్వార అవిశ్వాసియైన భర్తను ప్రభువుతో సహవాసంలోకి ("గెలవవచ్చు") వచ్చునట్లు ప్రభావితం చేసే భార్య సామర్థ్యాన్ని గురించి తెలియజేయుచున్నాను. భార్య యొక్క శక్తి ఆమె ప్రవర్తన, వైఖరిలో ఉంది, మాటలలో కాదు ("మాటలు లేకుండా"). దేవునియందు నమ్మకం ఉంచండి, భార్యగా ఆయన చిత్తానికి లొంగిపోండి, అప్పుడు ఆయన కార్యం చేస్తాడు.

చాలా మంది భార్యాభర్తలలో ఒక అవిశ్వాసి జీవిత భాగస్వామి లేదా వాక్యానికి అవిధేయులైనవారు ఉన్నారు, ఇది అంత సులభం కాదు. దేవుడు ఆశీర్వాదమును వాగ్దానము చేస్తాడు, అయితే ఆయన సులభమైన మార్గాన్ని వాగ్దానం చేయడు. యేసును అనుసరించడానికి స్వీయ-తిరస్కరణ అవసరం, సిలువనెత్తుకొని వెంబడించాలి. ఒకరి జీవితాన్ని తిరస్కరించడం గురించి మాట్లాడే వచనాలను మనం కొన్నిసార్లు విడిచిపెడతాము (మత్తయి 16:24-25).

మీ భర్త తెలివితక్కువ ఎంపికతో చెడు నిర్ణయం తీసుకున్నప్పుడు, మీరు ఏకీభవించనప్పుడు, దేవుడు ఏకీభవించలేదని నమ్మండి (1 పేతురు 3:1 నుండి "కొందరు వాక్యమును పాటించకపోయినా"). శపించబడిన సమయం నుండి, సహజమైన ధోరణితో, మీరు అతనిని మీవైపు గెలుచుకునే వరకు చర్చించడం, వాదించడం ప్రయోజనంకాదు. ''మాటలు లేకుండా'' భర్తను గెలవాలని బైబిలు చెపుతుంది (1వ వచనం). ''హనీ, ఈ విషయాన్ని మరో కోణంలో చూడవచ్చు, అయితే నేను నీ నాయకత్వాన్ని, నీ నిర్ణయాన్ని అనుసరిస్తాను'' అని చెప్పడం ఒక విషయం. అయితే తీవ్రమైన కోపంతో, రక్షణాత్మక బెదిరింపులతో మరియు వ్యంగ్య విమర్శలను, దూషించడం మరియు తిరస్కరణ వంటి ఎదురాడే ప్రవర్తనతో చర్చించడం లేదా మలచడం పూర్తిగా భిన్నమైనది.

ఒక క్రైస్తవ భార్య తన భర్తను దైవభక్తిగల నాయకుడిగా ఉండాలని లేదా రక్షించబడాలని ప్రార్థిస్తుండాలి, దేవుడు తనను ఆయన కుమార్తెగా చూస్తున్నాడని, ఆమెను చూసుకుంటున్నాడని విశ్వసిస్తూ ఉండాలి.

భార్యలారా, మీ భర్తను "గెలవాలన్నది" దేవుని లక్ష్యం. 1 పేతురు 3:1-6 సందర్భంలో, భర్తను "గెలుచుకునేలా" ఆయన తన రూపకల్పనను తెలియజేస్తున్నాడు. ఇది వాగ్దానం కాదని గమనించండి, మీ భర్తను తన వద్దకు తీసుకురావడానికి దేవుడు మీ ద్వారా పని చేసే విధానం. ఆయన ప్రణాళికను అనుసరించడానికి కాలపరిమితి లేదని కూడా గమనించండి. లెక్కలేనన్ని వైవాహిక జీవితాలు విడాకుల అంచున ఉన్నాయి, పత్రాలు దాఖలు చేసి ఉన్నా భార్యాభర్తలు దేవుని ప్రణాళికను అనుసరించినప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. భర్తలు రక్షించబడ్డారు, విశ్వాసులు ఆధ్యాత్మికంగా నేర్చుకోవడానికి, ఎదగడానికి ప్రేరేపించబడ్డారు, కుటుంబమంతటిలో పునరుద్ధరణ చోటు

చేసుకున్నది. దేవుడు చాలా మంచివాడు! భార్యలారా, ప్రోత్సహించబడండి. దేవుని ప్రణాళిక ప్రకారము మీభర్తలు "వారు మీ పవిత్రమైన ప్రవర్తనను గమనించి,తమ భార్యల ప్రవర్తన ద్వారా వారిని గెలువవచ్చు, " (1 పేతురు 3:1-2). గమనించడం అంటే ‘‘చూడడం, గ్రహించడం, ఆలోచించడం.’’ మనం నేర్చుకున్నవాటిని సమీక్షించినప్పుడు, దేవుడు స్త్రీని సహాయకురాలిగా సృష్టించాడు, భర్త (తన భార్య ప్రవర్తనను గమనించడం, ఆలోచించడం మరియు చూడటం ద్వారా) ఆమె తనకు మద్దతు ఇస్తుందో లేదో తెలుసుకుంతాడు. పవిత్రమైన ప్రవర్తన అంటే మీ భర్త పట్ల దేవుని చిత్తానికి విరుద్ధంగా ఉండే ప్రతివిధమైన ప్రవర్తనలకు దూరంగా ఉండటం. ‘‘భార్య ప్రవర్తనలో, స్వభావములో తన భక్తి సౌందర్యానికి కళంకం కలిగించి, తన భర్త మనస్సుపై సంతోషకరమైన ప్రభావాన్ని చూపకుండా నిరోధించే విషయాలు ఉండి ఉండవచ్చు’’ అని ఒక రచయిత చెప్పాడు. దేవుని వైపు త్రిప్పుటకు, లేదా ఆయనకు దూరంగా చేయుటకు ఒక భార్య తన భర్తపై గొప్ప ప్రభావం కలిగియుంటుంది.

భార్య ఈ విధేయతను ఏ విధంగా చూపిస్తుంది? ఇది హృదయంలో ప్రారంభమవుతుంది. మొదటి పేతురు 3:3 స్త్రీ తన జుట్టు, నగలు మరియు దుస్తులు(ఈ రోజులలో మనం మేకప్‌ని జోడిస్తాము) పట్ల సహజంగా ఉండే శ్రద్ధ గురించి మాట్లాడుతుంది, ఇది సరైన కోణంలో పర్వాలేదు.

దివంగత జే. వెర్నాన్ మెక్‌గీ, ఒక ప్రముఖ పాస్టర్ గారు, ‘‘కొట్లకు సున్నం అవసరమైతే, దానికి సున్నం వేయండి" అని అన్నారు. అయితే దేవుడు, 4వ వచనంలో, నిజమైన అందం, స్త్రీకి తనగుణశీలమే అని నిర్వచించాడు, "అది దేవుని దృష్టిలో చాలా విలువైనది, సాధువైనట్టియు, మృదువైనట్టియునైన అక్షయమైన అందంతో హృదయంలో దాచబడిన వ్యక్తిగా ఉండనివ్వండి."

మన మనస్సులను నూతన పరచబడాలని. (ఎఫెసీయులకు 4:23) అంత:రంగయందు (ఎఫెసీయులకు 3:16) బలపరచాలాని దేవుడు కోరుచ్చున్నాడు, ఎందుకంటే మన హృదయములోనుండి జీవధారలు, మన చర్యలు, బయలుదేరును (సామెతలు 4:23;మత్తయి 15: 18–19).

**భార్యలారా, 1 పేతురు 3:4 నుండి ‘‘దేవుని దృష్టికి చాలా విలువైనది’’ఏమిటో వివరించండి.**

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

దేవుడు చూస్తున్నాడని తెలుసుకో. భార్య సరిగ్గా ప్రవర్తించినప్పుడు, అది దేవుని దృష్టిలో "చాలా విలువైనది" (1 పేతురు 3:4). ఒక స్త్రీ తన హృదయం సాధువుగా(మృదువుగా, సాత్వికంగా మరియు సహనంతో) ఉన్నదో, ఆమె ప్రశాంతమైన నిమ్మళమైన ఆత్మ కలిగిఉన్నదో(శాంతంగా, కలవరపడనిది), ఆమె లోబడుటకు ఇష్టంగా ఉన్నదో ఆమె తెలుసుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు, అది

ఆయనకు చాలా విలువైనదిగా ఉంది. దేవుడు స్త్రీని పురుషునితో ఒక నిర్దిష్ట సంబంధం కోసం సృష్టించాడు, ఆమె సహాయకురాలి పాత్రను స్వీకరించినప్పుడు మరియు దేవుని పరిపూర్ణ ప్రణాళికకు లోబడుటకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఆమె హృదయమును బట్టి, దేవుని మహిమపరచాలానే ఆమె కోరికను బట్టి ఆయన ఘనపరచబడతాడు. మనం దేవున్ని మహిమపరచడం గురించి మాట్లాడుతున్నప్పుడు, ఈయన గర్వంగానూ లేదా అహంకార కోరిక గల ఒక నియంతలాంటి దైవం అని కాదు. ఇది ప్రేమగల దేవుడిని తెలియజేయుటకు, ఆయనకు ఎప్పుడూ తన ఆలోచనలలో మన క్షేమాన్ని మాత్రమే కలిగి ఉన్నాడని, సమయం గడిచేకొద్దీ మరింత సన్నిహితంగా తెలుసుకోవడం ద్వారా ఆయన బిడ్డలను ఆశీర్వదించడానికే వేచి ఉన్నాడని చూపించుటకే.

# పాఠం 4

# ప్రోత్సహించే భార్య

స్త్రీలరా, మీరు మీ హృదయాలను కాపాడుకోవాలి. మీరు మాస పత్రికలతోనూ, క్రైస్తవ పుస్తకాలు అని పిలవబడే పుస్తకాలతోను, టీవీ కార్యక్రమాలతోను, రేడియో స్టేషన్‌లు, సలహాదారులు, తప్పుదారి పట్టించే సంఘాలతో ముంచి వేయబడి, మీ భర్తకు మీరు ప్రాధాన్యత ఇవ్వాలసిన అక్కరలేదు అని అనుకొంటున్నారు. అనేక సిట్‌కామ్‌లు(టివిలో వచ్చే హాస్యధారావాహికలు, జబర్దస్త్ కార్యక్రములు లాంటివి) పురుషులనుగూర్చి, వారు కబుర్లు చెప్పుకునే స్వార్థపూరిత మూర్ఖులనుగా మారుస్తున్నాయి. అయితే ఈ చిత్రీకరణ అంతయు నరకము నుండి వచ్చిన విషము, ఇది మన సంస్కృతికి సోకుతున్నది. అయినా మనం దానిని వినోదం అని అంటున్నాము. టీవీలో మనకు వచ్చే కార్యక్రమాలలో ఎక్కువ భాగం సాతాను సంఘం నుండి వచ్చేవే. మీరు ఈలాంటి సిట్‌కామ్‌లను చూస్తున్నట్లయితే, వాటిని ఆపివేయండి, తిరిగి చూడొద్దు.

ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయ విధిని వారు బాగుగ ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించు వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు.(రోమా 1:32)

దేవుడు నీభర్తను నీకు నాయకునిగా అభిషేకించాడని విశ్వసించి, ఆయనకు సహాయం చేయడానికి భార్యగా మీకు ఇచ్చిన శక్తివంతమైన ప్రభావాన్ని మీరు ఉపయోగించాలాని దేవుడు కోరుకుంటున్నాడు. అతను ఎదగడానికి కావలసినదంతా దేవుడు ఇస్తాడని, అతను సరిగ్గా అన్ని ఏవిధంగా చేయాలో నేర్చుకుంటాడని నమ్మండి. మీరు అతనిని ప్రోత్సహించడానికి మార్గాలను వెదకాలి. మీపిల్లలు, మీఇల్లు, మీకున్న జంతువులు, మీ జీవనోపాధి, లేదా మీ జీవితంలోని ఇతర ఆసక్తి విషయాలకంటే మీ భర్తను తక్కువ చేసి చూడకండి. చాలా మంది పురుషులు భార్య యొక్క ప్రాధాన్యత జాబితాలో ఆరు లేదా ఏడవ స్థానంలో ఉన్నట్లు భావిస్తారు, అయితే మీ భర్తకు శ్రద్ధ వహించడంలో మీ రెండవ ప్రాధాన్యతగా ఉండాలి (ఎఫెసీయులు 6:22). మీరు దేవుని పరిపూర్ణ ప్రణాళికను మార్చలేరు, ఆయన క్రమశిక్షణను తీసుకురావాలని ఆశించకూడదు. అలాగే అవిధేయతకు ఆశీర్వాదం రావాలని ఆశించలేం.

నీ భర్త తక్కువ చేయబడ్డాడు అని అతడు భావిస్తే, అతను నీకు ప్రతికూలంగా స్పందించే అవకాశమున్నది. మీరు అతనితో నీచంగా ప్రవర్తిస్తే, ప్రేమగల సహచరుడిని కలిగి ఉండటం యొక్క ఆశీర్వాదం, ఆనందం ఎక్కడ ఉంది?
చారిత్రాత్మకంగా, మగవారు సారథ్యం లేదా నాయకత్వం వహించుటపై దేవుని ముఖ్యఅర్థం ఏమిటనే విషయముపై చాలా గందరగోళం ఉంది. ప్రతి జీవిన విధానం లేఖనాలలోని దేవుని నిజమైన ఉద్దేశాలను అర్థం చేసుకోవడంలోను, అనుసరించడంలోను సవాలులను ఎదుర్కొంటుంది. జ్ఞాపకం ఉంచుకోండి, మనం ఆయన సత్యాన్ని వక్రీకరించి, మన సొంత కోరికలను అనుసరించేలా చేసినప్పుడు మాత్రమే అది వికృతంగా మారుతుంది. పాస్టర్ స్కిప్ హీట్‌జిగ్, "హోమ్‌మేకర్ లేదా హోమ్ బ్రేకర్" అనే శీర్షికతో ఉన్న ఒక సందేశంలో

మొదటి శతాబ్దపు సంఘం  కాలంలోని కుటుంబంపై కొంత చారిత్రక నేపథ్యాన్ని అందించారు, దానిలో సాంస్కృతిక ప్రభావాలు మన జీవితాలలోకి ఏ విధంగా ప్రవేశిస్తాయో చూపించారు. పురాతన ప్రపంచంలో, రెండు వేల సంవత్సరాల క్రితం రోమా,  గ్రీకు లేదా "గ్రీకు-రోమన్ సంస్కృతి"లో కుటుంబంలో రెండు విపరీతా ధోరణులు ఉండేవి. ఒక వైపు, పురుషాహంకారం, మరోవైపు అన్యమత స్త్రీవాదం ఉంది. ఈ రెండూ బలమైన శక్తులే. సరే, పెద్దగా, రెండు వేల సంవత్సరాల క్రితం పురుషులు కొంత నిరంకుశంగా ఉండేవారు.
రోమీయుల పురుషులు నిరంకుశులు కావచ్చు, ఎందుకంటే వాస్తవానికి రోమీయుల మగవారి కోసం "పాట్రియా పోటెస్టాస్" అనే భర్త/తండ్రి యొక్క సంపూర్ణ పాలన అని పిలువబడే ఒక చట్టం ఉండేది, అనగా అతనే కుటుంబములోని జీవిత వ్యవహారాలకు పూర్తి ఆధిపత్యం వహిస్తాడు.

ప్రజలు ఇలా జీవించడాన్ని సమర్ధించుట ఇది మనకు అసాధ్యం అనిపిస్తుంది. అయితే మనం దేవుణ్ణి, ఆయన వాక్యాన్ని విస్మరించినప్పుడు ఏదైనా జరగవచ్చని మనం గ్రహించాలి. ప్రఖ్యాతి గాంచిన (ఇప్పుడు ప్రభువుతో ఉన్నారు) బోధకుడైన పాస్టర్ డి.ఎల్. మూడీగారు, మనం నిజంగా దేవుని సూచనలను అనుసరించినప్పుడు ఏమి జరుగుతుందో చూపించే అనుభవాన్ని ఆయన మనతో పంచుకున్నారు. మూడీ గార్ని సంఘకాడిక అయిపోయిన తరువాత ఒక మహిళ సంప్రదించింది, “మీకు తెలుసా, పాస్టర్, నా భర్త విశ్వాసి కాదు. అతను త్రాగుతాడు, దుర్భాషలాడుతాడు, అతన్ని సంఘానికి తీసుకురావడానికి మీరును ఊహించినదంతా నేను చేసాను, అతను రాడు. నేను చేయాల్సినదంతా చేశాను." ఆమె చెపుతూ పోయినది, 99 శాతం ఆమె ప్రయత్నించిన పనులన్ని భక్తిహీనమైన విధముగానే చేసింది. అప్పుడు మూడీగారు ఆమెను 1 పేతురును సూచించి, "నువ్వు గృహంకి వెళ్లి ఇలా చేయాలని నేను కోరుకుంటున్నాను" అని చెప్పాడు. మరుసటి రోజు ఉదయం, ఆమె పెందలకాడనే లేచే మంచం మీద ఉండకుండా లేచి, అతనికి అల్పాహారం వండి, అతనికి రుచికరమైన భోజనం చేసింది. ఇది చాలా వారాల పాటు కొనసాగింది, ఆపై ఆమె విందు కోసం చేపలకూర సిద్ధం చేయడం ప్రారంభించింది, ఆమెకు అది అసహ్యం, అయితే అతనికి ఇష్టం. ఇలా కొంతకాలం కొనసాగింది, ఒక రోజు ఆమె తన భర్తతో ఇలా చెప్పింది, “హనీ, సంఘం  రాబోయే రెండు వారాల పాటు బుధవారం రాత్రులలో ప్రత్యేక ప్రార్ధనా కూడికలు నిర్వహిస్తున్నారు. నేను వెళ్ళచ్చా?" ఆమె భర్త ఆమెను చూసి, “నన్ను అడుగుతున్నావా? సంఘం కి వెళ్ళడానికి నీవు ఎప్పుడైనా అనుమతి అడిగావ?" అన్నాడు "సరే, ఇది వారం మధ్యలో, గనుక నేను నిన్ను అడగాలనుకుంటున్నాను" అని ఆమె బదులిచ్చింది. ఇలా ఒక వారం గడిచింది, ఆమె భర్త పని నుండి గృహంకి వచ్చాడు, స్నానం చేసి, తన మంచి బట్టలు ధరించాడు. "నువ్వేమి చేస్తున్నావు?" ఆమె అడిగింది. "నేను బయటకు వెళ్తున్నాను," అతను చెప్పాడు. "నువ్వు బయటకు వెళ్తున్నావంటే అర్థం ఏమిటి?" ఆమె అనుమానంగా చెప్పింది. "నా భార్యను ఇంతగా మార్చగలిగిన ఏ వ్యక్తి అయినా, అతడు యోగ్యుడు, అతని మాటలు వినడానికి వెల్తున్నాను" ఆయన బదులిచ్చారు. ఆమె తన సొంత మార్గంలో ప్రతిదీ ప్రయత్నించింది, అయితే ఆమె దేవుని వాక్యాన్ని అనుసరించినప్పుడు, ఆమె భర్త మారిపోయాడు. మన భార్యలు మనల్ని ప్రోత్సహించడం చాలాఅవసరం, మన వైఫల్యాలను గుర్తు చేయడం కాదు. వారు మనయందు మాత్రమే కాకుండా, మనలను ఆయన కోరుకునే భర్తలుగా మార్చే దేవుని శక్తిలో వారు విశ్వసిస్తున్నారని మనం తెలుసుకోవాలి.

భార్యలారా, మీ ప్రవర్తన, దృక్పథం దీనిని ప్రతిబింబించనట్లయితే, మీరు పురుషుడైన మీ భర్త యొక్క సాహచర్య అవసరాన్ని తీర్చకపోవడమే కాకుండా, మీరు దేవునికి వ్యతిరేకంగా కూడా తిరుగుబాటు చేస్తున్నారు. మీరు మీ భర్తను బలపరచడానికి లేదా ఆశీర్వదించడానికి మరియు

ప్రోత్సహించడానికి మీ నాలుకను, మీ క్రియలను ఉపయోగిస్తున్నారా? దేవుని మంచితనమే మనలను పశ్చాత్తాపానికి దారితీస్తుందని బైబిలు చెపుతుంది. ఈ సమయములో ఒక విషయం చెప్పడం ముఖ్యం, దేవుడు గాని మనంగాని ఏ రూపంలోనైనా వేధింపులను క్షమించబోము. శారీరకమైనదేగాని మాటలతోగాన వేధింపులు ఉన్నట్లయితే, తగిన సహాయం తీసుకోండి. జోక్యం లేదా కౌన్సెలింగ్ తీసుకోండి. ఏదిఏమైన, చాలా మంది మహిళలు ఇలా అంటారు, “నేను వేధింపులను భరించలేను. నేను అతనికి ఏమి చెప్పినా, అతను నా మాట వినడు. అతను చేయడు. ” మీరు చేయాలనుకున్నది అతను చేయనప్పుడు అది దుర్వినియోగం కాదని దయచేసి గమనించండి, ఇలాంటి శ్రమలు వేధింపులు కాదు.

దేవుడు ఇతర వ్యక్తులను, ముఖ్యంగా మీ జీవిత భాగస్వామిని, మిమ్మల్ని సవాలు చేసి, పరిపూర్ణంగా చేయడానికి, మీ సొంత పాపాన్ని బహిర్గతం చేయడానికి ఉపయోగిస్తాడు కొన్నిసార్లు. దేవుడు మీ వివాహంలో క్లిష్ట పరిస్థితులను ఉపయోగించి మిమ్మల్ని మార్చడానికి, మీకు మీరే పరీక్షలనుపెట్టి మారిపోవడానికి అవకాశాన్ని ఇస్తాడు, చెడు వైఖరినిబట్టి మీ జీవిత భాగస్వామిని నిందించకూడదు.

మీరు దాని యాజమాన్యం తీసుకునే వరకు, మిమ్మల్ని క్షమించమని దేవుని అడిగేవరకు, మీ జీవిత భాగస్వామికి క్షమాపణ చెప్పేవరకు మీరు మారరు.

**ఈ సమాచారం పాతదా?**

కొందరు, మనం ఇరవై ఒకటవ శతాబ్దంలో ఉన్నామని, పరిస్థితులు మారాయని అంటున్నారు, కాబట్టి మనం మన కాలానికి తగినట్లుగా బైబిలును నవీకరించాలి. అయితే బైబిలు ప్రతి శతాబ్దంలో, ప్రతి శతాబ్దంలో మనతో సహా సత్యానికి మూలమని నిరూపించుకుంది. ఇది ఎప్పటికీ పాతది కాదు.

భర్త నాయకత్వం, భార్య లోబడుట కాలక్రమేణా మారదని వివరించడానికి, 1 పేతురు 3:1-7 చూద్దాం. పేతురు ఈ పత్రిక వ్రాసినప్పుడు, అది దాదాపు క్రీ.శ.64, అంటే రెండు వేలకన్నా ఎక్కువ సంవత్సరాల క్రితం. అతను భార్యలను తమ భర్తలకు లోబడి ఉండాలని ప్రోత్సహించాడు (1-4 వచనాలు) తరువాత అతను తన అభిప్రాయాన్ని వివరించడానికి అబ్రహాము, శారా కథను ఉపయోగించాడు: “అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుటచేత తమ్మును తాము అలంకరించుకొనిరి. ఆ ప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచు అతనికి లోబడి యుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచు, ఏ భయమునకు బెదరకయున్నయెడల ఆమెకు పిల్లలగుదురు.” (1 పేతురు 3:5-6).

అబ్రాహాము శారాలు, ఇది వ్రాయబడటానికి సుమారు రెండు వేల సంవత్సరాల ముందు జీవించారు, మరియు వారికి ఆదాము అవ్వ రెండు వేల సంవత్సరాల క్రితం జీవించారు. సృష్టి నుండి కాలక్రమాన్ని అనుసరిందాము: దేవుడు ఆదామును నడిపించడానికి, అవ్వ సహాయం చేయడానికి రూపొందించాడు. రెండు వేల సంవత్సరాల తరువాత, అబ్రహాము, శారా అదే పద్ధతిని అనుసరించారు.

మరో రెండు వేల సంవత్సరాల తరువాత, పేతురు కొత్త నిబంధన విశ్వాసులను అదే పద్ధతిని అనుసరించమని ఆదేశించాడు. ఆ నాలుగు వేల సంవత్సరాలు దేవుడు వివాహాన్ని ఏ విధంగా రూపొందించాడో అన్నది మార్చలేదు. దేవుడు నిర్వహణ శైలిని మార్చబోతున్నట్లయితే, ఆయన దానిని కొత్త నిబంధనలో మార్చేవాడు. మరియు దేవుని వాక్యం సంపూర్తి అయినందున, మనం దానికి ఏది జోడించకూడదు లేదా తీసివేయకూడదు (ద్వితీయోపదేశకాండము 4:2; 12:32; సామెతలు 30:6; ప్రకటన 22:18), కాబట్టి మనం దానిని స్వీకరించాలి.

మీ దేవుడైన యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను మీ కాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుటయందు నేను మీ కాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలో నుండి దేనిని తీసివేయ కూడదు.( ద్వితీయోపదేశకాండము 4:2)

ఆయన మాటలతో ఏమియు చేర్చకుము ఆయన నిన్ను గద్దించునేమో అప్పుడు నీవు అబద్ధికుడవగుదువు.( సామెతలు 30:6)

మనమందరము పాప స్వభావముతో జన్మించామని, దానిని బట్టి సాతాను, ఈ లోకాన్ని లేదా శరీరాన్ని అనుసరించాలానుకుంటామని మనం మరచిపోకూడదు. మనం మెలకువగా లేకుంటే, లేఖనాలకు విరుద్ధమైన తత్వాలతో దేవుని నిర్వహణా శైలిని కలుషితం చేయగలము. మనము ప్రతి ఆలోచనను, చర్యను ఆయన అమూల్యమైన వాక్యానికి వ్యతిరేకంగా తూకం వేయాలి. నాకు తెలియదు అంటే ప్రతికూల పర్యవసానాలు జరగకుండా ఆగవు.

### ఒక విజయవంతమైన సినీతార మహిళ యొక్క వ్యాఖ్య

ఫుల్ హౌస్ అనే టీవీ సిరీస్ (దారవాహిక కార్యక్రమం) మీకు గుర్తుంటే, డి.జే లో క్యాండేస్ కామెరాన్ నటించాడు (ఇప్పుడు బ్యూర్), అతని సోదరుడు కిర్క్ కామెరాన్ గ్రోయింగ్ పెయిన్స్ లో నటించారు. ఆమె ఇప్పటికీ నటిస్తూనే ఉన్నది, మరియు భార్యగాను తల్లిగాను కూడా రాణిస్తోంది.

కాండస్ తన భర్త, వాల్ బ్యూరే ఒక రష్యన్ హాకీ ఒకఆటగాడు, అతన్ని ఛారిటీ హాకీ గేమ్‌లో కలుసుకున్నారు తరువాత వారు వివాహం చేసుకుని పిల్లలను కలిగి ఉన్నారు. పెళ్లయిన పదేళ్ల తరువాత, పెళ్లి గురించి, దేవుడి నిర్వహణ తీరు గురించి ఆమె ఇలా చెప్పింది .

ప్రతి వైవాహిక జీవితంలాగే, మాకును మా సంతోషకరమైన రోజులు, పెరుగుతున్న బాధలను ఉన్నాయి (ద్వందార్థాలు ఉద్దేశించ బడలేదు), అయితే మా వివాహమై దాదాపు ఒక దశాబ్దం వరకు నేను ఈ కలయకలో భార్యగా నా పాత్ర ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో నిజంగా అర్థం చేసుకొనుటకు ప్రారంభించ లేదు, కానీ నాలోని కొన్ని మార్పులతో, ఇప్పటికే  మంచిగా ఉన్న సంబంధాన్ని గొప్పగా మార్చుకోవచ్చని తెలుసుకున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను.

నేను తీసుకున్న మొదటి అడుగు ఏమిటంటే, వైవాహిక జీవితంలో భార్యాభర్తలు సమానమైన సంబంధం అయినప్పటికీ, మనము ఒకే పాత్రలను పోషించటానికి రూపొందించబడలేదు.

బైబిలు పట్టుకుని, నేను చదివాను, ‘‘ఏలయనగా స్త్రీ పురుషుని నుండి కలిగెనే గాని, పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు. మరియు స్త్రీ పురుషునికొరకే గాని, పురుషుడు స్త్రీకోసం సృష్టింప బడలేదు.’’ (1 కొరింథీయులు 11:8-9).

స్త్రీ, పురుషుల మధ్య భేదాలు ఉండకూడదని నేటి సమాజం నన్ను నమ్మించింది, సమాజం తప్పుగా అర్థంచేసుకుంది. వాల్ మరియు నేను సమానంగా సృష్టించబడ్డాము, అయితే విభిన్నంగా ఉన్నాము, కాబట్టి మా వైవాహిక జీవితంలో మాకు భిన్నమైన బాధ్యతలు ఉన్నాయి-నా పాత్ర అతని సహాయకరాలునని. దేవుడు ఆదామును సృష్టించాడు, మరియు ఆదాము ఒంటరిగా ఉన్నాడని ఆయన చూసినప్పుడు, అతనికి సహాయకురాలిగా హవ్వను సృష్టించాడు.

నన్ను మార్చడంలో ఇదే ఒక ముఖ్యమైన పాఠము, అవును ముమ్మాటికి ఇదే. . . దేవుడు మన జీవితాలలో ఉంచిన అధికారానికి ***లొంగిపోవడాన్ని మనం నేర్చుకోగలిగితే,*** మన శరీరాలు మన ఆత్మకు లొంగిపోవాలని మనం నేర్చుకుంటాము.

## స్వీయ పరీక్ష

లోబడుట అను విషయములో మీరు ఏ విధంగా మారాలి అనే దాని గురించి ప్రభువు మీకు ఏమి బయలుపరచాడో దానిని గుర్తించండి. తరవాత మీరు మార్పు పొందుటకు సహాయం చేయమని దేవుడిని కోరుతూ ఒక ప్రార్థన రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

**ప్రోత్సహించుట అంటే ఏమిటి?**

ప్రోత్సహించుట అనేది పురుషుని యొక్క అత్యంత ముఖ్యమైన సాహచర్యకు అవసరం. ఎఫెసి పత్రిక లోబడుట అనేది ప్రోత్సహించుటకు ఏ విధంగా పునాదిగ ఉన్నదో, అలాగే భర్తను ఏ విధంగా ప్రోత్సహించాలో తెలియజేస్తు వివరిస్తుంది.

స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను. మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింప వలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చూచుకొనవలెను.(ఎఫేసి 5:22-24,33)

ఈ ప్రోత్సహించుట సూత్రం మన ప్రస్తుత సంస్కృతి యొక్క వైఖరుల కారణంగా పాత పద్ధతిగాను, భయానకంగా అనిపించవచ్చు, వారు దీనిని బానిసత్వానికి ఒక పిలుపుగా చూడవచ్చు. దేవుని యొక్క సూత్రాలకు/నియమాలకు ఆధారం బైబిలే మన వైఖరిగా ఉండాలి.

**వాస్తవ అంశం**

ప్రోత్సహించుట ––రూఢి పరచడం, చెల్లుబాటు అనేవిధంగా నొక్కి చెప్పడం, సానుకూలంగా

" హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా " (మత్తయి 12:34) అని బైబిలు గ్రంథం చెపుతుంది. లోబడుట అనేది హృదయము యొక్క వైఖరి, ఇది మీ భర్తకు మీరు ప్రాధాన్యతనిచ్చే, అతనితో వ్యవహరించే మరియు అతనితో మాట్లాడే విధానం ద్వారా చూపబడే నిరంతర ధృవీకరణలో ఒకటిగా ఉండాలి.

పురుషులు ఈరీతిన ప్రోత్సహించమని అడగలేదు. దేవుడే ప్రతి పురుషుడు తన భార్య నుండి దీనిని పొందాలని రూపొందించాడు. దేవుడు నీ భర్తను ఈ శూన్యంతో సృష్టించాడు, అది నీవు మాత్రమే భర్తీ చేయగలవు. మీరు ఆయనకు లొంగిపోయినప్పుడే ఇది విజయవంతమవుతుంది. ఈ సత్యం విషయంలో దేవుణ్ణి నమ్మండి. ఆయనే మీ భర్తను కుటుంబంలో ఒక నాయకత్వపు పాత్రను పూర్తి

చేయమని పిలుస్తున్నాడు. మరియు దేవుడు ఎవరిని పిలుస్తాడో వారు విజయం సాధించుటకు శక్తిని పొందుకుంటాడు. అతను పరిపూర్ణుడు కాకపోయినా లేదా అతను విఫలమయ్యాడా అనేది పట్టింపు లేదు. దేవుడు మనము ఇక్కడ భూమిపై మన పాత్రలకు, ఉద్దేశ్యాలకు మనలను అభిషేకించి నియమిస్తాడు మరియు ఆయన మనలను వాటి కోసం సన్నద్ధం చేస్తాడు. మనం దేవుణ్ణి విశ్వసించడానికి నిరాకరించినప్పుడు, మనం తిరుగుబాటు చేసేవారిగా ఉంటాము.

మీరు మీ భర్త పనితీరును అతనిని గౌరవించడానికి షరతుగా చూస్తున్నారా? దేవుడు మనవైపు ఎప్పుడు అలా చూశాడు? దేవుడు మిమ్మల్ని ఆరీతిగా అంచనా వేయాలని, ఆయన మిమ్మును ప్రేమించుటకు షరతుగా ఉండాలని మీరు కోరుకుంటున్నారా?
మీరు మీ భర్తను దేవుని దృష్టితో కాకుండా శరీరసంబంధమైన కళ్ళతో చూడటానికి ఎంచుకుంటే, అప్పుడది పాపము, ఇది వైఫల్యానికి, కష్టాలకు దారి తీస్తుంది. దేవుని కార్యము అనేది ఒక ప్రక్రియ, అది మీకైనా మీ భర్తకైనా, మరియు మీ దృఢమైన మర్యాద, నమ్మకం చాలా అవసరమని దేవుడు చెపుతున్నాడు.

భర్తకు తన భార్య నుండి దృఢమైన, ప్రేమగల మరియు దైవిక మద్దతు అవసరం. తిరుగుబాటుతో మన శరీరాశల కోసం జీవించడం గురించి మనకు బైబిలు బలమైన హెచ్చరికను ఇస్తున్నది. ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది. ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది; అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు. కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచ నేరరు.(రోమా 8:6-8)

## సరైన నాయకత్వం

భర్తలారా, మీకు గతంలో ఎంత కష్టంగా అనిపించినా లేదా అసాధ్యమైనప్పటికీ ఇప్పుడు కుటుంబాన్ని ఏ విధంగా నడిపించాలో నేర్చుకోవడానికి ఆశ కలిగి ఉండాలి. దేవుని విధానంలో ఏ విధంగా చేయాలో నేర్చుకోవడానికి సమయాన్ని కేటాయించండి. మీరు దైవభక్తి గల నాయకుడిగా అవ్వడానికి మీకు సహకరించడానికి, ప్రోత్సహించడానికి మీ భార్య దేవుని నుండి వచ్చిన బహుమతి అని మీరు నమ్మాలి.

ఆమె వైఖరి ఇంకా అలా లేనట్లయితే, మీరు కుటుంబానికి అధిపతిగా మెల్లగా, ప్రేమగా అడుగు పెట్టకుండా అది మిమ్మల్ని అడ్డుకోనివ్వద్దు. దేవుడు మీ భార్యకు ఏ విధంగా సహకరించాలో నేర్చుకునే కోరికను, శక్తిని అందించగలడని, అందిస్తాడనే విశ్వాసంతో జీవించండి. మీరు దేవుని యెదుట వినయమును కనుపరచి, ఆయనే మీ నాయకుడని గుర్తిస్తే, అది మీపై మీ భార్య యొక్క నమ్మకాన్ని పెంచుతుంది.చాలా మంది పురుషులకు సరైన నాయకత్వాన్ని మాదిరిగా చేసి చూపించిన తండ్రి లేరు. మరియు సంఘాలు ఈ పాత్రలలో ఏ విధంగా పని చేయాలో కుటుంబాలకు బోధించడం లేదు.

ఈ భూసంబంధమైన జీవితంలో మనకు ఇవ్వబడిన ముఖ్యమైన బాధ్యతలలో ఇది ఒకటి కాబట్టి, పురుషులు ఈ విషయంలో ప్రభువునకు శిష్యులుగా ఉండాలి. మనకు ఇలాంటివి బోధించబడకపోతే లేదా తప్పుడు సమాచారం, తప్పుడు ఉదాహరణల ద్వారా మనము బోధించబడి, మనం తప్పులుచేసి, దాని పర్యవసానాలను అనుభవిస్తాము.

చాలా తక్కువ మంది పురుషులు వారి తండ్రులు చేత దైవిక నాయకత్వాన్ని గురించి బోధించబడ్డారు కాబట్టి మనం నేర్చుకుంటున్న వాటిని అన్వయించుకొనుటలో సహాయపడటానికి ఇతర పురుషులు మనతో పాటు వచ్చి సమయాన్ని వెచ్చించాలి. దీనిని శిష్యత్వం అని పిలుస్తారు, ఈ ప్రక్రియ పనిచేస్తుందని మనకు తెలుసు ఎందుకనగా యేసుప్రభువు దీనిని ఉపయోగించాడు.

మన వ్యక్తిగత విషయాలు మరొకరికి తెలియాలంటే, ఇది భయముగా, మరియు క్రొత్తగా కూడా అనిపించవచ్చు. అయితే ఒకరినొకరు ప్రోత్సహించుకోడానికి, మద్దతుగా ఉండడానికి, మెరుగుపరచడానికి, మనజీవితాలను ఉన్నతస్థితిలో పెట్టడానికి దేవుడు విశ్వాసులను పిలుస్తున్నాడు.

పురుషులారా, ఈ అధ్యయనంలో మీరు మీ భార్యతో, కుటుంబంలో ఒక భర్తగాను, నాయకుడిగాను ఏ విధంగా వ్యవహరించాలో నేర్చుకుంటున్నారు. మీరు మీ వైవాహిక జీవితంలో ఈ సూత్రాలను అమలు చేస్తున్నప్పుడు, మీరు నేర్చుకున్న విషయాలలో ఇతర పురుషులను కూడ శిష్యులుగా మీరు చేయునట్లు దేవుడు మీ జీవితంలోకి తీసుకురాబోతున్నాడు. దీని గురించి ప్రార్థన చేయండి.

**లోతుగా తవ్వు**

ఇతరులను శిష్యులనుగా చేయుటకు ఈ లేఖనాలు ఏ విధంగా వర్తిస్తాయో మీరు గ్రహించ గలుగుతున్నారా? పురుషులారా, ఇందులో మీ భార్య, పిల్లలు ఉన్నారు. దేవుడు మిమ్మల్ని ఏమి చేయమని అడుగుతున్నాడో వివరించి, దానిని మీ కుటుంబానికి కూడా అన్వయించండి.

మీరిప్పుడు చేయుచున్నట్టుగానే యొకనినొకడు ఆదరించి యొకనికొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి. ( 1 థెస్సలోనిక 5:11)

______________________________________________

______________________________________________

______________________________________________

మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.(కొలసీ3:6)

______________________________________________

______________________________________________

______________________________________________

ఒకని భారముల నొకడుభరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెర వేర్చుడి.(గలతి 6:2)

---

---

---

బహుశా మీరు పెద్ద తప్పులు చేసి, దేవుడు మిమ్మల్ని చేయమని పిలిచిన దానికి మీరు చాలా దూరంగా ఉన్నారని అనుకొంటున్నరేమో. అయితే అది సరే. దేవునిలో గొప్పవిషయం ఏమిటంటే, ఏమి జరిగినా లేదా మీరు ఏమి ప్రారంభించినా కూడ, మీరు మారవచ్చు. నేర్చుకోవడానికి నిబద్ధతతో ఉండండి. దేవుడు మిమ్మల్ని పిలిచినదానికి భర్తగా లేదా భార్యగా నిబద్ధత/సమర్పణ కలిగియుందండి. మీరు ఆయన విధానంలో చేసినప్పుడు మీరు ఆశీర్వదించబడతారు.

భర్తలారా, దేవుడు మన భార్యలకు మనలను ఇవ్వమని చెప్పే ప్రేమా, ప్రాధాన్యతకు మనము స్వాభావికంగా యోగ్యులం కాదు. అయితే మన ప్రేమగల పరలోకపు తండ్రి మనలో ఈ శూన్యతను ఉంచాడు, మన భార్యలను పిలిచి, మనలో ఉన్న శ్యున్యాన్ని నెరవేర్చడానికి వారిని సృష్టించాడు. వారు దీన్ని చేయుటకు ఎంచుకున్నప్పుడు, దేవుడు వారికి కృప, సామర్థ్యం ఇస్తాడు. యేసును స్తుతించండి!

భార్య దొరికినవానికి మేలు దొరికెను అట్టివాడు యెహోవావలన అనుగ్రహము పొందిన వాడు.(సామెతలు 18:22)

కొంతమంది పురుషులు తమ భార్యల ద్వారా దేవుని నుండి గొప్ప అనుగ్రహాన్ని పొందుతారు. అయితే గత తప్పులను ప్రతి సారి త్రవ్వి ఎత్తి చూపే భార్యలూ ఉన్నారు, వారి పురుషుని దానిని విషయం భాధపడతారు.

ముసురు దినమున ఎడతెగక కారు నీళ్లును గయ్యాళియైన భార్యయు సమానము.(సామెతలు 27:15)

మహిళలారా, గయ్యాళి బార్య అంటే వివాదాస్పదంగా ఉంటూందని, వివాదాస్పద భార్య ప్రభువును నమ్మడానికి, ఆయనకు విధేయత చూపడానికి ఇష్టపడదు. ఇది ప్రోత్సహానికి వ్యతిరేకం, ఈ వైఖరి మీ జీవితంలో దేవుని చిత్తాన్ని నెరవేర్చలేదు.

పురుషునికి కావలసింది ఎటువంటి భార్య అనగా దేవుడు తన భర్తను నడిపించడానికి పిలిచాడని, దేవుడు దీనికి అవసరమైనది చేస్తాడని నమ్మే భార్య. జ్ఞాపకం ఉంచుకోండి, అమ్మాయిలు, అబ్బాయిలు ఇది ఒక ప్రక్రియ. మనము ప్రేమతో సహనంతో దేవుని ప్రక్రియ ద్వారా వెళుతున్నప్పుడు, మనం ఏ విధంగా ఎదగాలి? ఏ విధంగా మారగలమో ఒకరికొకరు చూపించగలుగుతాము. ఇది విశ్వాసాన్ని పెంపొందించేది, ఇది మన జీవితాలలో దేవుని పని చేస్తున్నప్పుడు మనల్ని ప్రోత్సహిస్తుంది.

**లోతుగా తవ్వు**

ప్రతి వాక్యమును మొదట మీ జీవితంలో, తరువాత మీ జీవిత భాగస్వామి జీవితంలో వాటిని నెరవేర్చమని దేవుడిని కోరుతూ ప్రార్థనను రాయండి.

మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభి వృద్ధిపొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంతదినము వరకును మహిమ కలుగును గాక. ఆమేన్.(2పేతురు3:18)

సహోదరులారా, మేమెల్లప్పుడు మిమ్మునుగూర్చి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు బద్ధులమై యున్నాము. ఇది యుక్తమే; ఏలయనగా మీ విశ్వాసము బహుగా అభివృద్ధిపొందుచున్నది. మీ అందరిలో ప్రతి వాడును ఎదుటివానియెడల చూపు ప్రేమ విస్తరించు చున్నది. ( 2 థెస్సలోనిక. 1:3)

# పాఠం 5

# ప్రోత్సహము లేని సాధారణ పద్ధతులు

మనము ప్రోత్సహించుట గురించి చర్చించాము, అయితే భార్య తన భర్తను ప్రోత్సహించనప్పుడు అది ఏ విధంగా కనబడుతుంది? ప్రోత్సహించుట అనగా మీ క్రియలు, సంభాషణల ద్వారా గౌరవం చూపుతూ, మీ అంగీకారం మరియు విశ్వాసాన్ని ప్రోత్సహించుటం, అవసరమైనప్పుడు అతని నిర్ణయాలకు లోబడుట అని మనకు తెలుసు. ప్రోత్సహించుట అంటే అన్నింటినీ తన ఇష్టానికి వదిలివేయడం యొక్క తేడాలను కొన్ని చూద్దాం.

**ఇది క్షేమాభివృద్ధి కలుగ చేస్తున్నదా?**

స్త్రీలారా, మీరు మీ భర్తల యొక్క వైఫల్యాల గురించి స్నేహితులకు లేదా బంధువులకు ఫిర్యాదు చేస్తారా? మీరు చెప్పేది మీ భర్త వినకపోవచ్చు, అయితే ప్రభువు వింటున్నాడు. "సరే, ఆమె నా సన్నిహితురాలు, నా ప్రార్థన భాగస్వామి.'' గనుక చెప్పాను అని ఆత్మీయంగా మార్చడానికి ప్రయత్నించద్దు. మీరు అతని తప్పులను బందువులకు వివరించే బదులు, "నా భర్తకు, నాకు కొంత ప్రార్థన సహాయం కావాలి" అని చెప్పవచ్చు. మీ భర్తపై ఇతరులకు ఫిర్యాదు చేయడం దేవునికి అవిధేయత చూపటం అవుతుంది, దానికి పరిణామాలు తీవ్రముగా ఉంటాయి. ఏదీ రహస్యంగా జరగదు (హెబ్రీయులకు 4:13).

**లోతుగా తవ్వు**

మన మాటలకు సంబంధించి ఈ లేఖనాలు ఏమి చేయమని ఆజ్ఞాపిస్తున్నాయో గుర్తించండి.

వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి.(ఎఫెసి 4:29)

____________________________________________

____________________________________________

____________________________________________

కత్తిపోటువంటి మాటలు పలుకువారు కలరు జ్ఞానుల నాలుక ఆరోగ్యదాయకము (సామెతలు 12:18)

____________________________________________

____________________________________________

____________________________________________

సాత్వికమైన నాలుక జీవవృక్షము దానిలో కుటిలత యుండినయెడల ఆత్మకు భంగము కలుగును.(సామెతలు15:4)

____________________________________________

యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమునునీ దృష్టికి అంగీకారములగును గాక.(కీర్తనలు 19:14)

తన నోరు కాచుకొనువాడు తన్ను కాపాడుకొనును ఊరకొనక మాటలాడువాడు తనకు నాశనము తెచ్చుకొనును. (సామెతలు13:3)

## సహకారంగా ఉండటం

ఇతర వ్యక్తుల ముందు, పిల్లలతో సహా, భార్య తన భర్తను సరిదిద్దినప్పుడు, అది ప్రోత్సాహమనబడదు, ఈమద్దతు ఐక్యతను చూపదు. మీరు పిల్లలనుపెంచే విషయంలో అతడు విభేదిస్తే, దానిని ఎవరూ లేనప్పుడు చర్చించండి. మీరు దేవున్ని, ఆయన ప్రణాళికను వ్యతిరేకించాలానుకుంటే తప్ప పిల్లల ముందు మీ భర్తను సరిదిద్దకూడదు. స్త్రీలారా, మీరు ఇలా చేస్తుంటే, మీ భర్తను ఇది ప్రోత్సాహించటానికి బదులుగా, మీరు కలిగియుండాలనుకున్న సంతోషము, సమాధానము మీరు దేవునిద్వార అనుభవించ లేరు. అవును, అతనికి మీ సలహాలు అవసరం, అయితే మీ మాటలను జాగ్రత్తగా పరిశీలించండి. అదేవిధంగా, పురుషులారా, మన భార్యలు దేవుని నుండి వచ్చిన బహుమతి ఎందుకంటే వారు మనల్ని సంపూర్ణమైనవారిగా చేస్తారు, అంటే వారు చెప్పేది కూడ మనం పరిగణించాలి.

పిల్లలనుపెంచే విషయంలో మీ భర్తను మారమని ప్రోత్సహించాలనుకుంటే మీ భర్తను పక్కకు తీసుకెళ్ళి, మీ కొడుకును ఎందుకు అరుస్తున్నాడని అతనిని అడగవచ్చు. ఇప్పుడు ఇలా అరవడం సహాయం చేయదని కృపాసహితంగా అతనికి గుర్తు చేసి, దానికి బదులుగా తగిన క్రమశిక్షణ చేయాలని సూచించండి. అతనికి మీ ప్రోత్సాహకరమైన ప్రభావం అవసరం, మీ పిల్లల నైజము గురించి అతనికి తెలియని అంతర్దృష్టి మీకు ఉన్నాయి, ఇది ఒక బహుమానమే. ఆయితే దేవుని విధానాలకు అనుగుణంగా దాన్ని సరిగ్గా ఉపయోగించండి. నిర్ణయం మీదే, మద్దతు ఇచ్చే భార్య ఈ లేఖనానికి అనుగుణమైన వైఖరిని కలిగి ఉంటుంది.

మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి.(మత్తయి18:15)

ఇది విచక్షణ గురించి, ఏది జరిగినా గోప్యంగా ఉంచడం మరియు ఇతరుల ప్రమేయం లేకుండా నిర్వహించడం. అది ప్రేమ, మరియు మనం ''ప్రేమతో సత్యాన్ని మాట్లాడాలి'' (ఎఫెసీయులకు 4:15).

**నిర్వహించే మనిషి ఎవరు?**

భార్యలారా, భర్తను నిర్వహణ మనిషిగా లేదా గృహ పనిమనిషిలా చూడడం గౌరవప్రదమైనది లేదా ప్రోత్సాహకరమైనది కాదు. గృహాన్ని నడపడం అనేది ఒక జట్టుగా కలసి చేసేప్రయత్నం లాంటిది, మరి ముఖ్యముగా మీకు సామర్థ్యం ఉంటే, మీ భర్త పని నుండి ఇంటికి వచ్చినప్పుడు, అతను ఇంట్లో చేయవలసిన పనుల జాబితాను సిద్ధంగా ఉంచుతారా?

మీరు ఇంట్లో సామర్థ్యం గల పిల్లలను కలిగి ఉంటే, వారికి చిన్న చిన్న పనులను అప్పగించడం ఉపయోగకరంగా ఉండటమే కాకుండా, వారికి బాధ్యతను నేర్పించుటయే. స్వీయ-నియంత్రణ అనేది వయోజనులకు ముఖ్యమైన లక్షణాలను కూడా నేర్పుతుంది. తల్లులు తమ పిల్లల సంతోషం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తారని నమ్మడం సర్వసాధారణం, తండ్రి తరచుగా ఈ విషయంలో అప్పుడప్పుడు తనిఖీ చేస్తుంటారు.

పిల్లలను ఏదైనా చేయమని అడిగినప్పుడు, వారు సాకులు చెపుతూ, ఏడుస్తూ లేదా ఫిర్యాదు చేస్తూ ఉన్నప్పుడు, వారికి బలమైన సహాయకరమైన చేయి అవసరం. ఇటువంటి పరిస్థితులలో క్రమశిక్షణ, లేదా తండ్రి ప్రభావాన్ని విస్మరించవద్దు. స్త్రీలు కొన్ని సార్లు పిల్లల తప్పులను పోషిస్తూ ఉంటారు, వంటగదిలో పొంగిపొర్లుతున్న చెత్త డబ్బాను చూసినప్పుడు, వారి పన్నెండేళ్ల కొడుకును దానిని బయట పెట్టమని అడగడానికి బదులుగా, వారు వేచి ఉంటారు. నాన్న గృహానికి వచ్చే వరకు వేచి ఉండి ఆయనను తీసేమని అడుగుతారు. ఆడవారు ఈ విషయంలో తమ హృదయాలను కాపాడుకోవాలి, వారి భర్త యొక్క అధికారమునకు, అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో వారికి సహాయం చేయమని ప్రార్థనలో దేవుడిని అడగాలి.

**ఇది గౌరవించడమా?**

కుటుంబంలో నియమాలు రూపొందించుటలో పిల్లలను క్రమశిక్షణలో పెట్టుటలో మీ భర్తకు మీరు సహకరించండి. ఇది అతనిని ప్రోత్సహించడానికి ఒక మార్గం. అయితే పిల్లలతో అతని మాటను లేదా అతని అధికారాన్ని అణగదొక్కే ప్రయత్నం చేయవద్దు. మీరు పిల్లల ముందుగానీ లేదా వెనుకగానీ అతని పరువు తీస్తారా? మీ భర్త మీపిల్లలను క్రమశిక్షణలో పెడుతున్నపుడు, మీకు నచ్చినా, నచ్చకపోయినా, ''ఓహ్, మీకు మీ నాన్న గురించి తెలుసుకదా, అతను రెండు రోజులలో మరచిపోతాడు'' అని చెప్పుతూ అతనిని తక్కువ చేయకండి, అలా చేసి మీ పిల్లలను క్రమశిక్షణనుండి తప్పిపోవునట్లు చేయవద్దు. అది ప్రోత్సహించడం కాదు, సహకారిగా ఉండుట కూడ కాదు. తద్వారా మీపిల్లలు మిమ్మల్ని గందరగోళపరచేపరిస్థితి వస్తుంది. అతర్వాత తల్లికిగాని, తండ్రికిగాని వ్యతిరేకంగా తప్పులు మోపడానికి ప్రారంభిస్తారు మీపిల్లలు.

చాలా మంది తల్లిదండ్రులకు పిల్లలను పెంచుటలో తర్ఫీదు ఉండదు. దయచేసి 'పేరెంటింగ్ ఈజ్ ఎ మినిస్ట్రీ'' — తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం అనేది ఒక పరిచర్య అను మాశీర్షికలలో చక్కటి నియమాల వివరణ, వాటి పర్యవసానాలు, చిన్న చిన్న పనులు గూర్చి మరియు

దైవిక క్రమశిక్షణను ఏ విధంగా నిర్వహించాలో పూర్తి వివరణను పొందడానికి FDM.World వద్ద చూడండి. ఇది అన్ని వయస్సుల వారికి, అన్ని రకాల కుటుంబాల శైలులకు తగినట్టుగా వారికొరకు రూపొందించబడింది.

స్త్రీలారా, మీరు మీ భర్తను ప్రోత్సహించలేనప్పుడు, మీ భర్త మిమ్మల్ని ప్రేమతో సరిదిద్దకపోతే, మీరు అతని పట్ల గౌరవము లేనివారవుతారని మీరు గ్రహించారా? మీకు కొన్నిసార్లు కోపంగా అనిపించవచ్చు, అయితే అతను మీతో ఇలా చెప్పినపుడు మీరు అతన్ని ఆపి, ''నీవు చెప్పింది నేను విన్నాను. నీవు మరల మరల చెప్పనవసరం లేదు" లేదా "కారు ఏ విధంగా నడపాలో నీవు నాకు చెప్పాల్సిన అవసరం లేదు." అని అంటారా? ఇంతకు మించి ఏదైనా చెప్పడం అనేది ప్రోత్సాహకరణ లేని సమాచారం. అతనిని ప్రోత్సాహించడానికే ఎంచుకోండి, ప్రతి పరిస్థితి నుండి నేర్చుకోండి. చాలా మంది పురుషులు సహేతుకమైన సూచనలిచ్చినప్పుడు దానిని అనుసరించుటకు సిద్ధంగా ఉంటారు, ఇది ప్రతికూలమైన దృక్పదం.

**బాధపడుటకు ఎంచుకునుటా లేదా సేవచేయుటకా?**

భార్య యొక్క అజ్ఞానం, మొండితనం లేదా గర్వం కారణంగా తన భర్తకు సేవ చేయడానికి ఇష్టపడనప్పుడు సమస్యలు తలెత్తుతాయి. ఇదే మీరైతే, ఇతరులు మిమ్మల్ని బలహీనులుగా చూస్తారని మీరు అనుకుంటున్నారా? లేక ఇది సరైన ఆటేనా ? సరే, నేను కూడా పని చేస్తాను, కాబట్టి నేను అతనికి ఎందుకు సేవ చేయాలి? నేను అతని పళ్ళెం ఎందుకు తీయాలి? అతను తన పళ్లాన్ని అతనే తీయాలి! నేను అతనికి ఎందుకు అన్నం పెట్టాలి ? అతనే పెట్టుకోవచ్చుగా! అతనికి రెండు కాళ్లుచేతులున్నాయిగదా. చాలా మంది స్త్రీలు సమానత్వమనే సాతాను తత్వం ద్వారా ప్రభావితమయ్యారు, దీని అర్థం నీ భర్త తనకు తాను చేసుకోగల్గిన ఏ విషయంలోను సేవ చేయకుండుటయే.

మనం ఇతరులకు సేవ చేయడానికి నిరాకరించినప్పుడల్లా, మనం క్రీస్తునకు ప్రాతినిధ్యం వహించడం లేదు, కాబట్టి మన సంబంధాలు దెబ్బతింటాయి. దీనర్థం భార్యను ఒక దాస్యపు వస్తువుగా పరిగణించాలని కాదు. భార్యకూడా దేవుని కుమార్తె, ఆయన నుండి వచ్చిన బహుమతి, ఆమెను కూడా ప్రశస్థమైన బహుమతిగా పరిగణించాలి.

## స్వీయ పరీక్ష

మీరు ఇంట్లో లేదా బయట మీ భర్తకు సేవ చేయు విధానాల కోసం వేదకుతున్నారా? అవునా, కాదా

మీరు మీ భర్తకు సేవ చేయగలిగే నాలుగు విధానాలను గుర్తించండి, వాటిని ప్రార్థనలో ప్రతిరోజూ ప్రభువు ముందు పెట్టండి. మీకు ఏదైన ఖచ్చితం కాదు అని అనిపిస్తే దేవునిని అడగండి.

____________________________________________

____________________________________________

____________________________________________

**లోతుగా తవ్వు**

పౌలు, అతని సహచరులు నిరంతరం ప్రజలకు పరిచర్య చేశారు. వారి ఉద్దేశం ఏమిటి, ఇతరులకు సేవ చేయడం పట్ల వారి వైఖరి ఏమిటి? అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి. మీరు మాకు బహు ప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రము గాక మా ప్రాణములనుకూడ మీకిచ్చుటకు సిద్ధపడియుంటిమి.(1థెస్సలోనిక.2:7-8)

దేవుడు నీ భర్తకు సహాయకురాలిగా ఉండే వరం నీకు ఇచ్చాడు. మీరు మీ బహుమతిని ఏ విధంగా ఉపయోగించాలి? ఎందుకు ఉపయోగించాలి?

దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహ నిర్వాహకులైయుండి, యొక్కొకడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి.(1 పేతురు4:10)

**ఆర్థిక ఒప్పందాలు - విచ్ఛిన్నాలైపోయాయా?**

మీరు ఆర్థిక విషయాలలో అంగీకరించని సందర్భాలు ఉంటాయి. భార్యలారా, మీరు నిధుల కేటాయింపు విషయంలో మీభర్తతో విభేదించకుండ, వినయపూర్వకమైన అభ్యర్థన చేయండి లేదా మర్యాదపూర్వకంగా మీ దృక్పథాన్ని చెప్పండి, తరవాత మీ భర్త వినకపోతే, అతని కోసం ప్రార్థనలో ప్రభువుకు వదిలివేయండి. ఈ విషయంలో మీ భర్త మాటలను ఉల్లంఘిస్తున్నప్పటికీ, అతని ఆత్మీయ స్వభావానికి విజ్ఞప్తి చేస్తూ, అతని విధానాలను యుక్తిగా ఖండించవచ్చు. అంతేకానీ, దానిని వదిలివేస్తూ బాధతో, ఆగ్రహంతో, ఫిర్యాదులుచేస్తూ, అతనిని విస్మరించడం, అలాంటిది సరియైన ప్రవర్తనకాదు.

విడాకులకు డబ్బు మొదటి కారణం, అయితే ఆర్థిక సమస్యల కారణంగా విడాకులు తీసుకోవడాన్ని దేవుడు అనుమతించడు. చాలా సార్లు భార్యలు తమ అభిప్రాయాన్ని చెప్పి తరువాత వాదిస్తారు, వాగ్వాదానికి దిగుతారు, దానర్థం "నేను నిన్ను నమ్మను" అని చెపుతునట్లే. బహుశా అతనికి ఆ అపనమ్మకం అతనిని బట్టే వచ్చి ఉండవచ్చు, అయితే దేవుడు కార్యం చేస్తున్నాడని జ్ఞాపకం ఉంచుకోండి.

దేవుడు మనలను ఈ క్లిష్ట పరిస్థితుల ద్వారా మారుస్తాడు, ఇవి అర్హత కలిగిస్తాయి. పరిస్థితిలో నిజాయితీ లేకపోవడం, వ్యసనం లేదా కుటుంబం పట్ల బాధ్యత లేకపోవడం వంటివి ఉంటే, వృత్తిపరమైన సలహాలు లేదా కాపరిని సంప్రదించుటకు ఇదే సందర్భం.

## మీ ప్రేమ ఒక యుద్ధరంగమా ?

శృంగారం విషయంలో సాహచర్య అవసరాలపై అనేక పోరాటాలు ఉన్నాయి. తన భర్త అవసరాలకు తగ్గట్టుగా శారీరక సంబంధాన్ని పెంచుకోవడానికి ఇష్టపడని భార్య ఇబ్బందులను ఆహ్వానిస్తోంది. పురుషులను ప్రోత్సాహపరచే అత్యంత ముఖ్యమైన విధానంలో శృంగారం ఒకటి. ఈ క్రింది వాటిలో భార్య తెలియజేసే ఏదైనా పాపమే: మీరు మంచి భర్తగా, తండ్రిగా పనిచేశారని నాకు అనిపిస్తేనే, నేను మీకు సహకరిస్తాను. మీరు దీనికి అర్హులు కాదు, అయితే నేను దీన్నిచేయాలి. సరే, అయితే దాన్ని పూర్తి చేద్దాం. ఇవన్ని స్పష్టంగా ప్రతికూల, అవమానకరమైన వైఖరికి ఉదాహరణలు.

పురుషులకు అశ్లీల చిత్రాలు ఒక సాధారణ వ్యసనంగా మారింది. ఇది తప్పా, పాపమా? అవును. అయితే మీరు వివాహం సంబంధంలో అతనిని మీరు తిరస్కరించినట్లయితే మీ భర్త మరింత లోనైయేవాడిగా ఉంటాడు. పురుషులు తమ భార్యలతో సన్నిహితంగా ఉన్నప్పుడు అవసరమైన ప్రోత్సాహంనిచ్చి, ఇద్దరు సంతృప్తిని పొందేలా దేవుడు మిమ్మలను రూపొందించాడు.

అవును, అశ్లీల దృశ్యాలు తప్పు ప్రత్యామ్నాయం-అది దేవుడు కోరుకునే దాన్ని నాశనం చేస్తుంది. అయితే వ్యక్తిగత కారణాలను బట్టి భర్తను నిలదీసే భార్య కూడా తప్పు. మీరు స్వచ్ఛందంగా భౌతికంగా సహకరించినప్పుడు, మీరు మీ భర్తకు అత్యంత ముఖ్యమైన విధానంలో ప్రోత్సాహపరచడం ద్వారా మీరు ఆశీర్వదిస్తున్నారు.

పురుషులారా, మనము ఓపికగా ఉందాం. దేవునికి, తన పరిపూర్ణ ప్రణాళికలో, స్త్రీ జీవితంలోని అన్ని కాలాలు ఆయనకు  తెలుసు. వారికి ఋతుక్రమచక్రాలు, చిన్నపిల్లలు, బరువు పెరుగుట, శరీర మార్పులు, స్త్రీ సమస్యలు మరియు రుతువిరతిలు కూడా ఉన్నాయి. దేవునికి హాస్య స్పృహ కూడా ఉన్నది, భర్తలుగా మనం ఓపిక పట్టడం చాలా ముఖ్యం. చాలా తరచుగా భర్తలు నిరుత్సాహానికి గురవుతారు. అప్పుడు, దేవుడు కోరుకున్నవిదానాన్ని విడిచిపెట్టి, దానికి బదులు ఇతరులతో శారీరక సంబంధంలో స్థిరపడతారు. నెరవేరని వైవాహిక బంధం కారణంగా తనను తాను సంతోషపెట్టుకోవడం అనేది ఆమోదయోగ్యమైనదిగా పరిగణించే శోధనలున్నాయి . పెళ్లయిన పది, పదిహేనేళ్ల తరువాత చాలా మంది దంపతులకు భాదాకరమైన శారీరక సంబంధం కలిగి ఉంటారు. ఈపద్దతి దేవుడు సృష్టించిన దానికి దూరంగా ఉన్నది.

స్త్రీలారా, 1 నుండి 10 కొలమానంలో, మీ పురుషుడికి శారీరక సాన్నిహిత్యం ఎంత ముఖ్యమైనది? బహుశా 12? దేవుడు అతనిని ఈ విధంగా చేసాడు. ఇది మీకు ఎంత ముఖ్యమైనదని మీ భర్త చెపుతారు? కొంతమంది భార్యలకు ఇది 10 కి దగ్గరగా ఉన్నప్పటికీ, చాలామంది పురుషులు 2, 3 లేదా 4 అని చెపుతారు. అయినప్పటికీ దేవుడు స్త్రీలను ఆ విధంగా చేసాడు. దేవునికి హాస్యస్పృహ ఉన్నది. ఈ వ్యత్యాసాలు కొంత ప్రయోజనాన్ని అందిస్తాయి: త్యాగం యొక్క అర్థాన్ని నేర్చుకోవడం, మనల్ని మనం కాదనుకోవడం, పరస్పరం అవసరాలను తీర్చడానికి కలిసి పనిచేయడం నేర్చుకొనుటకు సహాయం చేస్తాయి.

భర్త అశ్లీల చిత్రాలు చూస్తూ పట్టుబడ్డాడని దంపతులు కౌన్సెలింగ్‌కు వెళ్లినప్పుడు, భార్య ఆగ్రహానికి గురవుతుంది, భర్త ఇబ్బందిపడతాడు. వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి శృంగారంలో పాల్గొంటున్నారని, అది చాలా సంవత్సరాలుగా అలానే ఉందని వారు తరచుగా వివరిస్తారు. అతను ఎంత తరచుగా లైంగిక చర్య చేయాలనుకుంటున్నాడో ఆమెకు తెలుసు, అయితే అతని పాపపు ఎంపికను బట్టి ఆమె అతనిని నిందిస్తోంది, దాని విషయం ఆమె ఎటువంటి బాధ్యతను స్వీకరించడానికి ఇష్టపడడంలేదు. అతను చేసింది తప్పు-పాపం-అయితే అతను తన భార్యకొరకు సంవత్సరాలుగా ఆమె కోసం చూశాడు, అయితే 98 శాతంసార్లు ఆమె తిరస్కరించింది. కాబట్టి ఇది అర్థంమౌతున్నదా? ఆమె ప్రవర్తన అతనిని ప్రోత్సహించడానికి ఇష్టపడకపోవడాన్ని తెలియజేస్తున్నది, అతని అవసరమైతే స్వార్థపూరితమైనదని చెపుతుంది.

అశ్లీలత తప్పు , ఖచ్చితంగా దానికి సమర్థించ కూడదు, అయితే క్రైస్తవులు లైంగిక చర్యను గురించి మాట్లాడటానికి, వారు ఈ విషయంలో కష్టపడుతున్నప్పుడు సహాయం పొందడానికి భయపడతారు. దేవుడు మనల్ని లైంగికత కోసం రూపొందించాడు, ఇది 100 శాతం వివాహితుల కొరకే. అనేక జంటలు అందుబాటులో ఉన్న దేవుని సంపూర్ణతను అనుభవించడం లేదు. లైంగిక క్రియ మంచిది, ఇది మానవులుగా మనలో దేవుడు నిర్మించిన శారీరక, భావోద్వేగ అవసరాలను తీరుస్తుంది. ఇది భార్యాభర్తలిద్దరికీ ఒక సాహచర్య అవసరం. మొదటి కొరింథీయులు 7:4 మన శరీరాలు మన సొంతం కాదని బోధిస్తుంది-మనం ఒకరికి నొకరం చెందిన వారం. మనము ఒకరినొకరి అవసరాలు, కోరికలను పరిగణనలోకి తీసుకోవాలి.

ప్రార్థన చేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలమువరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి; మీరు మనస్సు నిలుపలేకపోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి.(1 కొరింథీ.7:5)

భర్తలారా, మీరు పాతబడిపోయి ఉంటే లేదా నిరాశతో పాపంలోకి మారినట్లయితే లేదా మీ భార్యను ఉద్దేశించి వికృతమైన అభ్యర్థనలతో మీ వివాహాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నించినట్లయితే, పశ్చాత్తాపపడి, "దేవా, నా హృదయాన్ని శుద్ధిపరచండి" అని ప్రార్థించండి. మీరు దానిని మీ మనస్సు నుండి తీసివేయాలి. ఇది తప్పు, ఇది పాపం, దాని నుండి విముక్తి పొందే కృపను దేవుడు మీకు ఇస్తాడు.
మీ శారీరక సంబంధం గురించి మీ జీవిత భాగస్వామితో మాట్లాడండి. మీ ఇద్దరికీ ఏది సౌకర్యవంతమైనదో, ఆహ్లాదకరంగా ఉంటుందో ఇద్దరు చర్చించండి. ఒకరి మాటలు ఒకరు వినడానికి, మీ అంచనాలను అనుగుణంగా మార్చుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఇది మీ జీవిత భాగస్వామిని ప్రేమించడం.

**ఈ అంశంపై విస్తృతమైన పరిశీలన కోసం సంపుటి 4, ‘‘శారీరక సంతృప్తి‘‘ను చూడండి.**

**ఇప్పుడు ప్రార్థనలో దేవుని యొద్దకు వెళ్ళండి:**

తండ్రీ, మాకు బయలుపరచిన నీ వాక్యమును బట్టి నీకు కృతజ్ఞతలు, సోత్రములు తెలియజేయుచున్నాము. దేవా పరిశుద్దాత్మను, నీవు కోరుకునే పనులన్నిటిని చేయడానికి మాకు సామర్థ్యము ఇచ్చు నీ పరిశుదాత్మ యొక్క శక్తిని బట్టి నీకు వందనాలు. తండ్రీ, ఎక్కడ విభజన జరిగిందో, ఎక్కడ స్వార్థం ఉన్నదో, ఎక్కడ మేము నీ మాటకు అవిధేయులమో, మా హృదయాలతో మాట్లాడి మమ్మల్ని మార్చమని ప్రార్థిస్తున్నాను. మేము నేర్చుకున్న వాటిని మాకు గుర్తు చేయండి, మాకు నీ వాక్కును చదువుకోవాలనే, పరిశుద్ధతను వెంటాడాలనీ, నీ చిత్తానికి లోబడాలనీ, నిన్ను మహిమపరచని వాటిని మార్చుకోవాలనే కోరికను మాకు ప్రసాదించు. ప్రభూవా, వివాహమను బహుమానమును బట్టి మేము మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము మరియు మా సంబంధం యొక్క ప్రతి అంశంలో విధేయతతో మేము నిన్ను మహిమపరచాలాని ప్రార్థిస్తున్నాము. యేసు నామమున అడుగుతున్నాము తండ్రీ. ఆమెన్.

**తదుపరి అన్వయింపు కోసం**

మీరు నేర్చుకున్న సూత్రాలను అన్వయించడంలో మీకు సహాయం చేయడానికి, **అనుబంధం H: భర్త అవసరాలు మరియు అనుబంధం యల్: సాహచర్య అవసరాలు. పూర్తి చేయండి**

మీ వివాహానికి దేవుడు మీకోసం ఏర్పాటు చేసియున్న వాటి నుండి మిమ్మల్ని నిలువరించే బలమైన కోటలను గుర్తించడానికి మీకు సహాయం కావాలంటే, అనుబంధం యమ్: "సాధారణమైన అడ్డుబండలు"ను పూర్తి చేయండి.

# పాఠం 6

# స్త్రీల అవసరాలు

మనము ఇప్పుడు భార్య యొక్క సాహచర్య అవసరాల గూర్చి చూద్దాము అవి ఆమెను ప్రేమించుచున్న భర్త మాత్రమే తీర్చగలడు. పురుషులారా, మన లక్ష్యం దేవుని చిత్తాన్ని అర్థం చేసుకొని పాటించడమే అని మీరు గుర్తుంచుకోవాలి, మన సొంత ఇష్టం లేదా లోకం యొక్క ఇష్టం కాదు. భార్య యొక్కసాహచర్య అవసరాలను ఏ విధంగా తీర్చాలనే విషయంలో చాలా గందరగోళం ఉంది. మీడియా అయితే బైబిలుకు విరుద్ధమైన, భక్తిహీనమైన సలహాలతో మనల్ని పీడించింది, చాలామంది వాటిని హత్తుకున్నారు. దేవుడు చెప్పేది వినాలని కోరుకుంటూ, హృదయపూర్వకంగా ఈ అంశమును చదవండి.

మన జీవిత భాగస్వాములకు మనము పరిచారకులుగా ఉండాలనేది మనకు దేవుడిచ్చిన పిలుపు, దీన్ని చేయటముద్వారా మన ఉద్దేశ్యం దేవున్ని మహిమపరచడమే. మీరు ముందుకు సాగుతున్నకొలది, మీ ఆలోచనలోను, క్రియలోను పరివర్తన రావాలి. దేవుని వాక్యానికి అనుగుణంగా ఉండడం అంత సులభం కాదు, కాబట్టి మీరు బలమైన పునాదిని కలిగియుడండి— అది క్రీస్తుతో మీ సంబంధాన్ని కొనసాగించడం చాలా అవసరం. మనం క్రీస్తులో నిలిచియుండి విధేయత చూపుతున్నప్పుడు, ఆయన ఆశీర్వాదాలు, ఆయన శక్తి ఆయన చిత్తమును ఉద్దేశాలను నెరవేర్చడానికి మనకు సహాయం చేస్తాయి.

దేవుని వాక్యం పరిపూర్ణమైనది మరియు ఎఫెసీయులు 5లో భార్య అతని అవసరాలను తీర్చడానికి ఎంత బాధ్యత వహిస్తాదో భర్త తన భార్య అవసరాలను తీర్చడానికి కూడ అంతే బాధ్యత వహించవలసి ఉన్నదని స్పష్టంగా ఉన్నది. పురుషులారా, మీ భార్యకు ఏమి అవసరాలు ఉన్నాయో ఆ విషయములో దేవుడు మీకు జ్ఞానోదయము కలుగజేయును గాక! స్త్రీలారా దేవుడు మీ అవసరాలు భర్తతో మీ సంబంధం ద్వారా మాత్రమే నెరవేర్చబడేటట్లు మీలో వాటిని ఏ విధంగా సృష్టించాడో తెలుసుకోండి. మీరిద్దరూ దేవుని ప్రణాళికను అనుసరించాలి, అదే మీ వైవాహిక జీవితానికి సంపూర్ణత, సమాధానం మరియు ఆయన కృపను ఇస్తుంది. వివాహం గురించి సృష్టికర్త కంటే బాగా ఎవరికి తెలుసు?

## దేవుడు సాహచర్య అవసరాలను సృష్టించాడు

ఈ వచనాలను అనేకసార్లు చదవండి, తన భార్య అవసరాలను తీర్చడానికి భర్తకు దేవుడు ఇచ్చిన బాధ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టుచు చదవండి. పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను,నిర్దోష మైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికోసం తన్ను తాను అప్పగించుకొనెను. అటువలెనే పురుషులుకూడ తమ సొంతశరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను

ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు.తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును.మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక అలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు. (ఎఫెసి.5:25-31)

ఈ పదాలన్నింటిని తీసుకుని ఒకే తలంపుగా చెపితే అది భద్రతగా ఉంటుంది. పురుషులారా, మీ భార్య సురక్షితంగా భావించే విధంగా దేవుడు ఒక ప్రణాళికను కలిగి ఉన్నాడని మీకు స్పష్టంగా తెలుస్తుందని నేను ఆశిస్తున్నాను. క్రీస్తు తన సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా ఒక వ్యక్తి తన భార్యను ప్రేమిస్తున్నప్పుడు, ఇతరులందరి కంటే తనను తాను ఆమె కోసం అప్పగించుకున్నప్పుడు, అతను భద్రత కల్పిస్తున్నాడు.

భర్తలారా, మీ భార్య యొక్క భద్రతలో మీ ప్రమేయం తప్పనిసరిగా అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి. దీనిని మనము అన్వయించుకొనుట మనకు కష్టంగా ఉంటుంది. దేవుడు మనలను నాయకులుగా చేసాడు కాబట్టి మనం మనలో చాలా సురక్షితంగా ఉన్నాము. అయితే మన భార్యలు "జీవమను కృపావరములో... పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని...వారిని సన్మానించి" వారితో నివసించమని దేవుడు ఆదేశించాడు (1 పేతురు 3:7). "భర్తలు తమ భార్యల ఆత్మీయ, భావోద్వేగ మరియు శారీరక అవసరాలను అర్థం చేసుకోవాలి మరియు శ్రద్ధ వహించాలి" అని పేతురు సూచించాడు. బలహీనమైనది అనగా శారీరక లేదా భావోద్వేగల బలహీనతలను సూచిస్తుంది, మేధోపరమైనది తక్కువ స్థితి కాదు. ఇది ప్రతికూల వాక్యము కాదు, దేవుడు స్త్రీలను చేసిన విధంగానే, భార్యాభర్తలు ఇద్దరూ దేవుని సృజనాత్మకమైన రూపకల్పనను అర్థం చేసుకోవాలి.

**వాస్తవ అంశం**

భద్రత——భద్రత; ఒక హామీ; భయం నుండి స్వేచ్ఛ; అనుమానం లేదా అపనమ్మకం అనుభూతి లేదు; మరియు ప్రమాదానికి గురికాకుండా రక్షించబడే పరిస్థితి మీ భార్య అవసరాలను తీర్చడంలో మీరు కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. డేవిడ్ జెరెమియా అనే దైవజనుడు ఈ క్రింది విధంగా చెప్పాడు: భర్త తన భార్యను ప్రేమిస్తున్నప్పుడు, అతను ఆమెకు గొప్ప భద్రతాబావాన్ని కలిగిస్తాడు, క్రీస్తు సంఘమును ప్రేమిస్తున్నట్లుగా భర్త తన భార్యను ప్రేమిస్తే, భర్త యొక్క ప్రేమ అతని భార్యలో భద్రత, సాన్నిహిత్యం, గుర్తింపు మరియు ఆత్మీయత ఉత్పత్తి చేస్తుంది.

**వాస్తవ అంశం**

భద్రత-ఆపద లేదా ముప్పు నుండి విముక్తి పొందే స్థితి, ఒకరు సురక్షితంగా ఉన్నారని మరియు ఒకరి శ్రేయస్సు మరొకరిచే నిశ్చయత ఇవ్వబడుతుందని విశ్వాసం కలిగి ఉంటుంది, భార్య భర్త నాయకత్వంలో సురక్షితంగా విశ్రాంతి తీసుకుంటుంది.

ఎఫెసీయులు 5వ అధ్యాయాన్ని పరిశీలిస్తే, వైవాహిక జీవితంలో భార్య యొక్క భద్రతా అవసరాలను తీర్చడానికి దేవుడు ఒక ప్రణాళికను ఏ విధంగా అభివృద్ధి చేసాడో అని, ఆ అవసరాలను తీర్చడంలో ఆమె భర్త దేవుని పరిపూర్ణ రూపకల్పనలో ఏ విధంగా తన పాత్ర పోషిస్తాడో చూపిస్తున్నది. ఈ ఐదు అవసరాలు పాఠం 8 లో కొనసాగుతాయి.

**ఆమె మొదటి సాహచర్య అవసరం**

క్రీస్తు సంఘాన్ని ప్రేమించినట్లు భర్త తన భార్యను ప్రేమించాలి.

భార్య ప్రేమ పొందుకోనుట ద్వారా భద్రతను పొందుతుందని దేవునికి తెలుసు-ఇది ఆయన రూపకల్పన. ఆయన భర్తలకు స్పష్టమైన ఉపదేశాన్ని ఇస్తున్నాడు: " మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, దానికోసం తన్ను తాను అప్పగించుకొనెను." (ఎఫెసీయులకు 5:25). ఇక్కడ, ఈ ప్రేమ అను పదము (గ్రీకులో అగాపే) అనేది వర్తమాన కాలం, చురుకైన, అత్యవసరమైన క్రియ, (గ్రాంధికంగా) అనగా చేయాలని ఆజ్ఞ మరియు ఆగకుండా చేయాలని సూచిస్తుంది.

ఇదే తలంపు మొదటి సంపుటిలో 5 వ పాఠంలోకూడా ఉన్నది. భార్యాభర్తలిద్దరికీ ప్రేమ యొక్క సాహచర్య అవసరం ఉందని మనము తెలుసుకున్నాము. అయితే, మేము ఇప్పుడు భార్యలను ప్రేమించడం గురించి భర్తలతో మాట్లాడుతున్నాను.

**వాస్తవ అంశం**

అగాపే - యోగ్యత లేని పాపుల పట్ల దేవుని హృదయ స్పందన; దేవుని ప్రేమ తన ప్రేమకు లక్ష్యం యొక్క ప్రయోజనం కోసం స్వీయ త్యాగంలో ప్రదర్శించబడింది. "ఇతరుల చర్యలతో సంబంధం లేకుండా ఇతరుల ఉత్తమ ప్రయోజనాలను కోరుకునే దేవుని యొక్క ముఖ్యమైన లక్షణం."11 "మనిషికి ఉత్తమమైనదని దేవుడు యెరిగిన దానిని దేవుడు చేయద్ద్మి ఇది ఉంటుంది. మరియు మనిషి కోరుకునేది కానవసరం లేదు. మనిషికి క్షమాపణ తీసుకురావడానికి ఆయన కుమారు. 12 ఇది బేషరతుగా ప్రేమించడాన్ని ఎంచుకోవడం.

భర్త తన భార్యను ఎంతమేరకు ప్రేమించాలానేది, సంఘం పట్లను మన పట్లను యేసుకున్న ప్రేమతో పోల్చబడినది. యేసు సంఘాన్ని ఎంతగా ప్రేమించాడు దానిని ఏ విధంగా నిరూపించాడు? యేసు తన ప్రేమను మరణపొందు నంతగా నిరూపించాడు.

యేసు సిలువపై చేసిన దాని ద్వారా మనం ఈ ప్రేమలో సురక్షితంగా ఉన్నాము, మనం ఏమి చేసాము లేదా ఏమి చేస్తున్నాము అన్న దానిని బట్టి కాదు. ఇది అద్భుతమైన ప్రదేశం కాదా? ఇది మనం నిజంగా తలచుకోవలసిన విషయం, పురుషులారా. మీరు మీ భార్యను కూడ ఆమె పనితీరు బట్టి కాకుండా, షరతులు లేకుండా అదే విధంగా ప్రేమించాలాని దేవుడు కోరుకుంటున్నాడు.

యేసు ప్రేమిస్తున్న రీతిగా మీ భార్యను ప్రేమించినమని మీకు ఆజ్ఞాపిస్తున్నాడు, ఇది చివరికి సిలువపై ఆయన త్యాగపూరితమైన మరణానికి దారితీసింది. మనం భౌతికంగా చనిపోవాల్సిన అవసరం లేనందుకు ప్రభువును

స్తుతించండి, అయితే "మనకు మనం చనిపోవాలి" అంటే మన స్వార్ధాన్ని, కఠినత్వాన్ని, స్వచిత్తాన్ని చంపివేయాలని అర్ధం. క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా ప్రేమించాలంటే, మనం ప్రేమించట్లేదు అనిపించినా కూడ, దేవుని వాక్యానికి విధేయత చూపడం అవసరం. మన భార్యలను సరిగ్గా ప్రేమించడానికి, మనము మన భార్యలను ప్రేమించుటకు దేవుని బలాన్ని ఆశ్రయించాలి, వారు మనకు వారు తిరిగి ఇచ్చే దాని కోసం కాదు వాటిని మార్చడానికి కాదు లేదా వారిని నియంత్రించడానికి కాదు. మనం ఏ విధంగా ప్రేమించాలో యేసు మనకు మాదిరిని చూపాడు. ఒక భర్త తన హృదయంలో తనకు తాను చంపుకుంటే(అనగా అహాన్ని) -తన ఇష్టాన్ని కాదనుకుంటే- మరియు దేవుని చిత్తానికి, పరిశుద్ధాత్మకు లోబడుటకు నిశ్చయించుకున్నప్పుడు, అప్పుడు దేవుని ఈ ప్రేమ అతని భార్య వైపు ప్రవహిస్తుంది.

**లోతుగా తవ్వు**

పురుషులు ఏమి చేయాలని ఈ లేఖనాలు చెపుతున్నాయో, అవి మీ భార్యను ప్రేమించడానికి ఎందుకు ముఖ్యమైన సూత్రాలుగా ఉన్నాయో గుర్తించండి.

భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి, వారిని నిష్ఠురపెట్టకుడి.(కొలస్సి3:19)

______________________________________________________________________

______________________________________________________________________

సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.(ఎఫెసి 4:31)

______________________________________________________________________

______________________________________________________________________

మీ భార్యను ప్రేమించేటప్పుడు మీకు ఉండాల్సిన ఆలోచనలు, ఉద్దేశ్యాల విధానాలను వివరించండి.

______________________________________________________________________

______________________________________________________________________

సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.

______________________________________________________________________

______________________________________________________________________

## స్వీయ పరీక్ష

ఇప్పుడు మీరు ఈ లేఖనాల నుండి మీ భార్యను ప్రేమించాలానే దేవుని అంచనాలను నేర్చుకున్నారు, ప్రభువు మీ మనస్సులోకి తీసుకువచ్చిన ఏవైనా సమస్యాత్మక విషయాలను గుర్తించండి. మీ పాపాన్ని దేవునికి ఒప్పుకోండి మరియు మీ భార్యను క్షమించమని అడగడం ద్వారా అనుసరించండి.(ఎఫెసి.5:2)

## కుమార్తెలు

దేవుడు మన "తండ్రి,", మన భార్యలు ఆయన "కుమార్తెలు." నాకు ఒక కుమార్తె ఉన్నది, నేను ఆమెకు సంపూర్ణమైనదాన్ని శ్రేష్ఠమైనది కలిగి ఉండాలని కోరుకుంటున్నాను.  ఆమె తనకు ఆ ప్రత్యేకమైన వ్యక్తి దొరికాడని ఆమె విశ్వసించినప్పుడు, నేను ఆ యువకుడి గురించి సమయాన్ని, శక్తిని వెచ్చిస్తాను.
ఆమె నాకు ఎంత ముఖ్యమైనదో, ప్రత్యేకమైనదో నేను అతనికి తెలియజేస్తాను, అతను భర్త అంటే ఏమిటో తండ్రి అంటే ఏమిటో  అర్థం చేసుకున్నాడని నేను నిర్ధారించుకుంటాను. అతను దేవుని సత్యాన్ని వింటాడని, నేను నా కూతుర్ని ప్రేమిస్తున్నందున అతడు ఆ సత్యానికి లోబడునట్లు అతనికి సహాయం చేయడానికి నేను చేయగలిగినంత అన్నివిధాలుగా ఒప్పించుటకు ప్రయత్నించి రూడిపరచుకుంటా  .

ఒక పురుషునిగా, దేవుడు నీ భార్యను తన సొంత కూతురిలా చూస్తున్నాడని నీవు గ్రహించాలి. ఆయన వేచి ఉన్నాడు, మీరు మీ భార్యను ఆయన విధానంలో ప్రేమించుటకు మీకు కావలసిన ప్రతిదాన్ని మీలో కుమ్మరించడానికి సిద్ధంగా ఉన్నాడు.

### వాంఛ మరియు కార్యాచరణ ముఖ్యమైనవి

నీ భార్యను దేవుని విధానంలో ప్రేమించాలాని నిజంగా కోరుకోవడం ద్వారా మాత్రమే మీరు మీ స్వార్థపూరిత అంచనాలను, పరిస్థితులను అధిగమించి ఆమె పట్ల మీ ప్రేమను నియంత్రించ గలరు. మీరు చొరవ తీసుకొని, ప్రేమలో ముందుకు సాగిపోతుండగా, మీ హృదయం మారడాన్ని మీరు చూస్తారు. 2 వ సంపుటిలో, 1 కొరింథీయులు 13:4—7 నుండి ప్రేమ యొక్క లక్షణాలు, మన జీవిత భాగస్వాములను ఏ విధంగా ప్రేమించాలో మనం ప్రత్యేకంగా పరిశీలించాము.
భర్తలారా, ఆ వాక్యభాగము ప్రేమను వ్యక్తీకరించు వాక్యానుసారమైన ఆచరణాత్మక విధానాలను ఇస్తుంది. అయితే మీరు మీ భార్య పట్ల మీలో ఈ ప్రేమను కనబరచుటకు పనులుచేయడం, కష్టపడడం, కోరుకోవడం మరియు శ్రమించడం గురించి తెలుసుకొనుటకు మీరు తప్పక ముందుకు అడుగు వేయాలి.

## లోతుగా తవ్వు

ఈ సూత్రాలు మీ భార్యను ప్రేమించాలానే ఆశ కలిగియుండుటకు, కొనసాగించడంలో మీకు ఏ విధంగా సహాయపడతాయో వివరించండి.
మనము మేలుచేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంట కోతుము. (గలతీ 6:9)

నీవు ¸యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము. (2 తిమోతి 2:22)

విశ్వాసముతోకూడిన మీ పనిని, ప్రేమతోకూడిన మీ ప్రయాసమును, మన ప్రభువైన యేసుక్రీస్తునందలి నిరీక్షణతోకూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియైన దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచు,... (1 థెస్సలొనీక 1:3)

మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. (రోమా 12:9)

ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయమునుండియు, మంచి మనస్సాక్షినుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే. (1 తిమోతి 1:5)

అట్టివారు నెమ్మదిగా పనిచేయుచు, సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట వారిని ఆజ్ఞాపూర్వకముగా హెచ్చరించుచున్నాము. (1 థెస్సలొనీక 3:12)

మీరు శ్రేష్ఠమైన కార్యములను వివేచింపగలవారగుటకు, మీ ప్రేమ తెలివితోను, సకలవిధములైన అనుభవజ్ఞానముతోను కూడినదై, అంతకంతకు అభివృద్ధిపొందవలెననియు....ప్రార్థించుచున్నాను. (ఫిలిప్పీ1:9-11)

---

---

---

మీ బలమైన పునాది ద్వారా మాత్రమే-అనగా క్రీస్తుతో మీ సంబంధంతో - మీరు మీ భార్యను ఈ రకమైన ప్రేమతో ఆశీర్వదించగలరు.

**భద్రత మరియు భయం వ్యతిరేకపదాలు**

మన భార్యలు సురక్షితంగాను భయం లేకుండా జీవించునట్లు వారిని మనం నిజంగా ప్రేమించాలి. ఈ బైబిలు సూత్రం భయముకు ప్రేమకు మధ్య వ్యత్యాసాన్ని చూపిస్తున్నది.

ప్రేమలో భయముండదు; అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు. ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము. ఎవడైనను నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమింపవలె నను ఆజ్ఞను మనమాయనవలన పొందియున్నాము.(1 యోహాను 4:18-21)

దేవుని పట్ల నిజంగా ప్రేమ ఉన్న విశ్వాసులు తీర్పు దినము గూర్చి భయపడాల్సిన అవసరం లేదని యోహాను చెప్పాడు.

తీర్పుదినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడి యున్నది; ఏలయనగా ఆయన ఎట్టివాడై యున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టివారమై యున్నాము (1 యోహాను 4:18-21)

**ఒక వ్యాఖ్యానం ఈ క్రింది విధంగా చెపుతుంది:**

పూర్తిగా అభివృద్ధి చెందుతున్న ప్రేమ విశ్వాసికి, దేవునితో సరైన సంబందము ఉన్నందున, అలాంటి వారికి  మరలా నిశ్చయత ఇస్తుంది, మరియు తీర్పు దినాన్న అతనికి దృడనిశ్చయత కలిగిస్తుంది, విశ్వాసి ఆదినాన్ని భయంకరంగా ఉంటుందని ఎదురు చూడడు.

విశ్వాసి దేవునికి సంబంధించిన పరిపూర్ణమైన ప్రేమను అనుభవిస్తాడు. దేవుడు తమను చూసుకుంటాడనే నమ్మకం వారికి పూర్తి నిశ్చయత లేదా భద్రత నిస్తున్నది. అదే విధంగా, మీరు మీ భార్యను ప్రేమిస్తున్నప్పుడు, దేవుని చిత్తానికి అనుగుణంగా మీరు ఆమెకు ఉత్తమమైనది మాత్రమే చేస్తాడనే నమ్మకాన్ని, భద్రతను కూడా పెంచుతుంది.

పురుషులారా, మీరు మీ ప్రవర్తన ద్వారా మీబార్యలకు భయాన్ని కలిగిస్తున్నారా? యోహాను మాట్లాడిన ఈ పరిపూర్ణ ప్రేమ క్రీస్తు ద్వారా మాత్రమే వస్తుంది. భయపెట్టే విధముగా దేవుడు నడిపించునట్లు అనుసరించమని, మీ భార్యను ఈ విధంగా ప్రేమించే అంతర్గత శక్తిని,

సామర్థ్యాన్ని కనుగొనమని మీకు ఆయన చెప్పడం లేదు. మీరు విధేయతతో, నమ్మకంతో మీ హృదయాన్ని, మీ కోరికలను, మీ స్వీయ-సంకల్పాన్ని ఆయనకు అప్పగించినప్పుడు, అతను మీ భార్యను ప్రేమించాలానే కోరికతో మిమ్మును నింపుతానని, ఆయన ప్రేమ మీలో నుండి ఆమెకు కుమ్మరిస్తాడని ఆయన చెపుతున్నాడు.

ఈ జీవితంలో ఏ పురుషుడూ తన భార్య పట్ల ఎలాంటి లోపములేని ప్రేమను కలిగి ఉండడు. మానవులమైన మనము పురోగతిలో ఉన్న పనిగా ఉన్నాము, అయితే పురోగతిలో ఉండటమే ఇక్కడ కీలకం.

మీలో ఈ సత్‌క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను.(ఫిలిప్పి1:6)

అనేక మంది పురుషులపై సాతానుడు నిజమైన దుర్గమును కలిగి ఉన్నాడు. అతను మనతో ఇలా అంటాడు, ‘‘మీరు ఎప్పటికీ మారరు. ఇది మీకు చాలా కష్టం. మీరు ఇలా చేయడానికి మీ భార్య కారణము. ఈ శ్రమ నీకు మించినది" ఇవి సాతాను యొక్క అబద్ధాలు. మీరు వాటిని విశ్వసిస్తే, మీరు ఏమి చెయ్యాలో చెయ్యకూడదో, మీరు నమ్మాలో ఏమి నమ్మాలో ఏవి నమ్మకోడదో వాడు నిర్దేశించడం ప్రారంభిస్తాడు. మీ భార్య అభద్రతాభావంతో లేదా వివాహజీవితములో ఏ విధంగానైనా భయపడి ఉంటే, ముందుగా మిమ్మల్ని మీరు సరిచూసుకోండి.

**కార్యచరణ ప్రణాళిక**

భార్యాభర్తలుగా కలిసి ఈ భాగాన్ని చర్చించండి. ఓ భర్తా, మీ భార్య పంచుకున్న ఏవైనా భయాలను గమనించండి. తరవాత సాకులు చెప్పకుండా ప్రేమగా వినండి, మీరు ఆమెకు ఏ విధంగా బాగా పరిచర్య చేయవచ్చో నేర్చుకోండి. మీరు ఆమె నుండి నేర్చుకున్న వాటిని ఇక్కడ వ్రాయండి, అవసరమైతే క్షమాపణ అడగండి.

స్త్రీలారా, మీ భర్త పురోగతి చెందుతున్న ఒక పనిలో(పనిలా) ఉన్నాడని జ్ఞాపకం ఉంచుకోండి. అతను దేవుని వాక్యంతో, ప్రార్థనలో సమయాన్ని వెచ్చిస్తుండగా, శ్రమల ద్వారా నేర్చుకొనుచుండగా, క్షమాపణ అడుగుటకు ఇష్టపడుతుండగా అతను క్రీస్తు సారుప్యంలోనికి రూపాంతరం చెందడం ప్రారంభిస్తాడు. తద్వారా అతను మిమ్మల్ని ప్రేమించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు.

ఈ అగాపే ప్రేమ షరతులు లేనిది. దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే (మన కోసం మరణించుటకు తన కుమారుని పంపెను) క్రీస్తు మనకోసం చనిపోయెను. (రోమా 5:8) మన కోసం చనిపోవడానికి ఆయన తన కుమారుడిని పంపాడు (రోమా 5:8), దీని ద్వారా మనలో ప్రతి ఒక్కరిపై దేవుడుంచిన విలువను మనకు చూపించాడు. పురుషులారా, దేవుడు వారిపై ఉంచిన విలువను బట్టి మనం మన భార్యలను ప్రేమించాలి. ఇది మన సొంత శక్తితో కాదు, మనము యేసును ప్రభువుగాను రక్షకునిగాను స్వీకరించినట్లయితే మనలో నివసించే పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారానే. ఇదే మన ఏకైక కొలమానం.

పురుషులారా, దేవుడు చెప్పినది మాత్రమే తప్పా మీరు మీ ప్రవర్తనను కొలవడానికి వేరే ఏ కొలమానాన్ని/ప్రామాణికాన్ని ఉపయోగించకండి. దేవుడు వివరించిన ఈ ప్రేమకు అనుగుణంగా మీరు జీవించనప్పుడు, దానిని దేవునియెదుటను మీ భార్యతోను ఒప్పుకొనే దీనత్వము, దృఢనిశ్చయం కలిగి ఉండండి. నిజమైన నాయకుని యొక్క ఒక లక్షణం వినయం (అపొస్తలుల కార్యములు 20:19; తీతు 3:2) మీరు గురిని తప్పిపోయారని అంగీకరించడానికి సిద్ధంగా ఉండటం. బాధ్యతను స్వీకరించండి. పశ్చాత్తాపపడటం అంటే "దిశ మార్చుకోవడం, దేవుని వైపు తిరగడం, క్షమాపణ అడగడం." ఆయన క్షమిస్తాడు (1 యోహాను 1:9).

**సహజంగా వచ్చే వాటిని నివారించండి/విడిచిపెట్టండి.**

పురుషులారా, మీ భార్య ప్రవర్తనను బట్టి మీరు ఆమెతో ఏ విధంగా ప్రవర్తిస్తారో నిర్ణయించడం సహజంగా వస్తుంది. మీరు ఆమె ఏమి చేయాలనుకున్నది, ఆమె చేయవలసినది ఆమె చేసిందా? ఆమె తన సమయాన్ని తెలివిగా గడిపి, మీరు ఏ విధంగా ప్రవర్తించాలానుకుంటున్నారో అలాగే మీతో వ్యవహరించిందా?

మనం కోరుకున్నది ఇతరులు చేసినప్పుడు, మనము ఆప్యాయాయంగా, ఇష్టంగా లేదా ఆమోదంతో వారికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తాము. అయితే అది ప్రేమ కాదు. దేవుని యొక్క ముఖ్యమైన ప్రేమ యొక్క గుణము ఇతరుల క్రియలతో సంబంధం లేకుండా వారి యొక్క ఉత్తమ ప్రయోజనాలను కోరుతుంది. రోమా 5:10 ఇలా చెపుతుంది, "మనం శత్రువులమై యుండగా. మనము దేవునితో సమాధాన పరచబడినాము'' మరియు ''దేవుని అనుగ్రహము మారు మనస్సు పొందుటకు మనలను ప్రేరేపించుచున్నది. (రోమా 2:4).

దేవుని ఆశ, వెంబడించడం మన పట్ల ఆయనకున్న ప్రేమలో విస్తరించబడింది, మనము దానికి అర్హులు కానప్పటికీ. మనదగ్గర నుండి ప్రతిఫలంగా ఏదైనా పొందాలని ఆయన మనల్ని ప్రేమించడం లేదు, అయితే సువార్త వైపు మన హృదయాలను గెలుచుకోవడానికి ఆయన తన ప్రేమపూర్వక హస్తాన్ని పదే పదే మనవైపు చాచుతున్నాడు. అదే విధంగా, మనం ఈ ప్రేమను మన భార్యలకు అందించాలి, తద్వారా వారు మనలో దేవుని చూడగలరు, ఆయన ప్రేమ మనలో ప్రవహించడం చూస్తారు. ఇది సహజంగా రాదు.

దేవుడు మనలను పరీక్షిస్తున్నాడు (హెబ్రీయులు 4:13), మనల్ని మనం పరీక్షించుకోవాలి (1 కొరింథీయులు 11:31-32). నేను దేవుని మాదిరిని అనుసరించానా, లేక నా భార్య ప్రవర్తన చూసి, ఆమె నా కోసం ఏమి చేసింది లేదా నా కోసం ఏమి చేయలేదు అని చూస్తూ నేను ఆమెతో ప్రవర్తిస్తున్నానా, లేక నావిధానాన్ని సమర్థించుకోవడానికి దీనిని ఉపయోగించానా?

మీరు మీ భార్యను తన కుమార్తెగా ఆమె విలువ ప్రకారం ప్రేమించాలాని, ఆదరించాలాని దేవుడు కోరుకుంటున్నాడు. పురుషులారా, మీరు ఈ విధమైన ప్రేమతో ప్రారంభించినప్పుడు, మీ నాయకత్వాన్ని గౌరవించే అవకాశం ఉన్న సురక్షితమైన భార్యను దేవుడు మీకు

**అనుగ్రహిస్తాడు. అయినప్పటికీ, ఆమె బాగా ప్రవర్తించనప్పుడు, మీరు ఆయన నాయకత్వాన్ని అనుసరించమని దేవుడు పిలుస్తున్నాడు, ఆమెది కాదు. ఇది కఠోర సత్యం.**

# పాఠం 7

# దేవుని నుండి ఒక బహుమతి

నీ భార్య దేవుడు నీకిఇచ్చిన బహుమతి, అయితే ఆమె పరిపూర్ణమైనది కాదు. మీకు విసుకు వచ్చేలా ఆమె చేసే, చెప్పే సందర్భాలు ఉన్నాయి, అయితే మీ ప్రతిస్పందన తప్పనిసరిగా దేవుని వాక్యానుసారముగ ఉండాలి. క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా మీరు మీ భార్యకు సేవ చేస్తానని, ఆమెను ప్రేమిస్తానాని వాగ్దానం చేసారు. ప్రతిరోజూ ప్రభువుతో సమయాన్ని వెచ్చించండి, అవసరమైనప్పుడు పరిశుద్ధాత్మదేవుడు మీర్ చేసే తప్పులను బట్టి మిమ్మల్ని ఒపించనీయండి.

ఆమె మీతో వ్యవహరిస్తున్న తీరును బట్టి మీరు కలత చెందినప్పుడు, దేవుడు మిమ్మల్ని ఏ విధంగా ప్రేమిస్తున్నాడో జ్ఞాపకం ఉంచుకోండి. మీరు పదే పదే పాపం చేసినప్పుడల్లా దేవుడు మీ పట్ల సహనం కోల్పోయి, మీకు తగినట్లుగా వ్యవహరిస్తే ఎట్లా ఉంటుంది ? దేవుడు మీతో ఎప్పుడూ షరతులతో వ్యవహరించలేదు, కాబట్టి మీరు మీ భార్యతో అలా ప్రవర్తించకూడదు. పరిశుద్ధాత్మ మిమ్మల్ని ఇలా పరిశీలిస్తున్నప్పుడు, మీ వైఖరినిబట్టి పశ్చాత్తాపపడి, మీ భార్య వద్దకు వెళ్లి, ఆమెను క్షమించమని అడగండి. అది మీరు చేయవలసిన వంతు. మీరు గురితప్పిపోయి ఆమె ప్రవర్తన లేదా మీ స్వార్థపూరిత అంచనాల ఆధారంగా మీరు ఆమెతో ఏ విధంగా ప్రవర్తించాలో నిర్దేశించడానికి అనుమతించినప్పుడు, దేవుడు దానిని పాపం అని పిలుస్తాడు కాబట్టి ఒప్పుకొనండి, పశ్చాత్తాపడతము  తప్ప వేరే మార్గం లేదు.

మీరు మిమ్మల్ని మీరు తగ్గించుకొని, క్షమాపణ అడిగి, ప్రేమించుటకు దేవుని వాక్యాన్ని మీ కొలమానంగా ఉపయోగించినప్పుడు, మీ స్వభావం క్రీస్తు యొక్క సరుప్యాములోకి మార్చబడుటను మీరు అనుభవిస్తారు. ఈ లాంటి విధేయత ద్వారా మాత్రమే మీకు, మీ భార్యకు మధ్య దేవుని నిజమైన ప్రేమ ప్రవహిస్తుంది.

**ఆమె రెండవ సాహచర్య అవసరం**

ఒక భర్త తన భార్యను పవిత్రపరచాలి, వాక్యమును నీళ్లతో ఆమెను కడగాలి .

దేవుడు ప్రతి భర్తకు తన భార్యను వాక్యమను నీళ్లతో కడిగి పవిత్రపరచాలాని చెపుతున్నాడు.

పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి,.....వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికోసం తన్ను తాను అప్పగించుకొనెను.(ఎఫేసి 5:25-26)

సంఘాన్ని ఎంతగానో ప్రేమిస్తూ, దాని కోసం తన్ను తాను అర్పించుకున్న క్రీస్తు యొక్క లక్షణాలను భర్త తన భార్యను ప్రేమించుటలో ప్రదర్శించాలాని భర్తకు ఈ వాక్యభాగము స్పష్టంగా చెపుతుంది. 26వ వచనంలో, మనం చూసే మొదటి పదము ఒక ఉద్దేశమును గురించి మాట్లాడుతున్నది. క్రీస్తు తన కోసం సంఘాన్ని విమోచించుకోవడానికి సంఘం కోసం తన జీవితాన్ని ఇచ్చాడు, తద్వారా ఆయన సంఘాన్ని

"పవిత్రపరచవచ్చు" (ఆమెను పరిశుద్ధతకు ప్రత్యేకించుట) మరియు దేవుని వాక్యముతో కడగడం ద్వారా "ఆమెను శుభ్రపరచవచ్చు". అంతిమంగా, భార్యను పవిత్రపరచేది, ప్రక్షాళనచేసేది క్రీస్తే, అయితే దేవుడు ఆమె నాయకత్వంకొరకు, మాదిరికొరకు, దేవుని వాక్యం ద్వారా ఈ పవిత్రపరచు ప్రక్రియలో బాధ్యత వహించాలాని ఆమె భర్తను కూడా ఎంచుకున్నాడు. ఇక్కడే వాక్యమనే ఉదకముతో కడగడం అనేది వస్తుంది. దేవుడు ప్రతి భర్తకు అమూల్యమైన వాక్యాన్ని ఉపయోగించి తన భార్యకు పరిచర్య చేయడానికి ఆయన అద్భుతమైన ఆధిక్యతను ఇచ్చాడు.

**ఒక రచయిత ఈ విధంగా చెప్పాడు:**

**కొంతమంది వ్యాఖ్యాతలు ఈ "వాక్యముతో ఉదకస్నానము ద్వారా" (26 వ వచనం) అను పదబంధము యొక్క ఖచ్చితమైన అర్థము గూర్చి ఆలోచిస్తుండగా, దానిని వాక్యభాగము యొక్క ఆచరణాత్మక అన్వయింపు విషయంలో కొద్దిమంది మాత్రం ఈ వాక్యము భార్య యొక్క జీవితమును పరిశుద్ధపరచుటలోని భర్త సహకారము యొక్క అవసరత ఉన్నదని ఏకీభవిస్తారు. ఆమె ఆత్మీయ నాయకుడిగా, మీరు ఆమెను "ప్రత్యేక పరచాలి" (లేదా ఆమెను పవిత్ర పరచాలి), అనగా లేఖనాల ద్వారా ఆమెను శుద్ధి చేయాలి. ఆమె ఆత్మీయ మచ్చలు, ముడతలు లేనిదై క్రీస్తు యొక్క సారుప్యానికి అనుగుణంగా లేని దేనినైనను [వచనం 27] తొలగించడానికి మీరు ఆమెకు వాక్యం ద్వారా సహాయం చేయాలి. ఆమెతో మీ వ్యవహారాలన్నింటిలో వాక్యానికి విధేయత చూపతూ దానిని ఉపయోగించుచు మీరు ఈ పనిని జరిగించాలి.**

ఈ సమాచారమంతా క్రియలు చేయుటను సూచిస్తున్నది గాని పైపై మాటలతోను, మంచి ఉద్దేశాలను జరిగించేది కాదు. ఈ రచయిత ఈ మాటలు రాసిన రోజులలో వాళ్ళు బట్టలు ఏ విధంగా ఉతికేవారు? వారికి వాషింగ్ మెషీన్లు లేవు. వారికి ఒక వాగు ఉండేది. వారి వద్ద బకెట్లు ఉండేవి. వారు వాగులోకి దిగి, బట్టలు తీసి, రాళ్లపై ఉంచి, శారీరకంగా తమ చేతులతో చేయవలసి వచ్చింది. శుద్ధి చర్యలకు దేవుడు చిత్రీకరిస్తున్న చిత్రమే మంచి ఉదాహరణము. ఇది ఉద్దేశపూర్వకమైన పని, మీరు చెప్పేది అంతా క్రియతో చేసి మీ భార్యలను ప్రేమించండి. అందుకే మీరు ఆయన వాక్యాన్ని అభ్యసించే విద్యార్థిగా ఉండాలని దేవుడు చెపుతున్నాడు (2 తిమోతి 2:15). మనకు మనమే ముందు ఆయన వాక్యంలో లేకుంటే, ఆయన సత్యాలను మనమే అనుసరించనట్లయితే మన భార్యలను దేవుని వాక్యంతో ఏ విధంగా కడగగలము?

---

---

## స్వీయ పరీక్ష 1

ఒక వ్యక్తి దేవుని మార్గంలో ఏ విధంగా జీవించాలో నేర్చుకోవడానికి, దేవుడు తనకు ఇచ్చిన వాటిపై దృష్టి పెట్టడానికీ సమయాన్ని వెచ్చిస్తే, అది అతని భార్యను దేవుని వాక్యంలో కడగడం అవుతుంది.

పురుషులారా, మీరు దేవుని వాక్యప్రకారం మీ భార్య పట్ల శ్రద్ధ వహిస్తున్నారని మీకు నమ్మకం లేని విషయాల జాబితాను రాయండి.(ఉదాహరణకు, భర్తగా, సహచరుడిగా, సహ-తల్లిదండ్రులుగా, ఆర్థిక విషయాలలో మొదలైనవి).

---

---

---

తరవాత, వ్యక్తిగత అధ్యయనం ద్వారా ఆయన చిత్తాన్ని నేర్చుకునేందుకు సమయాన్ని వెచ్చించండి లేదా మిమ్మల్ని శిష్యులుగా చేయు వారిని కనుగొని, మీరు నేర్చుకోవడంలో, ఎదగడంలో సహాయం చేయమని దేవునికి ఒక ప్రార్థన వ్రాయండి.

---

---

---

---

## మాదిరిగా ఉండి నడిపించండి

దేవుడు పురుషులను గృహములో నాయకులుగా నియమించినందున, మన భార్యల లేదా పిల్లల పట్ల ఇతరుల భక్తిహీన ప్రవర్తనను క్షమించలేడు. అప్పుడు మీ భార్య అబద్రతాగా భావిస్తుంది, బహుశా భయపడవచ్చు, ఇది దేవుని చిత్తానికి వ్యతిరేకం.
మీరు మీ భార్యను వాక్యమను నీటితో కడగమని దేవుడు చెప్పినప్పుడు, ఆయన భర్తయైననిన్ను యాజకునిగా లేదా గృహంలోని ఆత్మీయ నాయకునిగా నీతో మాట్లాడుతున్నాడు. మీరు దేవునితో ప్రతిరోజూ వాక్యధ్యానం గడుపుతున్నారా? మీరు వాక్యం చదువుటలో, ప్రార్థన చేయుటలో సమయం గడుపుతున్నట్లు మీ భార్య సాక్షిగా ఉందా?

ఎవరితోనైనా సంబంధం కలిగి ఉండటానికి అవసరమైనది వారితో సమయం గడపడం. మన పాపాలకు క్రీస్తు యొక్క మరణం ద్వారా మనకు ఇవ్వబడిన గొప్ప బహుమతి ఏదనగా, సజీవమైన దేవునితో మనము వ్యక్తిగతంగా సన్నిహిత సంబందమునకు ప్రవేశము కలిగి ఉండే అవకాశమే. ఆయన మన కోసం ఎదురు చూస్తున్నాడు, మన మాట వింటూన్నాడు, తన పరిశుద్ధాత్మ ద్వారా మనతో మాట్లాడుతున్నాడు.

నాయకులుగా మనం మాదిరిలుగా ఉండుటకు పిలువనడినాము, కావున వాక్యంతో, ప్రార్థనలో ప్రతిరోజూ సమయాన్ని వెచ్చించాలి, కేవలం కనబడుటకు మాత్రం కాదు. దాని ప్రకారం మనం జీవించడం ప్రారంభించినప్పుడు అది నిజమవుతుంది. ఈఫలితాలను భార్య మీలో చూసినప్పుడు, ఆమె నీపట్ల, సాధారణంగా జీవితం పట్ల మీకొత్త వైఖరిని చూసినప్పుడు భార్య సురక్షితమైన బద్రతాబావం కలిగి ఉంటుంది. కాబట్టి, పురుషులారా, ఇది మనతోనే మొదలవుతుంది.
మీరు ఇంకా ఈ విషయంలో పోరాడుతున్నట్లయితే, దయచేసి సంపుటి 1లో, 7వ పాఠాన్ని సమీక్షించండి.

### లోతుగా తవ్వు

ఈ లేఖనాలను మీకే అన్వయించుకోండి. దేవుని వాక్యం పట్ల, పవిత్రపరచే క్రియ పట్ల మీకు ఎలాంటి వైఖరి/ కోరిక ఉండాలి?

అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును అని వ్రాయబడియున్నదనెను.(మత్తయి 4:4)

క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మల మైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి. (1 పేతురు 2:2)

యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? నా పూర్ణహృదయముతో నిన్ను వెదకియున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను. (కీర్తనలు 119:9—10)

నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము. (కీర్తనలు119:18)

యెహోవా, నీ కట్టడలను అనుసరించుటకు నాకు నేర్పుము. అప్పుడు నేను కడమట్టుకు వాటిని గైకొందును. (కీర్తనలు 119:33)

నీ ధర్మశాస్త్రమును ప్రేమించువారికి ఎంతో నెమ్మది కలదు వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియులేదు(కీర్తనలు119:165)

**ఆత్మీయ నాయకత్వం**

పురుషులారా, మీరు ప్రతిరోజూ మీ భార్యలతో కలిసి ప్రార్థన ప్రారంభించడం మీ బాధ్యత, యాజకులముగా మన విధులలో ఇది ఒకటి. దానిని ప్రారంభించండి. కొంతమంది పురుషులు తమ భార్యల ముందు ప్రార్థన చేయడం కష్టమని చెపుతారు. అయితే మొదట్లో సైకిల్ తొక్కడం కష్టంగా ఉండేది, కాదా? ఇది ఒక విచిత్రమైన, సమతుల్యత లేని అనుభూతి, బహుశా భయపెట్టేది కూడా.

బహుశా మీకు బిగ్గరగా ప్రార్థించే అలవాటు లేదు. అయితే మీరు ఆత్మీయ నాయకుడిగా ఉండాలని, మీ భార్యతో కలిసి ప్రార్థన చేయడం ప్రారంభించాలని, ప్రార్థన ప్రారంభించాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఇది ప్రారంభంలో సవాలుగా, ఇబ్బందికరంగా ఉండవచ్చు.

మరియు మీ భార్య బిగ్గరగా ప్రార్థన చేయడానికి ఇష్టపడకపోవచ్చు. ఆమె మీ ముందు స్వచ్ఛగా ప్రార్థించుటకు వారాలు, నెలలు లేదా సంవత్సరాలు కూడ పట్టవచ్చు. అయితే ఆమెపై ఒత్తిడి తీసుకురావడం మీ పని కాదు. దేవుడు ఆమెలో ఉంచిన సాహచర్య అవసరాలను తీర్చడమే మీ పని. మనము దీనిని 5వ సంపుటిలో, దైవిక నాయకత్వంలో మరింతగా చర్చిస్తాము.

మీ భార్య ఏమి చదువుతుందో, ఆమె వాక్యం నుండి ఏమి నేర్చుకుంటోందో మీకు తెలుసా? మీరు ఆమెకు ధ్యాన సమయాన్ని పెంపొందించడానికి సహాయం చేసారా? మీ భార్యను వాక్యములో కడగడం సంఘం లేదా స్త్రీల పరిచర్య యొక్క బాధ్యత కాదు. భర్తగా నీ భార్యకు దేవుని వాక్యాన్ని పంచుకోవడంలో ప్రతిరోజూ పాలుపంచుకోవడంతో సహా ఆమెకు సహాయము చేయుట మీ బాధ్యత.

మీరు ఆత్మీయ విషయాల గురించి మాట్లాడతారా? ఆమె దైవికమైన జీవితాన్ని గడపాలని కోరుకొనుచుండగా, మీరు ఆమె పోరాటాలు, విజయాలను గురించి మీరు అడుగుతారా లేదా వింటారా? మీ ధ్యాన జీవితంలో దేవుడు మీకు బోధించే విషయాలను మీరు పంచుకుంటున్నారా? ఆమె బైబిలు అధ్యయనంలో ఆమెను ప్రోత్సహించండి, యదార్ధంగా చేయండి. ఆమెను తక్కువ చేస్తున్నారు అన్న భావన రాకుండా దేవుడు మీతో చెప్పేది తప్పకుండా ఆమెతో పంచుకోండి.

మనం దేవుని వాక్యానికి శిష్యులుగా మారినప్పుడు, మన భార్యలను దీనత్వముతో, ప్రేమగా శిష్యులుగా చేయగలుగుతాము. గృహములో యాజకులుగా, మనకు పిల్లలు ఉంటే, మనము వారిని కూడా శిష్యులుగా చేయాలి. చాలామంది పురుషులు దీని విషయములో మాదిరిలుగా లేరు, అయితే దీనిని క్రైస్తవ పాఠశాల లేదా సంఘంలో యవనస్తుల బృందానికి వదిలివేయవద్దు. అవి మంచి చేర్పులు మాత్రమే, అయితే అవి మీ నాయకత్వం స్థానాన్ని తీసుకోలేవు.

మీరు ఈ విషయంలో మీ భార్య సాహచర్య అవసరాన్ని తీర్చాలనుకుంటే, క్రీస్తు యొక్క నిజమైన శిష్యుడిగా మారడానికి మీ సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టి దానిని సాధించవచ్చు. సంఘానికి వెళ్లడం లేదా బైబిలు అధ్యయనంలో ఉండడం లేదా పిల్లల ఆత్మీయ స్థితిని చూసుకోవడం గురించి భార్య శ్రద్ధవహించడం, ఆందోళన చెందడం అసాధారణం కాదు.

భార్యలు పురుషుల నుండి వారి ఆత్మీయ నాయకత్వాన్ని కోరుకున్నప్పుడు వారు తరచుగా సహకరించని వైఖరితో ప్రతిస్పందిస్తారు. అయితే ఇది మీ భార్యకు దేవుడు పెట్టిన అవసరం. వారు దానిని అడగలేదు. ఆమె మిమ్మల్ని చాలా సంవత్సరాలుగా వేధిస్తున్నదని మీరు అనుకోవచ్చు. "హనీ, మీరు పిల్లలతో, నాతో కలిసి ఎందుకు ప్రార్థన చేయకూడదు?"

బహుశ వారిని క్రైస్తవ పాఠశాలకు పంపడానికి మీరు తగినంత డబ్బు చెల్లిస్తారని మీరు అనుకోవచ్చు. ఇదికూడా తప్పే, మీరు క్రీస్తుకు అవిధేయులుగా ఉన్నారు. మీరు ఆత్మీయ నాయకత్వం వహించాలాని మీ భార్య హృదయంలో కోరిక ఉంది (ఆదికాండము 3:16) దేవుడు దానిని ఆమెలో ఈస్వభావాన్ని పెట్టాడు.

స్త్రీలారా, మీరు కూడా తప్పుగా భావించవచ్చు. మీ వైఖరి ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుంది. మీ భర్త కోసం ప్రార్థించుటకు, అతనిని ప్రోత్సహించడం, బలపరచుటకు జ్ఞాపకం ఉంచుకోండి, ఇది వేధింపులకు, తీర్పు తీర్చుటకు లేదా ఖండించుటకు భిన్నంగా ఉంటుంది.

## స్వీయ పరీక్ష 2

అనుబంధం Jలో మీ భార్యను పరిశుద్ధపరచే విధానాల జాబితాను సమీక్షించండి: భర్త తన భార్యను పరిశుద్ధపరచు బైబిలు విధానాలు, ఈ వర్క్‌బుక్ చివరిలో ఉన్నది. మీరు మీ యాజకత్వపు విధులుగా ఏ విధంగా అమలు చేస్తారనే దాని గురించి ప్రభువుకు నిర్దిష్టమైన వాగ్దానముల జాబితాను వ్రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## దేవుడు సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు

మనం కష్టమైన పరిస్థితులలో ఉన్నప్పుడు దైవిక ప్రవర్తనతోపాటు, విశ్వాసంలో పట్టుదలతో ఉండమని అనేక లేఖనాలు మనల్ని ప్రోత్సహిస్తున్నాయి. భార్యలారా, మీరు అవిశ్వాసిని గాని తిరుగుబాటుచేయు భర్తను గాని వివాహం చేసుకున్నట్లయితే, లోబడుటను గురించి 1 పేతురు 3:1–4 ని జ్ఞాపకం ఉంచుకోండి. ప్రోత్సహించబడండి .

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. (మత్తయి 11:28)

దేవుని చిత్తానికి భయట వుండే భర్త, అతడు అధికారంచెలాయిస్తున్నపుడు, ఆపరిస్థితి అంత దేవునికి తెలుసు. ఆయనకు అంతా తెలుసు, ఆయనను(దేవుని) నమ్ముటకు ఆయన మనపై ఉంచిన అధికారానికి లోబడమని ఆయన మనకు ఉపదేశాన్ని ఇస్తాడు (రోమా 13:1-4).

మీరు పాపం చేయవలసిన అవసరం లేనంత వరకు, ఫలితం ఉంటుందని ఆయనను నమ్మండి. ఒక భార్య ప్రభువు వైపు తిరిగి, "నాకు ఈ అవసరం ఉందని నాకు తెలుసు, అయితే నా భర్త నీ పిలుపుకు సమాధానం ఇవ్వనందున నేను బాధపడుతున్నాను" అని చెప్పినప్పుడు, ఆమె ప్రేమగల పరలోకపు తండ్రి మధ్యవర్తిత్వం చేస్తాడు. మన అవసరాలన్నీ తీరుస్తానని ఆయన వాగ్దానం చేశాడు. మీ భర్త యొక్క సాహచర్య అవసరాలను తీర్చడానికి విధేయతతో జీవించండి, దేవుడు మిమ్మల్ని ఊహించని విధంగా ఆశీర్వదిస్తాడు.

**లోతుగా తవ్వు**

**దేవుడు మీ జీవితంలో ఏ విధంగా పాల్గొన్నదన్న దాని గురించి, మీ వైవాహిక జీవితంలో మీరు ఆయనను ఏ విధంగా నమ్మాలన్న దాని గురించి ఈ వాక్యభాగాలు ఏమి చెపుతున్నాయో గుర్తించండి.**

**దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. (రోమా 8:28)**

**మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తిగలవాడు ఆయన జ్ఞానమునకు మితిలేదు. (కీర్తనలు 147:5)**

**యెహోవా కన్నులు ప్రతి స్థలముమీద నుండును చెడ్డవారిని మంచివారిని అవి చూచుచుండును. (సామెతలు 15:3)**

**ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది. (1 పేతురు 3:12)**

**దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు. (ఎఫెసి 1:12)**

కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును. (ఫిలిప్పీ 4:19)

______________________________________________________________________

______________________________________________________________________

క్లిష్ట పరిస్థితులలో మనం ఏ విధంగా పట్టుదలతో ఉండాలో లేదా స్థిరంగా ఉండాలో వివరించండి.

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

ఆ హేతువుచేత ఈ శ్రమలను అనుభవించుచున్నాను గాని, నేను నమ్మినవాని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించినదానిని రాబోవు చున్న ఆ దినమువరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను. (2 తిమోతి 1:12)

______________________________________________________________________

______________________________________________________________________

అందువలన మీ హింసలన్నిటిలోను, మీరు సహించుచున్న శ్రమలలోను, మీ ఓర్పును విశ్వాసమును చూచి, మేము దేవుని సంఘములలో మీయందు అతిశయ పడుచున్నాము. (2 థెస్సలోనిక.1:4)

______________________________________________________________________

______________________________________________________________________

మీ సవాళ్ల మధ్య మిమ్మల్ని ప్రోత్సహపరచుకోనుటకు దేవుని వాగ్దానాల ధ్యానించండి.

______________________________________________________________________

______________________________________________________________________

# పాఠం 8

# మీ భార్యమీద మక్కువ చూపించండి

భార్య యొక్క మొదటి రెండు సాహచర్య అవసరాలు మునుపటి పాఠాలలో చర్చించాము: క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా ఆమెను ప్రేమించండి మరియు వాక్యమను నీటితో ఆమెను శుద్ధిచేయాలి, పరిశుద్ధపరచాలి. ఈ పాఠంలో మిగిలిన మూడు అవసరాలను మనము గుర్తిస్తాము.

**ఆమె మూడవ సాహచర్య అవసరం**

భర్త దేవుని పరిపూర్ణ చిత్తము కంటే తక్కువలో స్థిరపడకూడదు. దేవుడు, తన అనంతమైన జ్ఞానంతో, భర్తలుగా మన వివాహాలలో తక్కువ స్థితిలో స్థిరపరకూడదని సవాలు చేస్తున్నాడు.

అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోష మైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని,..దానికోసం తన్ను తాను అప్పగించుకొనెను. (ఎఫెసి.5:27)

ఈ వచనం భార్య యొక్క ప్రత్యేకమైన సాహచర్య అవసరాలలో ఒకదానిని బయలు పరచడము మాత్రమే కాదు గాని, వివాహ సంబంధంలో సోమరితనం లేకుండా, మీఆత్మసంతృప్తి చెందకుండా ముందుకు పోవాలని పురుషులను ప్రోత్సహిస్తున్నది.
చాలా మంది పురుషులు దైవిక వైవాహిక జీవితం గురించి దేవుని చిత్తము, ప్రమాణాల గురించి తెలియక తన భార్యతో మధ్యస్థ సంబంధానికి స్థిరపడిపోయారు మరియు తన పరిమితగల పురుష దృక్పథాన్ని మాత్రమే కొలబద్ధగా ఉపయోగిస్తున్నారు. ఇతరులు పరిస్థితులు సరిగ్గా లేవని గ్రహిస్తారు, అయినప్పటికీ వారు ఏమీ చేయరు.

జీవనోపాధిలో మీరు మరింత ముందుకెళ్లడానికి, మీ గోల్ఫ్ గేమ్‌ను మెరుగుపరచుకోవడానికి, అవసరతలలో ఉన్న ఇతరులకు సహాయం చేయడానికి లేదా సంఘంలో సేవ చేయడానికి మీరు సమయాన్ని వెచ్చించడాన్ని భార్య చూస్తువుంటుంది/గ్రహిస్తుంది - అయితే మీ వివాహజీవితాన్ని సరిజేసుకొనుటకు సమయం లేదు. ఇది పైన ఉన్న 27వ వచనంలో దేవుడు చెప్పినదానికి విరుద్ధంగా ఉంది, ఈ వచనంలో ఆయన పురుషులను వారి వైవాహిక జీవితంలో తన పరిపూర్ణ చిత్తము కంటే తక్కువగా దేనితోనూ స్థిరపడకూడదని ప్రోత్సహిస్తున్నాడు.
ఎఫెసీయులకు 5:25లో అనుసరించడానికి దేవుడు తనను తాను ఉదాహరణగా ఉపయోగించుకుంటున్నాడు "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, ఆమె కోసం తన్ను తాను అర్పించుకున్నాడు." ఇలా చేయడం ద్వారా, ఆయన భార్యతో తన సంబందంలో భర్త ఇవ్వవలసిన ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను హెచ్చిస్తున్నాడు.

## స్వీయ పరీక్ష 1

మీ భార్య పట్ల ఆయన వంటి హృదయాన్ని మీకు ఇవ్వమని దేవుడిని అడగండి. మీ భార్య పట్ల శ్రద్ధ వహించుట, ఆమె సాహచర్య అవసరాలను తీర్చుట గురించి మీరు నేర్చుకుంటున్న ఈ సూత్రాలను అమలు చేయడానికి, ముందుకు కొనసాగటానికి ఆయన కృప కోసం ప్రార్థించండి. దిగువ ఉన్న ఖాళీని ఉపయోగించి, దేవుడు మిమ్మల్ని పరలోకమునకు తనతో ఉండుటకు తీసుకెళ్లే వరకు ఈ పని చేయడానికి మీ నిబద్ధతకు ఈరోజే ఆరంభం.

## ఆమె నాల్గవ సాహచర్య అవసరం

భర్త తన భార్యను తన సొంత శరీరంలా ప్రేమించాలి.

బైబిలు, భర్త బాధ్యతను నొక్కిచెప్పుచూ, నిర్వచించుటను కొనసాగిస్తున్నది. అది తనను తాను, అనగా శరీరము ప్రేమించుకొనుటతో పోల్చుకొనుచూ ఆమెను త్యాగపురితంగా ప్రేమించాలి.

అటువలెనే పురుషులుకూడ తమ సొంతశరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు. తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక అలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. (ఎఫెసి 5:28–30)

పురుషులారా, ఈ వాక్యభాగం మన భార్యలను మన సొంత శరీరాల భాగంగా పరిగణించాలాని చెపుతున్నది. ఇది కష్టంగాను, కొంచెం వింతగా అనిపించవచ్చు. మీ భార్య ఇతర మహిళలతో మాట్లాడే విధానాన్ని ఎప్పుడైనా నిజంగా మీరు విన్నారా? వారు మనకు భిన్నంగా ఉంటారు, అయితే వారిని మనకు భాగంగా పరిగణించాలాని మనలను దేవుడు పిలిచాడు. స్త్రీలు జీవితాన్ని పురుషుల కంటే భిన్నమైన దృక్కోణం నుండి చూస్తారు.

మీ సొంత శరీరములోని ఒక భాగంగా మీ భార్యను ప్రేమించాలాని దేవుడు కోరుకుంటున్నాడు, అయితే అది అర్థం చేసుకొనుట కష్టం. ఏదిఏమైన, మీరు మర్యాదను కోరుకోవడము, విమర్శించబడకపోవడము లేదా మీ స్థితిని బట్టి ఎవరును అణచివేయ కూడదు అనే భావనను మీరు అర్థం చేసుకోవచ్చు. మీ కష్టాలు, భావోద్వేగాలు సహేతుకమైనవిగా, ముఖ్యమైనవిగా ఇతరులు పరిగణించాలాని మీరు కోరుకొనుటకు అర్థం చేసుకోగలరు. మీరు ప్రేమించబడాలని, అలా అర్థం చేసుకోవాలని కోరుకోవడంతో సంబంధం కలిగి ఉండవచ్చు.

సోదరులారా, మనకు చాలా సాధన అవసరం. మీరు ఇదిచిన్నదేగా అని భావించే విషయంలో మీ భార్య మనోభావాలు ఏ విధంగా దెబ్బతింటాయో మీరు ఎప్పుడైనా గమనించారా? లేదా పిల్లలలో ఎవరైనా చేసిన దాని గురించి ఆమె సునిశితంగా లేదా భావోద్వేగానికి

గురవుతుందా? మీరు ఎటువంటి భావోద్వేగం చెందతలేదా? కొన్ని పరిస్థితులలో, వాస్తవాలను పరిశీలించి దాని ప్రకారం వ్యవహరించమని ఆమెకు చెప్పాలని మీకు అనిపించవచ్చు. అయితే మీకు తెలుసా మనము అలా చేయలేము. దేవుడు పురుషులమైన మనలను చాలా భిన్నంగా చేసాడు, అయినాకూడా ఆయన ఇలా చెపుతున్నాడు, "మీరు చాలా భిన్నంగా ఉన్నప్పటికీ, మీ సొంత శరీరము యొక్క భాగంగా ఆమెను ఏ విధంగా మనసులో పెట్టుకోవాలో, పోషించాలో మీరు నేర్చుకోవాలని నేను కోరుకుంటున్నాను."

మీ జీవితంలో గొప్ప సాహసం మీ భార్యను పూర్తిగా అర్థం చేసుకొనుటకు ప్రయత్నించడం. పురుషులారా, మీరు దానిని అలా చూడాలి, సానుకూల దృక్పథంతో ఉండాలి. ఆమె దేవుడు మీకు ఇచ్చిన భార్య, ఆమె మీకు చాలా భిన్నంగా ఉన్నప్పటికీ, ఆమెను మీ సొంత శరీరము యొక్క భాగంగా ఏ విధంగా మనసున పెట్టుకొవాలో, పోషించాలో మీరు నేర్చుకోవాలి. ఒక సవాలు అనేది ఒక ఉత్తేజకరమైన విషయంగా ఉంటుంది, దాని ప్రతిఫలమే మీభార్య సంతృప్తిచెందుతుంది, సంతోషంగా ఉంటుంది.

ఎఫెసి పత్రికలోని ఈ వాక్యభాగాము యొక్క పరోక్ష తలంపులను, మీ భార్య మీ సొంత శరీరానికి భాగమను ఆలోచనను నిర్వచిస్తూ, ఒక వ్యాఖ్యానం ఈ విధంగా పేర్కొంది:

క్రీస్తు సంఘమును ప్రేమిస్తున్నాడు, అది కేవలం తన శరీరము అన్నట్టున్నదని కాదు, ఎందుకనగా నిజానికి అది ఆయన  శరీరమే. కాబట్టి భర్తలు తమ భార్యలను ప్రేమించాలి, కేవలం తమ సొంత శరీరాలను ప్రేమిస్తున్నట్లుగానే కాకుండా, తమలో వారు ఒకే శరీరంగా ఉన్నట్లే ప్రేమించాలి, వాస్తవంగా వారు భర్త శరీరమే. లేకుంటే అతను ధృవీకరించిన ఆశ్చర్యకరమైన పరోక్ష తలంపు తన పాఠకుల మనసులో నమోదు అవుట విఫలమవుతుంది, అస్పష్టతను నివారించడానికి పౌలు దానిని మరొక విధంగా వ్రాశాడు.

భార్యాభర్తల మధ్య సంబంధం ఎంత సన్నిహితంగా ఉన్నదంటే వారు ఒకే అంశంగా కలిసిపోతారు. ఒక వ్యక్తి తన భార్యను ప్రేమించడం అంటే తనను తాను ప్రేమించుకోవడమే. పౌలు కాలంలో ఉన్న ఆచారం ప్రకారం ఆమెను ఆస్తిగా పరిగణించకూడదు. ఆమె పురుషుని సొంత వ్యక్తిత్వము యొక్క భాగంగా, తనలో భాగంగా పరిగణించబడుతుంది.

మీరు ఎప్పుడైనా సుత్తితో ఒక మేకును కొడుతున్నప్పుడు మీ వేలు మీద పొరపాటున కొట్టుకున్నార? లేదా బల్ల సరుగును వేసేటప్పుడు మీ వేలును గాయపరచుకున్నారా? మీరు అలా చేయాలనుకున్నారా? ఎడమ చేయి కుడిచేతి నుండి సుత్తిని పట్టుకుని, దానిని తిరిగి కొట్టడానికి మీ శరీరం చుట్టూ వెంటబడి తిరిగి కొట్టాడానికి ప్రయత్నించిందా? లేదుకదా. సుత్తి మీ వేలికి తగిలినప్పుడు, మీ శరీరమంతా సౌమ్యతతో, వేగంగా దాన్ని సరిచేయడానికి, నయం చేయడానికి సంపూర్ణంగా పనిచేశాయి.

మన భార్యల విషయంలో దేవుడు మనల్ని ఇలానే చేయమని పిలుస్తున్నాడు: మన సొంత శరీరాలను చూసుకున్నట్లే వారితో వ్యవహరించండి. ఆమె మీపై కోపంగా ఉన్నా లేదా విసుగు చెందిందా లేదా ఆమె (క్లిష్ట) పరిస్థితిని తనంతటతానే తెచ్చుకొన్నప్పటికీ ఫర్వాలేదు. మీరు మీ భార్య పట్ల సౌమ్యతతో, శ్రద్ధతో వ్యవహరించుటకు పిలవబడ్డారు.

ఎవరైనా తన మనోభావాలను గాయపరచినది మీ భార్య మీకు చెబుతున్నప్పుడు, మీరు ఆమెను అడ్డగించి, దాన్ని ఏ విధంగా పరిష్కరించాలో చెప్పడానికి మీరు ప్రయత్నించవచ్చు. అయితే తరచుగా ఆమెమాటలు మీరు వినడం అవసరం, ఇది పురుషునికి కష్టం. ఆమె కేవలం తన హృదయాన్ని కుమ్మరించుకోవాలని కోరుకుంటుంది, మీరు ఆమెకు ఏ విధంగా చేవియొగ్గాలో నేర్చుకోవాలి, పురుషునిగా కాదు లేదా మీకు నచ్చినట్లు కాదు, అయితే ఆమె కోరుకున్నట్లుగా.

మీ భార్య మీకు ప్రత్యేకమైనది, మీరు ఆమెను పూర్తిగా తెలుసుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు, తద్వారా మీరు ఆమె అవసరాలను తీర్చవచ్చు, ఆమెను మీ సొంత శరీరము యొక్క భాగంగా పరిగణించవచ్చు. ఇది వింతగా అనిపిస్తుంది, దీనికి సహనం, కృషి అవసరం. అయితే మీ భార్య తన భావాలతో మిమ్మల్ని నమ్మగలదని భావించినప్పుడు అది గొప్ప ఫలితాలను తెస్తుంది. స్త్రీకి భద్రత అంటే ఇదే.

## స్వీయ పరీక్ష 2

పురుషులారా, మీరు మీ భార్యతో ఏ విధంగా వ్యవహరిస్తున్నారో ఆలోచించండి. మీరు ఆమెకు చేసేవాటిలో మీ సొంత శరీరానికి చేయని కనీసం రెండు విధానాలను గుర్తించండి. తరువాత మార్చుకొనుటకు సహాయము చేయమని ప్రార్థనలో ప్రభువును అడగండి.

________________________________________

________________________________________

________________________________________

________________________________________

### ఆమె ఐదవ సాహచర్య అవసరము

భర్త తన భార్యను పోషించాలి, ఇష్టతతో మనసున ఉంచుకోవాలి (ఆదరించాలి).

దేవుడు మన భార్యలతో ఏ విధంగా ప్రవర్తించాలో, ప్రేమించాలో సూచించేటప్పుడు పోషించుట, ఇష్టతతో మనసున ఉంచుకొనుట అనే పదాలను ఉపయోగిస్తున్నాడు. " తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును" (ఎఫెసీయులకు 5:29) అని ఆయన చెపుతున్నాడు. ఇది స్వయం-స్పష్టమైన సత్యం - మనల్ని మనం జాగ్రత్తగా చూసుకుంటాము.

ఇవే పదాలు ఒక మొక్కను ఆరోగ్యంగా, ఉత్పాదకంగా ఉంచడానికి వ్యవసాయం చేసే ప్రక్రియను వివరించడానికి ఉపయోగిస్తారు. ఇంగ్లీషులో ''హస్బెండ్'' (హస్బెండ్ అనగా తెలుగులో భర్త) అనే పదం ''హస్బెండ్ మేన్'' అనే పదం నుండి వచ్చింది, అంటే రైతు.

పురుషులారా, దీన్ని ఏ విధంగా చేయాలో మనం నేర్చుకోగలం, నేర్చుకోవాలి. క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా మన భార్యలను ప్రేమించడము, మన కుటుంబాలకు యాజకులుగా ఉండటము, వారిని మన సొంత శరీరాల పొడిగింపులుగా/భాగంగా పరిగణించడం అనేవి వారిని పోషించే, ఇష్టతతో మనసున పెట్టుకొనుట అను విధానాలని మనం ఇప్పటికే నేర్చుకున్నవి.

అయితే ప్రతి మొక్క భిన్నంగా, ప్రత్యేకమైనదిగా ఉన్నట్లే, మీ భార్య మరొక స్త్రీకి భిన్నంగా ఉన్నదని, అది పరిగణించండి. కొన్నిటికి ఎక్కువ నీరుకావాలి, మరికొన్నిటికి ఎక్కువ ఎరువులు కావాలి, మరికొన్నిటికి మరింత కత్తిరింపు అవసరం. దేవుడు మీకు ఏ మొక్కను ఇచ్చాడు? మీరు మొక్కజొన్నకు చేసినట్లుగా గులాబీ పాదతో వ్యవహరించ లేవుగదా.

అద్భుతమైన రంగులు, సువాసనలతో ఉండు గులాబీ పాద గురించి ఆలోచించండి. అవి చాలా అద్భుతమైన ఎంతో అందంగా ఉంటాయి. అయితే అనేక రకాల జాతులు ఉన్నాయి, వాటికి వివిధ పద్ధతులలో కత్తిరింపులు అవసరం. చాలా వరకు నీరుపోయుట విషయం ఒకేరీతిగా ఉంటాయి, అయితే కొన్ని జాతులకు ఎక్కువ పురుగుల బెడద ఉంటుంది, మందు పిచికారి చేయుటకు ఎక్కువ సమయం అవసరం. ప్రతి గులాబిపాద అందంగా ఉండుటకు వివిధ అవసరాలు ఉంటాయి.
భర్తగా మీ పని ఏమిటంటే, మీ భార్య యొక్క ప్రత్యేకతను కనుగొనడం, ఆమెను ఏ విధంగా ఇష్టతతో మనసున పెట్టుకునుటయు పోషించడము, సరిజేయడము, ఎరువు వేయడము మరియు ఆమె అభివృద్ధి చెందడానికి కారణమయ్యే విధానాలలో నీరుపోయడము.

**లోతుగా తవ్వు**

భర్త తన భార్యకు సంబంధించి ఏ లక్ష్యాలను అనుసరించాలో గుర్తించండి.
అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి. (1 పేతురు 3:7)

---

---

**ఏ విధంగా పోషించాలి, ఇష్టపడాలి.**

ఈ వచనం భార్య "బలహీనమైన పాత్ర" అని వర్ణించినప్పుడు, అది శారీరక బలం గురించి కాదు అయితే భావోద్వేగ బలం గురించి మాట్లాడుతుంది. మహిళలు భావోద్వేగ జీవులు, అది మంచి విషయమే. ఇది పిల్లలకు తల్లిగా మారడంలో వారికి సహాయపడుతుంది, వారి చుట్టూ ఉన్న పరిస్థితులకు వారిని మరింత సున్నితంగా చేస్తుంది.
చాలామంది పురుషులు తమ భార్య, పిల్లలు మరియు ఇతరుల పట్ల మరింత సున్నితంగా, మృదువుగా ఏ విధంగా ఉండాలో నేర్చుకోగలుగునట్లు దాన్ని ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకోవాలి.
జ్ఞాపకం ఉంచుకోండి, మనము సంపూర్తి అగునట్లు సహాయం చేయడానికి దేవుడు మనకు ఇచ్చిన సహాయకురాలు భార్య. నిజం చెప్పాలంటే, చాలా మంది మహిళలు, అవకాశమిస్తే, వారి భావోద్వేగాల విషయానికి వస్తే వారు ఆన్, ఆఫ్ చేయగల స్విచ్‌ను కలిగి ఉండటానికి ఇష్టపడతారు. భర్తా, మీ భార్య భావోద్వేగ జీవి అనే వాస్తవానికి వ్యతిరేకంగా పోరాడటం మానేసి, ఆమెకు అనుగుణంగా మారడం ప్రారంభించండి.

**లోతుగా తవ్వు**

మీ భార్య స్వభావాన్ని అంగీకరించడానికి ఈ వాక్యభాగం ఏ విధంగా వర్తిస్తుందో వివరించండి.

సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై, ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి. (రోమా **12:10**)

---

---

---

మీ వైఖరి సరైనదిగా ఉందని నిర్ధారించుకోండి. అది అలా లేనప్పుడు ఆమెకు తెలుస్తుంది. అందుబాటులో ఉండటానికి వినడానికి నిజంగా సిద్ధంగా ఉండుటకు దేవుని సహాయం అడగండి. అవసరమైతే మీ ప్రణాళికను సర్దుబాటు చేయండి. మీ భార్య అవసరతల కోసం తప్పకుండా సమయాన్ని కేటాయించండి, మరియు ఆమె మీకు ఎంత ముఖ్యమో  వ్యక్తపరచడానికి ఆమెను పోషించుటలో, ఇష్టపడుటలో నమ్మకంగా ఉండండి.

బహుశా మీ భార్య ఇల్లు చక్కగా ఉండటాన్ని ఇష్టపడుతుంది, అయితే మీకు శుభ్రంగా ఉంచడం పెద్ద విషయం కాదు. ఇది ఆమె పని అని కూడా మీరు అనుకోవచ్చు. దేవుడు ఆమెను ప్రత్యేకంగా సృష్టించినట్లయితే అది మీ భార్యను పోషించడం, ఇష్టపడడం కాదు. మీ భార్య స్వభావానికి అనుగుణంగా ఉండండి, ఎందుకంటే మీరు ఆమెను ప్రేమిస్తారు. మీరు శుభ్రంగా ఉంచండి, పిల్లలు కూడా వారి గజిబిజిగా ఉండే పరిస్థితులను శుభ్రం చేసేలా చూసుకోండి.

మీ భార్య అభ్యర్థించినప్పుడు మీ గృహం చుట్టూ ఉన్న వస్తువులను సరిచేయడానికి మీరు సమయాన్ని కేటాయిస్తారా? లేదా మీరు వాటిని నిలిపివేస్తారా? బహుశా అక్కడ సింక్ కారుతుంది లేదా రెండేళ్లుగా వాకిలి దగ్గర చనిపోయిన మొక్క ఉండవచ్చు. అది ఏమైన, ఏదో ఒక సమయంలో మీ భార్య మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకోమని కోరింది. ఆ మాటలను గాలికొదిలేస్తే మీరు నిజంగా ఆమెను వదిలేసినట్లు భావిస్తుంది.

అది నీ భార్యను ఇష్టపడటమా, పోషించడమా? దానికి బదులుగా, ఈ పని పూర్తి చేయడానికి సమయం కోసం ఆమెను అడగండి. ఆ తరువాత సమయానికి తప్పకుండా చేయండి. ఏదైనా ఆటంకం వస్తే, దానిని తెలియజేయండి, కొత్త ప్రణాళికకు అంగీకరించండి. ఇది మీ భార్య ముఖ్యమైనదని, మీ సొంత శరీరం యొక్క భాగమువలె ఇష్టపడుతున్నావని, పోషిస్తున్నవని, తన ఆశలకు కూడ అంతే ప్రాధాన్యత ఇస్తున్నావని కనబరుస్తుంది.

భర్తలారా, ప్రభువు సన్నిధికి వెళ్లి, మీరు మీ భార్యను ఇష్టపడని, పోషించని విషయాలను నీకు తెలియజేయమని ఆయనను అడగండి. వాటిని ఇక్కడ వ్రాయండి.

---

---

భర్తలారా, మీ భార్య కోసం మీరు చేయగలిగే నాలుగు రోజువారీ పనులను జాబితాను వ్రాయండి, ఆమెను ఇష్టపడుటను, పోషించుటను. తరవాత మీ భార్యతో కూర్చుని, ఒక్కొక్కరిపై ఆమె సలహాలు అడగండి. ఆమె పోషణ మరియు ప్రతిష్టాత్మకంగా భావించడంలో సహాయపడే మరియు చేయని వాటిపై ఆమె సలహాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండండి.

---

---

దయచేసి గమనించండి: ఆమె కోసం నేను పనికి వెళ్తాను అనేది చెల్లదు. మీరు మీ కుటుంబాన్నికి అవసరమైనవి ఏర్పాటు చేయుట అనేది ప్రధానంగా ప్రభువు నిమిత్తము.

ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును. (**1 తిమోతి 5:8**)

---

---

భర్త, మీ భార్య కోసం మీరు గృహంలో చేయగలిగే ఐదు ముఖ్యమైన విషయాల కోసం ఆమెను అడగండి, వాటిని క్రింద జాబితాలో వ్రాయండి. పనిని పూర్తి చేయడానికి సమయ కేతాయించుకొని, దానికి కట్టుబడి ఉండండి. ఏదైనా సమస్య ఉంటే, మీరు దానిని మీ భార్యకు తెలియ జేసి, మరొకదినాన చేయునట్లు నిర్ధారించుకోండి.

**1.**____________________________________________

---

**2.**____________________________________________

---

**3.**____________________________________________

---

**4.**____________________________________________

---

**5.**____________________________________________

---

# పాఠం 9

# కుటుంబ నాయకత్వమే పురుషుని బాధ్యత

మీ భార్యను పోషించడంలో, ఇష్టపడుటలో భాగంగా ఆమె పట్ల ఎప్పుడూ చెడుగా ప్రవర్తించకుండా చూసుకోవాలి. మీ పిల్లలు ఆమెతో మాట్లాడాలి, ఆమె మీ రాణి కాబట్టి ఆమెను గొప్ప గౌరవంతో, మర్యాదతో వ్యవహరించాలి. వారు ఆమెను అగౌరవపరిచినప్పుడు, దానిని వెంటనే పరిష్కరించండి. మీ భార్య ప్రత్యేకమైనది. ఆమె ఎవరో కనుక్కోండి, ఆపై ఆమె మీ సొంత శరీరము యొక్క పొడిగింపుగా భావించేలా ఆమెను పోషించండి, ఇష్టపడండి.

గృహబాధ్యతలు నిర్వహించడంలో భాగమైన గృహంలో శాంతి పరిరక్షణను పర్యవేక్షించడం మన పని అని దేవునివాక్యం చెపుతుంది.(1 తిమోతి 3:4-5). పురుషులు దీన్ని ఏ విధంగా చేయాలో తెలుసుకోవడం ముఖ్యం, ఈ విషయంలో మన భార్యల పట్ల దృష్టి ఏ విధంగా పెట్టాలి. చాలా గృహాలలో పిల్లలకు శిక్షణ ఇవ్వడంలో తల్లులే ముందున్నారు. నియమాలు పెట్టడం, క్రమశిక్షణను నిర్ణయించడం, తప్పులను సరిదిద్దడం మరియు పిల్లలను క్రమశిక్షణలో ఉంచడం వంటివి వారే చేస్తున్నారు. చాలా మంది భార్యలు ఇది తమ పాత్ర అని నమ్ముతారు, ఇది తమ భర్తల రక్షణ నుండి బయటికి వెల్లటానికి ఎప్పటికీ ఇష్టపడరు. ఒకవేళ తమ భర్తల నుండి రక్షణ దొరకకపోతే అప్పుడు ఆ భార్యలు చివరికి తమ భర్తలపై ద్వేషం పెంచుకుంటారు.

### క్రమశిక్షణను స్థాపించండి, పర్యవేక్షించండి

పురుషులారా, ఇది క్రైస్తవ గృహాలలో తీవ్రమైన సమస్య. భహుశ మీరు పెరిగిన గృహంలో మాదిరియైన మగవారి నాయకత్వం మీకు లేకపోవచ్చు. బహుశా మీరు చాలా కఠినంగా ఉన్నారని మీ భార్య అనుకొని, ఆమె పిల్లలను రక్షించాల్సిన అవసరం వచ్చింది. బహుశా మీరు ప్రారంభ సంవత్సరాలలో దానిని ఉపయోగించలేదు, గనుక ఆమె అడుగు పెట్టాలని నిర్ణయించుకుంది. అది మీ మధ్య చాలా వివాదాలకు కూడా కారణమై ఉండవచ్చు. పురుషులారా, మీరు ఈ విషయంలో సరిగ్గా, ప్రేమగా నడిపించనప్పుడు, అది మీ వైవాహిక జీవితంపై పెద్ద దుష్ప్రభావం చూపుతుంది.

తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి. (ఎఫెసి 6:4)

గమనించండి ఇక్కడ తల్లిదండ్రులు లేదా తల్లులు అని లేదు "తండ్రులు" అని చెపుతుంది. ఇది క్రైస్తవులుగా, భార్యాభర్తలుగా మనం పరిగణించవలసినది, అయితే తరచుగా పట్టించుకోని, ముఖ్యమైన అంశంఇది. మనం దానిని అర్థం చేసుకోవాలని, దానిని స్వీకరించాలని, దానిని ఆచరించాలాని దేవుడు కోరుకుంటున్నాడు. ఇది 5వ సంపుటి 2 వ పాఠం లో లోతుగా వివరించబడింది. మీరు

పిల్లల పెంచటం గురించి మరింత తెలుసుకోవాలనుకుంటే, ‘‘పేరెంటింగ్ ఈజ్ ఎ మినిస్ట్రీ’’ పిల్లలను పెంచడమనేది ఒక పరిచర్య అనే సిరీస్, FDM.worldలో అందుబాటులో ఉంటుంది.

ఉమ్మడి కుటుంబంలో కూడా అదే విధంగా పనిచేయాలి. వారు మీ రక్త సంబంధమైన పిల్లలు కాదని మీరు అనుకుంటే, మీరు ఈ హెచ్చరిక పునఃరూపకల్పన చేసి మరొక పద్ధతితో ముందుకు రావచ్చు, అయితే మీ వైవాహిక జీవితంలో నెరవేర్పును అనుభవించలేరు. అవును, పరిగణించవలసిన అదనపు సమస్యలు ఉన్నాయి, అయితే భర్త, తండ్రి, నియమాలను ఏర్పరచడం, క్రమశిక్షణను పర్యవేక్షించడం మరియు గృహంలో శాంతిని ఉంచడం వంటి బాధ్యతను కలిగి ఉండాలనే సూచనలు మారవు. నిజమే, భార్య క్రమశిక్షణ యొక్క నియమాలు, విధానాలను ప్రణాళిక వేయడంలో భాగంగా ఉండాలి, అయితే ఆమె తన భర్త యొక్క అధికారానికి తనను తానుగా సమర్పించుకోవాలి, వారు కలసి ఏర్పాటు చేసిన క్రమశిక్షణ ప్రణాళికను అనుసరించాలి.

తండ్రులారా, మన పిల్లల ఆత్మీయ తర్ఫీదులో, క్రమశిక్షణలో నాయకత్వం వహించమని దేవుడు మనకు ఆదేశించాడు. ఇది దేవుడు ఇచ్చిన బాధ్యత అని చాలామంది క్రైస్తవ పురుషులకు బోధించబడలేదు, మరియు చాలామంది తమ భార్యలకు ఆ బాధ్యతను వదిలేశారు. సాధారణ నిరసనలు ఏమనగా : ‘‘నా భార్య పిల్లలకు దగ్గరగా ఉంటుంది.’’
"ఆమె వారిని అర్థం చేసుకుంటుంది." "ఆమె మెరుగైన కుటుంబజీవితం నుండి వచ్చినది." "మా ఇంట్లో మా అమ్మ క్రమశిక్షణ చేసేది." "నేను చాలా అసహనంగా కోపంగా ఉన్నాను." అయితే దేవుడు ఈసాకులను అంగీకరించడు.

దేవుడు మిమ్మల్ని ఈ బాధ్యత కోసం పిలిచాడని, మీరు దీనిని చక్కగా చేయుటకు కావలసినవి అందజేస్తాడు, అని లేఖనాల ద్వారా దేవుడు మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాడు (ద్వితీయోపదేశకాండము 6:4-9; ఎఫెసీయులకు 6:4). ఆ ఏర్పాటులో భాగంగా మీ భార్య కూడా ఉన్నది. ఒక తల్లిగా, స్త్రీగా మీకు లేని పరిజ్ఞానము ఆమెకు ఉన్నాయి. ఆమె సలహాలకు విలువ ఇవ్వండి, అంగీకరించండి.

భార్యలారా, పిల్లల ముందు మీ భర్తను ఎప్పుడూ విమర్శించకండి లేదా సరిదిద్దకండి లేదా రహస్యంగా వారిని ఏ విధంగానైనా కించపరచకండి. పిల్లలు మీ సంభాషణను వినలేని చోట అన్ని విబేధాలు మరుగుననే నిర్వహించబడాలి.

### అవిధేయత గందరగోళం, విధ్వంసం తెస్తుంది

తర్బీదులో, క్రమశిక్షణలో భార్య ఒక ముఖ్యమైన సూత్రధారి అయినప్పటికీ, ఆమె నాయకత్వం వహించినప్పుడు, వైవాహక జీవితంలో అనేక రీతులలో ప్రతికూల దుష్ప్రభావం ఉంటుంది. ఒక స్త్రీ ఆ స్థానం కోసం పోరాడుతున్నప్పుడు, ఆమె భార్యగా, తల్లిగా తన పాత్రలో నిమగ్నమై, అభద్రత, నిరాశ మరియు అసంపూర్తిగా భావిస్తుంది. తరచుగా ఆమె తన పిల్లల గూర్చి, భర్త గురించి ఫిర్యాదు చేస్తూ, చివరికి తన భర్తను ప్రోత్సహించలేకపోతుంది, ఇది అతనికి సాహచర్య అవసరం.

పురుషులారా, భార్య మనల్ని ప్రోత్సహించనప్పుడు, మనం ఏమి చేస్తాము? మనము మరొక చోట ప్రోత్సహామును వెదుకుతాము. మనము మన ఉద్యోగాలకు, అభిరుచులకు, వ్యక్తుల దగ్గరకు, కార్యకలాపాలకు వెళ్తాము లేదా పరిచర్యలో ఎక్కువగా పాల్గొంటాము. మరియు భార్యలు కూడ గృహం లోపలగాని వెలుపలగాని అధికంగా పని చేయడం, బజారు కొనుగోలు చేయడం లేదా కుటుంబానికి దూరంగా వినోదాన్ని వెతకడం చేయవచ్చు.

ఒక భర్తగా, తండ్రిగా, మీ భార్య మరియు పిల్లలు వారి సొంత జీవితాన్ని కలిగి ఉన్నందున, మరియు ఆమె తన సమయాన్ని, గమనాన్ని వెచ్చిస్తూ, వాటి నుండి తన నెరవేర్పును పొందుతున్నందున, మీరు అసాధారణ వ్యక్తిగా భావిస్తున్నారా? భార్యలారా, మీ జీవితం పిల్లలు, వారి కార్యకలాపాల చుట్టూ తిరుగుతుంటే, మరియు మీ భర్త ప్రాధాన్యతా స్థాయి తక్కువగా ఉన్నట్లయితే లేదా మీరు మీ వైవాహిక జీవితంలో ఆగ్రహముతో లేదా నెరవేర్పు లేకపోవడంతో కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లయితే, ఏదో తప్పు జరుగుతుంది. మీరిద్దరూ దీన్ని సరిచేసుకోవడము కోసం కొంత సమయం వెచ్చించాలి, ఎందుకంటే ఈ విషయంలో వైఫల్యం మరింత ఆగ్రహం, అసంపూర్ణతకు దారితీయవచ్చు.

విచ్ఛిన్నమైన కుటుంబము యొక్క బాధ బైబిలు పద్ధతిలో వ్యవహరించకపోతే ఆ భాద జీవితాంతం ఉంటుంది. తల్లిదండ్రులుగా ఉండడం నేర్చుకోవడానికి తండ్రులు సమయం కేటాయించాలి. కళాశాలలో చదివిన ఎవరైనా లేదా క్రీడలో నైపుణ్యాలను మెరుగుపర్చడంలో లెక్కలేనన్ని గంటలు గడిపిన ఏ వ్యక్తికైనా కోరిక, మరియు కృషి రెండూ విజయం సాధించడానికి అవసరమని తెలుసు.

ఆ చిన్న తెల్లని గోల్ఫ్ బంతిని నేరుగా కొట్టడం నేర్చుకోవడానికి వందల గంటల సమయం పడుతుంది. దేవుడు మీరు కోరుకునే తల్లితండ్రులుగా ఉండేందుకు మీరు ఎన్ని గంటలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు? ఈ భూమిపై మనం చేసే అత్యంత ముఖ్యమైన పనులు ఇవి.

మనలో చాలామంది మన పిల్లలు ఎవరినీ చంపట్లేదు గదా లేదా మాదకద్రవ్యాలు సేవించుటలేదు గదా కాబట్టి పరవాలేదు అనుకుంటారు. అయితే మీరు వారిని నడిపించకపోతే, మీరు ఈ విషయంలో మీ భార్యను చూసుకోకపోతే, ఆయన మీ నిమిత్తము కోరుకున్న సంపూర్ణతను మీరు అనుభవించలేరని, అది శోధనలకు దారితీస్తుందని, అనగా దేవుడు మీ జీవితంలో జరగకూడనివికాదు, కోరుకున్నవే జరుగుతాయని దేవుడు చెపుతున్నాడు. ఇది మీ భార్య సాహచర్య అవసరాలను తీర్చుటలో మీ సామర్థ్యాన్ని ఖచ్చితంగా ప్రభావితం చేస్తుంది.

చాలా మంది భార్యలు పిల్లలను నడిపిస్తున్నారు, క్రమశిక్షణలో పెడుతున్నారు, అన్నింటినీ నిర్వహిస్తున్నారు, అయితే వారు అలసిపోతారు. దేవుడు వారిని పోషించడానికి పిలిచిన తల్లిగా కాకుండా, వారు పిల్లలను విసిగించడం, ఉపన్యాసాలు ఇవ్వడం, వాదించడం, ఆప్యాయత చూపుటకు ముఖ్యంగా వారు యుక్తవయస్సులో ఉన్నప్పుడు కూడా చాలా కష్టపడతారు.

వీటిలో ఏదైన చోటు చేసుకుంటున్నా కుటుంబం క్రమం తప్పిందనుటకు రుజువు ఎందుకంటే పురుషుడు నాయకత్వం వహించుట లేదు, లేదా పిల్లలను పెంచే విషయంలో అతని నాయకత్వానికి ఆమె లోబడుటలేదు.
తల్లులారా, మీ ప్రమేయం ఉండకూడదని నేను అనడం లేదు. ఖచ్చితంగా, మీరు మమ్మును సంపూర్తి చేసేవారు. తెలివైన పురుషుడు నిబంధనల విషయంలో తన భార్య సలహాలు అనుసరిస్తాడు. తెలివైన వ్యక్తి/పురుషుడు పిల్లలను క్రమశిక్షణలో పెట్టుట విషయంలో తన భార్య యొక్క సలహాలు పొందుతాడు.

అతను దిద్దుబాటు క్రమశిక్షణను రూపొందించడానికి ఆమె దృక్పథాన్ని కోరుకుంటాడు, దానిని అమలు చేయడానికి అతను లేనప్పుడు ఆమెకు బాధ్యతను అప్పగిస్తాడు. ఒక బృందంగా కృషి చేయుట చాలా అవసరం, అది దేవుని చిత్తం. తండ్రి లేనప్పుడు అమ్మ పిల్లలతో వ్యవహరిస్తున్నపుడు, ఆమె చెప్పే, చేసే ప్రతిదాని వెనుక అతని అధికారం ఉందని పిల్లలకు తెలుసు.

అతను ఆమెకు ఎలాంటి అగౌరవాన్ని కలిగించినా, త్వరగా పరిష్కరిస్తాడని కూడా వారికి తెలుసు. పిల్లలతో తన భార్య వ్యవహరిస్తునప్పుడు ఈ రీతిగా ఆమెకు భద్రత కల్పిస్తాడు.

### మీ భార్యపట్ల శ్రద్ధ వహించుట.

మీ భార్య పట్ల శ్రద్ధ వహించడం నేర్చుకునేటప్పుడు మూడు ముఖ్యమైన అంశాలను పరిగణించండి.

### 1.దీనికి సమయం పడుతుంది.

చాలా మంది పురుషులు గృహములో చెడు విషయాలకు మాదిరులుగా ఉన్నారు లేదా అసలు మాదిరే లేదు, కాబట్టి నేర్చుకోవడానికి సమయం పడుతుంది. విఫలమైన ప్రయత్నాలు నేర్చుకునే ప్రక్రియలో భాగం, వాటి విషయమై క్షమాపణ అడగవలసిన అవసరం ఉంది. ఇది మీ భార్య మీరు మారాలనుకుంటున్నారన్నది మరియు ఏ విధంగా అర్థం చేసుకోవాలో, సానుభూతి కలిగి ఉండాలో నేర్చుకోవాలన్న కోరిక మీరు కలిగి ఉన్నట్లు చూపిస్తుంది. మీ భార్య కలత చెందినప్పుడు, దూరంగా వెళ్లి, "మీకు అర్థం కాలేదు" అని చెప్పినప్పుడు, అది నష్ట నియంత్రణ కోసం మీకు సూచన.

అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి. (**1 Peter 3:7**)

### లోతుగా తవ్వు

మీ జీవిత భాగస్వామి పట్ల మీరు ఈ వైఖరిని ప్రదర్శించగల రెండు విధానాలను గుర్తించండి.
మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. (**Hebrews 4:15**)

**2. దీనికి సుముఖత కావాలి.**

పురుషులు, మనం నేర్చుకోవడానికి, అలవార్చుకొడానికి సుముఖత, కోరికను చూపించాలి. ఆమె వద్దకు వెళ్లి, "నేను ఇంకా బాగా ఏ విధంగా చేయగలనో అర్థం చేసుకోవడానికి నాకు సహాయం చెయ్" అని చెప్పండి. భార్యలారా, మీ భావోద్వేగాలను అతని ముఖంమీద విసిరేయకండి. పురుషులకు వాస్తవాలు కావాలి. నిర్దిష్టంగా ఉండండి, తద్వారా మీ భర్త అంగీకరించుట నేర్చుకోగలడు.

**లోతుగా తవ్వు**

ఈ బైబిలు సూత్రాలు మీరు అనుకూలపరచుకొనుటకు సిద్ధంగా ఉండటానికి ఏ విధంగా సహాయపడతాయో గమనించండి. ప్రతిదానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

ఎవడును తనకొరకే కాదు, ఎదుటి వానికోసం మేలుచేయ చూచుకొనవలెను. (1 కొరింథీ 10:24)

తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను. క్రీస్తుకూడ తన్ను తాను సంతోషపరచుకొనలేదు గాని నిన్ను నిందించువారి నిందలు నామీద పడెను. అని వ్రాయబడియున్నట్లు ఆయనకు సంభవించెను. (రోమా 15:2—3)

గనుక యేసు తనయొద్దకు వారిని పిలిచి అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారిమీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండ కూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండ వలెను. ఆలాగే మనుష్యకుమారుడు

పరిచారము చేయించు కొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను. (మత్తయి 20:25–28)

**కార్యచరణ ప్రణాళిక**

భర్తలారా, ఇక్కడే మీరు ముందుండవలసింది. వాగ్వాదం లేని సమయంలో- బహుశా ఆమెను భోజనానికి తీసుకెళ్లవచ్చు-ఆమెను ఈ ప్రశ్న అడగండి, "నిన్ను అర్థం చేసుకొనుటలో, నీ అర్థం చేసుకోవడంలో నేను విఫలమైన మూడు విధానాలు ఏమిటి?" మీరు వినయంతో వినడానికి, అర్థం చేసుకోవడానికి సమయాన్ని వెచ్చించాలాని యదార్థంగా కోరుకోవాలి. మీరు సంభాషణను ప్రారంభించే ముందు ఆమెతో కలసి ప్రార్థించండి. మీరు నేర్చుకున్న వాటిని క్రింద వ్రాయండి.

________________________________________

________________________________________

________________________________________

**3. దీనికి పరస్పర సంభాషణ అవసరం**

పురుషులారా, మనము ఈ విషయాల మాట్లాడుకోవాలి, అనగా మనం వినాలి మరియు భార్యలు విమర్శించకుండా లేదా దాడి చేయకుండా చెప్పాలి. మీ పురుషుడు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తుంటే దేవుణ్ణి స్తుతించండి. అతన్ని విమర్శించడానికి ఎప్పుడూ దీనిని అవకాశంగా ఉపయోగించవద్దు.

**లోతుగా తవ్వు**

ఈ బైబిలు సూత్రాలు దైవికమైన విధానంలో చెప్పడానికి/ సంభాషించడానికి మీకు ఏ విధంగా సహాయపడతాయో గుర్తించండి.

వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అను కూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి. (ఎఫెసి 4:29)

ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్య వలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి. (కొలసీ 4:6)

సరైన రీతిలో సంభాషణ చేసుకొను సామర్థ్యము కలిగి ఉండుటకు సమయం పడుతుంది మరియు పరస్పర ఇష్టపుర్వకమైన అంగీకారంతో వస్తుంది. ఓ భర్త, మీరు మీతో ప్రవర్తించినట్లే ఆమెను కూడా చూసుకోవాలనే మీ కోరిక అని ఆమె తెలుసుకోవడం వల్ల మీ భార్య భద్రతా భావం కలిగియుంటుంది.

ఆమె పట్ల ప్రేమ, సౌమ్యతను ప్రదర్శించే ఆచరణాత్మక విధానాలలో ఆమె విశిష్టతకు ఏ విధంగా శ్రేద్ధ కలిగియుండాలని మీరు నేర్చుకునేటప్పుడు ఆమెకు ఈ భద్రతా భావం కలిగియుంటుంది. మీరు దేవునికి లోబడుటను, రూపాంతరం చెందడాన్ని మీ భార్య చూసినప్పుడు, ఈ సాక్ష్యం ఆమె మీ నాయకత్వానికి లోబడుటకు లోబడుటకు సహాయపడుతుంది.

ఈ సమస్యల చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి మీకు సహాయం కావాలంటే, అనుబంధం జి: ఈ చేక్రాన్ని విచ్ఛిన్నంచేయుట పూర్తి చేయండి.

## వ్యతిరేకతకు బైబిలు పరంగా ప్రతిస్పందించడం

కొంతమంది స్త్రీలు, తమ జీవితాలలో భర్త ద్వారా, తండ్రుల ద్వారా లేదా ఇతర పురుషులచే బాధించబడి, పగ పెంచుకుని ఉండవచ్చు. మీ నాయకత్వాన్ని అనుమతించని లేదా మీ సూచనలకు ఆరోపణలతో, కోపంతో ప్రతిస్పందించే భార్య మీకు ఉన్నట్లయితే, అనుబంధం ఐ: ''వ్యతిరేకతకు భర్త యొక్క బైబిలు పరంగా ప్రతిస్పందించడం'' పూర్తి చేయండి.

# పాఠం 10

# సరైన నాయకత్వం స్థిరంగా ఉంటుంది

పురుషులారా, మీకు కార్యకలాపాలు ఉన్నాయని, అభిరుచులు కోసం మీకు భార్య లేనట్లు వ్యవహరిస్తూ అదృశ్యం కావద్దు. దీనవత్వముతో సరిదిద్దడం అవసరమని దేవుడు చెపుతున్నాడు, దీని అర్థం మీ కుటుంబాన్ని పర్యవేక్షించే మీ బాధ్యతలో బలంగా నిలబడాలి. విడదీయవద్దు. కొంతమంది భార్యాభర్తలు కొన్నేళ్లుగా అలవాటుగా మారారు, భార్య రెండు యంత్ర తుపాకులను తీసి కాల్చడం ప్రారంభించినందున పురుషులు భయపడుతున్నారు. అయితే మీరు మీ కుటుంబాన్ని స్థాపించడానికి, క్రమంలో ఉంచడానికి దేవునిచేత నియమించబడినట్లుగా మీరు చూడాలి.

మీ భార్య మీకు ఒక నిర్దిష్ట నిర్ణయం లేదా సమస్యపై మద్దతు ఇవ్వాలని, మీతో కలిసి పనిచేయాలని ఆమెకు తెలియజేయాలి. మీరు సరిజేయాలన్న ఆలోచనలకు కట్టుబడి ఉండండి, వాదించకండి, అయితే సున్నితంగా ఉండండి, బోధించగల్గి ఉండండి, ఓపికగా, వినయపూర్వకంగా ఉండండి.

మీరు ఇలాగ చెప్పవచ్చు. ''హనీ, మనము దీన్ని ఆపబోతున్నాం. మీరు ఈ విషయాలన్నింటినీ ఆపివేయాలిని నాకు తెలుసు, అయితే అది సమస్యను గందరగోళానికి గురిచేస్తుంది. నేను అక్కడికి వెళ్లను. మనం మారాలి. నేను ఓపికగా ఉండటానికి సిద్ధంగా ఉన్నాను.

నేను దాని గురించి ప్రార్థించి, ఒక పరిష్కారాన్ని కనుగొనాలనుకుంటున్నాను.'' మీరు అలా చేసినప్పుడు, మీ భార్య కోపంతో ప్రతిస్పందించవచ్చు, అయితే ఇలాటిది ఎదుర్కొనే మొదటి వ్యక్తి మీరే కాదు. సంవత్సరాలుగా చాలా మంది పురుషులు ఈ ప్రక్రియను అనుసరించుట ప్రారంభించారు, ఇది వారి గృహాలలో యుద్ధాన్ని తీసుకువచ్చింది.

కొంతమంది పురుషులు వాదించడానికి నిరాకరించి వారి భార్యల కోపం అనే బాంబులను తప్పించు కొనుటకు బయటకు పాదయాత్ర నడకకు వెళ్ళేవారు. అతను వారి పాత నియమాల ప్రకారం ఆడటం లేదు. అతను తిరిగి అరవడం లేదు, ఎదిరించి రక్షించుకొనుటలేదు, అయితే దయనీయంగా ప్రవర్తించడం లేదు, కాబట్టి ఆమె తనంతట తానుగా అలసిపోతుంది.

కొంతమంది భార్యభర్తలు ఇవే అలవాటుగా చాలాసార్లు చేస్తారు. భర్త తన నడక నుండి తిరిగి వచ్చినప్పుడు తరచుగా భార్య గుడ్లురుముతు కోపంగా అరుస్తుంటుంది. ఇది దేవుని ప్రణాళికకు వ్యతిరేకం, ఆమె నడుపించుటకు ప్రయత్నిస్తోన్నది అన్నదే ఆమె సమస్య అని ఆమె గ్రహించాలి. ఒక్కసారి భార్య తన తప్పిదాన్ని గుర్తించిన తరువాత, ఆమెతో ఓపిక పట్టండి, ఎందుకంటే మీ కుటుంబాన్ని నడిపించడానికి దేవున్ని, మిమ్మల్ని నమ్మడానికి ఆమెకు కష్టంగా ఉండవచ్చు.

పురుషులారా, వ్యతిరేకత ఎదురైనా కూడ మనం దేవుని వాక్యాన్ని అనుసరించాలి. మీ భార్య తన ధిక్కార వ్యతిరేకత, అగౌరవం సంబంధ బంధావ్యాన్ని దెబ్బతీస్తున్నాయని గ్రహించకపోవచ్చు, అయితే మనం ఓపికతో విధేయత చూపి, ఆయన విధానంలో చేస్తే దేవుడు నమ్మదగినవాడు.

మరియు జ్ఞాపకం ఉంచుకోండి, వైఫల్యాలు ఊహించవచ్చు, అయితే మనం పశ్చాత్తాపపడి దేవున్ని, మన జీవిత భాగస్వాములను, ఇద్దరినీ, క్షమించమని అడిగి, సరైన మార్గంలో కొనసాగాలి. సాతాను అపవాది నేరారోపణ చేసేవాడు. అయితే దేవుడు మన విమోచకుడు.

## స్వీయ పరీక్ష

దేవుని వాక్యానికి అనుగుణంగా మీ ఇంట్లో మార్చుకోవాల్సిన కనీసం రెండు విషయాలను గుర్తించండి. తరువాత మీ జీవిత భాగస్వామితో చర్చించడానికి సరైన హృదయాన్ని, సమయాన్ని అనుగ్రహించమని దేవునిని అడగండి.

________________________________________

________________________________________

________________________________________

### పురుషులకు చివరి మాట

దేవుని వాక్యాన్ని, ఆయన హెచ్చరికలను అర్థం చేసుకోవడం అంత కష్టమేమి కాదు. కష్టతరమైనది మన శరీరాశలను చంపివేసి, ఆయన ఆత్మకు లోబడటమే, మనం విఫలమైన ప్రతిసారీ క్షమాపణ అడుగుటకు వినయంతో బాధ్యత తీసుకోవాలి.

మీరు మారాలని కోరుకుంటున్నది మీరు దేవునికి, మీకు, మీ భార్యకు, మీ పిల్లలకు నిరూపించాలానుకుంటే, ప్రతిరోజూ దేవుని సన్నిదికి వెళ్ళుటకు, ఆయన కృపా కనికరము కోసం వేడుకొనునట్లు నిబంధన చేసుకోండి. ఆ మార్పు అక్కడ ప్రారంభమవుతుంది.

మన అధ్యయనం యొక్క మొదటి సంపుటి, 2 వ పాఠంలో, ఆయన సన్నిధిలో నిలిచిఉండుట ద్వారా దేవునితో సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకోవడం యొక్క ప్రాముఖ్యతను మనము నొక్కిచెప్పాము. మనం ఆయన చిత్తానికి లోబడే, నెరవేర్చే శక్తిని పొందు చోటు ఇదే. మీరు మీ సొంత శక్తితో దేవుడు కోరుకునే విధంగా మీ భార్యను ప్రేమించలేరు, ఆమెను పోషించలేరు, ఇష్టత కలిగియుండలేరు. మనం ఒంటరిగా ప్రయత్నించడం, ఆలాగు ఆయన చిత్తమును నిరవేర్చుట చూడడం దేవుని ఉద్దేశ్యం ఎప్పుడూ కాదు.

దేవుడు తనతో సహవాసంలో ఉండటానికి, ఆయన ప్రేమను శక్తిని మనలో కుమ్మరించడానికి మనలను సృష్టించాడు. అందుకే మనలను తండ్రితో సహవాసము కలిగియుండునట్లు యేసుప్రభువు ఆ సిలువపై మన పాపాల నిమ్మిత్తము చనిపోయాడు. మీరు క్రీస్తునందు దేవుని

రక్షణ అను బహుమతిని పొందుకున్నపుడు, ఆయన మీరు ఉన్న రీతిగనే మిమ్ములను అంగీకరించి, తన ప్రియమైన బిడ్డగా తన గృహానికి తీసుకువెళతాడు.

తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. (2 పేతురు 1:2–3)

దేవుని బిడ్డగా మీరు ఆయన స్వభావానికి భాగస్వామ్యులు మరియు ఆయన కోరుకున్న విధంగానే అన్ని పనులను చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే మన భూసంబంధమైన తల్లిదండ్రులకు వ్యతిరేకంగా మనం విస్మరించి తిరుగుబాటు చేయగలిగినట్లే, దేవుడు మనల్ని తన వద్దకు రావాలని లేదా ఆయన వాక్యానికి లేదా చిత్తానికి లొంగమని బలవంతం చేయడు. మీరు ప్రతిరోజూ ఆయనతో సమయాన్ని గడపాలని ఎంచుకోవాలి. మీకు కృపనూ మరియు దయనూ ఇవ్వాలని మరియు ఆయన మీ కోసం కలిగి ఉన్న వాటిని మీకు బోధించమని విశ్వం యొక్క దేవుడిని అడగడానికి అవకాశం లేకుండా దూకడం కేవలం మూర్ఖత్వం. దేవుడు అబద్ధికుడు కాదు, మరియు అతని వాగ్దానాలన్నీ యేసుక్రీస్తులో అవును.

దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనుక మనద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి. (2 కొరింథీ 1:20)

వివాహం, మీకూ మరియు మీ భార్య మధ్య ఉన్న సంబంధం, క్రీస్తుకు తన సంఘం తో ఉన్న సంబంధాన్ని ప్రతిబింబించడమేనని దేవుడు తన వాక్యంలో చెప్పాడు. మనం అజ్ఞానం మరియు స్వార్థం ప్రకారం ప్రవర్తిస్తున్నప్పుడు వివాహం ద్వారా దేవునికి కీర్తిని తీసుకురావడం జరగదు. మీరు ఆయన హెచ్చరికలను అనుసరించడానికి నిబద్ధతతో, మీ పైన ఉన్న ఆయనను సంతోషపెట్టాలని కోరుకున్నప్పుడు మరియు కష్ట సమయాలను మరియు వైఫల్యాలను సహించినప్పుడు, మీరు ఎన్నడూ ఊహించని నెరవేర్పును అనుభవిస్తారు. మీరు ఆయనకు విధేయత చూపడంలో ఆయన మీకు ప్రతిఫలమిస్తాడు.

విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా.(హెబ్రీ 11:6)

___

___

___

మీ జీవిత భాగస్వామిని మార్చమని నిరంతరం దేవుణ్ణి అడగడానికి బదులుగా, మిమ్మల్ని మార్చమని దేవునిని అడగండి. మన సృష్టికర్తైన దేవుడు మార్గాన్ని అందించాడు. మనం చేయవలసిందల్లా లోపలికి ప్రవేశించడమే. ఆయన నిజంగా మనల్ని ఆశీర్వదించాలాని కోరుకుంటున్నాడు.

## సమర్పణ ప్రార్థన

దేవా, మా సొంత శక్తితోను బలముతోను వీటిని చేయమని మీరు మమ్మల్ని అడగనందుకు వందనాలు. ఇది మీ కృపనుబట్టి మీ అద్భుతమైన వాగ్దానాలబట్టి, మా హృదయాలలో ఒక బలమైన కార్యము చేయాలని మేము ప్రార్థిస్తున్నాము.

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

ప్రభువా, మేము నీయందు ఏమై ఉన్నామో అని మేము సందేహిస్తున్నట్లయితే, మా గతంలో ఉన్నట్లే, మా గత అనుభవాలు, మా గత వైఫల్యాల గుండా మమ్మల్ని మేము చూసుకొంటునట్లైతే, మీ సత్యముతో, వాగ్దానాలతో మా మనస్సులను కడగాలాని మేము ప్రార్థించుచునాము. దేవా, మేము నీ బిడ్డలమనియు, నీ చిత్తానుసారముగా జీవించుటకు మీరు మాకు సహాయం చేస్తారని మేము నమ్ముచున్నాము. ప్రభువా, నీవు మమ్మల్ని పిలిచావు, అభిషేకించావు గనుక నీవు మాకు బోధిస్తావు. మా గృహంలో మంచి భర్తగా, తండ్రిగా మరియు భార్యగా, తల్లిగా ఏ విధంగా ఉండాలో నేర్చుకొనుటకు సమయాన్ని వెచ్చించాలానే కోరికను మాకు దయ చేయుము. పభువా, మీరు మమ్మల్ని పురికొల్పమని నేను ప్రార్థిస్తున్నాను. మా జీవితాలలో దీని ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి మాకు సహాయం చేయండి. దయచేసి స్వస్థత, క్షమాపణ, సయోధ్య/సమాధానమును ఇంకను కొనసాగించండి. దేవా, మా జీవితాలలో నీవు మహిమపరచబడాలన్నది మా హృదయపూర్వకమైన ఆశ. నీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, మేము నిన్ను స్తుతిస్తున్నాము. యేసు నామంలో వీటిని అడుగుతున్నాము తండ్రి. ఆమెన్.

## తదుపరి అన్వయింపు కోసం

మీరు నేర్చుకున్న వాటిని అన్వయించుకొనుటకు మీకు సహాయం చేయడానికి, అనుబంధం K: ''భార్య అవసరాలు'' మరియు అనుబంధం యల్: ''సహచర అవసరాలను'' పూర్తి చేయండి.

మీ వైవాహిక జీవితములో దేవుడు మీకోసం ఏర్పరచిన ఉత్తమమైన వాటిని అనుభవించకుండ మిమ్మల్ని నిలువరించే బలమైన కోటలను గుర్తించడానికి మీకు సహాయం కావాలంటే, అనుబంధం యమ్: ''సర్వ సాధారణమైన అడంకులు'' పూర్తి చేయండి.

# వనరులు అనుబంధం జి - బ్రేకింగ్ ది సైకిల్

ఈ అభ్యాసం మీరు మారవలసిన విషయాలలో తెలుసుకోవడానికి, పాపపు ప్రవర్తన అలవాట్లను విచ్ఛిన్నం చేయడానికి మీకు సహాయం చేస్తుంది. దేవుని కృప ఎప్పుడూను తగ్గిపోదు. సమస్య ఎక్కడంటే "మన ఇష్టము" తోనే.

**దశ 1**

ప్రతి రాత్రి, ప్రభువుతో ఒంటరిగా కొంత సమయం గడపండి. మీ హృదయాన్ని మృదువుగా మార్చమని ఆయనను అడగండి, ఆ రోజులో మీ జీవిత భాగస్వామితో సంభాషణలలో, వాదనలు లేదా పరిస్థితులలో భిన్నంగా ఏమి చేయగలరో మీతో మాట్లాడమని ఆయనను అడగండి. క్రింద ఇచ్చిన స్థలంలో లేదా జర్నల్ లో మీ అన్వేషణలను/కనుగొన్నది వ్రాయండి.

మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచు కొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి; మీరు భ్రష్టులు అయితేయెడల యేసుక్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా? (2 కొరింథీ 13:5)

**ప్రతిస్పందన**

నేను దేవునికి మహిమకరంగా ఉండునట్లు లేదా పరిస్థితి వాగ్వాదానికి మారకుండునట్లు నేను ఏదైనా చెప్పగలిగినది లేదా చేయగలిగినది ఏదైనా ఉన్నదా?

**2** **దశ**

మీరు ఈ వచనాలను చదువుతుండగా, ఇంకా ఎదుగుటకు అవసరమైన విషయాలను వెల్లడించమని ప్రభువును అడగండి.

ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయో జనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును. (1 కొరింథీ 13:4–8)

**ప్రతిస్పందన 1:** మీరు అసహనానికి గురయ్యారా? దీర్ఘశంతమును అనుభవించడం అంటే మీరు ఆత్మ ఫలాన్ని అభ్యసిస్తున్నారని అర్థం. అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయా ళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము. (గలతి 5:22)

మీ శరీర సంబంధమైన మనస్సు తప్పుఅనుకున్నదాని కోసం న్యాయం కోసం ప్రయత్నించారా లేదా మీ సొంత విధానంలో పోరాడటానికి ప్రయత్నించారా? వివరించండి.

## ప్రతిస్పందన 2: మీరు కఠినంగా ఉన్నారా? దయకు వ్యతిరేకం కఠినం .

సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై, ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి. (రోమా 12:10)

మీరు మీ జీవిత భాగస్వామిని రెచ్చగొట్టారా/కోపం తెప్పించారా? మీకు కోపం వచ్చిందా, గొంతు పెంచారా లేదా బాధ కలిగించే మాటలు చెప్పారా? మీరు తీర్పు తీర్చారా లేదా విస్మరించారా లేదా మీ జీవిత భాగస్వామి పట్ల మీరు పగతో ఉన్నారా? వివరించండి.

**ప్రతిస్పందన 3:** మీ జీవిత భాగస్వామి పట్ల ప్రతిచర్య వెనుక అసూయ ఉందా?

అల్లరితోకూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసములైనను పోకిరి చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము. మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి. ( రోమా 13:13–14)

**ప్రతిస్పందన** 4: మీరు అహంకారంతో ఉన్నారా లేదా గర్వంగా ఉన్నారా? మీరు మీ జీవిత భాగస్వామిని కించపరిచారా లేదా వారు ముఖ్యమైన వారు కాదని భావించారా/తులనాడార?

చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును. (1 పేతురు 5:5)

**ప్రతిస్పందన 5:** మీరు మొరటుగా ప్రవర్తించారా లేదా అననుకూలంగా ప్రవర్తించారా?

వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అను కూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి. (ఎఫెసీ 4:29)

మీరు మీ జీవిత భాగస్వామిని ఇబ్బంది పెట్టారా లేదా మరొకరి ముందు వారి గురించి చెడుగా చెప్పారా? మీరు అసభ్యంగా ప్రవర్తించారా లేదా వారు చేయకూడదని వారు కోరిన పని చేశారా? వివరించండి.

**ప్రతిస్పందన** 6: మీరు మీ జీవిత భాగస్వామి అభిప్రాయాన్ని పరిగణించకుండ కేవలం మీ గురించి మాత్రమే ఆలోచిస్తున్నారా? మీ మాటనే సమర్థించుకొనుటకు లేదా మీ చర్యలకు సాకులు చెపుతూ మీరు ఎదురు మాట్లాడుతున్నారా?

---

---

---

కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను. (ఫిలిప్పి2:3)

---

---

---

**ప్రతిస్పందన** 7: ఈ పరిస్థితి సంభవించక ముందు మీరు మీ జీవిత భాగస్వామి పట్ల కొన్ని నిమిషాలు, గంటలు లేదా రోజుల పాటు చెడు ఆలోచనలను కలిగి ఉన్నారా? చెడు ఆలోచనలు పెట్టుకోవద్దని, క్షమించమని దేవుడు చెప్పాడు.

---

---

---

మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము. (2 కొరింథీ 10:5)

---

---

---

మీ జీవిత భాగస్వామి పట్ల కీడు చేయు లేదా చెడ్డ ఆలోచనలతో మీ మనస్సును నింపుకొనుట విషయంలో మీరే బాధ్యత వహించాలి. దేవునికి మనమేవరమో తెలుసు. ఆయన మన గతాన్ని, వర్తమానాన్ని భవిష్యత్తు పాపాలను చూస్తాడు, అయినప్పటికీ మన పట్ల ఆయన ఆలోచనలు శ్రేష్టమైనవే (కీర్తన 139:17-18). మన జీవిత భాగస్వాముల పట్ల ఉన్న చెడు ఆలోచనలను ఏ విధంగా సమర్థించగలము? ఇది మీ సమస్య అయితే, మీరు ఏ ఆలోచనలు, ఏ వైఖరిని విడిచిపెట్టాలి, ఒప్పుకోవాలి మరియు ప్రభువుతో వదిలివేయాలి? మీ చేదు లేదా

ఆగ్రహాన్ని కలిగించే నిర్దిష్ట విషయాలను లేదా మూలాలను గుర్తించండి.

ప్రతిస్పందించి మీ హృదయాన్ని మార్చమని దేవుడిని కోరుతూ ప్రార్థనను జతపరచండి.

**ప్రతిస్పందన** 8: మీ వివాహం పట్ల నిరుత్సాహం మరియు నిస్సహాయత మిమ్మల్ని అతలాకుతలం చేయడానికి మీరు అనుమతిస్తున్నారా?

ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. (రోమా 5:5)

నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాల మందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు. (యిర్మియా 29:11)

మీ కోసం విజ్ఞాపన చేసే దేవుని ఆయన సర్వశక్తిని మీరు అనుమానించారా? ప్రేమ "అన్నింటిని నిరీక్షించును" అన్నిటిని అనుమానించుట కాదు. మీరు గతం మీద లేదా ప్రస్తుత సమస్యలపై దృష్టి సారించి, దేవున్ని అనుమానించినట్లయితే, మరియు ప్రేమగల సర్వశక్తిమంతుడైన దేవునిపై దృష్టి పెట్టకుండా ఉన్నట్లయితే మీరు నిరుత్సాహానికి గురవుతారు, మీ జీవిత భాగస్వామితో సరైన రీతిగా వ్యవహరించరు. మీ వైవాహిక జీవితానికి సంబంధించి మీరు ఏఏ విధాలుగా దేవుణ్ణి అనుమానిస్తున్నారు?

వాటిని వివరించి దేవుని శక్తి, మంచితనం గురించి అనుమానించడాన్ని ఒప్పుకోండి. మీ వైవాహిక జీవితం గూర్చి ఆయనను నమ్మడానికి సహాయం చేయమని ఒక ప్రార్థన రాయండి.

**దశ 3 ప్రార్థించండి, దేవుని క్షమాపణ కోసం అడగండి.**

**దశ 4**

వినయం, బలం కోసం దేవుణ్ణి అడగండి, మీ జీవిత భాగస్వామితో కూర్చోని, మీ తప్పులను అంగీకరించడానికి, క్షమించమని అడగడానికి మంచి సమయాన్ని అనుగ్రహించమని అడగండి. కాలక్రమేణా ఆచరిస్తున్న భక్తిహీన, పాపపు అలవాట్ల నుండి విడుదల కోసం దేవుని శక్తిని కోరుతూ కలిసి ప్రార్థించండి.

భార్యాభర్తలుగా ఒకరికొకరి సహవాస అవసరాలను ఏ విధంగా తీర్చుకోవాలో అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది మరియు ప్రేమపూర్వక సంభాషణ అవసరం. దీనంతటికి నేర్చుకొనుటకు మారడానికి ఇష్టపడే హృదయం కూడా అవసరం.

మీరు అంగీకరిస్తారా? అవును కాదు

**మీరు నేర్చుకోవడం పుర్తైయిందా? అవును కాదు**

మార్పుపొందుటకు, సమర్పణ కలిగియుండుటకు ఈ చెడు అలవాట్లను విడిచిపెట్టడానికి ప్రతిరోజూ దేవుని కృపకోసం ప్రార్థించాలానే మీ ప్రార్థనను వ్రాయండి.

# అనుబంధం హెచ్ - భర్త అవసరాలు

జంటలు(భార్యాభర్తలు) ఆరోగ్యకరమైన వైవాహిక జీవితాన్ని నిర్మించడంలో విజయం సాధించాలంటే, వారు ఒకరికొకరు సహచర అవసరాలను తీర్చడం నేర్చుకోవాలి. మీరు నేర్చుకున్న వాటిని అన్వయించుకోడానికి అభ్యాస పుస్తకం లో ఈ అభ్యాస పత్రాలు అవసరం. ముందుగా సూచనలను చదవండి, కింది అభ్యాస పత్రాలు పూర్తి చేయండి, ఆపై మీ భార్యతో సమాచారాన్ని సమీక్షించండి.

**అభ్యాస పత్రం 1: భర్త, నీవు నీ భార్య ద్వారా ధృవీకరించబడినట్లు భావిస్తున్నారా?**

ఈ అభ్యాస పత్రం భర్తలకు నిర్దిష్టమైన, దేవుడు ఇచ్చిన సాహచర్య అవసరాలను గుర్తించడంలో సహాయపడుతుంది, భార్యలకు మార్గదర్శకత్వం అందిస్తుంది.

ఎవరూ లేనప్పుడు, ప్రార్థనాపూర్వక అంచనా ద్వారా, ఒక వ్యక్తి సంబంధ భాంధవ్యంలోని ప్రతి విషయాన్ని తన దృక్కోణాన్ని తెలుసుకోవచ్చు, అతని అవసరాలను ఏ విధంగా మెరుగ్గా తీర్చబడతాయో తన భార్యకు చెప్పవచ్చు. ఈ అభ్యాస పత్రమును పూర్తి చేయడం వల్ల భర్త తన భార్యతో సాన్నిహిత్యం లేదా సాంగత్యాన్ని ఎందుకు ఆస్వాదించలేకపోతున్నాడో అన్నదానిపై కొత్త లేదా పునరుద్ధరించబడిన అవగాహనకు దారితీయవచ్చు.

తరచుగా, ఒక వ్యక్తి ఏదో ఒక ప్రాంతంలో ధృవీకరించబడనప్పుడు, అతని శరీరము లేదా శత్రువు గందరగోళాన్ని తెస్తుంది, అతను వేరొకచోట ఆ ఓదార్పుని కోరుకుంటాడు. చాలా మంది పురుషులు, ఈ సమస్య కారణంగా, వైవాహిక సంబంధంలోను కుటుంబంలోను తమను తాము పూర్తిగా పెట్టుబడి పెట్టడం లేదు.
ఇది భార్య యొక్క సాహచర్య అవసరాలను అందించడంలో వైఫల్యానికి దారితీయవచ్చు. దేవుని వాక్యమందు, శక్తియందు నమ్మకంతో ఉండకపోతే ఇది విధ్వంసకంగా, పతనానికి మారుతుంది.

**రెండు అభ్యాస పత్రాలు పూర్తయ్యే వరకు ఈ అభ్యాస పత్రాన్ని మీ భార్యతో చర్చించవద్దు.**

**అభ్యాస పత్రం - 2:** మీ భార్య కోసం నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, నిర్దుష్టమైన సూచనలు

___

___

___

ప్రార్థనాపూర్వకంగా మీ భార్య నిర్దిష్ట విషయాలలో మీ గురించి ఆమె ధృవీకరణను మెరుగుపరచడానికి అనుసరించగల ఆచరణాత్మకమైన, తీర్పు తీర్చేవిగా ఉందని సూచనలను వ్రాయండి. సరిగ్గా లేని ప్రతి ప్రాంతంలో పని చేయడం ద్వారా మొదట్లో ఆమెను ముంచెత్తకుండా ఉండటం ముఖ్యం. మీరు 4 లేదా అంతకంటే తక్కువ విలువ ఇచ్చిన చేసిన ప్రతి ప్రాంతానికి ఒకటి లేదా రెండు సూచనలను ఇవ్వండి.

కొంతమంది పురుషులకు ఈ అభ్యాస పత్రమును పూర్తి చేయడంలో ఇబ్బందిగా ఉండి ఉండవచ్చు. అయితే కార్యాచరణను సగంలోనే వదిలివేయవద్దు. మీ సూచనలను ప్రభావితం చేయమని దేవుడిని అడగండి. నిర్దిష్టంగా ఉండండి, సాధారణమైనవి కాదు. మీ భార్యను నిరుత్సాహపరచకుండా ఉండేందుకు సూచనలను ఆచరణాత్మకంగా అమలు చేయడం సాధ్యమవుతుంది, విమర్శనాత్మకంగా ఉండదు. అవసరమైతే సంఘం నాయకుడి నుండి లేదా వివాహ గురువు నుండి లేదా మీ పాస్టర్ నుండి అదనపు సహాయాన్ని కోరండి.

**మరిన్ని సూచనలు**

మీరు రెండు అభ్యాస పత్రాలను పూర్తి చేసిన తరువాత, మీ భార్యతో దీని గురించి చర్చించడానికి మీరు సిద్ధంగా ఉన్నారు.

*మీ నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, తీర్పు తీర్చేవిగా ఉందని సూచనలకు రాసుకొని, ప్రతిస్పందనలను గుర్తుంచుకోవడానికి మీ భార్య వద్ద పుస్తకం గాని కాగితం గాని ఉందని నిర్ధారించుకోండి.

*మీరు మీ భార్యను 4 పాయింట్లు లేదా అంతకంటే తక్కువ అని విలువ ఇచ్చిన అభ్యాస పత్రాలు 1, 2 నుండి ప్రతి విషయంలో కనీసం రెండు సూచనలను చర్చించడానికి మీరిద్దరూ ఎవరూ దగ్గర లేని స్థలాన్ని మరియు సమయాన్ని కనుగొనండి.

*క్రీస్తును మహిమపరిచే విధంగా ఈ అభివృద్ధి ప్రాంతాలను తెలియజేయండి. విషయాలు కష్టంగా ఉంటే సహాయం తీసుకోండి, అయితే ఈ అభ్యాసాన్ని మధ్యలోనే వదిలివేయవద్దు.

*ప్రార్ధనతో ఈ చర్చను ప్రారంభించండి, మీ సంభాషణలో కృప, మృదుత్వము ఉండునట్లు, అంగీకరించే హృదయం, శత్రువు యొక్క దాడులను, క్రీస్తుకు విధేయత చూపుటలో నిరుత్సాహపరిచే అతని ప్రయత్నాల నుండి రక్షణ కోసం దేవుడిని అడగండి.

*అడ్డుచేప్పాలనే లేదా కోపపడే ఏదైనా ఏ శోధననైన ఎదురించండి.

*మీ భార్య మీరు చెప్పినది విన్న తరవాత ఏదైనా రాయడానికి ముందు మరల చెప్పమని అడగండి మరియు ఆమె ప్రతిస్పందనలను నిర్దిష్టంగా చెప్పమని అడగండి.

జ్ఞాపకం ఉంచుకోండి

***దేవుడు విధేయతను ఆశీర్వదిస్తాడు.**

*చెయ్యవలసిన అన్నిటిని నమ్మకంగా పూర్తి చేయడం అనేది క్రీస్తులో మీ జీవిత భాగస్వామితో నిజంగా అద్భుతమైన సంబంధానికి ప్రారంభం.

*మనం ఆయనయందు నివసించినపుడే మనలో పరివర్తన జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనుదిన వాక్యధ్యానము, మన తప్పులను ఒప్పుకోవడం, పశ్చాత్తాపము సహా విధేయత చాలా కీలకం.

***యేసు అద్భుతాలు చేయడాన్ని చూడాలంటే శిష్యులు ఆయనను అనుసరించాలి.**

ప్రేమపూర్వక సంభాషణ, బైబిలు క్షమాపణను, సమాధానము కలిగి యుండుటను అభ్యాసం చేయండి-ఇవి గట్టిపడిన మట్టి లాంటి మన హృదయాలను మెత్తన చేయడానికి దేవుడు ఉపయోగించే సాధనాలు, తద్వారా ఆయన వాక్యము, కృప ఆయన కోరుకునే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. మనం ఆయన వద్దకు వచ్చి, ఆయన మాట విని, ఆయన హెచ్చరికలకు లోబడితే దేవుడు విజయం ఇస్తాడు.

**అభ్యాస పత్రం 1, భర్త: స్వీయ-పరీక్ష**

మీ భార్య మిమ్మల్ని ఏ విధంగా ధృవీకరిస్తున్నారని మీరు భావిస్తున్నారని విలువ ఇవ్వడానికి ఈ వ అభ్యాస పత్రమును ఉపయోగించండి. ఇది ప్రతీకారం తీర్చుకునే సమయం కాదు అయితే ఈ ప్రాంతాలలో స్పష్టత, వైద్యం మరియు మార్పు తీసుకురావడానికి ప్రారంభించడానికి. ప్రార్థనాపూర్వకంగా ఈ అభ్యాస పత్రాన్ని పూర్తి చేయండి.

**అవసరమైతే అనుబంధం పి: నమ్మకం మరియు క్షమాపణ చూడండి.**

భర్తలారా, ఈ విషయాలలో మీరు మీ భార్య ద్వారా ధృవీకరించబడినట్లు భావిస్తున్నారా?

దిగువన ఉన్న ప్రతి ప్రాంతాన్ని 0 నుండి 5 వరకు రేట్ చేయండి. (0 = అస్సలు ధృవీకరించడం లేదు; 5 = చాలా ధృవీకరించడం)

ఆత్మీయమైన సంఘానికి వెళ్ళడం

పిల్లలోతో ప్రార్థించుట

వ్యక్తిగత వాక్యధ్యాన విషయాలు చర్చించుకొనుట

సమాచారం (సంభాషణ)

కలసి ప్రార్థించుట/అధ్యయనం

మీ నాయకత్వమును అంగీకరించుట

**మీ రోజువారీ కార్యక్రమాలగూర్చి ,**

ఉద్యోగములో గాని పనిలోగాని, శ్రద్ధవహించుట

అంశాలన్నిటి గూర్చిన అభిప్రాయాన్ని యదార్ధంగా పంచుకోగల్గుట

ఆర్ధిక విషయాలు చర్చిస్సుకొనుట,

ఎప్పుడు ప్రేమగా మాట్లాడుట, అభినందించుట

ప్రతి రోజు మాట్లాడుటకు తనను తాను(భార్య)అందుభాటులో ఉంచుకొనుట,

ఆమెతో గొప్ప అవసరతలు లేదా భావోద్వేగాలు పంచుకొనుటలో బద్రతా భావం కలిగియుండుట.

ఆమెతో నవ్వుటకు లేదా ఎడ్చుటకు స్వేచ్ఛగా ఉండుట.

మీతో ఎప్పుడు గౌరవముగా మాట్లాడుతుంది, మీగూర్చి ఇతరులతో ఎప్పుడూ గౌరవముగా మాట్లాడుతుంది. తరచు మిమ్ముని ప్రేమిస్తునాన్నని చెపుతుంది

**శారీరక సంతృప్తి**

క్రమంగా లైంగిక సంబంధ సంబంధాలు

శారీరక సంతృప్తి గూర్చిన మీ కోరికలను స్వేచ్ఛగా పంచుకోగల్గుట

లైంగిక సంబంధం అయితే స్పర్శ

శరీరమును నుదుముట

చేతులు పట్టుకొనుట

కౌగలించుకొనుట

మర్దన చేయుట

ముద్దుపెట్టుకొనుట

తల్లిదండ్రులుగా పిల్లల పెంపకం

క్రమశిక్షణతో మీ నిర్ణయాలను నమ్ముటకు ఇష్టపడుట

పిల్లలను క్రమశిక్షణలో పెట్టునపుడు మీకు మద్దతు ఇస్తుంది.

మీరు నియమించిన నిబంధనలకు మద్దతు ఇస్తుంది

పిల్లల ముందు ఎప్పుడూ మీతో గౌరవంగా మాట్లాడుతుంది

మీరు సగం పూర్తి చేసారు. మీరు తదుపరి అభ్యాస పత్రం పూర్తి చేసే వరకు ఈ ఆభ్యాస పత్రాన్ని మీ భార్యతో చర్చించవద్దు.

**అభ్యాస పత్రం 2, భర్త: కార్యాచరణ ప్రణాళిక**

ఈ అభ్యాసము మీ భార్యపై దాడి చేయకుండా లేదా ఖండించకుండా ప్రేమతో మీ అవసరాలను తెలియజేయడానికి, మరియు అభివృద్ధి కోసం నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, విమర్శనాత్మకం అయితే సూచనలను అందించడానికి మిమ్మల్ని సిద్ధం చేస్తుంది. దాని ఫలితం ప్రేమ పూర్వక సంభాషణకు సిద్ధంగా ఉన్న సహేతుకమైన పునాదియు, శత్రుత్వం లేదా ఖండించే వైఖరి లేకుండుటయు, ఆచరణాత్మక మార్గదర్శకాలతో పూర్తిగా ఉంటున్నది.

దేవుని రూపకల్పనలో భాగంగా స్త్రీ పురుషుల అవసరాలు భిన్నంగా ఉంటాయి. వారు కూడ జీవితాన్ని భిన్నమైన కోణాల నుండి చూస్తారు, కాబట్టి మనం మన అవసరాలను మన జీవిత భాగస్వాములకు తెలియజేయాలి.

మీ సూచనలు నిర్దిష్టమైన వివరణలతోను, సానుకూల ప్రోత్సాహంతోను సాధ్యమైనంత వరకు సంపూర్ణంగా ఉండాలి, అయితే వీలైనంత క్లుప్తంగా ఉండాలి. మీ సూచనలను ఎవరైనా మీకే ఇస్తుంటే అవి ఏ విధంగా వినిపిస్తాయో పరిశీలించండి. రాజీ పడకండి, అయితే సున్నితంగాను దయతో ఉండండి.

మీరు అభ్యాస పత్రం 1లో 4 లేదా అంతకంటే తక్కువ విలువ ఇచ్చిన రంగాలలో మెరుగుపరచుకోవడానికి మీ భార్యకు సూచనలను ఇవ్వండి. ఉదాహరణకు, మీరు క్రమంగా లైంగిక సంబంధాలను 3గా విలిఉవ ఇచ్చినట్లయితే, చొరవతీసుకొనుటకు మీరు మీ భార్యను వారమంతా మరింత సహకార వైఖరిని కలిగి ఉండమని అడగవచ్చు. నెలకు కొన్ని సార్లు శృంగారం చేయండి లేదా వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు సాన్నిహిత్యంలో పాల్గొనండి అని అడగవచ్చు.

ఆత్మీయమైన సంభాషణ

శారీరక సంతృప్తి

లైంగిక సంబంధం అయితే స్పర్శ

తల్లిదండ్రులుగా పిల్లల పెంపకం

అభ్యాస పత్రం 2, భర్త కోసం ఉదాహరణలు

ప్రతి విషయంలో మీ సాహచర్య అవసరాలను తీర్చడం కోసం నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, తీర్పుపూరిత
మైనవి అయితే సూచనల ఉదాహరణలు ఈ క్రింద ఇవ్వబడినవి. అనుబంధం యల్ ని సమీక్షించండి: ఈ సాహచర్య అవసరాలను పరస్పరం చర్చించుకునేటప్పుడు సహవాసం సరైన దృక్పథాన్ని, హృదయాన్ని పొందాలి.

### ఆత్మీయమైన మీ నాయకత్వాన్ని అంగీకరించినందుకు భర్త భార్యకు 2 గా విలువ ఇచ్చాడు

**పిల్లలతో ఆత్మీయమైన విషయాల గురించి మాట్లాడేటప్పుడు నీవు నా నాయకత్వాన్ని అంగీకరించడంలో సహాయపడటానికి మనము** కలిసి ఏ విధంగా పని చేయవచ్చు? నీవు ఏదైనా చెప్పే ముందు పిల్లలతో సమస్యలను పరిష్కరించడానికి నన్ను అనుమతించడానికి నీవు కట్టుబడి ఉంటావా, తరువాత మనము ఒంటరిగా ఉన్నప్పుడు, మనము పరిస్థితిని చర్చించవచ్చు, తద్వారా నేను ఏ విధంగా వ్యవహరించానో దాని విషయంపై నీ అభిప్రాయమును, సూచనలను వినగలను.

**సమాచారం (సంభాషణ)**

**ఆర్థిక విషయాల గురించి చర్చించినందుకు భర్త భార్యకు 2గా విలువ ఇచ్చాడు.**

ఆర్థిక విషయాల గురించి చర్చించడం మనకు అంత తేలికైన విషయం కాదని నాకు తెలుసు, కాబట్టి మనం దాని గురించి ఏ విధంగా సంభాషణ చేయవచ్చు? బహుశా మనం కొన్ని గంటలపాటు దూరంగా వెళ్లి, అక్కడ మనకు అంతరాయం కలుగకుండా ఒక సమయాన్ని ప్రణాళిక వేసుకోవచ్చు. ఆ విధంగా మనం ప్రార్థించవచ్చు, దానిని మరింత కూలంకషంగా చర్చించవచ్చు. నెలాఖరులోగా ఖర్చుల బడ్జెట్‌ను వ్రాయడానికి కట్టుబడి ఉందాం.

**ఎల్లప్పుడూ నీతో గౌరవప్రదంగా మాట్లాడటం కోసం భర్త భార్యకు 1గా విలువ ఇచ్చాడు.**

మనం నేర్చుకుంటుండగా నేను మంచి మాదిరి కాదని నాకు తెలుసు. నాకు నిజంగా మీ ధృవీకరణ అవసరం; అవసరమైన మార్పుల విషయం పని చేయడంలో ఇది నిజంగా నాకు సహాయం చేస్తుంది. ధృవీకరించలేనిదిగా లేదా బాధించేదిగా ఏదైనా చెప్పినప్పుడు లేదా చేసినప్పుడు మనము దానిని చర్చించుటకు అంగీకరించగలమా? అవతలి వ్యక్తి దానిని మన దృష్టికి తీసుకువచ్చినప్పుడు, మనం ఒకరినొకరు చెప్పేది లేదా విభిన్నంగా చేయగలిగేది వినడానికి, తెలుసుకోవడానికి మనము సిద్ధంగా ఉంటాము.

అలాగే, మనం ఒకరితో ఒకరు ఏ విధంగా తెలియజేప్పుకోవాలో ఒకరినొకరు బాధపెట్టినప్పుడు క్షమాపణ అడగడం గురించి చర్చించడానికి కొంత సమయం కేటాయించవచ్చా? మార్పు తీసుకురావడానికి కలిసి పనిచేద్దాం.

**శారీరక సంతృప్తి**

క్రమంగా లైంగిక సంబంధాల కోసం భర్త భార్యకు 2గా విలువ ఇచ్చాడు.
ప్రతి వారం మనం ఎంత తరచుగా లైంగిక సంబంధాలు కలిగి ఉండవచ్చు అనే విషయంలో మనం ఒక ఒప్పందానికి రావాలని నేను కోరుకుంటున్నాను. ఈ విషయం నాకు నీ మద్దతు, ధృవీకరణ నిజంగా అవసరం.

''శారీరక సంతృప్తి కోసం మీ కోరికలను బహిరంగంగా పంచుకోగల్గుతుందా'' కు భర్త భార్యకు 2 విలువ ఇచ్చాడు.
దయచేసి ఒకరి లైంగిక అవసరాలు వాటిలో సంతృప్తి గురించి మనం బహిరంగంగా మాట్లాడుకోవచ్చా? దీని గురించి చర్చించడానికి మనం వారాంతంలో కొంత సమయం కేటాయించవచ్చు.

లైంగిక సంబంధం అయితే స్పర్శలు.
నుదుముట, కౌగిలించుకోవడం కోసం భర్త భార్యకు 1 గా విలువ ఇచ్చాడు.

మనం నడుస్తున్నప్పుడు కలిసి కూర్చుని, కౌగిలించుకుని, ప్రేమగా శరీరమును తాకుతూ, చేతులు పట్టుకుని, ఒకరికొకరు మరింత బాహాటంగా ఆప్యాయత చూపించగలిగితే నేను ఇష్టపడతాను.

భర్త ముద్దుపెట్టుకొనుట కోసం భార్యకు 2గా విలువ ఇచ్చాడు.
నేను గృహానికి వచ్చినప్పుడు లేదా నీవు వెళ్ళేటప్పుడు నీవు నన్ను ముద్దుపెట్టుకుంటే కూడా బాగుంటుంది. ఇది నిజంగా నాకు దృవీకరించుటలో సహాయపడుతుంది.

**తల్లిదండ్రులుగా పిల్లల పెంపకం**

"క్రమశిక్షణలో మీ నిర్ణయాలను నమ్మడానికి ఇష్టపడుతున్నది" అనే దానికి భర్త భార్యకు 2గా విలువ ఇచ్చాడు.
దయచేసి పిల్లల క్రమశిక్షణలో పెట్టుటలో నా నాయకత్వాన్ని అనుసరిస్తావా? పిల్లలను క్రమశిక్షణలో ఉంచేటప్పుడు నాకు మీ మద్దతు, ఆభినధృవీకరణ అవసరం, నీవు ఇలా చేస్తే పిల్లలకు,నాకు చాలా భరోసాగా ఉంటుంది.

మీరు రూపొందించిన నియమాలకు మద్దతు ఇస్తుంది అనే దానికి భర్త భార్యకు 1గా విలువ ఇచ్చాడు. నేను రూపొందించిన నియమాలకు దయచేసి నీవు మద్దతు ఇచ్చి అనుసరిస్తావా? మనము చర్చించిన తరువాత నీవు ఒక నియమాన్ని అంగీకరించకపోతే, దాని గురించి మాట్లాడుకుందాం. ఈ విషయంలో నీవు నాకు మద్దతు ఇచ్చినప్పుడు, నీవు నా నాయకత్వాన్ని ధృవీకరిస్తున్నావు, ఇది నాకు మంచి తండ్రిగా ఉండటానికి సహాయపడుతుంది.

పిల్లల ముందు భార్య ఎప్పుడూ నీ గురించి గౌరవంగా మాట్లాడుతుంది అన్నదానికి భర్త భార్యకు 2గా విలువ ఇచ్చాడు. కొన్నిసార్లు నీవు పిల్లల ముందు నా గురించి లేదా నా పట్ల ప్రతికూలంగా మాట్లాడతావు. మనం పడక గదిలోకి వెళ్లి, నేను తప్పు చేస్తున్నట్లుగా అనిపించే వాటి గురించి చర్చించుకోవచ్చని నీవు అనుకుంటున్నావా,
పిల్లల ముందు మాట్లాడుకొనుట కాదు?

# అనుబంధం ఐ

# వ్యతిరేకతకు భర్త యొక్క బైబిలు పరమైన ప్రతిస్పందన

మీరు మీ జీవిత భాగస్వామికి ఒక కష్టమైన సమస్యను చెప్పాలనుకున్నప్పుడు, బైబిలు పరమైన రీతిలో వ్యతిరేకతను ఎదుర్కోవడానికి ముందుగా ఈ సూచనలను సమీక్షించండి.

**ఏమి చేయాలో దేవుడు మనకు చెపుతాడు 2 తిమోతి.**

సత్యవిషయమైన అనుభవజ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొకవేళ ఎదురాడు వారికి మారుమనస్సు దయచేయును; అందువలన సాతాను తన యిష్టము చొప్పున చెరపట్టిన వీరు వాని యురిలోనుండి తప్పించుకొని మేలుకొనెదరేమో అని ప్రభువుయొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను. (2 తిమోతి 2:24—26)

**ఈ వాక్యభాగము విజయానికి ఆరు మెట్లు అందిస్తుంది.**

1 "జగడమాడకూడదు" (వచనం 24). వాదించవద్దు లేదా రక్షణగా ఎదురుదాడి చేయవద్దు. మీరు ఏ చెడు అలవాట్లను పెంచుకున్నారు? మీ జీవిత భాగస్వామి యొక్క బలహీనతలను ఎత్తి చూపడం, మీ బలాలను వివరించడం లేదా వారిని పిచ్చిగా పిలవడం అనేవి ఎప్పటికీ పనిచేయవు. వాదించడానికి ఇద్దరు వ్యక్తులు కావాలి, అయితే ఆపడానికి ఒకరు మాత్రమే.

2. ‘‘మృదువుగా ఉండండి" (వచనం 24). దీనర్థం కఠినమైనది, నీచమైనది లేదా అవమానకరమైనది కాదు, ఇందులో శరీర భాష, గురక, ఊదడం, నిట్టూర్పు వంటి శబ్దాలు కూడ ఉంటాయి.

3. "బోధించగల సామర్థ్యం" (వచనం 24). భావోద్వేగానికి గురికావడం మానుకోండి. తర్కం, వాస్తవం ద్వారా స్పష్టత తీసుకురావడానికి ప్రయత్నించండి. మీరు ఏమి అనుకుంటున్నారో పరిస్థితిని ప్రశాంతంగా నిర్వచించడం, మీ జీవిత భాగస్వామి ఏమి చెపుతున్నారని మీరు నమ్ముతున్నారో తిరిగి చెప్పడం మరియు ప్రశ్నలు అడగడం ద్వారా కోపాన్ని తగ్గించండి.

4. "సహనం" (వచనం 24). ఈ గుణం ప్రేమ యొక్క లక్షణాలలో ఒకటి. మీ జీవిత భాగస్వామిని దేవుడు అర్థం చేసుకోలేదని మీకు ఎప్పుడైనా అనిపించిందా? పాత నిబంధనలోని యోబు పుస్తకాన్ని చదవండి. మీ పరిస్థితి ఆయన కన్నా మెరుగ్గా ఉంది. ఆ గ్రంధాన్ని భాగ చదివినట్లైతే, యోబు అతని భార్య మధ్య మంచి సంబంధం భాంధవ్యం లేదని మీరు చూడవచ్చు. దానికితోడు, యోబుకు వచ్చిన శ్రమలు

పరిశీలించండి. సహజంగానే అతని భార్య అతని వైపు లేదు. దేవుని చిత్తం చేయడానికి చాలా ఓపిక పట్టిన పూర్వపు పరిశుద్ధులలాగే, మనం ఓర్పుతో, మంచి దృక్పథంతో సహించుటకు పిలువబడ్డాము.

5.“వినయం" (వచనం 25). వినయపూర్వకమైన హృదయాన్ని కలిగి ఉండటం అంటే, మీరు మీ జీవిత భాగస్వామి కంటే మిమ్మల్ని మీరు గొప్పవారిగా లేదా ముఖ్యమైనవారిగా ఎంచుకోరు, అయితే దేవుని దృష్టిలో పూర్తిగా సమానంగా ఉన్నారని గ్రహిస్తారు. మీరు మీ జీవిత భాగస్వామి యొక్క ప్రవర్తన గురించి వారితో మాట్లాడాలని అనుకుంటే, అది సమానత్వం స్థానం నుండి చేయాలి, ఆధిపత్యం నుండి కాదు. జ్ఞాపకం ఉంచుకోండి, వారు పరిపూర్ణులు కానట్లే మీరును పరిపూర్ణులు కారు. దేవుడు మాత్రమే పరిపూర్ణుడు, ఆయన మాత్రమే తీర్పు తీర్చుటకు యోగ్యుడు.

6. "సరిదిద్దుట" (వచనం 25). దీని అర్థం పరిస్థితి నుండి నేర్చుకొని సమస్యకు పరిష్కారంతో ముందుకు రావడం. పురుషుడు తన బాధ్యతలను విడిచిపెట్టి వైదొలగడం లేదా స్త్రీ నియంత్రణ, నాయకత్వం వహించడం పాపం. భార్యాభర్తలు కలిసి ఒక సమస్యను పరిష్కరించడానికి లేదా దేవుని మహిమపరిచే ఒక పనిని అమలు చేయడానికి ప్రార్థనాపూర్వకంగా ప్రభువును సన్నిధిని వెతకాలి.

## స్వీయ పరీక్ష

సమస్యలను లేదా తప్పులుగా గ్రహించిన వాటిని పరిష్కరించేటప్పుడు, ఇప్పుడే పైన నిర్వచించిన ప్రతి అంశాన్ని పరిగణించండి. జాబితాను చదవండి, మార్చుకోవలసిన విషయాలను బయలుపరచమని దేవుడిని అడగండి, వాటిని క్రింద వ్రాయండి. మీరు విఫలమైన చోట, దేవున్ని క్షమాపణ అడగండి, తరవాత మీ జీవిత భాగస్వామిని అడగండి. వీటి గురించి ప్రార్థించండి, అవి మీ జీవితంలో పని చేసే వరకు ప్రతిరోజూ వాటిని ప్రభువు ముందుకు తీసుకురావాలి.

**మరెక్కువ అధ్యయనం కోసం, అనుబంధం జి: బ్రేకింగ్ ది సైకిల్ చూడండి.**

# అనుబంధం జె భర్త తన భార్యను పవిత్రపరచే బైబిలు విధానాలు

మీ భార్య యొక్క సాహచర్య అవసరాలను తీర్చడానికి, మీరు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులుగా మారడానికి మీరు సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టాలి. సంఘానికి వెళ్లడం, బైబిలు అధ్యయనం చేయడం లేదా పిల్లల ఆత్మీయ స్థితి గురించి శ్రద్ధ వహించడం విషయంలో భార్య ప్రయాస పడడం, ఆందోళన చెందడం అసాధారణం కాదు.

లౌ ప్రియోలో పుస్తకమైన, ది కంప్లీట్ హస్బెండ్: ఎ ప్రాక్టికల్ గైడ్ టు బైబిలు హస్బెండింగ్ (బైబిలు పరంగా భర్తవిధులకు ఆచరణీయమైన మార్గనిర్దేశకం) నుండి స్వీకరించబడిన ఈ సూచనలు, గృహం నాయకుడిగా మీ మొదటి ప్రాధాన్యతలుగా ఉండాలి.

నీ భార్య వ్యక్తిగత బైబిలు అధ్యయనము, ప్రార్థన చేయుటకు అనుదినము తగినంత సమయం ఉందని నిర్ధారించుకోండి.  ముందు ఇందు కోసము మీరు ముందు లేవడం లేదా మీ కార్యాచరణ ప్రణాళిక తిరిగి మార్చుకోవడము వంటివి ఉంటాయి, తద్వారా మీరు ఈ సమయంలో పిల్లలను చుసుకోవొచ్చు.

*   బైబిలు అధ్యయనంలో ఆమెతో క్రమం తప్పకుండా (కనీసం వారానికి ఒకసారి) సమయం గడపండి.

బైబిలు సిద్ధాంతం లేదా అన్వయించుకొనుట గురించి ఆమెకు ఏవైనా సందేహాలు ఉంటే సమాధానం ఇవ్వడంలో సహాయం కోసం మిమ్మల్ని అడగమని ఆమెను ప్రోత్సహించండి.

*   లేఖనాల ఆధారంగా మీ నిర్ణయాలు తీసుకోండి, వాటిని వివరించండి.

*   ఆమె కలిగి ఉన్న వాక్యానుసారమైన గుణ లక్షణాలను బట్టి(మర్యాద, ఆశానిగ్రహము, విచక్షణ, ప్రేమ, ఆనందం, శాంతి మొదలైనవి) ఆమెను మెచ్చుకోండి

*   ఆమె కోరుకున్నది మీరు ఆమెకు ఇవ్వలేనప్పుడు హేతుబద్ధమైన బైబిలు కారణాలను ఆమెకు చూపించడానికి ప్రతి ప్రయత్నం చేయండి, ఆ కారణాలను ఆమెకు వివరించండి.

*   ఆమెలోని ఆత్మీయ ఎదుగుదల, పరిణతి గురించి చిన్న చిన్న మార్పులు పట్ల కూడా అప్రమత్తంగా ఉండి, వాటిబట్టి ఆమెను ప్రశంసించండి.

*   భార్యాభర్తలుగా, కుటుంబంగా మీ సంఘానికి హాజరయ్యే విషయంలో నమ్మకంగా ఉండండి.

*   ఆమెకు లేఖనాలను (వ్యక్తిగతంగా లేదా ఇతరులతో) అధ్యయనం చేయడానికి ఉన్న ఇతర అవకాశాలను ప్రోత్సహించండి.

*   లేఖనాలను జీవితానికి, జీవితాన్ని లేఖనాలకు ఏ విధంగా సంబంధము కనుపరచాలో తెలుసుకోండి. రోజువారీ కార్యకలాపాల గురించి వారితో మాట్లాడండి (ద్వితీయోపదేశకాండము 6:7).

*   మీ భార్య చదవడానికి ఇష్టపడితే, బైబిలు సంబంధించిన మంచి పుస్తకాలు, క్రైస్తవ జీవిత చరిత్రలలో పెట్టుబడి పెట్టండి.

*   రాత్రి భోజన సమయాన్ని ఆనంద దాయకమైన సమయంగా చేసుకోండి, లేఖన సత్యాలను, లేఖనాల వ్యక్తిగత అన్వయింపును చర్చించడానికి ఇష్టపడండి.

ఆమె జీవితంలో ఏయే విషయాలలో ఎక్కువగా మార్చుకోవాలనుకుంటున్నారో, వాటిని ఎందుకు మార్చాలనుకుంటున్నారో నిర్ణయించండి. ఈ విషయాలు దేవుని సమాధానాల కోసం లేఖనాలను ఇద్దరు కలిసి పరిశోధించుటకు ఆదారముగా ఉపయోగించండి. మీ సొంత జీవితంలో కూడ చూడాలనుకుంటున్న మార్పులను మీ భార్యకు చెప్పుటకు నిర్ధారించుకోండి, ఆమెను సహాయము చేయమని, ప్రార్థించమని అడగండి.

* మీ పిల్లలు శిష్యులుగా ఉండటానికి ప్రతి వారం సమయం కేటాయించండి. అనుబంధం సి చూడండి: దేవునితో రోజువారీ సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం, మరియు అనుబంధం డి: సిఫార్సు చేయబడిన పుస్తకాలు.

# అనుబంధం కె భార్య అవసరాలు

భార్యాభర్తలు ఆరోగ్యకరమైన వివాహాన్ని నిర్మించడంలో విజయం సాధించాలంటే, వారు ఒకరినొకరి సహచర అవసరాలను తీర్చడం ఖచ్చితంగా నేర్చుకోవాలి. అభ్యాస పుస్తకాలలో మీరు నేర్చుకున్న వాటిని అన్వయించుకొనుటకు ఈ అభ్యాస పత్రాలు అవసరం. ముందుగా సూచనలను చదవండి, కింది అభ్యాస పత్రాలను పూర్తి చేయండి, తరవాత మీ భర్తతో కలిసి మెటీరియల్‌ని సమీక్షించండి.

**అభ్యాస పత్రం 1: భార్యలారా, మీరు సురక్షితంగా ఉన్నట్లు, సంతృప్తి చెందినట్లు భావిస్తున్నారా?**

అభ్యాస పత్రం దేవుడు ఇచ్చిన సాహచర్య అవసరతలను, దేవుడు భార్యలో ఉంచి, ఆ అవసరాలను తీర్చడానికి దిశానిర్దేశం చేయడంలో సహాయపడునని తెలియజేస్తుంది. ఈ అవసరాలను తీర్చడంలో తన భర్త విజయాన్ని రహస్యంగా, ప్రార్థనాపూర్వకంగా అంచనా వేయడం ద్వారా, ఆమె తన కోణం నుండి అతనికి మూల్యాంకనాన్ని అందించగలదు. ఈ ప్రక్రియ వైవాహిక జీవితం ఎందుకు, ఎక్కడ కష్టపడుతుందో తెలుపుతుంది మరియు భర్త తన భార్య అవసరాలను తీర్చడంలో ఏ విధంగా మెరుగుపడాలో చూపిస్తుంది.

ఇది భార్య తన భర్తతో సాన్నిహిత్యంలో, సాంగత్యాన్ని కొనసాగించడంలో ఎందుకు ఇబ్బంది పడుతుందనే దానిపై కొత్త లేదా పునరుద్ధరించబడిన అవగాహనను కూడా ఆమెకు అందిస్తుంది.

భార్య తగినంత ప్రేమ, భద్రతను పొందుకోనప్పుడు, ఆమె శరీరనుసారమైన లేదా సాతాను యొక్క శోధనలకు గురవుతుంది, ఇది ఇతర వ్యక్తులతోను, కార్యకలాపాలతోను ఈ అవసరాలను తీర్చడానికి దారితీస్తుంది, తద్వారా ఆమె భర్తను నిర్లక్ష్యం చేస్తుంది. అప్పుడు అది పిల్లలు, ఉద్యోగము లేదా బయటి కార్యకలాపాల కంటే అతనికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చి అతనికి అవసరమైన ధృవీకరణను అందించడంలో విఫలమవుతుంది.

దేవుని వాక్యము నందు, ఆయన శక్తియందు నమ్మకం, విశ్వాసము ఉంచి క్రిందికి పోతున్న వైవాహిక జీవితాన్ని త్రిప్పక పోతే విధ్వంసం, నాశనము జరుగుతుంది.

**రెండు అభ్యాస పత్రాలు పూర్తయ్యే వరకు ఈ అభ్యాసపత్రాన్ని మీ భర్తతో చర్చించవద్దు.**

**అభ్యాస పత్రం 2: మీ భర్త కోసం నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, నిర్దుష్టమైన సూచనలు**

మీ సాహచర్య అవసరాలను మీ భర్త ఏ విధంగా తీర్చాలనే దాని గురించి ప్రార్థనాపూర్వకంగా, ఆచరణాత్మకమైన, నిర్ద్వంద్వమైన సూచనలను వ్రాయండి. మీరు అతనికి 4 లేదా అంతకంటే తక్కువ మార్కులు ఎక్కడ అంచనా వేసినా వాటిని మెరుగుపరచడానికి ఒకటి లేదా రెండు ఆలోచనలను వ్రాయండి. మీ అవసరాలను నిర్వచించమని, మీ అభ్యర్థనలను సహేతుకంగా చేయమని దేవుని సహాయం అడగండి.

ఇది కష్టం ఉండవచ్చు, అయితే ఈ కార్యాచరణను వదిలివేయవద్దు. ప్రార్థనాపూర్వకంగా ఉండండి. మీకు ఏమి కావాలో మీ భర్తకు చెప్పండి, తరవాత నిర్దిష్టమైన, ఆచరణాత్మక సూచనలు చేయండి, తద్వారా అమలు చేయడం సాధ్యమవుతుంది. అతనిని నిరుత్సాహపరచకుండా ఉండునట్లు నిర్ద్వంద్వంగా ఉండండి. అవసరమైతే, సంఘం నాయకుడు, నియమించబడిన వివాహ బోధకుడు లేదా మీ కాపరి నుండి అదనపు సహాయాన్ని కోరండి.

## మరిన్ని సూచనలు

మీరు రెండు అభ్యాసపత్రాలను పూర్తి చేసిన తరువాత, మీరు మీ భర్తను కలవడానికి, వ్రాసినవాటి ఫలితాన్ని చర్చించడానికి సిద్ధంగా ఉన్నారు.

మీ నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, విచక్షణారహితమైన సూచనలకు రాసుకొని, ప్రతిస్పందనలను గుర్తుంచుకోవడానికి మీ భర్తకు పుస్తకం గాని కాగితం గాని ఉందని నిర్ధారించుకోండి.*

మీరు 4 పాయింట్లు లేదా అంతకంటే తక్కువ అని గుర్తించిన అభ్యాస పత్రాలు 1, 2 నుండి ప్రతి విషయంలో కనీసం రెండు సూచనలను చర్చించడానికి మీరిద్దరూ ఎవరూ దగ్గర లేని స్థలాన్ని మరియు సమయాన్ని కనుగొనండి.

క్రీస్తును మహిమపరిచే విధంగా ఈ అభివృద్ధి ప్రాంతాలను తెలియజేయండి. విషయాలు కష్టంగా ఉంటే సహాయం తీసుకోండి, అయితే ఈ అభ్యాసాన్ని మధ్యలోనే వదిలివేయవద్దు.

ప్రార్థనతో ఈ చర్చను ప్రారంభించండి, మీ సంభాషణలో కృప, మృదుత్వము ఉండునట్లు, అంగీకరించే హృదయం, శత్రువు యొక్క దాడులను, క్రీస్తుకు విధేయత చూపుటలో నిరుత్సాహపరిచే అతని ప్రయత్నాల నుండి రక్షణ కోసం దేవుడిని అడగండి.

*అడ్డుచేప్పాలనే లేదా కోపపడే ఏదైనా శోధనను నిరోధించండి.

*మీ భర్త మీరు చెప్పినది విన్న తరువాత ఏదైనా రాయడానికి ముందు మరల చెప్పమని అడగండి మరియు ఆమె ప్రతిస్పందనలను నిర్దిష్టంగా చెప్పమని అడగండి. జ్ఞాపకం ఉంచుకో:

*దేవుడు విధేయతను ఆశీర్వదిస్తాడు

*చేయవలసిని అన్ని పనులను నమ్మకంగా పూర్తి చేయడం అనేది క్రీస్తులో మీ జీవిత భాగస్వామితో నిజంగా అద్భుతమైన సంబంధానికి ప్రారంభం.

*మనం ఆయనయందు నివసించినపుడే మనలో రూపాంతరం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనుదిన వాక్యధ్యానము, మన తప్పులను ఒప్పుకోవడం, పశ్చాత్తాపముతో సహా విధేయత చాలా కీలకం.

*యేసు అద్భుతాలు చేయడాన్ని చూడాలంటే శిష్యులు ఆయనను అనుసరించాలి.

ప్రేమపూర్వక సంభాషణ, బైబిలు క్షమాపణను, సమాధానము కలిగి యుండుటను అభ్యాసం చేయండి-ఇవి గట్టిపడిన మట్టి లాంటి మన హృదయాలను మెత్తన చేయడానికి దేవుడు ఉపయోగించే సాధనాలు, తద్వారా ఆయన వాక్యము, కృప ఆయన కోరుకునే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. మనం ఆయన వద్దకు వచ్చి, ఆయన మాట విని, ఆయన హెచ్చరికలకు లోబడితే దేవుడు విజయం ఇస్తాడు.

### అభ్యాస పత్రం 1, భార్య: స్వీయ-పరీక్ష

మీ భర్త మిమ్మల్ని ఏ విధంగా ధృవీకరిస్తున్నారని మీరు భావిస్తున్నారో గుర్తించడానికి ఈ అభ్యాస పత్రాన్ని ఉపయోగించండి. ఇది ప్రతీకారం తీర్చుకునే సమయం కాదు అయితే ఈ విషయాలలో స్పష్టత, స్వస్థత మరియు మార్పు తీసుకొనివచ్చునట్లు ప్రారంభించడానికి. ప్రార్థనాపూర్వకంగా ఈ అభ్యాస పత్రాన్ని పూర్తి చేయండి.

అవసరమైతే అనుబంధం పి: నమ్మకం మరియు క్షమాపణ చూడండి.

భార్యలారా, ఈ విషయాలలో మీరు మీ భార్య ద్వారా ధృవీకరించబడినట్లు భావిస్తున్నారా?

దిగువన ఉన్న ప్రతి ప్రాంతాన్ని 0 నుండి 5 వరకు విలువ ఇవ్వండి. (0 = అస్సలు ధృవీకరించడం లేదు; 5 = చాలా ధృవీకరించడం)

ఆత్మీయమైనవి

సంఘానికి వెళ్ళడం

పిల్లలోతో ప్రార్ధించడం

వ్యక్తిగత వాక్యధ్యాన విషయాలు చర్చించుకోవడం

సంభాషణ

మీ దైనందిన సంఘటనలను గురించి శ్రద్ధ తీసుకోవడం

కలసి ప్రార్ధించుట పిల్లలతో బైబిలు అధ్యయనం మీ నాయకత్వమును అంగీకరించుట

మీ రోజువారీ కార్యక్రమాలగూర్చి , ఉద్యోగములో గాని పనిలోగాని, శ్రద్ధ వహించుట

అంశాలన్నిటి గూర్చిన అభిప్రాయాన్ని యదార్ధంగా పంచుకోగల్గుట ఆర్ధిక విషయాలు చర్చిన్చుకొనుట ఎప్పుడు ప్రేమగా మాట్లాడుట, ప్రోత్సహించుట ప్రతి రోజు మాట్లాడుటకు తనను తాను(భార్య)అందుబాటులో ఉంచుకొనుట ఆమెతో గొప్ప అవసరతలు లేదా భావోద్వేగాలు పంచుకొనుటలో బద్రతా భావం కలిగియుండుట ఆమెతో నవ్వుటకు లేదా ఎడ్చుటకు స్వేచ్ఛగా ఉండుట

మీతో ఎప్పుడు గౌరవముగా మాట్లాడుతుంది మీ గూర్చి ఇతరులతో ఎప్పుడూ గౌరవముగా మాట్లాడుతుంది. తరచు మిమ్మును ప్రేమిస్తునాన్నని చెపుతుంది

శారీరక సంతృప్తి క్రమంగా శృంగార సంబంధాలు శారీరక సంతృప్తి గూర్చిన మీ కోరికలను స్వేచ్ఛగా పంచుకోగల్గుట

శృంగారము అయితే స్పర్శ శరీరమును నుదుముట ,చేతులు పట్టుకొనుట,కౌగలించుకొనుట,మర్దనచేయుట ముద్దుపెట్టుకొనుట,పిల్లల పెంపకం

పిల్లలను క్రమశిక్షణలో నడిపించుటకు ఇష్టపడుట పిల్లలు మిమ్ములను అగౌరపరచుటను ఖండించుట

పిల్లలకు ఆసక్తికరమైన వాటిని గురించి శ్రేద్ద వహించుట, వారితో పాల్గొనుట.మిమ్మల్ని గూర్చి ఎపుడూ పిల్లలముందు ఘనముగా మాట్లాడుట.పిల్లలతో అనురాగము కనపరచుటకు ఇష్టపడుట

మీరు సగం పూర్తి చేసారు. మీరు తదుపరి అభ్యాస పత్రం పూర్తి చేసే వరకు ఈ ఆభ్యాస పత్రాన్ని మీ భర్తతో చర్చించవద్దు

**అభ్యాస పత్రం 2, భార్య: కార్యాచరణ ప్రణాళిక**

ఈ అభ్యాసము మీ భర్తపై దాడి చేయకుండా లేదా ఖండించకుండా ప్రేమతో మీ అవసరాలను తెలియజేయుటకును, మీ అభివృద్ధి నిమిత్తము నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, నిర్ద్వంద్వమైన సూచనలను అందించడానికి మిమ్మల్ని సిద్ధం చేస్తుంది. దాని ఫలితం

ప్రేమపూర్వకమైన సంభాషణకు సిద్ధమైన, సహేతుకమైన పునాదిని, శత్రుత్వం/విరోధ భావము లేదా ఖండించే వైఖరి లేకుండా, ఆచరణాత్మక మార్గదర్శకాలను పూర్తిగ వస్తుంది.

దేవుని రూపకల్పనలో భాగంగా స్త్రీపురుషుల అవసరాలు భిన్నంగా ఉంటాయి. వారు జీవితాన్ని వివిధ కోణాల నుండి కూడా చూస్తారు, కాబట్టి మనం మన అవసరాలను మన జీవిత భాగస్వాములకు తెలియజేయాలి.
మీ సూచనలు నిర్దిష్ట వివరణలతో, సానుకూల ప్రోత్సాహంతో సాధ్యమైనంత వరకు సంపూర్ణంగా(అర్థమయ్యే విధంగా) ఉండాలి, అయితే వీలైనంత క్లుప్తంగా ఉండాలి. ఈ సూచనలను ఎవరైనా మీకే ఇస్తే అవి ఏ విధంగా ఉంటాయో మీరు పరిశీలించండి. రాజీ పడకండి, అయితే సున్నితంగా, శ్రద్ధగా ఉండండి.

అభ్యాసపత్రం 1లో మీరు 4 లేదా అంతకంటే తక్కువ విలువ ఇచ్చిన విషయాలు మెరుగుపరచడానికి మీ భర్తకు సూచనలను అందించండి. ప్రతి విషయంలో అతను చేయాలనుకుంటున్న లేదా చేయకూడని పనులను పరిగణించండి. ఉదాహరణకు, మీరు ఆర్థిక విషయాలను చర్చించడాన్ని 2గా రేట్ వేసినట్లయితే, మీరు అతనిని కలిసి ఆదాయం, వ్యయ ప్రణాలికను ప్రశాంతంగా చర్చించి ఉమ్మడి నెలవారీ సమీక్షకు కట్టుబడి ఉండమని అడగవచ్చు.

ఆత్మీయమైన సంభాషణ (సమాచారం) శారీరక సంతృప్తి శృంగార సంబంధమైనది అయితే స్పర్శ పిల్లల పెంపకం (తల్లిదండ్రులుగా ఉండడం)

అభ్యాస పత్రం 2, కోసం ఉదాహరణలు, భార్య

ప్రతి విషయంలో మీ సాహచర్య అవసరాలను తీర్చడం కోసం నిర్దిష్టమైన, ఆచరణాత్మకమైన, విమర్శనాత్మకం అయితే సూచనల ఉదాహరణలు ఈ క్రింద ఇవ్వబడినవి. అనుబంధం యల్ ని సమీక్షించండి: ఈ సాహచర్య అవసరాలను పరస్పరం చర్చించుకునేటప్పుడు సహవాసం సరైన దృక్పథాన్ని, హృదయాన్ని పొందాలి.

ఆత్మీయమైన

సంఘానికి వెళ్ళినందుకు భార్య భర్తకు 3గా విలువ ఇచ్చింది.
సంఘానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నప్పుడు మనం జట్టుగా ఏ విధంగా కలిసి పని చేయవచ్చు? బహుశా మీరు పిల్లలకు సహాయం చేయవచ్చు. (లేదా) ప్రతి ఆదివారం వెళ్ళుటకు మరింత శ్రేద్ధగా ప్రణాళిక వేసుకోగలం? (లేదా) మీరు ప్రతి ఆదివారం సంఘానికి వెళ్లడానికి కట్టుబడి ఉంటారా, మనం వెళ్ళేటప్పుడు/వేళ్ళనప్పుడు (మనము మనమే వద్దనుకొన్నపుడు) మినహాయింపు కాకుండా మనల్ని వెళ్లకుండా నిరోధించేది(అస్వస్థత) మినహాయింపుగా ఉండనివ్వండి?

పిల్లలతో బైబిలు అధ్యయనానికి భార్య భర్తకు 0 గా విలువ ఇచ్చింది.

వారానికి ఒకసారి పిల్లలతో ఒక ప్రత్యేకమైన బైబిలు అధ్యయనం చేయడం సాధ్యమవుతుందని మీరు అనుకుంటున్నారా? మీకు సరైన సమయం, రోజు ఏది?

కలిసి ప్రార్థించుట వవిషయం భార్య భర్తకు 2గా విలువ ఇచ్చింది.

మీరు ప్రతిరోజూ ఉదయం లేదా మనము పడుకునే ముందు నాతో ప్రార్థిస్తారా?

పిల్లలతో కలిసి ప్రార్థన చేయడం విషయంలో  భార్య భర్తకు 1గా విలువ ఇచ్చింది.

మీరు ప్రతిరోజూ ఉదయం లేదా మనము పడుకునే ముందు పిల్లలతోను, నాతో కలిసి ప్రార్థిస్తారా? ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను గురించి మన పిల్లలను ప్రోత్సహించడంలో మనము ఒక బృందంగా పని చేయాలని నేను కోరుకుంటున్నాను.

**పరస్పర సంభాషణ**

ఆర్థిక విషయాల గురించి చర్చించుట విషయంలో భార్య భర్తకు 2గా విలువ ఇచ్చింది.

ఆర్థిక విషయాలు మనకు అంత తేలికైన విషయం కాదని నాకు తెలుసు, కాబట్టి మనం దాని గురించి ఏ విధంగా మాట్లాడుకోవచ్చు? బహుశా మనం కొన్ని గంటలపాటు దూరంగా ఉండడానికి ఒక సమయాన్ని ప్రణాళిక చేసుకోవచ్చు, అక్కడ మనకు అంతరాయం కలగదు. ఆ విధంగా మనం ప్రార్థన చేయవచ్చు దాని గురించి కూలంకషంగా చర్చించవచ్చు.

ప్రతి రోజు మాట్లాడటానికి అందుబాటులో ఉంటాడు అన్నదానికి భార్య భర్తకు 1గా విలువ ఇచ్చింది.

మనం రోజూ ఒకరితో ఒకరు ఎక్కువ సమయం మాట్లాడుకోగలిగితే నేను నిజంగా ఇష్టపడతాను. దీన్ని చేయడానికి మంచి సమయం ఎప్పుడు అని మీరు అనుకుంటున్నారు?

అతను మిమ్మల్ని తరచుగా ప్రేమిస్తున్నాడని చెప్పడం విషయంలో భార్య భర్తకు 2గా విలువ ఇచ్చింది. .

నేను "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని తరచుగా మీనుండి వినాలనుకుంటున్నాను. ఇది నిజంగా నన్ను ప్రోత్సహిస్తుంది, నాకు భద్రతను ఇస్తుంది. బహుశా మీరు దానిని మీ ప్రార్థన జాబితాలో ఉంచవచ్చు.

శారీరక సంతృప్తి

శారీరక సంతృప్తి కోసం మీ కోరికలను స్వచ్ఛగా పంచుకునే సామర్థ్యం విషయంలో భార్య భర్తకు 2గా విలువ ఇచ్చింది.

మనము దయచేసి ఒకరి లైంగిక అవసరాలు, నెరవేర్పు గురించి మనం బహిరంగంగా మాట్లాడుకోవచ్చా? దీని గురించి చర్చించడానికి మనం వారాంతంలో కొంత సమయం కేటాయించవచ్చు.

శృంగారం అయితే స్పర్శ

శరీరమును నుదుముట మరియు కౌగిలించుకొనుట విషయంలో భార్య భర్త 1గా విలువ ఇచ్చింది.

లైంగిక సంబంధాలకు దారితీయకుండ మీరు నన్ను తాకినప్పుడు అది నాకు చాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మీరు నన్ను ప్రేమిస్తూ, ఆప్యాయత చూపిస్తూనందుకు మనం కలిసి కూర్చుని కౌగిలించుకోగలిగితే/శరీరమును స్పర్శించుకొనుట నేను ఇష్టపడతాను.

వీలైనప్పుడు మీరు బయటకు వెళ్లిపోతున్నప్పుడు నన్ను ముద్దుపెట్టుకుంటే కూడా బాగుంటుంది. ఇది నిజంగా నాకు సురక్షితంగా భావం కల్పించుటకు సహాయపడుతుంది.

పిల్లల పెంపకం

పిల్లల క్రమశిక్షణలో నడిపించుటలో ఇష్టపడుట విషయంలో భార్య భర్త 2గా విలువ ఇచ్చింది.

దయచేసి మీరు ఇంట్లో ఉన్నప్పుడు పిల్లలను క్రమశిక్షణలో ఉంచుటకు పాలుపంచుకోగలరా? వారిని క్రమశిక్షణలో ఉంచడం విషయంలో నేను మీకు ఏ విధంగానైనా సహకరించాలానుకుంటున్నాను, మీరు ఇలా చేస్తే పిల్లలకు మరియు నాకు చాలా భరోసాగా ఉంటుంది.

పిల్లల ఆసక్తుల విషయం పాల్గొనుటకు శ్రద్ధ వహించుట విషయంలో భార్య భర్తకు 1 గా విలువ వేసింది.

మీరు చాలా బిజీగా ఉన్నారని నాకు తెలుసు, అయినా మీరు దయచేసి పిల్లల యొక్క కొన్ని ఆసక్తుల విషయాలు, కార్యక్రమాలలో పాల్గొనడం గురించి ప్రార్థించగలరా? వారు మీతో ఇలా చేయడం వారికి చాలా గొప్పగా ఉంటుంది.

ఎప్పుడూ పిల్లల ముందు మీ గురించి గౌరవప్రదంగా మాట్లాడే విషయంలో భార్య భర్తకు 3 అని విలువ ఇచ్చింది.

కొన్నిసార్లు మీరు పిల్లల ముందు నా గురించి ప్రతికూలంగా మాట్లాడతారు. మనము పిల్లలు ముందు మాట్లాడుకునే దానికంటే మన పడక గది లోకి వెళ్లి, నేను తప్పు చేస్తున్నట్లుగా అనిపించే వాటి గురించి మాట్లాడుకోవచ్చని మీరు అనుకుంటున్నారా?

# అనుబంధం – యల్ సాహచర్య అవసరాలు

స్త్రీ పురుషులు పరిస్థితులను వేర్వేరుగా గ్రహిస్తారు, ఒకే పదాలకు లేదా చర్యలకు భిన్నంగా స్పందిస్తారు. దీనర్థం భార్యాభర్తలు పరస్పర సమస్యలను విభిన్న దృక్కోణాలతో ఎదుర్కుంటారు, వారు సహకరించడానికి, రాజీపడడానికి అవకాశాలు ఏర్పడతాయి.

దేవుడు స్త్రీనిగాను, పురుషునిగాను మానవులను సృష్టించి ఇద్దరిలో అసమాన మైన (విశిష్టమైన) సాహచర్య అవసరాలను ఉంచాడు. విశిష్టమైన అంటే ప్రత్యేకమైనది లేదా అద్భుతమైనది లేదా అసమానమైన అని అర్థం చేసుకోవచ్చు, అయితే దీనికి భిన్నమైన అర్థం కూడా ఉంది. ఒక పురుషుడు సహజంగా స్త్రీ అవసరాలను తెలుసుకోలేడు లేదా అర్థం చేసుకోలేడు, అదేరీతగా స్త్రీ కూడ పురుషుని పట్ల అలానే ఉంటుంది. సంపూర్ణమైన వైవాహిక జీవితాన్ని కలిగి ఉండాలంటే, ప్రతి జీవిత భాగస్వామి మరొకరి విశిష్టమైన అవసరాలను ఏ విధంగా తీర్చాలో నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

అన్ని వైవాహిక జీవితాలలో మనుష్యులు ఉంటారు గనుక మరియు మనుష్యులు అందరూ స్వార్థపరులు కాబట్టి, సంబంధంలో చిరాకులు, నిరాశలు తలెత్తే అవకాశం 100 శాతం ఉంది. ఇది కోపం, అవమానాలు, చేదు, ఎదురుదాడి, పెదవి విరుపు, నిందం, చింత మరియు మరిన్ని ఇటువంటి వాటిని ఎదుర్కోవడానికి దారితీస్తుంది. ఇవి అలవాట్లుగా మారతాయి, వీటిని విచ్ఛిన్నం చేసి యోగ్యమైన వైఖరులు, చర్యలు అలవర్చుకోవాలి.

సమస్యలు తలెత్తినప్పుడు, వ్యక్తిగతంగా ఎదగడానికి, ఒకరి అవసరాలను ఏ విధంగా తీర్చుకోవాలో తెలుసుకోవడానికి స్త్రీ పురుషులు తమ జీవితంలోని ఈ శ్రమలు ఉపయోగించుకొనుటకు ఒక అవకాశం. విజయం సాధించాలంటే, మనం దేవుని వాక్యాన్ని ఆధారంగా ఉపయోగించి, సరిగ్గా వినడానికి, సంభాషణ చేసుకోటానికి కట్టుబడి ఉండాలి.

నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును,ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి. (యాకోబు 1:2–4)

మీరు శోధనలను ఎదుర్కొన్నప్పుడు "మహానందమని యెంచుకొనుడి" అని దేవుడు చెప్పాడు. ఎందుకు? ఎందుకంటే సరైన స్ఫూర్తితో ప్రతిస్పందించడం సహనానికి దారి తీస్తుంది, అది ‘‘ఏ విషయములోనైనను కొదువలేనివారు’’అని దేవుడు పిలిచే స్థితికి దారి తీస్తుంది.

దేవుడు మనలో క్రియ చేస్తున్నాడు, అయితే నేర్చుకోవడానికి పట్టే సమయం మన సహకారంపై ఆధారపడి ఉంటుంది. మీరు ఆయన చిత్తాన్ని తెలుసుకొని, దానిని అనుసరించి, ఆయన పరిశుద్ధంగా ఉన్న విధంగా మనమూ పరిశుద్ధంగా మారాలనే ప్రగాఢమైన కోరికను కలిగి ఉండటం ద్వారా, ఆయన యందు విశ్వాసం ముంచడం ద్వారా అభివృద్ధి వస్తుంది.

దేవుడు మన విశ్వాసాన్ని శ్రమల ద్వారా పరిక్షిమ్పబడుటకు అనుమతిస్తాడని బైబిలు చెపుతుంది. మనము క్రీస్తునందు ఉన్నవారమైతే దేవుడు మన తండ్రి అని, ఆయన మనలను ఎన్నటికీ ఖండించడు, అయితే మన మంచి కోసం మనలను క్రమశిక్షణ చేస్తాడని కూడా ఇది చెపుతుంది.

మనము కష్టాలను ఉపదేశము నేర్చుకొనుటకు, క్రీస్తు స్వరూపంలో ఎదగడానికి, మన జీవిత భాగస్వామి అవసరాల గురించి మరింత తెలుసుకోవడానికి, దేవుడు ఉద్దేశించిన భర్త లేదా భార్యగా మారడానికి దేవుడు నియమించిన అవకాశాలుగా మనము చూడాలి. క్రమశిక్షణ అనే పదానికి "తర్భీదు" అని అర్థం.

మరియు శరీర సంబంధులైన తండ్రులు మనకు శిక్షకులై యుండిరి. వారి యందు భయభక్తులు కలిగి యుంటిమి; అట్లయితే ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రదుక వలెనుగదా? వారు కొన్నిదినములమట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలుకొరకే ఆయన శిక్షించు చున్నాడు. మరియు ప్రస్తుతమందు సమస్తశిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చు. (హెబ్రీ 12:9—11)

మీరు ఎప్పుడైనా మీ జీవిత భాగస్వామి మీద కోప్పడ్డారా ? మీ వివాహం మంచిగా, భిన్నంగా ఉండాలని ఎప్పుడైనా కోరుకున్నారా? మీ జీవిత భాగస్వామిని ప్రాథమిక వైఫల్యానికి కారకుడిగా ఎప్పుడైనా నిందించారా? మీరు మారాలి అన్న సత్యాన్ని మీరు అంగీకరించినప్పుడు, మీ జీవిత భాగస్వామి యొక్క అవసరాలను తీర్చడానికి మీరు అందుబాటు చేసుకోవాలి, అప్పుడు ఆశ్చర్యకరమైన విషయం జరుగుతుంది.

మీ వైవాహిక జీవితం మెరుగుపడుతుంది, మీ జీవిత భాగస్వామి యొక్క వైఖరి కూడా మెరుగుపడుతుంది. ఇది ఎవరు ఎక్కువ చేస్తారు అనే దాని గురించి కాదు, ఎవరు సరిగ్గా చేస్తారు అనే దాని గురించి. దేవుడు విధేయతను ఆశీర్వదిస్తాడు. దేవుడు ఎల్లప్పుడూ క్రియ చేస్తున్నాడు, అయితే మనము సహకరించాలి, లేదా దేవుడు కోరుకునే అభివృద్ధి జరగదు.

మీలో ఈ సత్‌క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను. (ఫిలిప్పీ1:6)

దేవుడు కోరుకునే భర్త లేదా భార్యగా మారడం గూర్చి ఈ వచనంలో ఉంది.

సాహచర్య అవసరాలు లింగ నిర్దిష్టమైనవి. పురుషుని యొక్క ప్రాథమిక అవసరాలలో ఒకటి ధృవీకరణ, అయితే స్త్రీ యొక్క అవసరత పోషించబడటం, ఆదరించడం, ఆమె అట్ల ఎప్పుడు శ్రద్ధ కలిగియుండుట. ఈ అవసరాలపై అవగాహన అధ్యయనం ద్వారా, సంభాషణ ద్వారా వస్తుంది.

ఒక అవసరాన్ని ఉల్లంఘించి, నేరం జరిగితే, దానిని చేర్చించడానికి సరైన విధానం ఉంది. చెడు ప్రవర్తన ఆపాలని హృదయపూర్వకంగా కోరుకునే భార్యాభర్తలు తప్పనిసరిగా ఆరోగ్యకరమైన ప్రక్రియ ద్వారా పని చేయడానికి అంగీకరించాలి.

## నేరాన్ని గుర్తించండి

భాగుపడే ప్రక్రియలో మొదటి దశ నేరాన్ని అంగీకరించడం. మీ భార్య మీకు ధృవీకరించనిది ఏదైనా చెప్పినట్లయితే లేదా చేసినట్లయితే, అది మిమ్మల్ని బాధ కలిగించిందని ఆమెకు మంచిగా తెలియజేయండి. మీ భర్త ఏదైనా చెపితే లేదా చేసినట్లయితే, అనగా ఇష్టపడని లేదా పోషించని విధంగా ఉంటే, అది మిమ్మల్ని బాధ కలిగించిందని అతనికి మంచిగా తెలియజేయండి

## ప్రతిస్పందనను అన్వయించుకోండి

మీరిద్దరూ తప్పిదాన్ని అంగీకరించిన తరువాత, మూడు సి లను ఉపయోగించి ప్రేమతో స్పందించండి.

**Confirm నిర్ధారించండి**

ఒక జీవిత భాగస్వామి, "అది ధృవీకరించనిది" లేదా "అది బాధించింది"అని చెప్పినప్పుడు, దానికి సరైన ప్రతిస్పందనగా "నన్ను క్షమించు"లేదా "నేను ఏమి చేశానో అర్థం చేసుకోవడంలో నాకు సహాయపడండి" అని ఉండాలి. స్పందనలు ఎల్లప్పుడూ దయగా తెలియజేయాలి.

**Cooperate సహకరించుట**

మీ జీవిత భాగస్వామి దృక్పథాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. వారి అవసరాలను ఏ విధంగా మెరుగ్గా తీర్చాలో నేర్చుకోవాలంటే వినడం కావాలి, వాదించడం కాదు, ఆరోపణలు చేయడం లేదా చర్చించడం కాదు.

**Clarify స్పష్టం చేయండి**

ప్రేమపూర్వకంగా, మీ జీవిత భాగస్వామికి వారు ఏమి చెప్పారో లేదా చేశారో వివరించండి, సానుకూల సూచనలు లేదా ప్రత్యామ్నాయాలను అందించండి. జ్ఞాపకం ఉంచుకోండి, భాగస్వాములు ఇద్దరూ నేర్చుకోవడానికి, మారడానికి ఇది ఒక అవకాశం.

**ఉదాహరణలు**

ఒక భర్త తన భార్య వంట గురించి పిల్లలకు లేదా స్నేహితుడికి ఆమె సమక్షంలో ప్రతికూల వ్యాఖ్య చేస్తాడు. అతని వ్యాఖ్య నిజంగా బాధించిందని అతని భార్య అతనితో రహస్యంగా చెప్పడానికి తొలి అవకాశాన్ని తీసుకుంటుంది. ఆమె తన వంట గురించి ఎవరితోనూ హేళనగా చేయవద్దని అడగడం ద్వారా ఆమె తన అవసరాన్ని స్పష్టం చేస్తుంది మరియు ఆమె మెరుగుపరచడానికి ఏదైనా చేయగలదా అని తెలుసుకోవడం చేస్తుంది.

భర్త, మీకు ఏదైనా ఇబ్బంది కలిగిస్తే, దానిని వ్యక్తిగతంగా మరియు నిజాయితీగా సంప్రదించండి. మీ భార్యను గౌరవించండి మరియు ఆమె నిజంగా మిమ్మల్ని సంతోషపెట్టాలని కోరుకుంటుంది.

స్నేహితుల ముందు రాజకీయ సమస్యపై తన భర్త దృక్పథంతో భార్య వ్యంగ్యంగా విభేదిస్తుంది. తరువాత, ఎవరూ లేనప్పుడు, ఆమె చేసినది తనకు ధృవీకరించడం లేదని అతను ఆమెకు చెప్పాడు. ఆమె అభిప్రాయం వాదనాత్మకంగా ఉందని మరియు బహిరంగంగా తనను ఇబ్బంది పెట్టిందని నిజాయితీ గల సత్యాన్ని వ్యక్తపరిచే తన అవసరాన్ని అతను స్పష్టం చేశాడు.

అతను ఒక సూచనను ప్రతిపాదిస్తున్నాడు: "ఒక విషయంపై మీకు భిన్నమైన అభిప్రాయం ఉంటే, నేను దానిని మీతో రహస్యంగా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను, అయితే మీరు అంగీకరించనప్పుడు లేదా ఇతరుల ముందు నన్ను సవాలు చేసినప్పుడు, అది నాకు ధృవీకరించనిది."

ప్రతిఒక్కరు  భిన్నంగా ఉంటారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టే సమస్యలను గుర్తించండి. మరియు మీ సొంత సూచనలతో ముందుకు రండి. మరియు జ్ఞాపకం ఉంచుకోండి, మీ జీవిత భాగస్వామి మిమ్మల్ని కలవరపెట్టడానికి చేసిన గత విషయాలను తెలియజేయడానికి ఇది ఒక అవకాశం కాదు. ఫిలిప్పీయులు 2:3 మనం "స్వార్థ ఆశయం లేదా అహంకారంతో" పని చేయకూడదని చెపుతుంది, అయితే మనం మన

కంటే "ఇతరులను చాలా ముఖ్యమైనదిగా పరిగణించాలి". అంటే మీ జీవిత భాగస్వామి అవసరాలు మరియు వాటిని ఏ విధంగా తీర్చాలనేది మీ ప్రాథమిక ఆందోళన.

**ప్రాధాన్యత మరియు సత్యం**

ఒక ప్రాధాన్యత అనేది మరొక దానికి ముందు లేదా అంతకంటే ఎక్కువ ఏది ఇష్టపడుతుందో దానిని సూచిస్తుంది. ఇది సరైనది లేదా తప్పు కాదు, అయితే వ్యక్తిగత ప్రాధాన్యత. వ్యక్తిగత అభిరుచులు తప్పు కావచ్చా? అవును. మీ వ్యక్తిగత ప్రాధాన్యత దేవుని వాక్యానికి మరియు చిత్తానికి విరుద్ధంగా ఉంటే, అది పాపం మరియు తప్పు.

సాధారణ ప్రాధాన్యతలకు ఉదాహరణలుగా వంటకాలు, కార్లు, గృహాలు, అలంకరణ, పెంపుడు జంతువులు, దుస్తులు, సంగీతం, వినోదం, విహారయాత్రలు మరియు మరిన్ని ఉన్నాయి. టాయిలెట్ కవరు పైకి కిందకు జరపడం గురించి ఏమిటి? ప్రాధాన్యత.
ప్రాధాన్యతకు రాజీ అవసరం, ఇది ప్రాధాన్యత మరియు సత్యం మధ్య వ్యత్యాసం. సత్యానికి సంబంధించిన చోట, సహకారం ఉంటుంది, అయితే రాజీ లేదు. రాజీ అంటే "పరస్పర రాయితీల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడం." దేవుని వాక్యం లేదా సంకల్పం అని మనకు తెలిసినది సత్యం, మరియు ఎటువంటి రాయితీలు వర్తించవు, కేవలం విధేయత మాత్రమే.

సత్యం అంటే దేవుని వాక్యం ఏమి చేయాలి లేదా చేయకూడదు, ఏది సరైనది మరియు ఏది తప్పు ప్రవర్తన.

మీ దేవుడైన యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను మీ కాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుటయందు నేను మీ కాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలో నుండి దేనిని తీసివేయ కూడదు. (ద్వితియోపదేశకాండము 4:2)

---

---

---

దేవుని సత్యాన్ని ఉల్లంఘించే ప్రాధాన్యతలలో వినోదం (సినిమాలు, టీవీ, సంగీతం), స్వార్థపూరితమైన లైంగిక కోరికలు, వస్త్రధారణ, స్నేహాలు, పిల్లల పెంపకం పద్ధతులు, సంఘం కి హాజరవడం మరియు మరిన్ని ఉండవచ్చు. ఉదాహరణకు, భార్య లేదా భర్త అనుచితమైన స్నేహితుడిని ఎంచుకోవచ్చు లేదా పాపాత్మకమైన కార్యకలాపాలలోకి లాగవచ్చు. ఒక భాగస్వామి లైంగిక అసభ్యకరమైన చిత్రాలను కోరుకోవచ్చు. ఒక పురుషుడు వారానికోసారి లైంగిక కార్యాన్ని కోరుకోవచ్చు, అయితే అతని భార్య నెలకు ఒకసారి తన ప్రాధాన్యతకు కట్టుబడి ఉంటుంది. ఒక తల్లి పిల్లల క్రమశిక్షణలో నాయకత్వం వహించాలాని పట్టుబట్టవచ్చు మరియు తన భర్త చేపుతున్నదానిని విస్మరించవచ్చు. ఈ రకమైన విభేదాలు తలెత్తినప్పుడు, వివాహిత జంట దేవుని వాక్యాన్ని పరిశీలించి, దైవిక సలహాను వెదకాలి.

## రెండు తప్పులు ఎప్పటికీ సరియైన దానిని చేయవు

మీ నుండి అన్ని లేదా ఎక్కువ కృషి వస్తున్నట్లు మీరు కనుగొంటే ఏమి చేయాలి? అలా ఉండండి. ఇది మీకు సరైనదేనా పరిస్థితి అన్యాయంగా అనిపించినందున పాపం మరియు అవిధేయతలోకి ప్రవేశించాలా? కాదు. దేవునికి మన విధేయతపై మనం షరతులు పెడితే, ఆయన మనల్ని మధ్యవర్తిత్వం చేస్తాడు, సహాయం చేస్తాడు మరియు ఆశీర్వదిస్తాడు అని మనం ఆశించవచ్చా? మీ జీవిత భాగస్వామిని ఆశీర్వదించడం మరియు వారి సాహచర్య అవసరాలను ఏ విధంగా తీర్చాలో నేర్చుకోవడం వెనుక ఉద్దేశం ఏమిటంటే, యేసు పట్ల మీకున్న ప్రేమ మరియు ఆయనను మహిమపరచి సంతోషపెట్టాలనే మీ కోరిక. క్రైస్తవులముగా, మన శక్తి, సౌలభ్యం, ప్రాముఖ్యత, భద్రత, ఆనందం, శాంతి మరియు నిరీక్షణ మనం విధేయతతో నడిచినప్పుడు దేవుని నుండి వస్తాయి.

మనమందరం ఒకరినొకరు విఫలమయ్యాము మరియు తిరిగి విఫలమవుతాము, కొన్నిసార్లు ఎంపిక ద్వారా మరియు కొన్నిసార్లు అజ్ఞానంతో. అందుకే క్షమాపణ చాలా అవసరం. ప్రతి వ్యక్తి క్షమాపణను ఆచరించమని దేవుడు పిలిచాడు, దానిని ఇవ్వడం ద్వారా మరియు దానిని అడగడం ద్వారా.

ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు;| 5అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అప కారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. (1 కొరింథీ 13:4—7)

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

## అవకాశం వచ్చినప్పుడు, ఈ ఐదు సాధారణ దశలను అనుసరించండి.

1. స్వీయ-పరిశీలన: మీ జీవిత భాగస్వామి వల్ల సంభవించినట్లు మీరు విశ్వసిస్తున్న బాధను మీరు అనుభవించినప్పుడు, మీ సొంత హృదయాన్ని పరీక్షించుకోండి. ఇది నిజంగా మీ సాహచర్య అవసరాన్ని తీర్చడంలో విఫలమైందా లేదా మీరు మీ సొంత మార్గం కావాలా అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ అవసరాలను గుర్తించేందుకు అవసరమైన అనుబంధం హెచ్: భర్త అవసరాలు లేదా అనుబంధం కె: భార్య అవసరాలను ఉపయోగించండి.

2. గుర్తింపు: మీ జీవిత భాగస్వామి ప్రేమించని, ధృవీకరించని, లేదా ప్రేమించని లేదా పెంచి పోషించని దాని గురించి ఖచ్చితంగా మాట్లాడ గలిగేలా ఉండండి.

3. సమాచారం (సంబాషణ): ప్రేమతో మీ జీవిత భాగస్వామి దృష్టికి తప్పిదాన్ని తీసుకురావడానికి మంచి సమయాన్ని ఎంచుకుని, "నీవు ఉన్నప్పుడు నేను ధృవీకరించినట్లు అనిపించలేదు" లేదా "నీవు __ _ అని నేను భావించడం లేదు." సంబాషణ మరియు స్పష్టీకరణ కోసం పూర్తిగా విశాలంగా ఉండండి, తిరస్కరణ లేదా వాదులాటకు కాదు.

4. స్పష్టత: స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదించండి, తద్వారా మీ జీవిత భాగస్వామి మిమ్మల్ని బాధపెట్టినది మరియు ఈ ప్రాంతంలో లేదా పరిస్థితిలో మీ సాహచర్య అవసరాలను తీర్చడానికి ఆమె వారు భిన్నంగా ఏమి చేయగలరో తెలుసుకుంటారు.

5. క్షమాపణ: ఈ అభ్యాస అవకాశాలలో ఒకరికొకరు కృప మరియు క్షమాపణ చూపడం ముఖ్యం. ఇది మన పాప స్వభావం మరియు సాతాను కోరిక, - మనం మన సొంత పాపం కాకుండా అవతలి వ్యక్తి యొక్క పాపం మీద దృష్టి పెడతాము మరియు వారు దానిని గట్టిగా చెప్పినప్పుడు వారి పట్ల మనం చూపే ఉద్రేకపూరితమైన, కఠినమైన లేదా పాపాత్మకమైన ప్రతిస్పందనను సమర్థించూతాము. జ్ఞాపకం ఉంచ్కోంది. రెండు పాపాలు దేనినీ సరి చేయవు.

# అనుబంధం యమ్ - సాధారణ అడ్డుబండలు

దేవుడు కోరుకున్నట్లు పురుషులు నడిపించకపోవడానికి మరియు స్త్రీలు తమ భర్తలను ఎందుకు ధృవీకరించకూడదని బైబిలు కొన్ని సాధారణ కారణాలను వెల్లడిస్తుంది. ఒక అవరోధం, లేదా బలమైన, దిగువ జాబితా చేయబడిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సమస్యలు కావచ్చు. ఈ ప్రాంతాలలో దేనిలోనైనా ప్రభువు మీతో మాట్లాడినట్లయితే, దానిని అంగీకరించి, ఆయన చిత్తానికి విధేయత చూపేలా మిమ్మల్ని బలపరచమని ఆయనను అడగండి. ప్రతి ప్రాంతానికి అందించిన స్థలంలో మీ ఒప్పుకోలు మరియు ప్రార్థనలను వ్రాయండి.

---

---

---

**కారణం 1: క్షమించకపోవడం** మీరు క్షమించవలసిన వ్యక్తిని దేవుడు గుర్తుకు తెచ్చాడా?

మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.(మత్తయి 6:14–15)

**క్షమించడం అంటే ఇది కాదు:**

* నేరస్థుడు తాము చేసిన తప్పును అంగీకరిస్తాడు,
* నేరస్థుడు మీ క్షమాపణ కోరతాడు,
* అపరాధి మీ క్షమాపణను అంగీకరిస్తాడు, లేదా
* సంబంధం ఉండాలి లేదా పునరుద్ధరించబడుతుంది

**కారణం 2: మోసం** సాతాను క్రీస్తుకు అవిధేయత చూపి, ఆయనలో మనమెవరో అనుమానించమని మనలను శోధిస్తాడు.
మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నవి. మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము. (2 కొరింథీ 10:4—5)

**సాతాను మనకు వ్యతిరేకంగా మూడు సాధారణ వ్యూహాలను ఉపయోగిస్తాడు.**

1. అబద్ధాలు, కాబట్టి మేము దేవుని వాగ్దానాలను అనుమానిస్తాము

మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంత కుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధి కుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు. (యోహాను8:44)

2.ఇతరులపై లేదా మనకు వ్యతిరేకంగా ఖండించడం లేదా ఆరోపణలు చేయడం

కాగా సర్వలోకమును మోస పుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడ ద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒక గొప్ప స్వరము పరలోక మందు ఈలాగు చెప్పుట వింటిని రాత్రింబగళ్లు మన దేవునియెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను. (ప్రకటన 12:9–10)

---

---

---

3.మన గతాన్ని తీసుకురావడం, క్రీస్తులో మనం ఎవరో మరుగున పెట్టడం

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధానవాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను.(2కొరింథీ 5:17–21)

---

---

---

**కారణం 3: హింస**

ఈ మార్పులు చేయడానికి మీరు మరియు మీ జీవిత భాగస్వామి కృషి చేస్తున్నప్పుడు, మీ జీవితానికి సంబంధించిన దేవుని పరిపూర్ణ ప్రణాళికలో భాగంగా బాధలను అంగీకరించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా మరియు సిద్ధంగా ఉన్నారా?

---

---

---

మరియు ఆయనద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశముగల వారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణనుబట్టి అతిశయ పడుచున్నాము. అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము.ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.(రోమా 5:2-5)

తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించినయెడల మీకేమి ఘనము? మేలుచేసి బాధపడునప్పుడు మీరు సహించినయెడల అది దేవునికి హితమగును; ఇందుకు మీరు పిలువబడితిరి.క్రీస్తుకూడ మీకోసం బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను. (1పేతురు 2:20–21)

**కారణం 4: స్వార్థం**

ఇది మన మార్గం కాదు అని జ్ఞాపకం ఉంచుకోండి, అయితే ఇది ఆయన మార్గం, మన సమయం కాదు, ఆయన సమయం.

ప్రేమ స్వప్రయో జనమును విచారించుకొనదు(1 కొరింథీ 13:5)

మరియు ఆయన అందరితో ఇట్లనెను ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను. (లూకా 9:23)

ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్న దమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు. (లూకా 14:26)

సాతాను మీ దృష్టిని దేవుని ప్రాధాన్యతల నుండి దేవునికి చెందని విషయాలపై-గత వైఫల్యాలు, లోక శోధనలు లేదా మీ స్వార్థపూరిత కోరికల వైపు మళ్లించాలాని కోరుకుంటున్నాడు.

**దేవుడు మనలను పరీక్షించి శుద్ధి చేస్తాడు**

సువార్తను మాకు అప్పగించుటకు యోగ్యులమని దేవునివలన ఎంచబడిన వారమై, మనుష్యులను సంతోషపెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టు వారమై బోధించుచున్నాము. (1 థేస్సలోనిక 2:4)

వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చునియుండును.లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి బంగారములను నిర్మలము చేయురీతిని ఆయన వారిని నిర్మలులను చేయును. (మలాకీ 3:3)

దేవుడు మన హృదయాలను పరీక్షిస్తాడని మరియు శుద్ధి చేయడం ద్వారా మనలను మెరుగు పరుస్తాడని చెప్పాడు. ఇది ఒక ప్రక్రియ, ఒక్కసారి జరిగే సంఘటన కాదు. ఆయన పరీక్ష మనలోని పాపాన్ని బహిర్గతం చేస్తున్నందున, మనం ఆయనతో ఒప్పుకోవాలని మరియు మన పాపపు మార్గాలను తిరస్కరించి, ఆయనను అనుసరించడానికి ప్రతిరోజూ ఆయనలో నివసించడానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరుకుంటాడు.

మన భాగము ఆయన వాక్యములో ఉండుట, మరియు వినయముగా ప్రార్ధనలో వచ్చి, క్రీస్తు యొక్క స్వరూపముగా రూపాంతరం చెందమని కోరుట. మనం విధేయతతో నడుచుకున్నప్పుడు, మనం ఆయనను మహిమపరచగలిగేలా ఆయన తన కార్యాన్ని చేస్తాడు. మనం ప్రతిదీ పరిపూర్ణంగా చేయడం వల్ల మనం పరిపూర్ణులమని దేవుడు చెప్పడు, అయితే మనము పరిపూర్ణ హృదయంతో నడుచుకున్నప్పుడు మనం పరిపూర్ణంగా ఉంటాము.

నిర్దోష మార్గమున వివేకముతో ప్రవర్తించెదను. నీవు ఎప్పుడు నాయొద్దకు వచ్చెదవు? నా యింట యథార్థహృదయముతో నడుచుకొందును. (కీర్తన 101:2)

"పరిపూర్ణ హృదయం" అనేది దేవుని వైపు దృఢంగా నిర్దేశించబడిన హృదయం మరియు మన మార్గాలన్నింటిలో ఆయనకు నచ్చే విధంగా నడవడానికి ప్రేమ ద్వారా ప్రేరేపించబడుతుంది. ఇందులో మనం ఆయనను మహిమపరుస్తాము. అతను కోరుకున్నట్లు మీ గృహంలో నడవడానికి "పరిపూర్ణ హృదయం" కోసం ప్రభువును కోరుతూ ఒక ప్రార్థన రాయండి.

**దిగువనున్న వాక్యాలను చదివి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి**

తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున,

3. దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక.

4. ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్య ములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను

5. ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును,సద్గుణమునందు జ్ఞానమును,

6. జ్ఞానమునందు ఆశానిగ్ర హమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనము నందు భక్తిని,

7. భక్తియందు సహోదరప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి.

8. ఇవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభవజ్ఞానవిషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలు లైనను కాకుండ చేయును.9. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచి పోయి, గ్రుడ్డివాడును దూరదృష్టిలేనివాడునగును.10. అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి.మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు.11. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును. (2 పేతురు 1:2—11)

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

ఈ అదనపు వచనాలను పరిశీలించండి: కీర్తనలు 73:23—24; 91:1—2; 103:8—18; సామెతలు 3:5—6;

మత్తయి 11:28-30; రోమా 8:28—39; 1 కొరింథీయులు 10:13; 2 కొరింథీయులు 5:17; 9:8; ఎఫెసి

**6:10-12; ఫిలిప్పీయులు 4:6–7; తీతు 3:4–6; యాకోబు 1:2–4; 1 పేతురు 5:6–7.**

**దేవుడు మీకు "అత్యంత గొప్ప మరియు విలువైన వాగ్దానాలు" ఇచ్చాడని మీరు నమ్ముతున్నారా? వాటిని జాబితా చేయండి.**

**ఆయన దైవిక స్వభావం ద్వారా, మనం ధైర్యంగా, విజయం సాధించాము మరియు ఆయన చిత్తాన్ని చేయగలము. ఆయన మనల్ని పిలిచిన నాయకులు, భర్తలు, తండ్రులు, భార్యలు మరియు తల్లులుగా మనం మారవచ్చు.**

**నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను. (ఫిలిప్పీ 4:13)**

**ఇది మన శక్తితో కాదు, ఎందుకంటే మనలో మంచి ఏమీ లేదు.**

**ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.(యోహాను15:5)**

**ఆయన కృపతో మాత్రమే మనం విజయం సాధిస్తాం.**

**అప్పుడు యేసుమరల మీకు సమాధానము కలుగును గాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను. (యోహాను 20:21)**

**మన బలాన్ని మనం ఎక్కడ పొందుతాము, ఆ బలాన్ని మనం ఏ విధంగా సముచితం చేస్తామో మరియు దాని ఫలితాన్ని గుర్తించండి. దేవుడు మనకు కావలసినవన్నీ ఇస్తే, దానితో మనం ఏమి చేయాలని ఆయన కోరుకుంటున్నాడు?**

ఓపికపట్టండి. నిరుత్సాహపడకండి. దేవుని వాక్యము మరియు అతని ఆత్మ ద్వారా క్రీస్తు యొక్క స్వరూపముగా రూపాంతరం చెందడానికి ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అంకితం చేసుకోండి. మీరు విఫలమైనప్పుడు బాధ్యత వహించండి. అప్పుడు ఆయన చిత్తంలో స్థిరంగా నిలబడండి మరియు దేవుడు మీ జీవితంలో ఏమి చేస్తాడో చూడండి.

# ముగింపు గమనికలు

1. వారెన్ బేకర్ మరియు యూజీన్ E. కార్పెంటర్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: ఓల్డ్ టెస్టమెంట్ (చట్టనూగా, TN: AMG పబ్లిషర్స్, 2003), 822.
2. టామ్ కానిస్టేబుల్, టామ్ కానిస్టేబుల్స్ ఎక్స్‌పోజిటరీ నోట్స్ ఆన్ ది బైబిల్ (గెలాక్సీ సాఫ్ట్‌వేర్, 2003), జనరల్ 2:18.
3. నార్మన్ L. గీస్లర్, "కొలొస్సియన్స్," ఇన్ ది బైబిల్ నాలెడ్జ్ కామెంటరీ: యాన్ ఎక్స్‌పోజిషన్ ఆఫ్ ది స్క్రిప్చర్స్, ఎడిషన్. J. F. వాల్వోర్డ్ మరియు R. B. జుక్, వాల్యూమ్. 2 (వీటన్, IL: విక్టర్ బుక్స్, 1985), 677.
4. హెరాల్డ్ W. హోహ్నర్, "ఎఫెసీయులు," ఇన్ ది బైబిల్ నాలెడ్జ్ కామెంటరీ: యాన్ ఎక్స్‌పోజిషన్ ఆఫ్ ది స్క్రిప్చర్స్, ఎడిషన్లు. J. F. వాల్వోర్డ్ మరియు R. B. జుక్, వాల్యూమ్. 2 (వీటన్, IL: విక్టర్ బుక్స్, 1985), 640.
5. జాన్ మాక్‌ఆర్థర్ జూనియర్, ది మాక్‌ఆర్థర్ స్టడీ బైబిల్ (నాష్‌విల్లే, TN: వర్డ్ పబ్., 1997), 1813, ఎలక్ట్రానిక్ ఎడిషన్.
6. స్పిరోస్ జోధియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: న్యూ టెస్టమెంట్ (చట్టనూగా, TN: AMG పబ్లిషర్స్, 2000), 646.
7. ఆల్బర్ట్ బార్న్స్, నోట్స్ ఆన్ ది న్యూ టెస్టమెంట్: జేమ్స్ టు జూడ్, ఎడిషన్. రాబర్ట్ ఫ్రూ (లండన్: బ్లాకీ & సన్, 1884–85), 157.
8. కాండేస్ కామెరాన్ బ్యూర్ మరియు డార్లీన్ షాచ్ట్, రీషేపింగ్ ఇట్ ఆల్, (నాష్‌విల్లే, TN: B&H బుక్స్, 2011), 108–09, కిండిల్.
9. డేవిడ్ జెరెమియా, హోమ్ ఇంప్రూవ్‌మెంట్: స్టడీ గైడ్ (నాష్‌విల్లే, TN: థామస్ నెల్సన్ పబ్లిషర్స్, 2001), 58 & 68.
10. రోజర్ ఎం. రేమర్, "1 పీటర్," ఇన్ ది బైబిల్ నాలెడ్జ్ కామెంటరీ: యాన్ ఎక్స్‌పోజిషన్ ఆఫ్ ది స్క్రిప్చర్స్, సం. జె. ఎఫ్. వాల్వోర్డ్ మరియు ఆర్. బి. జుక్, సం. 2 (వీటన్, IL: విక్టర్ బుక్స్, 1985), 849.
11. రిచర్డ్ ఎల్. ప్రాట్ జూనియర్, "1 & 2 కొరింథీయులు," ఇన్ హోల్మాన్ న్యూ టెస్టమెంట్ కామెంటరీ, సం. 7, (నాష్‌విల్లే, TN: బ్రాడ్‌మాన్ & హోల్మాన్ పబ్లిషర్స్, 2000), 447.
12. జోధియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ, 66.
13. మైఖేల్ ఎ. రైడెల్నిక్ మరియు మైఖేల్ వాన్‌లనింగమ్, సం., ది మూడీ బైబిల్ కామెంటరీ, న్యూ ఎడిషన్. (చికాగో, IL: మూడీ పబ్లిషర్స్, 2014), 1982.

14. లౌ ప్రియోలో, ది కంప్లీట్ హస్బెండ్: ఎ ప్రాక్టికల్ గైడ్ టు బైబిల్ హస్బెండింగ్ (అమిటీవిల్లే, NY: కల్వరి ప్రెస్, 1999), 158.

15. ఎ. స్కెవింగ్టన్ వుడ్, "ఎఫెసియన్స్," ఇన్ ది ఎక్స్‌పోజిటర్స్ బైబిల్ కామెంటరీ: ఎఫెసియన్స్ త్రూ ఫిలేమోన్, సం. ఫ్రాంక్ ఇ. గేబెలిన్, వాల్యూమ్. 11 (గ్రాండ్ రాపిడ్స్, MI: జోండర్వాన్ పబ్లిషింగ్ హౌస్, 1981), 77.

1. వారెన్ బేకర్ మరియు యూజీన్ ఇ. కార్పెంటర్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: ఓల్డ్ టెస్టమెంట్ (చట్టనూగా, TN: AMG పబ్లిషర్స్, 2003), 822.

2. టామ్ కానిస్టేబుల్, టామ్ కానిస్టేబుల్స్ ఎక్స్‌పోజిటరీ నోట్స్ ఆన్ ది బైబిల్ (గెలాక్సీ సాఫ్ట్‌వేర్, 2003), జనరల్ 2:18.

3. నార్మన్ ఎల్. గీస్లర్, "కొలొస్సియన్స్," ఇన్ ది బైబిల్ నాలెడ్జ్ కామెంటరీ: యాన్ ఎక్స్‌పోజిషన్ ఆఫ్ ది స్క్రిప్చర్స్, ఎడిషన్. జె. ఎఫ్. వాల్వోర్డ్ మరియు ఆర్. బి. జుక్, వాల్యూమ్. 2 (వీటన్, ఐఎల్: విక్టర్ బుక్స్, 1985), 677.

4. హెరాల్డ్ డబ్ల్యు. హోహ్నర్, "ఎఫెసీయులు," ఇన్ ది బైబిల్ నాలెడ్జ్ కామెంటరీ: యాన్ ఎక్స్‌పోజిషన్ ఆఫ్ ది స్క్రిప్చర్స్, ఎడిషన్స్. జె. ఎఫ్. వాల్వోర్డ్ మరియు ఆర్. బి. జుక్, వాల్యూమ్. 2 (వీటన్, ఐఎల్: విక్టర్ బుక్స్, 1985), 640.

5. జాన్ మాక్‌ఆర్థర్ జూనియర్, ది మాక్‌ఆర్థర్ స్టడీ బైబిల్ (నాష్‌విల్లే, టిఎన్: వర్డ్ పబ్., 1997), 1813, ఎలక్ట్రానిక్ ఎడిషన్.

6. స్పిరోస్ జోధియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: న్యూ టెస్టమెంట్ (చట్టనూగా, TN: AMG పబ్లిషర్స్, 2000), 646.

7. ఆల్బర్ట్ బార్న్స్, నోట్స్ ఆన్ ది న్యూ టెస్టమెంట్: జేమ్స్ టు జూడ్, సం. రాబర్ట్ ఫ్రూ (లండన్: బ్లాకీ & సన్, 1884–85), 157.

8. కాండేస్ కామెరాన్ బ్యూర్ మరియు డార్లీన్ షాచ్ట్, రీషేపింగ్ ఇట్ ఆల్, (నాష్విల్లె, TN: B&H బుక్స్, 2011), 108–09, కిండిల్.

9. డేవిడ్ జెరెమియా, హోమ్ ఇంప్రూవ్‌మెంట్: స్టడీ గైడ్ (నాష్విల్లె, TN: థామస్ నెల్సన్ పబ్లిషర్స్, 2001), 58 & 68.

10. రోజర్ ఎం. రేమర్, "1 పీటర్," ఇన్ ది బైబిల్ నాలెడ్జ్ కామెంటరీ: యాన్ ఎక్స్‌పోజిషన్ ఆఫ్ ది స్క్రిప్చర్స్, సం. జె. ఎఫ్. వాల్వోర్డ్ మరియు ఆర్. బి. జుక్, వాల్యూమ్. 2 (వీటన్, IL: విక్టర్ బుక్స్, 1985), 849.

11. రిచర్డ్ ఎల్. ప్రాట్ జూనియర్, "1 & 2 కొరింథీయులు," హోల్మాన్ న్యూ టెస్టమెంట్ కామెంటరీలో, వాల్యూమ్. 7, (నాష్విల్లె, TN: బ్రాడ్‌మాన్ & హోల్మాన్ పబ్లిషర్స్, 2000), 447.

12. జోధియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ, 66.

13. మైఖేల్ ఎ. రైడెల్నిక్ మరియు మైఖేల్ వాన్‌లనింగమ్, సం., ది మూడీ బైబిల్ కామెంటరీ, కొత్త సం. (చికాగో, IL: మూడీ పబ్లిషర్స్, 2014), 1982.

14. లౌ ప్రియోలో, ది కంప్లీట్ హస్బెండ్: ఎ ప్రాక్టికల్ గైడ్ టు బైబిల్ హస్బెండింగ్ (అమిటీవిల్లే, NY: కల్వరి ప్రెస్, 1999), 158.

15. ఎ. స్కెవింగ్టన్ వుడ్, "ఎఫెసియన్స్," ఇన్ ది ఎక్స్‌పోజిటర్స్ బైబిల్ కామెంటరీ: ఎఫెసియన్స్ త్రూ ఫిలేమోన్, సం. ఫ్రాంక్ ఇ. గేబెలిన్, వాల్యూమ్. 11 (గ్రాండ్ రాపిడ్స్, MI: జోండర్వాన్ పబ్లిషింగ్ హౌస్, 1981), 77.

# రచయితను గూర్చి



"నేను ఒక అవివేకినైయుంటిని. డైస్లెక్సియాతో బాధపడుతున్న విద్యార్థి నైయుంటిని. మూడవ-తరగతి స్థాయిలో ఉన్నత పాఠశాల గ్రాడ్యుయేట్ని. అమాయకుడైన భర్త మరియు వేధించే తండ్రినైయుంటిని". – క్రైగ్ కాస్టర్

ఒక సమయంలో పాస్టర్ క్రెయిగ్ కాస్టర్‌ను ఆయన జీవితంలో అందరూ ఇలా వర్ణించారు, కానీ దేవుడు అతని కోసం వేరే ప్రణాళికను కలిగి ఉన్నాడు. క్రెయిగ్‌కు బహిరంగంగా మాట్లాడాలనే భయం ఉన్నప్పటికీ, దేవుడు 1994లో అతన్ని పూర్తికాల పరిచర్యకు పిలిచాడు. అతను అధికారిక విద్య లేదా సెమినరీ డిగ్రీ లేకుండా విశ్వాసంలో అడుగుపెట్టాడు. అతను 1995లో పరిచర్యలో నియమితుడయ్యాడు మరియు అప్పటి నుండి నాలుగు పుస్తకాలు రాశాడు; అనేకమంది మనుష్యులను శిష్యులను తయారుచేస్తూ, కౌన్సెలింగ్ ద్వారా వందల కొలది, లెక్కలేనంతమందిని క్రీస్తు వైపు నడిపించారు. మరియు US అమెరికా అంతటా మరియు అంతర్జాతీయంగా, వివాహం మరియు సంతానమును పెంచటములో సెమినార్లను, పురుషుల కొరకు రిట్రీట్లు, మరియు పాస్టర్ల-సమావేశాల ద్వారా వేలాదిమందికి బోధించారు. అన్నీ భగవంతుని దయ మరియు శక్తితోనేజరిగించారు.

## మీకు దేవుని వాగ్దానం

సమృద్ధిగా వాగ్దానాలు మరియు ఏర్పాటు కోసం దేవునికి ధన్యవాదాలు. "యేసుక్రీస్తు సేవకుడు మరియు అపొస్తలుడైన సైమన్ పీటర్" మాటల నుండి ఆయన వాగ్దానాలను ధ్యానించండి. మన దేవుడు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క నీతి ద్వారా మనతో సమానమైన అమూల్యమైన విశ్వాసాన్ని పొందిన వారికి "మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభి వృద్ధిపొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంతదినము వరకును మహిమ కలుగును గాక. ఆమేన్.-2 పేతురు 3:18

దేవుని మరియు మన ప్రభువైన యేసును గూర్చిన జ్ఞానంలో మీకు కృప మరియు శాంతి వృద్ధి చెందుతాయి, అతని దైవిక శక్తి మనకు జీవానికి మరియు దైవభక్తికి సంబంధించిన సమస్తాన్ని అందించింది, కీర్తి మరియు ధర్మం ద్వారా మమ్మల్ని పిలిచిన అతని జ్ఞానం ద్వారా. మాకు చాలా గొప్ప మరియు విలువైన ఇవ్వబడ్డాయి

**ప్రోత్సహించండి**

దేవుడు మీ జీవితంలో పని చేయగలడని విశ్వసించటానికి మీరు కష్టపడుతున్నట్లయితే, పాస్టర్ క్రెయిగ్ కథ ద్వారా ప్రోత్సహించబడండి. మీ గత పాపాలు, అభ్యాస వైకల్యాలు, బోధన లేదా మాట్లాడే భయం లేదా విద్య లేకపోవడం మీ జీవితంలో దేవుని పిలుపుకు విధేయత చూపకుండా మిమ్మల్ని ఆపవద్దు. దేవుడు మిమ్మల్ని తన శిష్యునిగా చేయాలని కోరుకుంటున్నాడు మరియు మీరు వివాహం చేసుకున్నట్లయితే లేదా పిల్లలు ఉన్నట్లయితే, ఆయన మిమ్మల్ని గౌరవించే జీవిత భాగస్వామిగా మరియు తల్లితండ్రులుగా తయారు చేయాలనుకుంటున్నారు. అతని దయ అద్భుతమైనది మరియు అపరిమితమైనది. అతను నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు మీ ద్వారా మహిమపరచబడాలని కోరుకుంటాడు.

**దేవుని వాగ్దానం**

అతని సమృద్ధిగా వాగ్దానాలు మరియు ఏర్పాటు కోసం దేవునికి ధన్యవాదాలు.. ఈ లోకంలో భోగముచేత ఉన్న భ్రష్టత్వమునుండి తప్పించుకొని, వాటిద్వారా మీరు దైవిక స్వభావములో పాలుపంచుకొనునట్లు, మాకు చాలా గొప్ప మరియు విలువైన వాగ్దానాలు ఇవ్వబడ్డాయి.

అయితే ఈ కారణంచేతనే, మీ విశ్వాసానికి పుణ్యాన్ని, సద్గుణానికి జ్ఞానాన్ని, జ్ఞానానికి స్వీయ నియంత్రణను, స్వీయ నియంత్రణకు పట్టుదలను, పట్టుదలకు దైవభక్తిని, దైవభక్తికి సోదర దయ మరియు సోదర దయకు ప్రేమను జోడించుకోండి. ఇవి మీకు చెందినవి మరియు సమృద్ధిగా ఉన్నట్లయితే, మీరు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన జ్ఞానంలో వంధ్యులుగా లేదా ఫలించనివారుగా ఉండరు. (2 పేతురు 1:1–8)

# శిష్యత్వమును గూర్చిన పరిచర్యశాఖల గురించి

ఫామిలీ డిసైప్లిషిప్ మినిస్ట్రీస్ (FDM), స్థాపకుడు మరియు డైరెక్టర్ పాస్టర్ క్రెయిగ్ కాస్టర్ 1994లో స్థాపించబడిన లాభాపేక్షలేని పరిచర్య, కుటుంబాలకు పరిచర్య చేయడానికి క్రీస్తు శరీరానికి మద్దతు ఇవ్వడానికి, విద్యను అందించడానికి మరియు శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, FDM వ్యక్తిగత అధ్యయనం, చిన్న సమూహాలు, గృహ-సమూహ అధ్యయనం మరియు ఒకరికి ఒకరు, శిష్యరికం కోసం వర్క్‌బుక్‌లు, సపోర్టింగ్ వీడియోలు మరియు ఆన్‌లైన్ మెటీరియల్‌లను అందిస్తుంది. వారు వివాహం, పేరెంటింగ్, టీనేజ్‌లను అర్థం చేసుకోవడం మరియు చర్చి శిష్యుల ప్రణాళికపై సెమినార్‌లను నిర్వహిస్తారు.

FDM యొక్క మంత్రిత్వ శాఖ లక్ష్యం ఏమిటంటే, క్రైస్తవ చర్చిల నాయకులను శిష్యరికం కోసం ఒక దృష్టిని అభివృద్ధి చేయడానికి మరియు వారి చర్చి కుటుంబాలకు పరిచర్య చేయడంలో వారికి సహాయం చేయడానికి బైబిల్‌పరంగా దృఢమైన వర్క్‌బుక్‌లను అందించడానికి వారిని ప్రోత్సహించడం, శిక్షణ ఇవ్వడం మరియు సన్నద్ధం చేయడం. 1995 నుండి, వేలాది మంది వ్యక్తులు వివాహం మరియు సంతాన తరగతులను పూర్తి చేసారు మరియు US మరియు విదేశాలలో ఉన్న వందలాది చర్చిలు FDM మెటీరియల్‌లను ఉపయోగించి వారి సమ్మేళనాలకు సేవ చేశాయి. వారి మంత్రిత్వ శాఖ కూడా FDM.worldలో ఉన్న ఉచిత ఆన్‌లైన్ వనరుల ద్వారా అనేక కుటుంబాలకు సహాయం చేస్తుంది.

FDM రష్యా, ఉక్రెయిన్, క్యూబా, మెక్సికో, ఆఫ్రికా, సింగపూర్, జపాన్ మరియు చైనా వంటి దేశాలలో అంతర్జాతీయంగా చురుకుగా పరిచర్య చేశారు. FDM.worldలో మరింత తెలుసుకోండి